వేదాంగాలు

జాతక రహస్యము-1

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంథాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ ఆఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

హరిః. ఓం

శుభమస్తు

శ్రీరస్తు

జాతక రహస్యము

[ప్రథమ భాగము]

★

గ్రంథకర్త

విద్వాన్ – అబ్బరాజు లక్ష్మీనరసింహారావు
Retired Grade I Telugu Pandit

Acc No 21435

గ్రంధకర్త

విద్వాన్ - అబ్బరాజు లక్ష్మీనరసింహారావు

రిటైర్డు గ్రేడ్ 1 తెలుగు పండిట్

శుభమస్తు

ఏతత్కావ్య ముద్రణ ద్రవ్యదాత యగు

శ్రీ

గోగినేని గోవర్ధనరావు చౌదరిగారి

వంశాభి వర్ణన.

శ్రీ యుతుఁడబ్జ జాదిసుర - సేవితపాద సరోరుహుండు, ప
ద్మాయత లోచనుండు, కరు - ణాంబుధి శ్రీహరి, అ త్తరరక్షణో
పాయుఁడు గోగినేని కుల - పావను, బంధుహితాభిమాను, దీ
ర్ఘాయువు, భాగ్యభోగములు - నర్థ సుఖంబులొసంగి ప్రోచుతన్

ఉ॥ అర్థి జనైకపోషణ న - హర్నిశముల్ బొనరించుచున్ గృపా
వార్ధియటంచుఁ బేరుఁగని - భక్తులనో మెడి తల్లి తల్లి స
ద్వార్థములిచ్చి పూర్ణమగు - నాయువొసంగుచు గోగినేని గో
వర్ధనరావు చౌదరిని - వర్ధిలఁజేయును గాత ! నిచ్చలున్

మ॥ కృషిలో, బేరములందు వాసిగని దా - క్షిణ్యంబు, సౌహార్ధమున్
ధిషణాశక్తియు రాచకీయముల నా - ధిక్యంబు సత్వాలనా
విషయంబందునఁ బ్రజ్ఞ కమ్మకులజుల్ - వేపొందుచున్నారు పౌ
రుషమున్ గీర్తియు గౌరవంబు తమ యా - రూఢంబు రూఢంబు గాన్

సీ॥ కర్షకవృత్తిలోఁ గడునేర్పు సాధించి - కలిమి నొందినవారు కమ్మవారు
అర్థిక లోపంబు నణువంత లేకుండ - కష్టించు వారలు కమ్మవారు
తిండియు వస్త్రంబు దేశంబునకుఁ గూర్చు - కర్మాచరణ పరుల్ కమ్మవారు
దేశంబునందు విదేశంబులందున - గణుతికెక్కినవారు కమ్మవారు

అట్టి కమ్మకులాంభోధి కబ్జవైరి
గోగినేని గృహాభిఖ్య కోవిదుండు
వర్ధమానశుభుండు గోవర్ధనాభి
ధేయ చౌదరి గౌరవనీయుఁడెందు

సీ॥ ఆంధ్రదేశంబున నతి భాగ్యవంతమౌ - మానికొండయను గ్రామంబునందు
సుజనులు వేంకట సూర్యనారాయణ - కపులమ్మలను వారి గర్భమందు
జన్మ, గోవర్ధన చౌదరి నామంబు - క్షోణిరాయప్పాళ్ల గోత్రయుతుఁడు
వినయ సచ్ఛీలయౌ విజయలక్ష్మమనో - హరనామకాంత యర్థాంగి కాగ

సుతసుఖమ్మును సంసారసుఖముఁ గాంచి
మించి విద్యాధనమ్ము లార్జించి మంచి
పేరు గడియించి దొడ్డ వ్యాపారమందు
బరగుచున్నాఁడు గుంటూరు పట్టణమున

మ॥ ముదిమిన్ గూర్చితి నే బదేండ్లనుభవ – మ్మున్ శాస్త్ర విజ్ఞానమున్
జదువన్ గద్యముగాగ జాతక రహ – స్యంబన్న కావ్యంబు నే
కదిసెన్ కొంత ప్రశాంతి నా యెడదకిం – కన్ దీని ముద్రించుటన్
బదిలంబయ్యెను తృప్తి నా జనన సా – ఫల్యమ్ముఁ గావించుచున్

ఇట్లు

గ్రంథకర్త

[illegible]

జ్యోతిశ్శాస్త్రమతి ప్రాచీనమైనది. ఇది వేదాంగములలో నొకటి. పూర్వపు ఋషులు తమ తపశ్శక్తిచేతను, సమాధినిష్ఠ చేతను, రవ్యాది గ్రహ సంచారములు, దాని వలన ప్రాణి కోటికి గలుగు శారీరక, మానసిక ప్రవృత్తులును యోగవిశేషములును పరిశీలించి గ్రంథస్థము చేసిరి. కొన్ని గ్రంథములిప్పుడు దొరకుట లేదు. గ్రంథములన్నియు సంస్కృత భాషయందే వ్రాయబడియుండుటచేత వాని అర్థమును గ్రహించుటలోను కవి హృదయమును తెలిసికొనుటలోను భేదాభిప్రాయములు గలుగుచున్నవి.

ఈ శాస్త్రమొక మహాసముద్రము వంటిది. దీనిని తరించుట కష్టసాధ్యము. ఈ శాస్త్రము కాలస్వరూపముపై నాధారపడి యున్నది. కాలము పరబ్రహ్మ స్వరూపము గనుక విజ్ఞాన సముపార్జన మెప్పుడుచు అసంపూర్ణమే. దైవజ్ఞులతి సూక్ష్మముగా పరిశీలించి చెప్పిన ఫలితములు కొంత సరిగా నుండును. అనుభవము చాల వరకు తోడ్పడును.

గ్రహముల యొక్కయు భావముల యొక్కయు స్థితిని బలాబలములను పరిశీలింపక కేవలము రాశి చక్రము ననుసరించి చెప్పు ఫలితములు నిజముకాజాలవు. దానివలన జనులకు శాస్త్రముపై గల నమ్మకము సడలుట కవకాశము గలదు.

లగ్నమును, గ్రహపరిస్థితిని దశాశేషమును తెలిసికొనుట మున్నగు ప్రాథమిక విషయములిందు జేర్చలేదు. ఫలితములు చెప్పుటకు అవసరమగు పరిజ్ఞానము మాత్రమే ఇందు పొందుపరచితిని. జ్యోతిష్యములో కొంత ప్రవేశము, పరిచయము గల వారికి మాత్రమే ఇది ఉపయోగపడును.

ఆంధ్ర భాషయందు ఫలితములు చెప్పు గ్రంథములు స్వల్పముగా నుండుట చేతను ప్రకృతము చాల ముఖ్యమగు విదేశపర్యటన రాచకీయములు పరభాషా జ్ఞానము మున్నగు విషయములిందు వ్రాయబడుట చేతను, ప్రజలు దీని నాదరింతురని భావించుచున్నాను. విషయగ్రహణ పారీణులు దీని నామూలాగ్రము పఠించి ఇందేవైన నెరసులున్నచో నాకు తెలియజేసినచో వానిని సవరించుకొనగలనని వినయ పూర్వకముగా మనవి చేయుచున్నాను.

కార్తాంతికులు దీని వలన కొంతైన ప్రయోజనము పొందగలిగినచో నేను ధన్యుఁడ నగుదును.

ఈ గ్రంథము వెలుగులోనికి వచ్చుటకు గుంటూరు వాస్తవ్యులును టుబేకో వ్యాపారస్థులును నగు శ్రీ గోగినేని గోవర్ధనరావు చౌదరిగారు ద్రవ్య సహాయము చేసినందులకు వారిని శ్రీ వేంకటాచలపతి ఆయురారోగ్య ఐశ్వర్యాదులొసంగి రక్షింప గలందులకు ఆ శ్రీనివాసుని పలువిధముల ప్రార్థించుచున్నాను.

ఇట్లు

గ్రంథకర్త

గ్రహదేవతా ప్రార్థన

రవి, చంద్ర, క్షితిజాత, సౌమ్య, గురు, శుక్ర, క్రూర, రాహు, ధ్వజుల్
నవసంఖ్య, గ్రహరాజు లాత్మకృత పుణ్యప్రాప్తి సంధాను లీ
భువనాతీత విశేషసంఘటిత సంపూర్ణ ప్రభుల్, శాశ్వతుల్
దవులం జూతురుగాక, మత్కృతికి నిత్యత్వంబు నత్యంతమున్

చ॥ కలియుగమందు పూరుషుల కర్మఫలంబు లెఱుంగు పద్ధతుల్
దెలియఁగఁజేయు సంహితలు దీర్చిరి లోకహితాభిలాష, వా
రలను వశిష్ఠ, గౌతమ, పరాశర, నారద, సత్య, గార్గ్యులన్
అలశుకునిన్ వరాహమిహిరార్యుని జైమినినిన్ స్మరించెదన్

చ॥ క్రమముగ జిత్తబోధ శతకంబును నిందుముఖీ వివాహమం
తమయ సభాఖ్య రూపక మనంతరమంగ నృపప్రశస్తి ప
ద్యములను బాల్యమందు మఱియౌవనమందును వ్రాసి నేడు గ
ద్యమున రచింతు జాతకరహస్యము స్వానుభవంబు తోడుగన్

అంకితము

చ॥ బిలిబిలి పల్కులన్ గవిత జెప్పఁగ జాతకశాస్త్ర మర్మముల్
దెలియఁగ నన్ను దీరిచిన ధీరుఁడు పిచ్చయ నామధేయుఁడ
య్యలఘున కగ్రసోదరున కంకిత మీకృతినిచ్చి తద్యశో
విలసన మాచరింతును భువిన్ దగనాశశి తారకంబుఁగన్

విషయసూచిక

ప్రథమ ప్రకరణము

సాంకేతిక పరిజ్ఞానము

		పుట
1.	నక్షత్రములకు పుం. స్త్రీ. నపుంసక భేదములు	1
2.	రాసులకు పుం. స్త్రీ భేదములు	2
3.	రాసులకు వర్ణములు	,,
4.	గ్రహములకు వర్ణములు	,,
5.	రాసులకు కులములు	,,
6.	గ్రహ జాతులు	,,
7.	గ్రహములకు చరస్థిర ద్విస్వభావములు	3
8.	రాసులకు దిక్కులు	,,
9.	గ్రహములకు దిక్కులు	,,
10.	లగ్నములకు కాల బలము	,,
11.	గ్రహములకు కాల బలము	,,
12.	రాసులకు స్వరూపములు	,,
13.	గ్రహ స్వరూపములు	4
14.	గ్రహములకు సహజ శుభ పాపత్వములు	5
15.	గ్రహములకు రుచులు	,,
16.	గ్రహములకు ద్రవ్యములు	,,
17.	గ్రహములకు స్నాయ్వాదులు	,,
18.	పంచభూతములకు అధిపతులు	,,
19.	కాల పురుషుని అంగ విభాగము	6
20.	రాసులకు హ్రస్వదీర్ఘములు	,,
21.	ద్రేక్కాణమును బట్టి అవయవ విభాగము ప్రథమ ద్రేక్కాణము	,,
22.	ద్వితీయ ద్రేక్కాణము	7
23.	తృతీయ ద్రేక్కాణము	,,
24.	అంతరింద్రియ కారకత్వములు	8

25. గ్రహములకు నాయకత్వములు	,,
26. గ్రహ సంయోగములు	9
27. గ్రహములకు అవయవ కారకత్వము	,,
28. బంధుత్వ కారకత్వములు	10
29. వృత్తికారకత్వములు	11
30. గ్రహదృష్టి	,,
31. జైమినీ సాంప్రదాయ దృష్టి	12
32. గ్రహముల శత్రుత్వ మిత్రత్వములు	,,
33. తాత్కాలిక మిత్రత్వ శత్రుత్వములు	,,
34. గ్రహములకు మూల త్రికోణములు	13
35. భావ కారకత్వములు	,,
36. గ్రహ కారకత్వములు	15
37. గ్రహములకు అవస్థలు	18
38. పాశభుజంగ నిగళములు	,,
39. కాల సర్పయోగము	19
40. షష్ఠాష్టకము	,,
41. సమసప్తకము	,,
42. అర్గళము	,,
43. ఆరోహణ అవరోహణ క్రమము	20
44. ద్విగ్రహ సంయోగము	,,
45. త్రిగ్రహాది సంయోగము	,,
46. రాసులకు ప్రత్యేక సంజ్ఞలు	21

ద్వితీయ ప్రకరణము

గ్ర హ బ ల ము

1. గ్రహములకు షడ్బలములు	23
2. షడ్వర్గాదుల శుభత్వము	24
3. కేంద్రాదులందు గ్రహబలము	,,
4. దృశ్యాదృశ్య చక్రము	,,

5 అష్టక వర్గబలము 26
6. గుర్తింపవలసిన కొన్ని విషయములు 27
7. జాతకుని స్థాయిని నిర్ణయించుట ,,
8. కొన్ని నాభస యోగములు 29
9. దుస్థానాధిపతుల సంయోగము 32
10. శుక్ర చంద్ర సంబంధము 33
11. శని శుక్ర సంబంధము 34
12. గ్రహముల సమసప్తకము 35
13. ఆధిపత్యమును బట్టి గ్రహముల శుభ పాపత్వములు 36
14. స్థితిని బట్టి శుభ పాపత్వములు ,,
15. కొన్ని ముఖ్య విషయములు 38
16. గుర్తించవలసిన కొన్ని యోగములు 47

ద్వితీయ భాగము

తృతీయ ప్రకరణము

సాధారణ యోగప్రకరణము

1. విద్యా యోగములు 1
2. ప్రజ్ఞాకారక యోగములు 5
3. కొన్ని సాధారణ యోగములు 6
4. వాహన యోగములు 8
5. గృహ యోగములు 12
6. సుఖ యోగములు 15
7. క్షేత్ర యోగములు 16
8. బాల్య వివాహములు 18
9. వయో వివాహములు 21
10. ద్వికళత్ర యోగములు 23
11. త్రికళత్ర యోగములు 25
12. విస్తార యోగములు 26

13. జార యోగములు 27
14. బ్రహ్మచారి యోగములు 28
15. పరివ్రాజక యోగములు 29
16. సంతాన యోగములు 31
17. సంతానహీన యోగములు 34
18. దత్తత యోగములు 36
19. భ్రాతృ యోగములు 37
20. భాగ్య యోగములు 40
21. నిర్ధన యోగములు 45
22. రాజ యోగములు 46
23. కర్మహీన యోగములు 52
24. బంధక శిక్ష యోగములు 54
25. ధార్మిక యోగములు 55

చతుర్ధ ప్రకరణము

విశేష యోగప్రకరణము

1. ఆరూఢ యోగములు 1
2. గొప్ప యోగములు 8
3. ధన యోగములు 9
4. పరివర్తన యోగములు 15
5. నీచభంగ రాజయోగములు ,,
6. కొన్ని విశేష యోగములు ,,
7. రాహు కేతు యోగములు 19
8. విదేశయాత్రా యోగములు 28
9. జైమినీ పారాశర్య పద్ధతుల సామరస్యము 33
10. సమసప్తక యోగములు 37
11. రాచకీయ యోగములు 45

జాతక రహస్యము

సంకీర్ణ ప్రకరణము

విషయ సూచిక :

1 తల్లిదండ్రుల జన్మలగ్నములే సంతానమునకు జన్మలగ్నములగుట 1
2. కారకాంశ రాశి 8
3. స్త్రీ పురుష జననము నెరుంగు విధము 10
4. బాలారిష్టములు 21
5. రిష్ట భంగములు 26
6. అల్పాయుర్దాయము 29
7. మధ్యమాయుర్దాయము 32
8. సంపూర్ణాయుర్యోగము 33

వివాహ ప్రకరణము :

1. కుజ దోషము 35
2. అపవాదములు 35
3. వివాహమునకు ముందు స్త్రీ పురుష జాతకముల పరిశీలించు విధము 40
4. వధువును ఎన్నుకొనుటలో గమనింప వలసిన మరికొన్ని ముఖ్య విషయములు 43
5. సాహచర్య యోగములు 45
6. వైధవ్య యోగములు 45
7. స్త్రీ జాతకములో Character 46
8. ప్రేమ వివాహములు 48
9. వర్ణాంతర వివాహములు 50

ప్రథమ ప్రకరణము

సాంకేతిక పరిజ్ఞానము

రాశి, గ్రహ, నక్షత్రములకు గల సాంకేతికములను, గుణశీలములను, స్వరూపములను, వానికిని కాలమునకునుగల సంబంధములను, క్రూరత్వ శుభత్వ ములను గ్రహములయొక్కయు, రాసులయొక్కయు కారకత్వములను, ఇంకను అనేకములైన ఇతరవిశేషములను తెలసికొనిన గాని జాతకఫలములు సరిగా చెప్ప జాలము. అందుచేత కొన్ని ముఖ్యమైన సంజ్ఞలను సాంకేతికములను, విశేషము లను వ్రాయుచున్నాను. వీనిని బాగుగా గ్రహించి, జ్ఞప్తియందుంచుకొని దీని తరువాత వ్రాయబడు గ్రహబలమును గురించికూడ అవగాహన చేసికొని ఫలిత ములు చెప్పుటకు ఉపక్రమింపవలెను. లేకున్న ఫలితములు నిజము కాకపోవుట యేకాక శాస్త్రమునందు జనులకు నమ్మకముగూడ పోవును.

1 నక్షత్రములకు పుంస్త్రీనపుంసక భేదములు -

పురుషనక్షత్రములు - అశ్విని, పునర్వసు, పుష్యమి, హస్త, శ్రవణము, అనూరాధ, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర

స్త్రీ నక్షత్రములు - భరణి, కృత్తిక, రోహిణి, ఆర్ద్ర, ఆశ్లేష, మఖ, పుబ్బ, ఉత్తర, చిత్త, స్వాతి, విశాఖ, జ్యేష్ఠ, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, ధనిష్ఠ, రేవతి.

నపుంసక నక్షత్రములు - మృగశిర, మూల, శతభిష

2. రాసులకు పుం స్త్రీ భేదములు -

పురుషరాసులు – మేషము, మిధునము, సింహము, తుల, ధనుస్సు,
కుంభము (ఇవి బేసిరాసులు)
స్త్రీరాసులు – సమరాసులు

3. రాసులకు వర్ణములు -

మేషము, సింహము, ధనుస్సు – ఎఱుపు
మకరము, కన్య, మిధునము – నలుపు
వృశ్చికము, కుంభము, మీనము – పసుపు
వృషభము, కటకము, తుల – తెలుపు

4. గ్రహ వర్ణములు -

శుక్రచంద్రులు – తెలుపు; గురువు – పసుపు
కుజరవులు – ఎఱుపు; శని – నలుపు
బుధుడు – ఆకుపచ్చ; రాహుకేతువులు – పొగరంగు

5. రాసులకు కులములు -

వృషభ, తులా, వృశ్చిక, మీనములు – బ్రాహ్మణజాతి
మేష, సింహ, ధనస్సులు – క్షత్రియజాతి
మిధున, కుంభములు – వైశ్యజాతి
కటక, కన్యా, మకరములు – శూద్రజాతి

6. గ్రహజాతులు -

బ్రాహ్మణులు – గురు శుక్రులు –
క్షత్రియులు – రవి కుజులు
వైశ్యులు – బుధ చంద్రులు
శూద్రుడు – శని
ఛండాలుడు – రాహువు
సంకరుడు – కేతువు

7. గ్రహములకు చర, స్థిర, ద్వి స్వభావములు -

చరగ్రహములు - చంద్ర, కుజ, రాహు, కేతువులు
స్థిరగ్రహములు - రవి శుక్రులు
ద్వి స్వభావగ్రహములు - బుధ, గురు, శనులు

8. రాసులకు దిక్కులు-

తూర్పు - మేష, వృషభ; మిధునములు
దక్షిణము - కటక, సింహ, కన్యలు
ఉత్తరము - తులా, వృశ్చిక ధనుస్సులు
పడమర - మకర కుంభ మీనములు

9. గ్రహములకు దిక్కులు -

రవి - తూర్పు; కుజుడు; - దక్షిణము; శని - పడమర శుక్రుడు-అగ్నేయము
రాహువు - నైరుతి: గురువు -ఈశాన్యము - చంద్రుడు- వాయువ్యము;
బుధుడు -ఉత్తరము

10. లగ్నములకు కాలబలము-

మేష, వృషభ, మిధున, ధనుర్మకర, కటకములు రాత్రి బలవంతములు
సింహ, కన్యా, తులా, వృశ్చిక, కుంభ, మీనములు - పగటి బలముగలవి.

11. గ్రహములకు కాల బలము-

శని, చంద్ర కుజులు - రాత్రి బలవంతములు
రవి, గురు, శుక్రులు - పగలు బలవంతములు
బుధుడు - రాత్రింబవళ్లు బలవంతుడు

.2. రాసుల స్వరూపములు-

మేషము - మేషాకారము
వృషభము - వృషభాకారము
మిధునము - గదను ధరించిన పురుషుడు, వీణను ధరించిన స్త్రీయును గల మిధునము
కర్కాటకము - కర్కటాకారము

సింహము - సింహాకారము

కన్య - సస్యమును, దీపమును చేతబట్టుకొని తెప్పమీదనుండెడి కన్య.

తుల - త్రాసును ధరించిన పురుషుడు

వృశ్చికము - వృశ్చికాకారము

ధనస్సు - గుఱ్ఱపు పిరుదుల వంటి పిరుదులుగలిగి ధనువుధరించిన పురుషుడు

మకరము - మృగము వంటి ముఖము గల మొసలి

కుంభము - ఉత్తకడవను ధరించిన పురుషుడు

మీనము - అన్యోన్య పుచ్ఛాభిముఖమైన మీనద్వయము

13. గ్రహస్వరూపములు -

రవి - ప్రతాపశాలి; తేనెవర్ణముగల కన్నులు; చతుష్కోణ ప్రసారిత భుజద్వయము; ప్రమాణ సమోచ్ఛ్రయమైన శరీరము; స్వల్ప కేశములుగల తల; పైత్య ప్రకృతి

చంద్రుడు - కృశమైన వర్తులమైన శరీరము; వాతశ్లేష్మ ప్రకృతి; మంచిబుద్ధి; మంచి చూపులు.

కుజుడు - నిత్యయౌవన శరీరము; దాతృత్వము; చపలచిత్తము; సన్నని నడుము గలవాడు.

బుధుడు - గద్గదభాషి; పరిహాసవచనములు; వాక్చమత్కారము; పిత్తవాత శ్లేష్మ ప్రకృతి.

గురువు - స్థూలశరీరము; స్వర్ణవర్ణపువెంట్రుకలు; కండ్లు; ధర్మబుద్ధిగలవాడు

శుక్రుడు - సత్యవచనుడు; సుందరుడు; రశికశిరోమణి; వాతశ్లేష్మ ప్రకృతి గలవాడు.

శని - పనులలో నెమ్మది; కపిల వర్ణ నేత్రములు; సన్నని పొడుగైన దేహము; సూదులవలె నిక్కియుండు వెంట్రుకలు; వాత ప్రకృతి కలవాడు.

రాహువు - కుటిలుడు; క్రూరుడు; సాహసికుడు; ధైర్యశాలి; చోరుడు; కష్టజీవి.

కేతువు – మాయావి; సన్యాసి; భిక్షుకుడు; తీర్థయాత్రాపరుడు; మోక్షకామి; యోగి.

14. గ్రహములకు సహజశుభ పాపత్వములు -

శుభులు – గురు శుక్ర బుధ పూర్ణచంద్ర చరరాసి స్థిత కేతువులు
పాపులు – రవి కుజ శని రాహు క్షీణచంద్ర పాపయుత బుధ చరేతరరాశి స్థిత కేతువులు
శుభక్షేత్రములు – శుభరాసులు
పాపక్షేత్రములు – పాపరాసులు

15. గ్రహములకు రుచులు -

రవికి – కారము; చంద్రునకు – ఉప్పు; కుజునకు – చేదు; బుధునకు – షడ్రసములకూడిక; గురువునకు – తీపి; శుక్రునకు – పులుపు; శనికి – ఒగరు

16. గ్రహములకు ద్రవ్యములు -

రవికి – తామ్రము; చంద్రునకు – మణులు; కుజునకు – బంగారము; బుధునకు – ఇత్తడి, కంచు; గురువునకు – వెండి; శుక్రునకు – ముత్యములు; శనికి – ఇనుము, సీసము.

17. గ్రహములకు స్నాయ్వాదులు -

రవికి – ఎముకలు; చంద్రునకు – నెత్తురు; బుధునకు – చర్మము; శుక్రునకు – రేతస్సు; గురువునకు – మెదడు; శనికి – నరములు; కుజునకు – మజ్జ

ఇందులకు ప్రయోజనము – జననకాలమునకు ఏగ్రహము బలముగా నుండునో ఆగ్రహ సంబంధమైన ధాతురసమా జాతకునకు వృద్ధిగా నుండును లేదా బలముగా నుండును.

18. పంచభూతములకు అధిపతులు -

అగ్నికి – రవి కుజులు; భూమికి – బుధుడు; ఆకాశమునకు – గురువు; జలమునకు – చంద్ర శుక్రులు; వాయువునకు – శని.

19. కాల పురుషుని అంగవిభాగము -

మేషము - శిరస్సు; వృషభము - ముఖము; మిధునము - ఉరము; కటకము - హృదయము; సింహము - కడుపు; కన్య - కటి; తుల-నాభి; లింగమధ్యప్రదేశము; వృశ్చికము - పురుషచిహ్నము; ధనుస్సు - తొడలు; మకరము - మోకాళ్ళు; కుంభము - పిక్కలు; మీనము - పాదములు; జన్మలగ్నము నుండియునిదే విధముగా విభజించుకొనవలెను.

20. రాసులకు హ్రస్వదీర్ఘములు -

మేషము - 200; వృషభము - 240; మిధునము - 280; కటకము-320; సింహము - 360; కన్య - 400; తుల - 400; వృశ్చికము - 360; ధనుస్సు - 320; మకరము - 280; కుంభము - 240; మీనము - 200.

ఇందులకు ప్రయోజనము - దీర్ఘరాశి కలిగిన అంగము దీర్ఘముగను, హ్రస్వరాశిగల అంగము హ్రస్వముగను జాతకుడు కలిగియుండును. ఆ రాసులందుండు గ్రహములనుగూడ గమనింపవలెను.

21. ద్రేక్కాణమును బట్టి అవయవ విభాగము -

ప్రధమద్రేక్కాణ మయినపుడు -

	లగ్నము	-	శిరస్సు
2, 12	రాసులు	-	కండ్లు
3, 11	,,	-	చెవులు
4, 10	,,	-	ముక్కులు
5, 9	,,	-	చెంపలు
6, 8	,,	-	హను ప్రదేశములు
7	,,	-	నోరు

2 మొదలు 6 వరకు గల రాసులు కుడిభాగముగను, 8 నుండి 12 వరకు గల రాసులు ఎడమ భాగములుగను తెలిసికొనవలెను.

22. ద్వితీయ ద్రేక్కాణమైనప్పుడు -

లగ్నము	–	కంఠము
2, 12 రాసులు	–	భుజాగ్రములు
3, 11 ,,	–	చేతులు
4, 10 ,,	–	ప్రక్కలు
5, 9 ,,	–	రొమ్ములు
6, 8 ,,	–	కడుపు
7 ,,	–	నాభి

2 నుండి 6 కుడిభాగము 8 నుండి 12 ఎడమభాగము.

23. తృతీయ ద్రేక్కాణమైనవుడు -

లగ్నము – నాభికి మేఢ్రమునకు మధ్యగల ప్రదేశము (పొత్తి కడుపు)

2, 12 రాసులు	–	మేఢ్ర గుద ప్రదేశములు
3, 11 రాసులు	–	వృషణములు
4, 10 ,,	–	తొడలు
5, 9 ,,	–	మోకాళ్ళు
6, 8 ,,	–	పిక్కలు
7 ,,	–	పాదములు

2 నుండి 6 కుడిభాగము. 8 నుండి 12 ఎడమభాగము,

ఇందులకు ప్రయోజనము – ఏరాసులందు శుభసంబంధములేక పాపులు నిల్చుదురో ఆరాశి సంబంధమైన అవయవమందు లోపము కలుగును. ఆ రాసులు పాపర్గాసులై స్థిరరాసులై అందునిల్చిన పాపగ్రహములు స్థిరగ్రహములై స్థిరరాశ్యంశలను పొందియున్నచో ఆ లోపములు పుట్టుకతోడనేయుండును. చరరాసులైనచో మధ్యలో లోపము కలుగును. శుభ సంబంధము వలన ఆ లోపములు కొద్దిపాటి కష్టనష్టములతో సవరింపబడును. ద్విస్వభావములైనచో మధ్య ఏర్పడి సంధర్భాను సారముగా కొంతకాలముగాని, జీవితాంతముగాని నిలిచియుండును. జీవితమధ్యలో అవయవలోపముగాని, వ్రణములుగాని కలుగుట కుకారకులు ఆయా భావములందు నిలిచిన పాపగ్రహములు.

రవి – కఱ్ఱదెబ్బ, కుక్కలు, పిల్లులు, కఱచుట, గీకుట, కాలుట, మొదలగు వానివలన కలుగును.

చంద్రుడు – (క్షీణుడు) గ్రుడ్డుపొడుచుట, నీటిలో మునుగుట, నీటిలోపడుట, నీటి జంతువులు కఱచుట, మున్నగువాని వలన కలుగును.

కుజుడు – కాలుట, పాములు మున్నగునవి కఱచుట, శస్త్రచికిత్సచేయబడుట, ఆయుధములవలన దెబ్బతగులుట, రసవిషగంధకాదుల వలన కష్టములు కల్గుట.

బుధుడు – ఎత్తు ప్రదేశమునుండి పడుట, జారిపడుట, మట్టిబెడ్డలతో కొట్టబడుట మున్నగునవి.

శని – రాళ్ళదెబ్బలు తగులుట, రాతిపై బడుట, వాతప్రకోపముచే అవయవ లోపము గలుగుట.

24. అంతరింద్రియ కారకత్వములు –

రవి : ఆత్మ, చంద్రుడు : మనస్సు, కుజుడు : సత్త్వము,
బుధుడు : వాక్కు, గురువు : జ్ఞానసుఖములు, శుక్రుడు : కామము,
శని : దుఃఖమునకు కారకులు,
జనన కాలమునకు బలముగానుండు గ్రహముల కారకాదులు జాతకునకు గలుగును.

25. గ్రహములకు నాయకత్వములు –

రవి చంద్రులు : రాజులు
కుజుడు : యువరాజు
బుధుడు : సేనానాయకుడు
గురు శుక్రులు : మంత్రులు
శని : సేవకుడు

జనన కాలమున బలవంతుడైయున్న గ్రహమునుబట్టి జాతకుని జీవితములో నతడు చేయు పనులయందు పై లక్షణములు కనబడును.

26. గ్రహ సంయోగములు -

అస్తంగతత్వము – రవితో కలిసిన గ్రహములకు అస్తంగతత్వము పట్టును. బుధునకేదోషములేదు. శుక్రునకు కొంచెము తక్కువ. తక్కిన గ్రహములు పూర్తిగా బలహీనములు. అమావాస్యచంద్రుడు నిర్వీర్యుడు.

కుజునితోతక్కిన తారాగ్రహములు కలిసినపుడు గ్రహయుద్ధము జరుగును. అందు ముందు నడుచుగ్రహము విజేత, వెనుకబడిన గ్రహము ఓడిన గ్రహము ఇది మిగుల బలహీనమైనది.

కుజ చంద్రులు కలిసిన చంద్ర మంగళయోగము కలుగును. ఇది మంచిది, చంద్రునితో తారాగ్రహములు కలియుట సమాగమము. దాని వలన ఆ గ్రహము లకు బలము కలుగును. శుభగ్రహములు కలియుట మిగుల మంచిది. పూర్ణచంద్రుడైన మిక్కిలి శుభము.

రెండు గ్రహములు కలిసిన ప్పుడు అందొకటి యోగించుటయు, మరియొకటి యోగింపక పోవుటయు జరుగుచున్నది. ఆ వివరణ ఈ క్రింద తెలుపబడుచున్నది.

రవి బుధులు – బుధుడు యోగించును.
గురు కుజులు – కుజుడు ,,
చంద్ర కుజులు – చంద్రుడు ,,
గురు శనులు – శని ,,
గురు చంద్రులు – చంద్రుడు ,,
గురు బుధులు – బుధుడు ,,
శుక్రచంద్రులు – శుక్రుడు ,,
బుధ చంద్రులు – చంద్రుడు ,,
గురు శుక్రులు – బలవంతుడు ,,

పాపగ్రహముల కలయికలో ఆధిపత్య శుభుడు యోగించును.

27. ఎ) గ్రహములకు అవయవకారకత్వములు -

రవి– నేత్రములు, తల, ఎముకలు, ధైర్యము, తలలోని జబ్బులు నెత్తురు, నోరు

చంద్రుడు – రేతస్సు, హృదయము, ముఖకాంతి Belly, ముఖము, అందము; భుజముల జబ్బులు

కుజుడు – బాహువులు, కోపము, గాయము, వాక్కు

బుధుడు – బుద్ధి; ప్రజ్ఞ, వాక్కు, చర్మము, మెడ,

గురువు – వాక్కు, పెద్దశరీరము, తొడలు, నోరు

శుక్రుడు – దృష్టి, నాసిక, Beauty, కన్నులు, నల్లజుట్టు

శని – ఆయువు, మృత్యువు, చర్మము, అందవికారమైన, అవయవములు, కుంటి, వంకర శరీరము, దీర్ఘవ్యాధులు, వికారమైనజుట్టు

రాహువు – ఎముకలు, క్రిందిచూపు

కేతువు – జ్వరము, గాయము, కడుపునొప్పి, గడ్డలు, వ్రణములు

బి) భావములకు అవయవ కారకత్వములు –

తనుభావము – శరీరము, తల, వెంట్రుకలు, చర్మము

ద్వితీయభావము – గోళ్ళు, నాలుక, కండ్లు, వాక్కు, భుజము

తృతీయభావము – చెవులు, కాళ్ళు, గొంతు, శరీరముయొక్క పెంపు, బొటనవ్రేలు

చతుర్థభావము – హృదయము

పంచమభావము – Mind, belly

షష్ఠభావము – మతిభ్రమణము, గాయములు

సప్తమభావము – Urine

అష్టమభావము – Mental trouble

నవమభావము – సుఖము

దశమభావము – తొడలు

ఏకాదశభావము – మోకాళ్ళు, చెవులు

ద్వాదశభావము – Mental Pain, శరీరగాయములు

28. బంధుత్వకారకులు –

రవి – తండ్రి; చంద్రుడు – తల్లి; కుజుడు – సోదరులు; బుధుడు – మేనమామలు; గురువు – పుత్రులు; శుక్రుడు – భార్య; శని – సేవకులు; రాహువు – మాతామహులు; కేతువు పితామహులు; గురువు – జ్యేష్ఠభ్రాతలు – రాత్రి జన్మించినవారికి శుక్రునకు మాతృకారకత్వమును, శనికి పితృకారకత్వమును, కలుగును.

29. వృత్తికారకత్వము

రవి – ఉద్యోగము, వైద్యము

చంద్రుడు – వ్యవసాయము, వైద్యము, వ్యాపారము, నీటిపై పని

కుజుడు – కఠినమైన ఉత్తరువులిచ్చు శాఖలో ఉద్యోగము, లోహసంబంధమైన పరిశ్రమలలోకాని గనులలోకాని, మిల్లులలోగాని; మిలటరీలోగాని, విద్యుత్శాఖలోగాని ఉద్యోగము, వ్యవసాయము

బుధుడు – గుమాస్తాపని, పుస్తకములు వ్రాయుట, తీర్పుచెప్పుట, నాటకములు, సినిమాలు మున్నగువానిలో నటించుట, వ్యాపారముచేయుట

గురువు – పాండిత్యము, బ్రాహ్మణవృత్తి, టీచరువృత్తి, ముద్రాధికారములేని ఉద్యోగము, వ్యవసాయము (కుజసంబంధము ఉన్నచో)

శుక్రుడు – వ్యవహారము, ప్లీడరు వృత్తి, కవిత్వము చెప్పుట, పాటకచేరీలు చేయుట, శిల్పవిద్య, అధికారముగల రాజకీయోద్యోగము, టీచరువృత్తి,

శని – సేవకావృత్తి, కూలిపని, ఉన్నిబట్టలు, చెప్పులు, వగైరా వ్యాపారములు నూనెలవ్యాపారము, సారాయిపాట, కటికపని మున్నగునవి.

రాహువు – మంచి అధికారము, మోసము, చౌర్యము, చిత్రమైనపనులు

కేతువు – దురాచారము, భిక్షాటనము, సన్యాసము, దేశాటనము, భక్తి, వైరాగ్యము మున్నగునవి,

30. గ్రహదృష్టి—

అన్ని గ్రహములు 3,10 స్థానములను పాద దృష్టిచేతను, 4, 8 స్థానములను అర్ధ దృష్టిచేతను, 5, 9 స్థానములను త్రిపాద దృష్టిచేతను, 7 వ స్థానమును పూర్ణదృష్టిచేతను చూచును.

మతాంతరము – శనిమాత్రము 3, 10 స్థానములను పాదదృష్టిచేతను, కుజుడుమాత్రము 4, 8 స్థానములను అర్ధదృష్టిచేతను గురువుమాత్రము 5, 9

స్థానములను త్రిపాద దృష్టిచేతను, గ్రహములన్నియు 7వ స్థానమును పూర్ణ దృష్టి చేతను చూచును. గురువునకు 3, 11 స్థానములందు. ఆఛ్ఛాదన గలదు.

7 వ స్థానమునందు కంటె శని కుజ, గురువులకు తక్కిన దృష్టులందే బలమెక్కువ. రాహువు గురువువలె 5, 7, 9స్థానములను చూచును

31. జైమిని సాంప్రదాయదృష్టి—

చరరాసులలోని గ్రహములు తమ ముందున్న స్థిరరాశి దప్ప తక్కిన స్థిరరాసులను, అందలి గ్రహములను చూచును.
స్థిరరాసులలోని గ్రహములు తమకు వెనుక నుండు చరరాశితప్ప తక్కిన చరరాసులను అందలి గ్రహములను చూచుమ.

ద్విస్వభావరాసుల యందలి గ్రహములు తక్కినమూడు ద్విస్వభావరాసులను అందలి గ్రహములను చూచును. అనగా 4, 7, 10 స్థానములను చూచును.

32. గ్రహములకు శత్రుత్వ మిత్రత్వములు—

గ్రహము	మిత్రులు	శత్రులు	సములు
రవి	చంద్రుడు గురువు కుజుడు	శని శుక్రుడు	బుధుడు
చంద్రుడు	రవి, బుధుడు		కుజుడు, గురువు శని శుక్రుడు
కుజుడు	రవి, చంద్రుడు, గురువు	బుధుడు	
బుధుడు	రవి, శుక్రుడు	చంద్రుడు	శని, కుజుడు, గురువు
గురువు	రవి, కుజుడు, చంద్రుడు	శుక్రుడు, బుధుడు శని	
శుక్రుడు	శని, బుధుడు	రవి, చంద్రుడు	గురువు, కుజుడు
శని	శుక్రుడు, బుధుడు	రవి, చంద్రుడు, కుజుడు	గురువు

33. తాత్కాలిక మిత్రత్వములు -

ఒకరికొకరు 2, 3, 4, 10, 11, 12 స్థానములలో నుండిన యెడల మిత్రులు, తక్కిన స్థానములందుండిన శత్రువులు,

సహజమైత్రి, తాత్కాలికమైత్రి కలిగినయెడల అధికమిత్రులు అందుకు భిన్నముగానుండిన అధిక శత్రువులు.

34. గ్రహములకు మూల త్రికోణములు -

రవి	:	సింహములో మొదటి 20భా. తక్కినవి స్వక్షేత్రము.
చంద్రుడు	:	వృషభములో మొదటి 3భా. ఉచ్చ. తరువాత 5భా. మూ. త్రి. తక్కినవి స్వక్షేత్రము.
కుజుడు	:	మేషములో మొదటి 18భా.మూ.త్రి. తక్కినవిస్వక్షేత్రము
బుధుడు	:	కన్యలో మొదటి 15ఉచ్చ. పిదప 5భా. మూ. త్రి. తక్కినవి స్వక్షేత్రము.
గురువు	:	ధనస్సులో మొదటి 13భా.మూ.త్రి. తక్కినవిస్వక్షేత్రము.
శుక్రుడు	:	తులలో 10భా. వరకు మూ.త్రి. తక్కినవి స్వక్షేత్రము.
శని	:	కుంభములో మొదటి 20భా.మూ.త్రి. తక్కినవిస్వక్షేత్రము.

మూల త్రికోణములో గ్రహములకు బలమెక్కువ. అందులో శనికి కుంభమునందును, బుధునకు కన్యయందును, రవికిసింహమందును మిక్కిలి బలము.

35. భావకారకత్వములు :

లగ్నము	:	శరీర, జీవాత్మ, త్వక్, చర్మ, మాంస, రుధిర, మేధో మజ్జా, అస్థి, స్నాయు, స్వామి, కర్తృ, అ హం కా ర, కారకములు, పాలిటిక్స, **Hair, Agency, Sleep.**
ద్వితీయ భావము	:	కుటుంబ, నేత్ర, ధన, వాక్, ద్రవిణ, భుజ, విద్యా మారక కారకములు, **Truth and falsehood, trade,** లోభత్వము **Scholarships.**
తృతీయ భావము	:	కనిష్ఠసోదర, విక్రయ, కలి ప్రాబల్య, జ్ఞాతి, దుశ్చిక్య ఉపచయ, పాపజీవన, స్వార్జిత, భ్రాతృజీవిత, స్వల్పయాన, భోజనకారకములు, మతి చాంచల్యము, శరీరపు పెంపు, చిన్నవాహన యోగము, గొప్పపనులుచేపట్టుట.
చతుర్థ భావము	:	మాతృ, సుఖ, జాతి, గృహ బంధువృద్ధి, జల, వాహన, కుటుంబోచ్ఛ్రియ, కంటక, విద్యా, క్షేత్ర, పాతాళ, పర ప్రదేశవాస, ప్రవర్తన, ఆరామ, శిల్పకారకములు,

ప్రయాణము, చిన్నవాహనయోగము, వైద్యము, లేక ఔషధములు, చాడీలుచెప్పుట, Savings, పిత్రార్జితము, C. I. D. , ప్రావీణ్యత, ధాన్యసమృద్ధి, (wet land).

పంచమ భావము : పుత్ర, బుద్ధి, మంత్ర, పాండిత్య, విద్యా, శిల్ప, సాచివ్య, ప్రావీణ్య, హర్ష, జ్ఞాన, వాక్. ప్రాధాన్య కౌశల్య, పుణ్య, కారకములు, తండ్రిచేసిన ధర్మములు, మంత్రిత్వము, యంత్రనిర్మాణశక్తి, భార్యవలన ఆస్తి, వార్తాసంగ్రహము. రచన, వ్యాపారము, పాపపుణ్యవివేచన, తృప్తి, అనువంశక మైన అధికారము- అధికమైన విజ్ఞాన సముపార్జన, ముందుచూపు.

షష్ఠ భావము : అరి, రోగ, ఋణ, దుఃఖ, విపత్, భంగ, దోష, జ్ఞాతి, ఉపచయ, క్షుద్ర, ఉపద్రవ, అనారోగ్య, పీడాకారకములు, అడ్డంకులు, పోటీలు, మేనమామలు, చెడ్డపనులు, పిచ్చి, గడ్డలు, వ్రణములు, సుఖవ్యాధులు, వేడిమి, మానసికవ్యాధి, కంటిజబ్బు, యాచన, దాయాదులవలన, బాధలు, లేదా భాగస్వాములతో సంఘర్షణ సంకెళ్ళు, మూత్రకృచ్ఛ్రము, రక్త విరేచనము, చౌర్యము, దుస్సంఘటనలు, జైలు, ఇతరులతో అభిప్రాయభేదములు.

సప్తమ భావము ; వివాహ, కళత్ర, కామ, మారక, యాన, విదేశయాత్ర, అన్యసంబంధ, సంసార, శృంగార, కేళీ, భోజనసౌఖ్య, శయ్యా సుఖ, విహార, విలాస, వ్యసన, క్రీడా, సంతాన, సౌఖ్య, స్వార్జితధన, సంపాదన, వ్యాపార, కారకములు, సంగీతము, త్రాగుడు, ప్రయాణభంగము, (Mind) చెడిపోవుట (జ్ఞాపకశక్తి తగ్గుట) శత్రువిజయము, దత్తపుత్రుడు, చౌర్యము.

అష్టమ భావము ; ఆయుః, దురిత, కలిదుఃఖ, మృత్యు, జీవన, దారిద్ర్య కారకములు, అపజయము, బంధు మరణదుఃఖము, భూతవైద్యము మొ,॥ మూత్రకృచ్ఛ్రము భార్యను పీడించుట లేదా భార్య వలన పీడింపబడుట సోమరి తనము, అప్పులిచ్చుట, ప్రాణిహింస, దురదృష్ట పరంపర, గవర్నమెంటు శిక్షలు.

నవమ భావము : భాగ్య, పితృ, ధర్మ, తప. గురు, పుణ్య, దైవ, మంత్ర, సుఖ, తీర్థయాత్ర, యాన, స్వధర్మ, పూర్వపుణ్య, ఐశ్వర్య భోగ, ధాన, కారకములు, ప్రవర్తన, మెడిసన్, నిష్కల్మష హృదయము, డిగ్నిటీ, ప్రయాణము, పితృభాగ్యము, కూతురు **Circulation of Money**

దశమ భావము : కర్మ, రాజ్య, వ్యాపార, విభవ, మాన, గౌరవ, జీవన, సత్త్వ, ఆచార, ధనార్జన, ఉద్యోగ, అధికార, వాహన, విదేశయాత్ర, విదేశ నివాసకారకములు, బహుమతులు, సర్కారు మర్యాదలు. **Government service** వ్యవసాయము, డాక్టరు, నీతినియమములు, అదృష్టము కలిసి వచ్చుట, దత్తపుత్రుడు.
గౌరవజీవనము, కీర్తి, బోధన, ముద్రాధికారము,

ఏకాదశ భావము : లాభ, జ్యేష్ఠసోదర, శివదీక్షా, లోకజ్ఞాన, దుర్లాభ, సర్వాదాయ పారివ్రజ్య, విద్యా, సర్వవసులాభ, వ్యాపార, అధికార ప్రాబల్య కారకములు, పినతండ్రులు, మంత్రిత్వము, తెలివితేటలు, బావమరుదులు, వంట, **Painting** లో ప్రావీణ్యత **Practical art** లో నేర్పరితనము.

ద్వాదశ భావము ; దుర్వ్యయ, దుర్వినియోగ, దురుపయోగ, అంత్య, వ్యయ, జీవిత విశేష, మృతి, మోక్ష, దారిద్ర్య, దేహకార్మిక, మారక, రోగకారకములు, జ్ఞానోదయము, జైలు, శత్రు భయము, బాకీలు తీర్చుట, వివాహము కాకపోవుట ఉద్యోగ విరమణ, గాయములు, పోట్లాటలు, స్థలాంతరము, కళత్ర వియోగము,

36. గ్రహకారకత్వములు :

రవి : పితృ, రాజ్య, యజ్ఞ, సువర్ణ, అశ్వ, పద్మరాగ, సింహాసన, రక్తచ్ఛత్ర, తామ్ర, తృణ, భైషజ్య, రక్తశాలుక, శోణాగ్ని, శౌర్య, నేత్ర, వేద, అభిమాన, స్వతంత్రజీవన, అధికార కారకములు, ఆత్మజ్ఞానము, ప్రయాణము, కంటిజబ్బులు, కలప తలనొప్పి, **Public activity**, దీర్ఘకోపము.

చంద్రుడు : మాతృ, మనో, వస్త్ర, జల, కృషి, స్త్రీ విత్త గో, క్షీర, సస్య, వ్రీహి, మణి, శంఖ, జలజ, ధవళాతపత్ర, చామర, శుక్లపుష్టి, వినయ, రసవర్గ, ఫలవర్గ, ధాత్రి, దీప్తి సంతోష, వ్యాపార, ఔషధకారకుడు, తెలివితేటలు, హృదయ వ్యాకోచము, (Spleen) టైఫాయిడ్, పొట్టితనము, ముఖ కాంతి, స్త్రీ దేవతాభక్తి, ఉద్యోగప్రాప్తి, దూరదేశములకుపోవుట, సున్నితవస్త్రధారణ.

కుజుడు : భ్రాతృ, యువరాజ, పిత్తోష్ణ, బాహుబల, సాహస, ధాతు,, ప్రహరణ, వివాద, యుద్ధజయ, మేష, రక్తశాలూక, రుధిర క్రూరబలిదాన, మరు, పర్వత, కాంత, తామ్ర, కనక, ప్రవాళ మాణిక్య, ముద్రాబంధ, దండనీతి, పేవా, దుర్గ, శతఘ్ని, విష కీట, వంశ, ఖాదిర, గంధక, కేసరి, వ్యాఘ్ర, ప్రతాప, యంత్ర కృషి, శస్త్రచికిత్స, క్షేత్ర, ఆరామకారకుడు, విదేశయాత్ర, **Government Service** , పొట్టితనము, గ్రామాధికారము, మూత్ర సం॥ రోగము, సన్నగాఉండుట, యంత్రవాహనారోహణము.

బుధుడు : కౌమార, ప్రజ్ఞా, బుద్ధి, వాణిజ్య, వంచన, యుక్తి, లిపి, గణిత, కావ్య, శిల్ప, తంతువాయ, ముద్ర, మైథున, ప్లవ, సస్య, దహన, వ్యజన, కన్యకా, కోలాహల, శుక, చిత్ర క్రీడా, తాంబూల, పంజర, పలాశ, మాధ్యస్థ, సంధాన, సౌభాగ్య, బంధు, మాతుల, మిత్రకారకుడు, వ్యాపారము, డాక్టరు, మాతృభాషలో సామర్థ్యము, రత్నపరీక్ష, మేనమామలు, వేదాంతము, మాతామహులు, పక్షపాతము లేని వైఖరి.

గురువు : సాచివ్య, మంత్రప్రాధాన్య, వేద, వేదాంత, బ్రాహ్మణ్య, భక్తి, శ్రద్ధ, మేధా, ప్రణవ, పారిశుధ్య, సదాచార, వైష్ణవ, గజ, శిష్ట, కార్తస్వర, సకలజయ, పుత్ర, కీర్తి, గౌరవ, విద్యా, ప్రవచన, పాండిత్య, దేవాగార, ధర్మ, ధన, బాంధవ్య, సంతాన, సౌఖ్యశుభకార్యకారకుడు, పెద్దశరీరము, మనుమలు, వేదాంతము, రాజగౌరవము, దాతృత్వము, వాగ్ధాటి, ఇతరుల మనస్సు తెలిసికొనగలశక్తి, శివభక్తి.

శుక్రుడు : మంత్రిత్వ ప్రాబల్య, మౌక్తిక, స్త్రీభోగ, కుటుంబ, కళత్ర, రజిత, ధవళాంబర, దృష్టి, ప్రకాశ, వృష్టి, పుష్టి, సౌహార్ద్ర, కవిత్వ, కౌశల్య, భోజన, శయ్యా, వినోద, కేళీ, గాన, కామ, పుష్పగంధ, భోగ, సంగీత, శిల్ప, చిత్రకళాకార కుడు, వాహనము, వైశ్య, క్రయవిక్రయములు, నాట్యము, కవిత్వము సంగీతము, fond of joking, ఈదుట, వాద్య సంగీతము, ఐశ్వర్యము, నిజముచెప్పుట, క్రీడాసక్తి, ముద్రాధికారము, జుత్తునెరవకపోవుట, కామశాస్త్రప్రావీణ్యత

శని : ప్రేష్య, దాస్య, బంధన, గ్రహణ, పారిచర్య, కైంకర్య, వాతవ్యాధి, ప్రకృత్య, నైత్య, కుతంత్ర, దుస్సహవాస, కార్యభంగ, కిరాత, వ్యసన, ద్యూత, పాన, మద, తిల తైలభాండ, కుట్టలోహ, నీలవస్త్ర, కంబళ, ఖర, పాదుకా, మౌర్ఖ్య, శిక్షాగార, కష్ట, క్లేశ, ప్రాభవ, శిల్ప, భృతి, ఆయుః, మృతికారకుడు, రోగము, సోమరితనము, కళత్ర సౌఖ్యము, కులహీనత, మానవత్వహీనత, అబద్ధములు చెప్పుట, మలినదుస్తులు, నీచస్నేహము, తంద్రితరపున పని చేయుట, వ్యవసాయవృత్తి, కఠినహృదయము, దీర్ఘబాధలు, అందవికారమైన వెంద్రుకలు, కుక్కలు, చౌర్యము, క్రూర కార్యములుచేయుట.

రాహువు : ఖండన, దండ, ప్రచండ, కాలసర్ప, మ్లేచ్ఛ, ధైర్య, ప్రతాప, ధూమశ్మశాన, తస్కర, భేద, విధవా, వ్యవహార, శిలాకుట్టన, ఘట్టన, రంధ్ర, గర్త వల్మీక, నాడింధమ, ఛర, కిణ్వ, కిణ, వృక్ష, పర్వత, ఘోరామయ, మహోత్పాత, జ్వర అపస్మార, విషూచి, సంకోచ, దేశాటన, వైరాగ్య, బలాత్కార, భ్రష్టత్వ, మిశ్రమహారణ్య ఘోర యుద్ధ, ధనార్జన, పితృ మాతృ కర్మ, సుఖ కష్ట కారకుడు, ఇతరులకు బాధకలుగునట్లు మాట్లాడుట, మతవ్యతిరేకత, జూదము, ఉదరవ్యాధి, పొడుగరితనము, ప్రయాణము, వాహనము, నీచవిద్య, అధికారము,

కేతువు : మత, వైరాగ్య, మూఢభక్తి, పూంద్రచిహ్న, దంభనటన, ప్రతారణ, తీర్థాటన, భిక్షాటన, లోభ, పైశున్య, కలహ, మిత్ర భేద, వికార, పైత్రిక, జ్ఞాన, విప్లవ, శైవదీక్ష, పర్యాయకర్మ,

గృహప్రవేశ, నిధ్యంజన సాధన, చిత్రకర్మ, కీర్తి, ప్రతాప, కుక్షింభరత్వ, మిత్రాభరణ, కాపాలిక, కార్తాంతిక, శాకునిక చికిత్సా, మోక్షకారకుడు, డాక్టరు, కుక్కలు, కోళ్ళు, గంగాస్నానము, మంత్రశక్తి మౌనవ్రతము, వేదాంతము, ఐహిక సుఖములు, అదృష్టము, ప్రాపంచికసుఖము నుండి దూరముగా నుండుట, ఉదరరోగము, వ్రణములు, మొ॥ అరెస్టు వారంటు, అర్డరులను తిరస్కరించుట, హీనజాతులతో కలసితిరుగుట,

37. గ్రహములకు అవస్థలు :

1. దీప్తావస్థ – ఉచ్చమూల త్రికోణములందున్న గ్రహము
2. స్వస్థావస్థ – స్వక్షేత్రమందుండుట,
3. శాలతావస్థ – శుభవర్గమందుండుట,
4. ముదితావస్థ – మిత్రక్షేత్రమందుండుట
5. శక్తావస్థ – వక్రించియుండుట
7. పీడావస్థ – ధాశ్యంతనవాంశ మందుండుట
7. దీనావస్థ – శత్రుక్షేత్రమందుడుట
8. వికలావస్థ – అస్థంగతత్వమునొందుట
9, ఖలావస్థ – నీచాంశనుగాని, నీచరాశిని గాని పొందుట,
10, భీతావస్థ – అతిచారమందుడుట

ఫలితము పేరును బట్టి గ్రహింపవచ్చును.

38. పాశభుజంగ నిగళములు :

1. గ్రహములు చరరాశులలో మొదటి మూడుపాదములందున్నయెడల, పాశముపట్టును.

2. స్థిరరాసులలో మధ్య మూడుపాదములందున్న యెడల, భుజంగము పట్టును.

3. ద్వి స్వభావరాసులలో చివరమూడు పాదములందున్న నిగళము పట్టును.

అర్గళము వలెనే యీ స్థితి గ్రహబలమును తగ్గించును.

39. కాలసర్పయోగము :

గ్రహములన్నియు రాహు, కేతువుల మధ్యనుండుట. ఇందు మతభేదములు గలవు కేతురాహువులమధ్య నున్న యీ యోగము కాదనియు, దోషములేదనియు కొందరుచెప్పుదురు కాని, ఎటులున్నను యిది దుర్యోగమే. లగ్నముగాని ఆరూఢము గాని, కారకాంశ రాశిగాని, ఆరాహు కేతువుల మధ్య పడకపోవుటగాని, ఇతర యోగములు ప్రబలముగా గాని ఉండుట తటస్థించినచో ఆదోషము చాలా వరకు తగ్గును. ఆగ్రహములు 1, 7 మధ్య నున్నచో జీవిత ప్రథమ భాగములో అచ్చటి గ్రహముల బలమును, యోగకారకత్వమును బట్టి మంచి చెడ్డలు జరుగును. 7, 12 మధ్యనున్నచో జీవితము యొక్క రెండవభాగములో జరుగును. ఇతర యోగములు లేనపుడు కేవలము ఈ యోగము పట్టిన జాతకులు కష్టజీవులు, దేశ ద్రిమ్మరులు, సుఖహీనులు, అవివాహితులు, ఉద్యోగహీనులు, నిర్ధనులు, చెడ్డ పనులు చేయువారు. విద్యాహీనులనగుదురు. 33సం॥ దాటిన ఈ దోషముతగ్గును.

40. షష్టాష్టకము –

ఒక గ్రహమునకు మరియొక గ్రహము షష్ఠమందుండిన ఆగ్రహమునకు ఈ గ్రహము అష్టమందుండును. దీనినేషష్టాష్టకమందురు. ఇట్లున్న గ్రహముల దశలో మరియొకదాని అంతర్దశవచ్చినపుడు దుష్ఫలితములు గలుగును. ఆగ్రహ ములు మిత్రులో, యోగకారకులో అయినపుడు చెడు ఫలితములుండవు. యోగ ముండకపోవచ్చును. జీవితము వెనుకటివలెనే జరుగును.

41. సమసప్తకము –

ఒకగ్రహమునకు మరియొకటి సప్తమమందుండుట. అప్పుడా గ్రహములు ఒకదాని నొకటి పూర్ణదృష్టితో చూచుకొనును. ఆగ్రహములు రెండును సహజ శుభులో, సహజపాపులో లేదా అందొకడు శుభుడు, మరియొకడు పాపుడు అయి యున్నాడో చూచి వారి బలాబలమును బట్టి ఫలితమును నిర్ణయించుకొనవలెను.

42. అర్గళము –

ఏభావమునకైనను, ఏగ్రహమునకైనను ద్విర్ద్వాదశములందుగాని, తృతీ యైకాదశములందుగాని, చతురదశమములందుగాని, పంచమ నవమములందుగాని, షష్ఠద్వాదశమములందుగాని, తృతీయాష్టమములందుగాని, శుభగ్రహసామ్యముకలిగిన శుభార్గళమనియు పాపగ్రహసామ్యము గలిగిన పాపార్గళమనియు గుర్తింపవలెను. ఈ గ్రహసామ్యమును గుర్తించినపుడు అవి ఒక్కొక్కటిగానున్నవో, జతలుగా

పాపార్గళము పట్టిన గ్రహము యోగకారక గ్రహమైనను, యోగము నీయ జాలదు. యోగకారక గ్రహము కానిచో కష్ట ఫలితములనిచ్చును. అట్లే పాపార్గళము పట్టిన భావము యొక్క ఫలితములను స్వల్పముగావేయుండును.

43. ఆరోహణ అవరోహణ క్రమము :

గ్రహములు ఉచ్చరాశిని వదలి నీచాభి ముఖముగా పోవునపుడు అవరోహణ క్రమమనియు, నీచరాశిని వదలి ఉచ్చాభి ముఖముగా పోవునపుడు ఆరోహణక్రమమనియు చెప్పుదురు. కొందరు 1 నుండి 6 వ స్థానముపరకును ఆరోహణమనియు, 7 నుండి 12 వరకు అవరోహణమనియు చెప్పుదురు. ఆ నామమును బట్టి గ్రహములను తెలిసికొనవచ్చును.

ఉచ్చాంశనుగాని, నీచాంశనుగాని దాటినపుడు ఆరాశియందున్నను, ఆగ్రహమును ఉచ్చయనిగాని, నీచయనిగాని నిర్ణయింపరాదు. ఇది గమనింపనిచో ఫలితము సరిగా నుండదు.

44. ద్విగ్రహసంయోగము :

ఒక్కొక్క రాశియందు రెండుగాని మూడుగాని గ్రహములు తఱచుగా కలపియుండుట గమనింపవలయును. ద్విగ్రహ సంయోగమువలన గలుగు ఫలితము లేవియని చెప్పబడువో అవి సాధారణమైనవని అన్ని భావములందును అన్ని లగ్నములందును ఒకేవిధముగా నుండవని, తెలిసికొనవలెను. ఒక లగ్నమునకు ఒక స్థానము నందు శుభఫలితము నిచ్చిన గ్రహములు అదే లగ్నమున మరియొక స్థానమందున్నపుడు గాని, లేదా మరియొకలగ్నమునకు, అదే స్థానమందున్నపుడు గాని ఒకే విధమైన ఫలితమునీయవు. స్థితిని బట్టియు, అధిపత్యమును బట్టియు ఆగ్రహముల బలమునందును, యోగమునందును చాల మార్పులుండుటయే అందులకు కారణము.

45. త్రిగ్రహాది సంయోగము :

మూడు గ్రహములు కలిసియున్నపుడును, నాలుగు గ్రహములు కలిసియున్నపుడును, రెండేసి గ్రహములుగా గ్రహించి ద్విగ్రహ యోగ ఫలితములు చెప్పరాదు, అట్లు చెప్పిన ఫలితములు సరిగా జరుగవు. పైన చెప్పబడిన కారణములు దీనికిగూడ సరిపోవును.

ఉదా :- కుజ చంద్ర శుక్రులు కలిపియున్నపుడు, చంద్ర మంగళ యోగముగాను, శుక్ర చంద్రయోగముగాను గ్రహించి ఫలితములు చెప్పిన అవి సరిగా

ఉండకపోవచ్చును. అట్లే, 1, 4, 9 అధిపతులు కలిసినపుడు మంచియోగమని చెప్పినను మూడు గ్రహములుగా కలిసియున్నపుడు మాత్రమే అది బాగుగా యోగించును. కాని రెండు గ్రహములే కలిసియుండి అందొకనికి రెండు అధిపత్యములున్న పూర్తియోగమునీయజాలదు.

ఇదే విధముగా అన్నిటికంటే మిక్కిలి అవయోగముగా భావింపబడుచున్న అష్టమ భాగ్యాధిపతులు సంబంధమున్నపుడు అందొకనికి పట్టిన మరియొక అధిపత్యమును, కలిసియున్న గ్రహమును దానికి పట్టిన ద్వితీయాధిపత్యమును, స్థితిని గూడ గమనించి ఆ అవయోగముయొక్క బలములోని హెచ్చు తగ్గులను గుర్తింపవలెను. భావాంత్య గ్రహముగాని రాశ్యాంత నవాంశ స్థిత గ్రహము గాని పూర్తి బలము కలిగి యుండదు. అందుచేతనది. ప్రబల యోగ కారక గ్రహమైనను తగినంత యోగము నీయలేదు గ్రహసంయోగమునందు ఆ రెండు గ్రహముల మధ్యగల దూరమును గూడ గమనింపవలెను. రెండిటి మధ్య దూరము 15 భాగములకు మించియున్నయెడల అసంయోగమునకు ప్రాధాన్యత తగ్గును.

కొన్ని జాతకములలో 4, 5, 6, 7, 8 గ్రహములు ఒకేరాశియందు కలిసి యుండును. అందు 4 గ్రహములు కలిసి యున్నపుడు వానిలో రాహుకేతువులలో నెవరున్నను చాతుర్గ్రహ కూటమిగా భావించి ఫలితములు చెప్పుట మంచిదికాదు.

రవితో మూడు గ్రహములు కలిసినపుడు అస్తంగతత్వముచే వాని బలము తగ్గును, కనుక చాతుర్గ్రహ కూటమియొక్క ఫలితము సరిగానుండదు.

చంద్రునితో మూడుగ్రహములు కలిసియున్నపుడును, నాలుగు తారా గ్రహములు కలిసి యున్నపుడును ఆగ్రహకూటమి యొక్క యోగఫలమును గూర్చి ఆలోచింపవలెను. 5, 6, 7, 8 గ్రహముల కూడికలో రాహుకేతువులున్నను అస్తంగతత్వమున్నను, లెక్కలోనికి తీసికొనవచ్చును.

చాతుర్గ్రహకూటమి రవికి ద్వితీయమందుగాని ద్వాదశ మందుగాని పట్టినను ఎక్కువ యోగదాయకము గాదు. ఆస్థానమందుండు గ్రహములు అతి శీఘ్రగాములగుటయే దానికి హేతువు.

46. రాసులకు ప్రత్యేక సంజ్ఞలు :

కేంద్రములు – 1, 4, 7, 10 స్థానములు
కోణములు – 1, 5, 9 స్థానములు

పణఫరములు – 2, 5, 8, 11, కేంద్రముల తరువాత స్థానములు
ఆపోక్లిమములు – 3, 6, 9, 12, పణఫరముల తరువాత స్థానములు
ఉపచయములు – 3, 6, 10, 11, స్థానములు
త్రిషడాయములు – 3, 6, 11, స్థానములు
త్రికము – 6, 8, 12 ,,

రవికి రెండవ యిల్లు వేశి యనబడును. ఈ స్థానమున శుభ గ్రహము లుండుట మంచిది అందువలన పలుకుబడి, సుఖము, ధనము నిలుచుట మున్నగునవి కలుగును పాపగ్రహస్థితి చేత కష్టజీవులు, దుఃఖితులు ఒకప్పుడంగలోపము గల వారు నగుదురు.

ద్వితీయ ప్రకరణము

గ్రహబలము

1. గ్రహములకు షడ్బలములు —

ఎ) నైసర్గికబలము – శని, కుజ, బుధ, గురు, శుక్ర, చంద్ర, రవులు వరుసగా బలాధికులు.

బి) దిక్బలము – గురు బుధులులగ్నమందు బలవంతులు. కుజరవులు దశమ మందును, శుక్ర చంద్రులు చతుర్థ మందును బలవంతులు. ఈ చెప్పబడిన స్థానములకు వీరు సప్తమమందుండిన బలహీనులు,

సి) కాలబలము – కుజ చంద్ర శనులు రాత్రి బలవంతులు. రవి శుక్ర గురువులు పగలు బలవంతులు. బుధుడు రాత్రింబవళ్లు బలవంతుడు.

డి) చేష్టాబలము – గ్రహములు రవితోగలిసిన అసంగతత్వము, తారా గ్రహములు చంద్రునితోకలిసిన సమాగమము, వక్రత్వము పట్టినను బలమే. రవి ఉత్తరాయణమున, చంద్రుడుదక్షిణాయనమున బలవంతులు. కుజునిలో తారాగ్రహము కలియుట గ్రహయుద్ధము. అందు ముందు నడచు గ్రహము గెలిచినది. ఆగ్రహమునకు బలమెక్కువ.

ఇ) స్థానబలము – ఉచ్చ, మూలత్రికోణ , స్వక్షేత్ర, మిత్రక్షేత్రము లను తదంశములను పొందిన గ్రహములును, షోడశవర్గులో ఎక్కువ శుభాంశలను పొందిన గ్రహమును, ఆరోహణక్రమములోనున్న గ్రహము లను, అష్టవర్గులో ఎక్కువ బిందువులు పొందిన గ్రహములును స్థాన బలముగలవి.

ఎఫ్) దృగ్బలము – శుభగ్రహవీక్షణముగల గ్రహములు దృగ్బలము గలవి.

ఆధిపత్యము ఏదైనను సహజశుభగ్రహములగు గురు, శుక్ర, పూర్ణచంద్ర, బుధులు (పాపయుతుడుగాని బుధుడు) తాము చూచుచున్న భావములకును, భావాధిపతులకును బలము గలిగించుదురు.

గ్రహములకు షడ్బలములతోబాటు అవస్థలు, సమయములు, షోడశాంశలు గూడ తెలిసికొని గ్రహబలము నిర్ణయించి ఫలితమును చెప్పవలెను.

2. గ్రహములకు షడ్వర్గాదుల శుభత్వము –

సాధారణముగా గ్రహములకు షడ్వర్గులు మాత్రమే కట్టి బలము నిర్ణయించుచున్నారు. కాని షోడశవర్గులు కట్టుట మంచిది. షడ్వర్గు కట్టినపుడు అందు నాలుగుగాని అంతకంటే ఎక్కువగాని, షోడశవర్గులు కట్టినపుడు 9 గాని అంతకంటె ఎక్కువగాని శుభములైన ఆ గ్రహము శుభమునిచ్చును. అభావమునకు శుభత్వముగలుగును. ఒక గ్రహము రాశి, అంశ చక్రములందొకే రాశి యందున్న వర్గోత్తమాంశయని చెప్పుదురు. ఇది ఆగ్రహమునకు బలముకలిగించును. ఏ గ్రహమైనను స్వనవాంశలను పొందిన బలవంతము. ఉచ్చాంశను పొందుట మిగుల బలము, నీచ, శత్రుంశలను పొందుట మిగుల బలహీనము అట్టి గ్రహములు తమ దశలయందు కష్టనష్టములను, దుఃఖమును కలుగజేయును. ఏ లగ్నమునందైనను, ఆలగ్నాధిపతి నిలుచుటగాని లేదా ఆలగ్నమును చూచుటగాని శుభము. గురు బుధులందొకరుగాని, ఇద్దరుగాని లగ్నమందు నిల్చుటగాని చూచుటగాని శుభమే. వీరుగాక ఇతర శుభగ్రహసంబంధము లగ్నమునకున్న మధ్యమము. పాపగ్రహ సంబంధమున్న అధమము.

3. కేంద్రాదులందలి గ్రహబలము –

కేంద్రములందున్న గ్రహములు బలవంతములు. పణపరములందున్న వారు మధ్యమ బలులు. ఆపోక్లిమములందున్న వారు బలహీనులు. కన్య, తుల ధనస్సుయొక్క ప్రథమభాగము, మిథునము, కుంభము లగ్నములగుట మంచిది. కర్కాటము మకరముయొక్క రెండవ భాగము మీనము చతుర్థముగుట శుభము. మేష, వృషభ, సింహములు. ధనస్సు యొక్క రెండవభాగము. మకరముయొక్క పూర్వభాగము దశమస్థానమునైన బలము. వృశ్చికము సప్తమస్థానమైన బలము. గ్రహములకు మూల త్రికోణము అందు బలమెక్కువ. అందుశనికి కుంభమందును, రవికి సింహమందును బుధునకు కన్యయందును మిగుల బలము.

4. దృశ్యాదృశ్య చక్రము :

లగ్నము మొదలు సప్తమస్థానము వరకు గలరాశి చక్రమును అదృశ్యార్ధ చక్రమనియు, సప్తమమునుండి ద్వాదశస్థానము వరకుగల రాశి చక్రమును దృశ్యార్థ చక్రమనియు వ్యవహరింతురు.

గ్రహములు దృశ్యార్థ గోళములోనున్నపుడు. జాతకుని జీవితము యొక్క ద్వితీయార్థ మందును. అదృశ్యార్థ గోళమందున్నపుడు జీవిత పూర్వార్థ మందును యోగించును. రెండుభాగములందును, ఉన్నపుడు జాతకుని జీవితమంతయు నొకే విధముగా జరుగును. దృశ్యార్థ గోళమందలి భావములును, తదధిపతులును బలవంతులు. అందుచేత గ్రహసంయోగముకాని, పరివర్తనముగాని కలుగునపుడు ఈ రెండుగోళముల యందలి గ్రహములకు పరస్పర సంబంధమున్నపుడు మంచి యోగము

ఉదా — చతుర్థ భాగ్యాధిపతుల యొక్కయు, పంచమ రాజ్యాధి పతుల యొక్కయు కలయిక బలమైనది. వారుకలిసి అందే స్థానమందున్నను యోగమే. ఉత్తమ కేంద్ర కోణాధిపతులగు నవమ దశమాధిపతుల సంయోగముగాని పరివర్తనముగాని ఎంత గొప్పయోగమని వర్ణించినను వారు లగ్న ద్వితీయ, చతుర్థ పంచమ స్థానములందున్న మిక్కిలి యోగప్రదులు. ద్వితీయ రాజ్యాధిపతుల పరివర్తనముగాని వారిద్దరు కలిసి ద్వితీయ మందుండుట గాని గొప్ప అదృష్ట యోగము.

ద్వితీయ లాభాధిపతులకు పరివర్తనము గలుగుట మంచి ధనయోగము, వారిద్దరు కలిసి ద్వితీయమందుండుట కంటె లాభమందుండుట ఎక్కువయోగము. రెండు గోళములయందలి స్థానములనుపోల్చి చూచినచో వాని బలాబలములు గోచరించును లగ్నమునకు రెండు వైపులనుండు ద్వితీయ, ద్వాదశ స్థానములు రెండును, మారకస్థానములే అయినను, ద్వాదశస్థానము వలన జాతకుని పూర్వ భవిష్యజ్జన్మ విషయములను, పుణ్యపాప లోకమోక్ష ప్రాప్తులను గూడ తెలిసికొన వచ్చును.

తృతీయ లాభములు స్వార్జిత ధన సంపాదనకు అనుకూలమైనవే. అయినను తృతీయము కష్టపడి సంపాదించుటకు కారణము. లాభస్థానము సులభముగా పలు విధములైన లాభప్రాప్తికి హేతువు.

చతుర్థ దశమములు కేంద్రములైనను. దశమము ఉత్తమ కేంద్రము.

పంచమ భాగ్యములు రెండును పుణ్యరాసులైనప్పటికి భాగ్యస్థానము అదృష్ట స్థానము.

షష్టాష్టమములు పాపస్థానములైనను అష్టమ పాపత్వము తక్కువ.

అందువలననే ఏకాధిపత్యముగలరవి, చంద్రులకును, లగ్నాష్టమాధిపత్యములు రెండునుగల కుజశుక్రులకును, అష్టమాధిపత్యదోషము లేదని చెప్పబడినది.

పైన చెప్పిన వ్యయభావమునకు జైమిని ప్రాధాన్యత నిచ్చుట అనగా ఉపపదమునకు ప్రాధాన్యత గలుగుట గమనార్హము

5. అష్టక వర్గబలము :

అష్టక వర్గునందు ఎక్కువ బిందువులు వచ్చిన గ్రహమునకు, భావమునకు బలమెక్కువ ఏ గ్రహమునకు 5 అంతకంటె ఎక్కువ బిందు వులు వచ్చునో ఆ గ్రహము ఆ జాతకమునందు బలవంతుడగుటయే గాక గోచారరీత్యా ఆయా రాసులకు వచ్చినపుడు తన అష్టక వర్గులోని బిందువులను బట్టి, శుభ పావ ఫలముల నిచ్చును, సర్వాష్టక వర్గునందు దృశ్యార్థగోళమందలి 9, 10, 11 స్థానములకు వచ్చిన బిందు సంఖ్యకే ప్రాధాన్యతనిచ్చి యోగము చెప్పబడుచున్నది, వక్రించిన గ్రహమునకు బలమెక్కువయని చెప్పబడినను జైమిని దీనిని నపయోగముగా గ్రహించెను. కాని ప్రాధాన్యత నీయలేదు.

పాపగ్రహమునకు వక్రత్వము బలమని కొందరు చెప్పుదురు. కాని యోగ దాయకముగా అనుభవములో లేదు. శుభునకు వక్రత్వము కలిగినపుడు జాతకునకు కొంత చురుకుదనమును, ఉద్రేకమును, శీఘ్రనిర్ణయమును, గలిగించుటయేగాక యోగముగూడ నిచ్చును.

అస్తంగత దోషము గురువున కెక్కువ. కుజునకు గూడనెక్కువే. రవి చంద్రుల కలయికలో చంద్రుడు పూర్తిగా నిర్వీర్యుడు. రవి శనుల కలయికలో స్థానమునుబట్టి గ్రహబలమును గ్రహింపవలెను.

ఉదా :- సింహములోగాని, మేషములోగాని కలిసిన రవి బలవంతుడు. మకర కుంభ తులారాసులలో కలిసిన శని బలవంతుడు. ఇతర రాసులయందు కలిసినపుడు వారిద్దరిలో నెవరికది మిత్ర క్షేత్రమో వానికి బలము కలుగును.

రవి కుజుల కలయికలో ఇద్దరు ఒకే నక్షత్ర పాద మందుండనిచో కుజుడు గూడ కొంత యోగించును. లేకున్న యోగింపడు. సింహ లగ్నమునకు చతుర్థ నవమాధి పత్యమును, కర్కాటకమునకు పంచమ రాజ్యాధి పత్యమును పట్టినను, కుజుడు పై విధముగా రవితో కలిసి యున్నపుడు యోగ మీయ జాలడు.

రవి శుక్రులు కలిసినపుడు శుక్రునకు అస్తంగతత్వ దోషము తక్కువ యగుట చేతను, వారిరువురు శత్రువులగుట చేతను, శుక్రుడు గూడ కొంత

యోగించును. ఏ గ్రహమైనను అతిచార మందు గాని, స్థంభనలో గాని ఉన్నపుడును, పాపార్గళము పట్టినపుడును యోగింపదు.

6. జ్యోతిష్కులు గుర్తింప వలసిన మరికొన్ని విషయములు—

జాతక ఫలితములు చెప్పువారు గ్రహములకు, రాసులకుగల భావములకు గల కారాకత్వాదులను, శత్రుత్వ మిత్రత్వములను, కేంద్రకోణాది సాంకేతిక సంజ్ఞా విశేషములను, స్వక్షేత్ర మూల త్రికోణ ఉచ్చ నీచాదులను, గ్రహస్ఫుట భావ స్ఫుటములను, ఉడు దశాక్రమమును, షష్టాష్టక పాశ భుజంగ నిగళములను, ఇంకను గ్రహముల యొక్కయు. రాసుల యొక్కయు కుల వర్ణాదులను ముందుగా తెలిసి కొని యుండి పిదప ఇందు వివరింప బడిన విశేష విషయములను గ్రహించి గ్రహముల యొక్కయు భావముల యొక్కయు నిజమైన బలమును తెలిసి కొని ఫలితములు చెప్పినచో అందు ఎక్కువ భాగము నిజమగుట తటస్థించును. ఏ రెండు జాతక చక్రములందైనను, గ్రహ సంయోగమును, స్థితియును సమముగా నున్నను ఫలితములు వేరుగా నుండును. ఒకరికి యోగించిన గ్రహము మరి యొకనికి యోగింపక పోవుటయు గలదు. అందులకు కారణము ఇందు వ్రాయబడిన విషయములను చదివి గ్రహింపవచ్చును. జాతకముయొక్క స్థాయిని బట్టి కూడా సమాన గ్రహయోగములలో భేదములుండును. జాతక చక్రమును చేతికి తీసుకొనగనే ముందు యీ క్రింద చెప్పబడు యోగములు పట్టినవో లేదో చూచి అందుపట్టిన యోగ సంఖ్యాధిక్యతనుబట్టి జాతకుని Status ను నిర్ణయించుకొని గ్రహబలమును తెలిసికొని ఫలితములు చెప్పబూనవలెను.

7. జాతకుని Status నిర్ణయము :

జాతకుని **Status** నిర్ణయించుటకు ఈ క్రిందినానిని గమనింప వలెను.

1. గ్రహములన్నియు 5 రాసులలోనుండుట లేదా 6, 7, 8 రాసులలోనుండుట (ఇట్లున్నప్పుడు వరుసగా నుండుట మంచిది.)

2. వరుసగానైనను కాకున్నను 8 గ్రహములు నాల్గురాసులలో నుండగా అందొకటి లగ్నమైయుండుట.

3. గ్రహమాలికా యోగము.

4. పదమాలికా యోగము.

5. ఆరుగురు ఆరూఢాధిపతులు కలిసి ఏదోయొక పదమందుండుట.

6. ఆరూఢ ద్వితీయము రాజ్యారూఢమగుట.

7. ఆరూఢ రాజ్యారూఢములకు; ఆరూఢ ఉపపదములకు, భాగ్యారూఢ రాజ్యారూఢములకు షష్టాష్టకము పట్టకుండుట.

8. దశమాధిపతి ద్వితీయమందుండుట.

9. భాగ్య రాజ్యాధిపతులయొక్కగాని, పంచమ రాజ్యాధిపతులయొక్కగాని పరివర్తనము లేదా కలయిక.

10. లగ్న, ద్వితీయ, చతుర్థ, పంచమ, సప్తమ, భాగ్య, రాజ్య, లాభాధిపతుల లోనే యిద్దరికైనను పరివర్తనము గలుగుట.

11. పంచమాధిపతికి షష్ఠ సంబంధమును, నవమాధిపతికి అష్టమ సంబంధమును, రాజ్యాధిపతికి లాభ సంబంధమును లేకుండుట.

12. లగ్న, చంద్రలగ్న, కారకలగ్న, ఆరూఢ, ఉపపదములకు 1, 5, 9 స్థానము లందు పాపులు నిల్వకుండుట.

13. లగ్నాధిపతికిగాని, కారకునికిగాని పాపసంబంధము లేకుండుట.

14. ఉపపదమందును. తద్ద్వితీయమునందును కేవలము పాపులు నిల్వకుండుట (శుభపాప మిశ్రమైన దోషము తక్కువ).

15. బుధాదిత్యయోగము.

16. గురుబుధయోగము.

17. చంద్ర, శుక్రులకు ఇతరేతర తృతీయైకాదశస్థితి.

18. శుక్ర, చంద్ర, గురు, కేతువులు ఏ వరుసలోనైనను ఒకరినొకరు తృతీయ మునందుండుట.

19. చంద్రమంగళయోగము.

20. కేసరీయోగము (చంద్రకేంద్రమున గురువుండుట)

21. గజకేసరీయోగము (గురు చంద్రుల సమసప్తకము)

22. శని చంద్రుల కలయికగాని, సమసప్తకము గాని పట్టకుండుట.

23. చంద్రునకైనను, లగ్నమునకైనను ఉపచయములందు. శుభులుండుట

24. ఉచ్ఛస్వక్షేత్రములందు 3 గ్రహములైననుండి వానికి నీచ శత్రంశలు పట్టకుండుట.

25. గ్రహములకు షష్టాష్టకస్థితి లేకుండుట.

26. ఉచ్ఛస్వక్షేత్రస్థితి లేకున్నప ఏగ్రహమునకును నీచస్థితి, నీచాంశస్థితి పట్టకుండుట.

27. సునఫా, అనఫా, ధురు ధురాయోగములందొకటి యుండుట

28. లగ్నాధియోగముగాని, చంద్రాధియోగము గాని కలుగుట. (ఆగురు బుధ, శుక్రులతో పాపులు కలిసియున్న యోగ బలముతగ్గును.)

29. 5 లేక ఆరు గ్రహములు చంద్రుని చూచుట.

30. శు భ వే శి

31, సహజశుభులకు పాప సంబంధము కలుగకుండుట.

32. కాలసర్పయోగము లేకుండుట.

33. శుభగ్రహములు జతలుగా గూడియుండుట.

34. శుక్ర శనులకు సమసప్తకము గలుగుట.

35. పాపగ్రహములు జతలుగా కేంద్రకోణములందు గాని, ద్వితీయమందుగాని, లేకుండుట.

ఈ యోగములు స్త్రీ జాతకము నందున్నచో సందర్భమును బట్టి భర్తకో, జాతకురాలికో అన్వయింపవలెను.

8. కొన్ని నాభస యోగములు :

వరాహమిహిరునిచే చెప్పబడిన నాభసయోగములలో అనుభవ పూర్వకమైనవియు, ముఖ్యమైనవియు, నగు కొన్నియోగములు వ్రాయబడుచున్నవి.

ఈ యోగముల సంఖ్యాధిక్యతను బట్టి జాతకుడు సుఖియు, పలుకుబడి గలవాడును, అదృష్టవంతుడును, పేరు ప్రఖ్యాతులు గలవాడును, ధనవంతుడును, బంధువృద్ధి గలవాడును, వాహనయోగముగలవాడును, గృహ క్షేత్రారామములు గలవాడును, ధర్మాత్ముడును కాగలడు.

1. కుసుమయోగము – లగ్నమున గురువు, 7 ట చంద్రుడు, 2 ట రవి.

2. చాపయోగము – చతుర్ధ దశమాధిపతులు పరివర్తనము చెందగా లగ్నాధిపతి ఉచ్చయందుండుట.

3. శివయోగము – 5, 9, 10 స్థానాధిపతులకు పరివర్తనము.

4. ఇంద్రయోగము – 5, 11 స్థానాధిపతులు పరివర్తనము చెందగా అందొకనితో చంద్రుడు కలిసియుండుట.

5. అమరకయోగము – 7, 9 స్థానాధిపతులు పరివర్తనము చెందుట.

6. అధ్యక్షయోగము లేక లగ్నాధియోగము – లగ్నమునకు 6, 7, 8 స్థానము లందు శుభులుండుట.

7. ఇష్టపాలయోగము – 3, 6, 8, 12 స్థానములందుగాక తక్కిన స్థానములందే గ్రహములన్నియు నిలుచుట.

8. రాజయోగము – 3 గ్రహములు ఉచ్చయందుగాని, 4, 5 గ్రహములు నీచయందుగాని ఉండుట.

9. రాజపదయోగము–లగ్నాధిపతి, చంద్రుడు వర్గోత్తమాంశను పొందియుండగా అందొకనిని 4 లేక 5 గ్రహములు చూచుట.

10. శృంగాటక యోగము – 1, 5, 9 స్థానములందు శుభులుండుట.

11. లోచనయోగము లేక త్రిలోచన యోగము – రవి, కుజ, చంద్రులు బల వంతులై మూడు కోణములందుండుట.

12. యూపయోగము – 1, 2, 3, 4 స్థానములందే 8 గ్రహములుండుట.

13. సముద్రయోగము – గ్రహములన్నియు సరిరాసులందుండుట.

14. చక్రయోగము – గ్రహములన్నియు బేసిరాసులందుండుట.

15. కేదారయోగము – 8 గ్రహములు నాలుగు జతలుగా నుండుట లేక నాలుగు రాసులందుండుట.

16. ఉపచయయోగము – శుభగ్రహములన్నియు ఉపచయములందుండుట.

17. జయయోగము – షష్ఠాధిపతి నీచయందును, దశమాధిపతి ఉచ్ఛయందును ఉండగా లగ్నాధిపతి బలవంతుడై యుండుట.

18. చక్రయోగము – లగ్నకేంద్రమున, ఉచ్ఛయందుగాని, మూల త్రికోణము నందుగాని కుజుడుండుట.

19. హంసయోగము – పై విధముగా గురువుండుట.

20. భద్రయోగము – పై విధముగా బుధుడుండుట.

21. మాలవ్యయోగము – పై విధముగా శుక్రుడుండుట.

22. శశకయోగము – పై విధముగా శనియుండుట.

23. చంద్రాధియోగము – చంద్రునకు 6, 7, 8 స్థానములందు గురు, బుధ, శుక్రులుండుట.

24. లగ్నాధియోగము – పై శుభులు లగ్నము నుండి 6, 7, 8 స్థానములందుండుట

25. అమలయోగము – లగ్నమునకుగాని, చంద్రునకు గానీ 10 ట శుభుడుండుట

26. గజకేసరీయోగము – గురు చంద్రులు సమసప్తకము.

27. సునఫాయోగము – చంద్ర ద్వితీయమున తారాగ్రహముండుట.

28. అనఫాయోగము – చంద్ర ద్వాదశమున తారాగ్రహముండుట.

29. ధురుధురాయోగము– చంద్రునకు ద్విర్ద్వాదశములందు తారాగ్రహములుండుట

30. శుభవేశి – రవికి ద్వితీయమున శుభులుండుట,

31. శుభవాశి – రవికి ద్వాదశమున శుభులుండుట.

32. ఉభయ చరిక – రవికి ఉభయపార్శ్వములలందును శుభులుండుట.

33. శుభయోగము – లగ్నమున శుభులు ఇద్దరు గాని ముగ్గురు గాని, నిల్చుట.

34. శుభకర్తరీయోగము – లగ్నమునకు శుభార్గళము పట్టుట

35, కాహళయోగము – ఉచ్ఛయందున్న చతుర్థాధిపతిని, పంచమాధిపతి చూచుట.

36. మాలికాయోగము – గ్రహములన్నియు లగ్నము నుండి సప్తమస్థానము వరకు వరుసగా నుండుట లేదా ఎచటినుండి యున్నను అందొకటి లగ్నమగుట.

37. వీణాయోగము – గ్రహములన్నియు 7 రాసులలో నుండుట.

38, పాశయోగము – 7 గ్రహములు 5 రాసులతో నుండుట.

39. శూలయోగము – 7 గ్రహములు 3 రాసులలో నుండుట.

40. యుగయోగము – 7 గ్రహములు 2 రాసులలో నుండును.

41. పంచానన యోగము – 9 గ్ర హ ము లు పై వరుసలో నైనను వ రుస తప్పియైనను 5 రాసులలో నుండుట.

భావ, కారక, భావాధిపతులు కలియుట ఆ భావమునకు బలము అయితేవారు కేంద్ర, కోణములందుగాని, 2, 11 స్థానము లందు గాని ఉండుట మంచిది.

గురు, చంద్రులకు, షష్ఠాష్టకము పట్టరాదదు. కేంద్ర కోణములైనను, తృతీయ లాభములైనను కావలెను.

పాపులుగాని, శుభులుగాని లాభసిత గ్రహములు యోగించును. అవి ఉచ్ఛయందున్న గొప్పయోగము.

సహజ శుభులు 3, 6 స్థా న ము లం దు తప్ప మరి యేస్థానమందున్నను నష్టములేదు, అయితే కేంద్రాధిపత్యము పట్టిన గురువు తృతీయ షష్ఠము లందున్నను కొంత యోగించును,

9. దుస్థానాధి పతుల సంయోగము :

6, 8, 12, స్థానాధిపతుల కలయిక యోగమని చెప్పుట ఆ అధిపతులు సహజ శుభులైనప్పుడే గాని, సహజ పాపులైనప్పుడు కాదు, ఆ శుభ సంబంధ

యోగమైనను ఆ గ్రహ దశలు వచ్చినప్పుడు ఎప్పుడో ఒకసారి ఆకస్మికముగా ధన యోగము గలగించునే కాని దశాకాల మంతయును యోగింపదు, లగ్నమునకు గురు సంబంధము చేత మంచి గుణములు కలిగినట్లే శని సంబంధము చేత లోభగుణము కలుగును,

కేంద్ర కోణాధి పతులు ఇతర పాపత్వము లేకుండ ఉన్నప్పుడు, కేంద్ర కోణములందు గాని 2, 11 స్థానములందు గాని కలిసి యుండిన మంచి ధన యోగము. ఇందు కోణాధి పతులు శుభులు కేంద్రాధి పతులు పాపులు నగుట మంచిది. కోణములందైన ఎప్పుడును శుభులు నిలుచుట మంచిది. లాభమందున్న గ్రహములు లేదా ఆ స్థానమును చూచుచున్న గ్రహములు పాపులైనను, శుభులైనను సంఖ్యాధిక్యతను బట్టి అనేక విధముల లాభము గలుగును. అట్లే అనేక గ్రహములు లగ్నమును చూచుటయు, లగ్నమందుండుటయు మంచిదే. అనేక గ్రహములకు మారకత్వము పట్టుట అల్పాయుర్దాయ యోగము. అనగా 2, 7, 12, స్థానములందు ఎక్కువ గ్రహము లుండుట. ముఖ్యముగా 2, 12 స్థానములందున్న గ్రహములు మారక గ్రహములు. సప్తమ స్థానము కేంద్ర మగుటచే 2, 12 స్థానముల కంటె పాపత్వము తక్కువ. దాని తరువాత 6, 8 స్థానములందున్న గ్రహములును మారక గ్రహములే యగును. షష్ఠ స్థిత గ్రహములు దీర్ఘ రోగముల వలనను, అష్టమ స్థిత గ్రహములు ఆకస్మికముగా వచ్చు జబ్బుల వలన గాని, accidents వలన గాని, శత్రు సంఘటనల వలన గాని, యుద్ధము వలన గాని మరణము నిచ్చును.

అసంగతత్వము పట్టని చంద్రునితో ఎక్కువ గ్రహములు కలియుట గాని లేదా ఎక్కువ గ్రహములు చంద్రుని చూచుట గాని మంచి ధన యోగము.

గురువునకు కుజుడు మేష రాశ్యధిపతిగా ఎక్కువ మిత్రుడైనాడు. అందు వలన గురువు మేష మందున్నపుడు స్వక్షేత్రములో ఉన్నప్పటి కంటె బలవంతుడై బాగుగా యోగించును. 8, 11 స్థానముల కధిపతియై వ్యయమందున్నను వృషభ లగ్నమునకు బాగుగా యోగించును.

10. శుక్ర చంద్రుల తృతీయైకాదశ స్థితి :

చంద్రునకు మూడింట శుక్రుడుండుట మంచి వాహన యోగము. రాజ యోగమని కొందరి మతము. కాని రాజ యోగమునకు బలము చాలదు. ఇతర యోగము లున్నపుడు దానికి బలము గలిగించును. ఆ చంద్ర శుక్రుల మధ్య గ్రహములు లేకుండుట, అందొకనికి స్వక్షేత్ర స్థితి గలుగుట ఉన్నప్పుడే యా

యోగమునకు బలము. శుక్రునకు మూడింట చంద్రుడున్నను ఇదే యోగమని కొందరు చెప్పుదురు. కాని మొదటి దాని కున్నంత ప్రాముఖ్యత దీనికి లేదు.

ఇట్టి యోగమే జైమిని పద్దతిలో గూడ నొకటి గలదు. కుజ శుక్ర కేతువులు ఏ వరుసలో నైనను ఒకరి కొకరు తృతీయ మందుండుట. అందొకనికి స్వక్షేత్ర స్థితి కలుగుట గాని, ఉచ్ఛ స్థితి కలుగుట గాని మంచిది. ఆ గ్రహము లొకదాని నొకటి చూచుకొనుట మిగుల మంచిది. (జైమిని దృష్టి)

ఉదా ;- మకరములో కుజుడు, మీనములో కేతువు, వృషభములో శుక్రుడు ఉన్న ఈ యోగము బలమైనది. ఆ సమయమున చంద్రుడు కర్కాటకమున నుండుట, తటసించి కటకమకర వృషభము లందొకటి లగ్నమైన నది రాజతుల్య యోగము.

గురు శుక్రుల కలయిక తక్కిన లగ్నములకు కొంత యోగించినను సింహ లగ్నమునకు మాత్రము యోగ భంగము చేయును.

అనఫా, సునఫా, ధురధురా, శుభవేసి, కేసరీ, యోగము లందొకటి యైన లేని జాతకునకు ఎంత రాబడి యున్నను ఖర్చు అగుచుండునే గాని నిలువ యుండదు. గురు చంద్రుల కలయిక చాల మంచిది. ఉప పద ద్వితీయమున ఉచ్చ గ్రహముండుట (ముఖ్యముగా గురువు) ద్వి కళత్ర యోగమునకు దారి తీయును. ఉప పద ద్వితీయాధిపతి ఉచ్చ యందుండుట మంచిది.

11. శని శుక్ర సంబంధము :

శని శుక్రుల సమ సప్తకము సుఖ సంతోషములు కలుగ జేయును. ముఖ్యముగా కామ సుఖము కళత్రము వలన కలుగును. ఆ శని శుక్రు లందొకనికి స్వక్షేత్ర స్థితి గాని ఉచ్ఛ స్థితి గాని కలగినప్పుడు ఈ యోగము బలమైనది. శని శుక్రులకు షష్టాష్టకము పట్టిన కామ సుఖము తక్కువ యగుట యో, కళత్రము సందిష్టము లేక పోవుటయో తటస్థించును. శని శుక్రులు కలిసియున్నను పై ఫలితము కల్గును. ఒకప్పుడు దృష్టి మాంద్యము గూడ కలుగును.

గురు శనులకు సమ సప్తకము పట్టినపుడు శాస్త్రకర్తలు కాక పోయినను ఏదో యొక విషయము నందు ప్రావీణ్యత కలవారగుదురు. ఈ యోగము అంశ యందున్నను మంచిదే.

12. గ్రహముల సమ సప్తకము :

గ్రహములు ఈ క్రింది విధముగా సమ సప్తకము కలిగి యున్నపుడు జాతకులు సుఖ జీవులును, పేరు ప్రతిష్ఠలు గలవారును, విద్యావంతులును, అదృష్టవంతులును నగుదురు.

1. గురు బుధులు	2, గురు చంద్రులు	3. గురు శుక్రులు
4. బుధ చంద్రులు	5. బుధ శుక్రులు	6. శుక్ర చంద్రులు
7. గురు శనులు	8. రవి గురుపులు	9. గురు కుజులు
10. కుజ చంద్రులు	11. శని చంద్రులు	12. శని శుక్రులు

పై వాని ఫలితములు :

1. విద్యా ధనయోగములు, 2. సుఖము, అదృష్టము, 3. వాహనయోగము (కళత్ర దోషము). 4. వ్యాపారము, సాటివారిలో శ్రేష్ఠత్వము, 5. పాండిత్యము కవిత్వము, 6. వాహనయోగము, ధనయోగము, 7. ఏదైనా యొక శాస్త్రమునందు ప్రావీణ్యత, 8. సదాచారము, పూర్వాచారము, భక్తి, 9. వ్యవసాయము, కార్మికత్వము, 10. సుఖము, 11. ధనయోగము లేదా గణితమునందు ప్రజ్ఞ 12. కామసుఖము.

పై గ్రహ సంయోగములనుగూడ నీ ఫలితములు చెప్పవచ్చును. సహజ పాప గ్రహసంయోగముగాని ఇతరేతర వీక్షణముగాని మంచిదికాదు. వారి వారి కారకత్వ గుణశీలములనుబట్టి కష్టనష్టములను, దుఃఖమును కలుగజేయుదురు.

శుభ పాప గ్రహసంయోగముగూడ కొన్ని దుష్ఫలితములనిచ్చును. రవి గురుపుల కలయిక ఒకప్పుడు చిన్నతనమునందే పితృవియోగమును కలిగించును.

రవి శుక్రుల కలయిక దృష్టిమాంద్యము కలిగించును.

కుజ చంద్రుల కలయిక మాతృ వియోగమును కలిగించును. లేదా దత్తత యోగమును కలిగించి ఏదియొక విధముగా మాతృ వియోగమును సమర్థించును.

శని చంద్రుల కలయికగూడ నొకప్పుడు మాతృ వియోగమును కలిగించును ముఖ్యముగా ద్వికళత్రయోగమునకు దారితీయును. లేదా నిర్ధారత్వము కలిగించును

స్త్రీ జాతకమైనచో ద్వితీయకళత్రమగును. శని చంద్రుల సమసప్తకముగూడ నొకప్పుడిదే ఫలితము నిచ్చును.

13. ఆధిపత్యమునుబట్టి గ్రహములకు శుభపాపత్వములు :

సహజ పాపగ్రహములు తాము నిల్చిన భావములకును. చూచుచున్న భావములకును, తమకు కారకత్వముగల భావములకును, సహజముగా నష్టముగాని, లోపముగాని కలుగజేయుదురు. సహజ శుభగ్రహములు అందులకు భిన్నముగా శుభము కలిగించుదురు. కాని జాతకుని నిత్యజీవితములో గలుగు సుఖదుఃఖములు, అనుభవములు, ఉద్యోగ వ్యాపారములు, ధన నిర్ధనత్వములు మున్నగు యోగములు గలుగజేయు విషయములందును, మరణ యోగములిచ్చుటయందును, గ్రహముల శుభపాపత్వములవలనగాక ఆధిపత్యమువలన గలుగు శుభ పాపత్వములనుబట్టి యోజింపవలెను.

సహజ పాపులకు కేంద్రాధిపత్యము పట్టినయెడల వారు యోగనిశ్చయమున శుభులుగా మారుదురు. ఇందులకు భిన్నముగా శుభులు కేంద్రాధిపత్యము పట్టిన పాపులుగా మారుదురు. సహజ పాపులకు కోణాధిపత్యము పట్టిన శుభులుగారు. కాని మిక్కిలి పాపులునుగారు. మధ్యమబలులుగా నెంచవచ్చును. సహజ శుభులకు కోణాధిపత్యము కలిగిన యెడల మిక్కిలి శుభులగుదురు. సహజ పాపులకు 3, 6 11 స్థానాధిపత్యములు కలిగినపుడు మిక్కిలి పాపులుగా మారుదురు. శుభులకు గలిగినను పాపులేయగుదురు. కాని సహజపాపులకు పట్టినంత పాపత్వము పట్టదు. అష్టమాధిపత్యము ఎవరికి పట్టినను పాపత్వమేకాని పైన చెప్పిన 3 విధములుగా నేర్పడినంత పాపత్వము సిద్ధింపదు, అందువలననే ఏకాధిపత్యము పట్టిన రవి చంద్రులకు అష్టమాధివత్య దోషములేదని చెప్పుట తటస్థించినది. 2, 12 స్థానాధిపతులకు ఆ స్థానాధిపత్యము మాత్రముచేతనే శుభపాపత్వములు గలుగవు. వాకికి కలిగిన ఇతర స్థానాధిపత్యములనుబట్టియు, వారున్న స్థానాధిపతులనుబట్టియు వారితో చేరిన గ్రహములనుబట్టియు శుభ పాపత్వములు కలిగి తదనుగుణముగా ఫలితము నిచ్చువారగుదురు.

14. స్థితినిబట్టి శుభ పాపత్వములు :

కోణాధిపత్యముచేత శుభులైన సహజ శుభులు కేంద్రములందున్న మిక్కిలి బలము. కోణములందే నిల్చిన రెండవ రకము. 2, 3, 11 స్థానములందున్న మూడవరకము. 6,8,12 స్థానములందున్న నాలవరకము కేంద్రాధిపత్యముచే పాపులైన సహజ శుభులు పాప స్థానములైన 3, 6, 8, 12, స్థానములందు నిల్చుట మంచిది.

అచ్చట ఆ గ్రహమునకు నీచ గలుగుట మరియు మంచిది. ఆ స్థానములందు తను పతి పాపులైన ఇతర గ్రహములతో కలియుటయు మంచిదే. వీరు 2, 11 స్థానము లందుండుట రెండవరకము. కోణములందుండుట మూడవరకము. కేంద్రము లందే నిల్చుట నాల్గవరకము ఇది మిక్కిలి చెడుగు. అట్టి స్థితిలో ఉచ్ఛ గలిగిన మిక్కిలి చెడుగు. (ఉచ్ఛ గ్రహము కీడు చేయదని యొక మతము) కేంద్రాధి పత్యము చేత శుభులైన సహజ పాపులు కేంద్రము లందున్న మిక్కిలి మేలు చేయుదురు. అచ్చట ఉచ్ఛ గలిగినను నీచ గలిగినను మంచిదే. అచట తను వంటి గుణములు గల మరియొక గ్రహముతో గలియుట మిక్కిలి మంచిది. 3, 6, 11 స్థానము లందుండుటయు మంచిదే. కోణాధి పత్యముచే మధ్యమ పాపులైన సహజ పాపులు 3, 6, 11 స్థానము లందుండుట మంచిది. కేంద్ర స్థితి రెండవరకము. కోణ స్థితియు నట్టిదే. 8, 12 స్థానము లందుండుట మంచిది కాదు. 3, 6, 11 స్థానాధి పత్యముచే పాపత్యము సిద్ధించిన సహజ పాపులు ఎచట నిల్చినను ఆ భావమునకు చెఱుపు తప్పదు.

పైన చెప్పబడిన కేంద్ర కోణ పాప స్థానాధి పత్యములు మేషాదిరాసులు లగ్నములగు నపుడు మారు చుండును. వానిని బట్టి ఫలితములు చెప్పవలెను.

ఆయా నక్షత్రము లందుగాని, రాసులయందు గాని జన్మించిన వారు ఆయా రాసుల గుణ శీలాదులను బట్టియు, స్వరూపములను బట్టియు నిట్టి వారగుదురని చెప్పబడియున్నది. కాని ఆ యొక్క విషయము తోడనే జాతకుని గుణశీలములను గాని రూప రేఖాదులను గాని వర్ణమునుగాని నిర్ణయింపరాదు. లగ్న చంద్ర లగ్నములను బట్టియు, తదంశములను బట్టియు, ఆ అంశాధి పతులను బట్టియు ఇంకను కొన్ని ఇతర విషయములను బట్టియు (ఆరూఢము, ఉప పదము మొ॥) లగ్న గురువులకు గల సంబంధమును బట్టియు విచారింపవలెను.

ఉదా :- కటకము లగ్నమై అచట గురువు ఉచ్ఛ యందుండుట చూచి ఆ జాతకుని సౌందర్యమును, వర్ణమును చెప్పరాదు.

ప్రబలా ఉత్తరోత్తరం, అనగా కేంద్ర కోణములు ఒక దాని కంటె మరియొకటి క్రమముగా బలవంతము లగుట చేత ఆ యా స్థానాధి పత్యము చేత గలుగు శుభ పాపత్వములు గూడ అదే విధముగా బలము కలిగి యుండునని తెలియ వలెను.

సహజ శుభులైన చంద్ర బుధులు ఒకప్పుడు పాపులుగా గూడ నెంచ బడుదురు (క్షీణ చంద్రుడు, పాపయుత బుధుడు) గురు శుక్రులకీ స్థితి లేదు గనుక

వారు అతి శుభులనియు వారికి కేంద్రాధిపత్య కేంద్ర స్థితి మిక్కిలి పాపత్వము గలుగ జేయుననియు చెప్పబడినది. అట్లే మిక్కిలి పాపుడైన శనికి కేంద్రాధిపత్యము వలన గలుగు శుభత్వ మెక్కువ.

రాహు కేతువులకు స్వస్థానములు లేకపోవుట చేతను, సహజ పాపులగుట చేతను, స్థితిని బట్టియు, కలయికను బట్టియు శుభ పాపత్వములు నిర్ణయింపవలెను. చరరాశి యందున్న కేతువును శుభ గ్రహముగా గ్రహించి ఆస్థానాధిపతిని బట్టియు, అటుతో కలిసిన గ్రహమును బట్టియు శుభ పాపత్వములు నిర్ణయింపవలెను.

రాహువునకు స్థితి లేకపోవుటచేత కోణాధిపతిలో కలిసి కేంద్రమందును, కేంద్రాధిపతితో కలిసి కోణమందును ఉండుట యోగమని చెప్పబడినది.

కేంద్ర కోణాధిపతు లిద్దరితోగాని, రెండింటికి ఆధిపత్యము పట్టిన గ్రహముతోగాని కలిసినపుడు 2, 3, 11 స్థానము లందున్నను యోగించును.

శనితో సంబంధము గల గ్రహ దశల కంటె యీ రాహు కేతువుల దశలు ముందు వచ్చినపుడును లేదా ఆ గ్రహ దశలు వచ్చు నవకాశము లేనప్పుడును యీ రాహు కేతు దశలు బాగుగా యోగించును.

15. కొన్ని ముఖ్య విషయములు :

లగ్నాధిపతి లగ్నమందుండినచో స్వతంత్రయోచనలు గలవాడును, స్వయం నిర్ణయాధికారియు నగును. ద్వితీయమందున్న కుటుంబమునకు అనుకూలముగా ప్రవర్తించువాడు నగును. కుటుంబమనగా తనసొంతకుటుంబముగాని, తల్లిదండ్రులు సోదర సోదరీలు మున్నగువారితో చేరినకుటుంబముగాని కావచ్చును. లగ్న ద్వితీయాధిపతులకు పరివర్తనము పట్టినచో కుటుంబసభ్యుల కన్యోన్యత బాగుండును. ద్వితీయాధిపతి లగ్నమందున్నచో భార్య గాని కుటుంబ సభ్యులుగాని చెప్పినట్లు వినువాడగును.

లగ్నాధిపతి తృతీయమందున్న సోదరులు చెప్పినట్లు వినును. తృతీయాధిపతి లగ్నమందున్నచో అతడు చెప్పినట్లు సోదరులు విందురు. లగ్న తృతీయాధి పతులకు పరివర్తనము పట్టినచో సోదరుల మధ్య అన్యోన్యత ఉండును.

లగ్నాధిపతి చతుర్థమందున్నచో తల్లి చెప్పినట్లుగాని, బంధువులు చెప్పినట్లు, గాని వినువాడగును. చతుర్థాధిపతి లగ్నమందున్నచో తల్లిగాని, బంధువులుగాని

అతడుచెప్పినట్లు విందురు. లగ్న చతుర్థాధి పతులకు పరివర్తనము గలిగిన తల్లి తోడను, బంధువులతోడను, అన్యోన్యత బాగుండును.

లగ్నాధిపతి పంచమ మందున్న పుత్రులు చెప్పినట్లు నడచును. పంచమాధి పతి లగ్నమందున్న అతడు చెప్పినట్లు పుత్రులు విందురు. పరివర్తనము వలన వారిమధ్య అన్యోన్యత బాగుండును.

లగ్నాధిపతి షష్ఠమందున్న ఇతరులబోధలు వినును. వారు చెప్పినట్లు నడచును, దూరప్రదేశములలో నివసించుటయు గలుగును. షష్ఠాధిపతి లగ్నమందున్న నయముచేగాని, భయముచేగాని, మాటల నేర్పుచే గాని ఇతరులు తాను చెప్పినది వినునట్లు చేసికొనును. దీనినే షష్ఠాధిపతి లగ్నమందున్న శత్రువిజయమని చెప్పుదురు. లగ్నాధిపతి షష్ఠమందున్నపుడు లగ్నాధి పతికంటె షష్ఠమాధిపతి బలవంతుడుగా నున్నయెడల శత్రువులచేతిలో ఓడిపోవుటయో, మరణించుటయో జరుగును. లగ్నాషష్ఠాధిపతుల పరివర్తనము పట్టిన ఇతరులతో రాజీమార్గమున సంచరిందును. ఇట్టి యోగము గలవారే కోర్టులలో కొంతకాలము వ్యవహారము సాగిన తరువాత రాజీపడువారు

లగ్నాధిపతి సప్తమమందుండిన భార్య చెప్పినట్లు వినును. సప్తమాధిపతి లగ్నమందున్న అతడు చెప్పినట్లు భార్య వినును. సప్తమాధిపతికంటె లగ్నాధిపతి బలవంతుడుగా నుండుట మంచిది. లగ్నసప్తమాధిపతులకు పరివర్తనము కలిగినచో భార్యాభర్తల కన్యోన్యతయేగాక జాతకుడందరితోడను కలసి మెలసియుండి **(Social)** మంచివాడనిపించుకొనును. ఆరూఢ దారూఢములొకటియైనప్పుడుగూడ నిట్లే అన్యోన్యతయుండును.

లగ్నాధిపతి అష్టమమందున్న పట్టుదలగలవాడగును. తన యిష్టము వచ్చినట్లు ప్రవర్తించును. కాని ఎవరు చెప్పినను వినడు. ఇట్టివానిని పెడసరియనియందురు. అష్టమాధిపతి లగ్నమందున్నచో స్వతంత్రముగా వ్యవహరించును. లగ్నాష్టమాధి పతుల పరివర్తనము స్వేచ్ఛా ప్రవర్తనకు, ఆశాభంగమునకు, అవమానమునకు కారణమగును.

లగ్నాధిపతి నవమమందున్న తండ్రి చెప్పినట్లు వినును. లేదా తండ్రి చిన్న తనమునందే మరణించి తండ్రి ఆస్తి సంక్రమించియుండును. నవమాధిపతి లగ్నమందున్న అతడు చెప్పినట్లు తండ్రి వినును. పరివర్తనమువలన అన్యోన్యత కలుగును. తండ్రి లేనపుడు గురువులమాట వినుట తటస్థించును. గురుభక్తి, దైవభక్తి కలుగును.

లగ్నాధిపతి దశమమందున్న ఏదో ఉద్యోగమో, వ్యాపారమో చేసి ధనము సంపాదించుటయేగాక పై అధికారులయందు గౌరవముచూపి మంచివాడనిపించు కొనును. దశమాధిపతి లగ్నమందున్నచో వృత్తిరీత్యావచ్చు సంపాదనయేగాక ఇతర విధములుగా గౌరవ మర్యాదలు పొందును. స్కాలర్‌షిప్పులు పొందువారికీ యోగముండును. లగ్నదశమాధిపతుల పరివర్తనము రాజతుల్యయోగము. అధికారముతోగూడిన ఉద్యోగమో రాజకీయ ప్రాముఖ్యత వహించుటయో జరుగును.

లగ్నాధిపతి లాభమందున్న అతడే జ్యేష్ఠుడగుట తటస్థించును. అపట గుటువున్నను అట్లే జరుగును. అట్లుకానప్పుడు అన్నమాట వినును. వారు లేని యెడల పెద్దలమాట వినును. లాభాధిపతి లగ్నమందున్న అతడు చెప్పినట్లు అన్నలు విందురు. లేదా అన్నలవలన జాతకునకు కొంత లాభము కలుగును. వారి పరివర్తనమువలన సోదరులతోడనేగాక ఇతరులతోగూడ అన్యోన్యత గలుగును. అన్నల ఆస్తి కొంత సంక్రమించుటయు జరుగును. ధనము నిలువజేయుటకంటె వస్తువులను కొని నిలువజేయుట జరుగును.

లగ్నాధిపతి వ్యయమందున్న వ్యయమెక్కువ. అదియు అనుకోనట్లుండా జరుగును. అతనికిష్టములేకున్నను తప్పనిసరియగును. వ్యయాధిపతి లగ్నమందున్న ఆ వ్యయము తన యిష్టప్రకారము తన చేతిమీదుగనే జరుగును.

పరివర్తనము వలన పైన చెప్పిన రెండు విధములుగా ఖర్చు అగుటయే గాక శరీరానారోగ్యము తప్పక సంభవించును. లగ్నాధిపతి వ్యయమందున్నప్పుడు వ్యయాధిపతి లగ్నమందున్నప్పుడు రోగ విషయమున బలమెక్కువ.

ద్వితీయాధిపతి ద్వితీయమందున్న ధనయోగమేగాక కుటుంబవృద్ధియుండును. లేదా Status కలిగియుందురు. లేదా కుటుంబ వ్యవహారములను భార్యయే చూచు కొనును. కుటుంబ సంబంధమైన వస్తు సామగ్రి వగైరా క్రయవిక్రయములలో భార్యదే నిర్ణయము.

ద్వితీయాధిపతి తృతీయమందున్న తోబుట్టువుల కొరకు ఖర్చుచేయును. లేదా కష్టపడును. కష్టమునకు తగిన ఆదాయముండదు. తృతీయాధిపతి ద్వితీయ మందున్న సోదరులు కొంత కుటుంబ భారము వహింతురు. చేయు పనులయందు తగిన ప్రతిఫలము లభించును. వారికి పరివర్తనము కలిగినను లేదా వారిద్దరు కలసి అందే స్థానమందున్నను అవే ఫలితములు గలుగును. కాని వారిద్దరు కలసి ద్వితీయ మందున్నప్పుడు ఎక్కువ ప్రయోజనము గలుగును.

ద్వితీయాధిపతి చతుర్థమందున్న తన సుఖముకొఱకును, బంధుమిత్రుల కొఱకును, తల్లికొఱకును, గృహ నిర్మాణము కొఱకును, భూములు వగైరా కొనుట కొఱకును, విద్యకొఱకును, ధనము వెచ్చింప వలసి వచ్చును. చతుర్థాధిపతి ద్వితీయమందున్నచో బంధుమిత్రులు, తల్లియు, కుటుంబమునకు కొంత సహాయము చేయుదురు. ఇంటిఅద్దెగాని, భూములు పైరాబడిగాని, కుటుంబ ఖర్చులకు సహాయపడును. వారి పరివర్తనము గాని, వారిద్దరు కలిసి ఆ రెండుస్థానము లందెచటనైనా నిల్చుటగాని, తటస్థించినను పై ఫలితములే కలుగును.

ద్వితీయాధిపతి పంచమమందున్న యెడల సంతానముయొక్క అభివృద్ధికి కొంతఖర్చు తప్పదు. పుణ్యకార్యములకు గూడా వెచ్చించును. పంచమాధిపతి ద్వితీయమందుండినచో పుత్రధనము కుటుంబఖర్చులకు సహాయపడును, వారిద్దరికి పరివర్తనము పట్టుటగాని, వారిద్దరు కలిసి అందేస్థానమందైన నిలుచుటగాని తటస్థించినచో పై ఫలితములే కలుగును.

ద్వితీయాధిపతి షష్ఠమందుండినచో ఇతరులకొఱకు వ్యవహారముల కొఱకు, రోగములకొఱకు ధనము ఖర్చు అగును. మరియు కుటుంబములో అన్యోన్యతయు తక్కువగును. షష్ఠాధిపతి ద్వితీయమందున్నచో గృహములో ఎప్పుడు పోట్లాటలు అనైకమత్యము కలుగును. వారిద్దరు కలసి ద్వితీయమందున్న పై అవయోగము కొంత తగ్గును. వారిద్దరు కలసి షష్ఠమందున్న ఋణబాధ, అనేకవిధములుగా ధన నష్టము కలుగుటతోపాటు సందర్భమునుబట్టి భార్యతో కొంత కాలముగాని శాశ్వతముగాగాని ఎడబాటు కలుగవచ్చును. లేదా భార్య తఱచుగా కలహించుచు పుట్టింటికో బంధువుల యిండ్లకో పోయి వచ్చుచుండుట తటస్థించును.

ద్వితీయాధిపతి సప్తమమందున్నచో కుటుంబముయొక్క ఆరోగ్యము కొఱకును, వారి కోర్కెలు తీర్చుటకును ధనము వెచ్చించును. ఇతరుల కొఱకుగూడ వెచ్చించును. ఇది దానధర్మముల క్రిందనే వచ్చును. సప్తమాధిపతి ద్వితీయ మందున్నచో భార్యతాలూకు బంధువులవలనగాని, భార్యవలనగాని, భార్యతాలూకు ఆస్తివలనగాని కుటుంబమునకు మేలు కలుగును. వారిద్దరికి పరివర్తనముగాని లేదావారిద్దరు కలిసి ఆ రెండు స్థానములందెచ్చటనైనగాని నిల్చుటగాని తటస్థించినచో పైన చెప్పిన ఫలితములే కలుగును.

ద్వితీయాధిపతి అష్టమమందున్నచో ధన నష్టము, కుటుంబమునందేదో లోపము, అనైక్యత, భార్యగాని, కుటుంబ సభ్యులుగాని తనమాట వినకపోవుట తటస్థించును. అష్టమాధిపతి ద్వితీయమందున్నచో కుటుంబమునకు అనారోగ్యస్థితి, నిర్ధనయోగము కలుగును. వారికి పరివర్తనము కలిగినను ఇదే యోగము.

వారిద్దరు కలిసి ద్వితీయమందున్న దానికంటె అష్టమమందుండుట సంసార సంబంధ మైన అనేక కష్టనష్టములకు కారణము.

ద్వితీయాధిపతి భాగ్యమందున్న భార్య అదృష్టవంతురాలు. భాగ్యాధిపతి ద్వితీయమందున్న పిత్రీయమైన ఆస్తి సంక్రమించును. వారికి పరివర్తనము కలిగినను, వారిద్దరు కలిసి అందెచ్చటనుండినను ఇదే ఫలితము కలుగును.

ద్వితీయాధిపతి దశమమందున్నచో ఉద్యోగమువలననో వ్యాపారమువలననో లేదా మరియొక వృత్తివలననో జీవనము చేయుటయేగాక ఇతర విధములుగాగూడ ఆయా యోగకారకగ్రహ దశలయందు వారికిగల బలానుసారముగా ధన సంపాదన యుండును. దశమాధిపతి ద్వితీయమందున్నచో మంచి అదృష్టము. తాను చేయు ప్రతికార్యమునందును బాగుగా కలిసివచ్చుటయేగాక ఇతరుల ఆస్తియు కొంత సంక్రమించును. లేదా బహుమానములు, గౌరవములు మున్నగువానివలన కీర్తిప్రతిష్ఠలతోపాటు ధనముగూడ అధికముగా కలుగును. వారికి పరివర్తనము వచ్చుటగాని లేదా వారిద్దరు కలిసి ఆ రెండుస్థానములందెచటనైన నిల్చుటగాని తటస్థించినప్పుడుగూడ పై ఫలితములే గలుగును.

ద్వితీయాధి పతి లాభ మందున్న ధన లాభముతో పాటు వస్తు సామగ్రి మున్నగు వాని లాభము గూడ కలుగును. మరియు కుటుంబము గూడ లాభము పొందును. లాభాధిపతి ద్వితీయ మందున్నచో అనేక విధములుగా ధన లాభము గలుగును. మరియు జ్యేష్ఠ భ్రాతల వలన గూడ ధన ప్రాప్తి గలుగును. వారికి పరివర్తనము కలుగుట లేదా వారిద్దరు కలిసి ఆ రెండు స్థానము లందెచటనైన నిలుచుట గొప్ప ధన యోగము. ఈ యోగమున్నపుడు ఆ జాతకుడు ఆస్తి పాస్తులు ఎక్కువగా లేకున్నను ఎప్పుడును చేతి నిండ ధనము గలిగి యుండును. అనగా అతడి తరులకు గార్డియనుగా నుండి వ్యవహరించుటయో, పెత్తనము చేయుటయో లేదా కాంట్రాక్టులు, లైసెన్సులు పొందుటయో తటస్థించును.

ద్వితీయాధిపతి వ్యయమందున్నచో ధన నష్టము, కుటుంబ నష్టము మున్నగునవి తటస్థించును. చోరులు మున్నగువారు దోచుకొనుట గూడ జరుగును. వ్యయాధిపతి ద్వితీయ మందున్నచో ఎంత సంపాదన యున్నను కుటుంబము కొఱకు వెచ్చించుట జరుగును. వారిద్దరు కలిసి అందెచ్చట నుండినను లేదా పరివర్తనము నొందినను దారిద్ర్య యోగము. ధన లోపము వలన గల్గు కష్టముల ననుభవించును.

తృతీయాధిపతి తృతీయ మందుండిన జాతకునకు సోదర సోదరీలు ఉండుట

గాక వారు స్థితి మంతులు గాను, స్వతంత్రులు గాను, ఉందురు. మరియు జాతకునకు స్వార్జిత ధన యోగము బాగుండును, శుభ సంబంధము లేని శని అచట నిల్చిన యెడల సోదరులుండరు. గురువున్న ఔదార్య వంతుడగును.

తృతీయాధిపతి చతుర్థ మందున్నచో సోదరునకు తల్లియందు ప్రేమ అధికము. జాతకుని కంటె సోదరుడు సుఖవంతుడగును. వారిద్దరకు పరివర్తనము గాని, ఇరువురు కలిసి చతుర్థ మందుండుట గాని సంభవించిన పై ఫలితమే గలుగును. ఇద్దరు కలిసి తృతీయ మందున్న జాతకుడు సుఖ హీనుడగును.

తృతీయాధిపతి పంచమ మందున్న యెడల జాతకుని కంటె అతని సోదరుడు పూర్వాచార పరాయణుడుగా నుండును. పంచమాధిపతి తృతీయ మందున్న సంతాన మభివృద్ధి నొందదు. తృతీయ పంచమాధి పతుల పరివర్తనము కొంత మంచి యోగమునే ఇచ్చును. తృతీయాధిపతి షష్ఠ మందున్నచో సోదరు లుండరు. లేదా వారు హీన స్థితిలోనైన నుందురు. షష్ఠాధిపతి తృతీయ మందున్నను సోదర వృద్ధి యుండదు.

వారిద్దరు కలిసి అందెచటనున్నను లేదా పరివర్తనము చెందినను భ్రాతృ విరోధము. సోదరుల [illegible] మోసము చేయుటయు జరుగును.

తృతీయాధిపతి సప్తమ మందున్న సోదరుల అభివృద్ధిలో నుందురు, సప్తమాధి పతి తృతీయమందున్న స్వార్జిత ధనయోగము మరియు కళత్ర విషయమైన దుఃఖము లేదా [illegible] కలుగును. వారిద్దరు కలసి అందెచటనున్నను. ఇదేఫలితము కలుగును. పరివర్తనము గలిగిన ధనముగూడ సంపాదించునది యగును. తృతీయాష్ట మాధిపతుల సంబంధమేర్పడున్నను, ఒక్క ఆయుర్విషయములోతప్ప తక్కిన అన్ని విషయములందును. అపయోగమే.

తృతీయాధిపతి నవమ మందున్నచో సోదరుడదృష్టవంతుడు నవమాధిపతి తృతీయమందున్న జాతకునకు పితృభాగ్యము తక్కువ తండ్రి అల్పాయుర్దాయము గలవాడగును. వారి కలయిక వలనగాని, పరివర్తనము వలనగాని జాతకునకు యోగము లేదు.

తృతీయాధిపతి దశమమందున్న సోదరులేదో మంచి ఉద్యోగము నందు స్వతంత్ర జీవనము కలిగియుండును. జాతకుడు కష్టజీవియగును. దశమాధిపతి తృతీయమందున్న యోగభంగము. పరివర్తనమువలన ఉద్యోగ భంగములు. వారిద్దరు కలసి అందెచటనున్నను మంచియోగములేదు. తృతీయాధిపతి లాభాధిపతితో నెట్టి సంబంధమున్నను. సోదరులవృద్ధికే దోహదముచేయును.

తృతీయాధిపతి వ్యయమందున్న సోదరనష్టము వ్యయాధిపతి తృతీయమందున్న సోదరులుండక పోవచ్చును. వారి కలయిక గాని, పరివర్తనముగాని పై ఫలితమునే కలిగించును.

చతుర్థాధిపతి చతుర్థ మందున్న సుఖము, విద్య, వాహనము, గృహము, క్షేత్రము, మున్నగునవి కలుగును. చతుర్థాధిపతి పంచమ మందున్న విద్యాయోగము చతుర్థ పంచమాధిపతుల కలయికగాని, పరివర్తనము గాని యోగకారణము. జాతకుడు తప్పక ఏదోయొక ఉద్యోగముచేసి, ధనము సంపాదించును,

చతుర్థషష్ఠాధిపతుల సంబంధమెట్టిదైనను సుఖహీనత్వమునకు, మాతృ విరోధమునకు. ఆస్తి నష్టమునకు, దేశములు. తిరుగుటకు ఉపయోగించును.

చతుర్థసప్తమాధి పతుల సంబంధము సుఖప్రాప్తికి, స్త్రీసౌఖ్యమునకు, విద్యాయోగమునకు, వాహనప్రాప్తికి సంతానాభివృద్ధికి సహాయపడును.

చదుర్థాష్టమాధి పతుల సంబంధము ఆస్తి నష్టమునకు, సుఖ లోపమునకు, అవమానము పొందుటకు, జరిమానాలు చెల్లించుటకు పనికి వచ్చును. ఒకప్పుడు బంధక యోగము గూడ కలిగించును.

చతుర్థనవమాధి పతుల సంబంధము వలన భాగ్య యోగము. సుఖ సంతోషములు, పుణ్య కార్యాచరణము, తీర్థయాత్రలు సేవించుట మున్నగు ఫలితములు కలుగును.

చతుర్థ దశమాధిపతుల సంబంధము కొంత యోగమునే కలిగించును. కాని చతుర్థ నవమాధి పతులిచ్చు నంత యోగము కాదు. ఇర్వురు కేంద్రాధి పతులగుట యే ఇందులకు కారణము.

చతుర్థ లాభాధి పతుల సంబంధము విద్యా ధనములకును, సుఖ యోగమునకును కారణము. చతుర్థ వ్యయాధి పతులు కలిసి ఎచట నున్నను మాతృ దుఃఖము, విద్యా లోపము, ఆస్తి నష్టము మున్నగు ఫలితములు గలుగును.

పంచమాధిపతి, పంచమ మందున్న సంతాన యోగము. ఆ సంతతి అభివృద్ధిలోనికి గూడ వచ్చును. పంచమ షష్ఠాధి పతుల సంబంధము ఎట్టిదైనను జాతకునకు దత్తత యోగము కలిగించును. లేదా కష్ట జీవియో, ఋణగ్రస్తుడో, ధన హీనుడో యగును.

పంచమాధి పతి సప్తమ మందున్న సంతానము వృద్ధిలోనికి వచ్చును. మరియు సంతానము తల్లి పోలికలు గలవారుగా నుండును. సప్తమాధిపతి పంచమ మందున్న సంతతికి మాతృ సహాయము ఎక్కువగా నుండును. వారికి పరివర్తనము కలిగినను, వారిద్దరు కలిసి ఉండే స్థానమందున్నను తల్లి బిడ్డలకు అన్యోన్యత ఎక్కువగా నుండును.

పంచమాధి పతి అష్టమ మందున్నను, అష్టమాధిపతి పంచమ మందున్నను లేదా వారిద్దరు పరివర్తనము పొందినను సంతానము లేదను దుఃఖము గాని, వారు తన మాట వినలేనివారుగాని కలుగుదురు. అట్టి సంతతి వలన అతని కేమియు ప్రయోజనము లేదు.

పంచమాధి పతి నవమ మందున్న పుత్రులు భాగ్య వంతులగుదురు. తండ్రికి సహాయ పడుదురు. నవమాధి పతి పంచమ మందున్నను, వారికి పరివర్తనము గలిగినను తండ్రి కొడుకు లిద్దరును అదృష్టవంతులును, అన్యోన్య ప్రేమ గలవారును నగుదురు.

పంచమాధి పతి దశమ మందున్నను, దశమాధి పతి పంచమ మందున్నను లేదా వారికి పరివర్తనము కలిగినను మంచి యోగము. ఉద్యోగాభివృద్ధి, ధన యోగము, గౌరవ ప్రతిష్ఠలు, పుత్రుల కార్యానుకూలము మున్నగు మంచి ఫలితములు గల్గును.

పంచమాధిపతి లాభమందున్నప్పుడు పుత్ర లాభము, లాభాధిపతి పంచమ మందున్న అన్నలు పూర్వార్జితము కలవారుగాను, సద్బుద్ధిగలవారునునై యుందురు. వారికి పరివర్తనము గలిగినను లేదా వారిద్దరు కలిసి ఒకచోటనున్నను పై ఫలితములే గలుగును.

పంచమ వ్యయాధిపతుల సంబంధ మేర్పడినను పుత్ర దుఃఖము కలిగించును.

షష్ఠాధిపతి పంచమమందున్న సంతానము కలుగదు. లేదా శత్రువృద్ధి, సప్తమ మందున్న కళత్రము రోగిష్ఠిగనుండును. లేదా Late marriage వారికి పరివర్తనము కలిగినను లేదా వారిద్దరు కలిసి ఒకచోటనున్నను పై ఫలితములే కలుగును.

షష్ఠాష్టమాధిపతుల సంబంధ మేర్పడినను మంచిదికాదు. అల్పాయుర్దాయయో, ద్వికళత్రయోగమో, దీర్ఘవ్యాధియో సంభవించును.

షష్ఠ భాగ్యాధిపతుల సంబంధ మేర్పడినను జాతకుని ఋణగ్రస్తునిచేసి

ఆస్తిని నష్టపరచును. తండ్రిని రోగిగను, అల్పాయుర్దాయము గలవానిగను చేయును. షష్ఠరాజ్యాధిపతుల సంబంధమెట్టిదైనను ఇతర యోగప్రాబల్యమునుబట్టి ఒకప్పుడు రాజయోగమగును. మరొకప్పుడు పదవీభ్రష్టుని చేయును.

షష్ఠ లాభాధిపతుల సంబంధము అన్నల అనారోగ్యమునకును పరులకై ధనము వెచ్చించుటకును లేదా పరులచే నష్టపడుటకును ఉపకరించును.

షష్ఠ వ్యయాధిపతుల సంబంధము శత్రునాశనమునకును, ధన నష్టమునకును, దీర్ఘ వ్యాధులకును కారణమగును.

సప్తమాధిపతి సప్తమమందున్న ఏకకళత్ర యోగము. ఆ సప్తమాధిపతి లగ్నాధిపతికంటె బలవంతుడుగానున్న జాతకుడు అత్తవారింటికి చేరుటయో వారి సహాయమును పొందుటయో జరుగును. సప్తమాధిపతి అష్టమమందున్నను, అష్టమాధిపతి సప్తమమందున్నను వారిద్దరు కలిసి అంచెచటనున్నను, పరివర్తనము నొందినను కళత్రము రోగ పీడితురాలో లేదా కళత్రాంతర యోగమో సంభవించును.

సప్తమ నవమాధిపతుల సంబంధము కళత్ర భాగ్యమును, స్వార్జిత ధన యోగమును, విదేశ యాత్రాధికమును సూచించును. సప్తమ రాజ్యాధిపతుల సంబంధముగూడ పై ఫలితమునే కలిగించును. మరియు మంచి జీవిత సౌఖ్యమును ఉద్యోగాభివృద్ధినిగూడ కలిగించును.

సప్తమ లాభాధిపతుల సంబంధము కళత్ర లాభముతోపాటు ఇతరుల వలన అనేక విధములైన ధనవస్తులాభమును శ్రమలేకుండా పొందుట తటస్థించును. సప్తమ వ్యయాధిపతుల సంబంధము Late marriage కి, ద్వికళత్రయోగమునకు ఆస్తి నష్టమునకు హేతువగును.

అష్టమాధిపతి అష్టమ మందున్నను అచట శని యున్నను ఆయురారోగ్యగము అష్టమ నవమాధిపతుల సంబంధమెట్టిదైనను దారిద్ర్యయోగము రావలసినదానిని. కూడ పోగొట్టుకొనును.

అష్టమ రాజ్యాధిపతుల సంబంధము సర్వీసులో అనేక కష్టనష్టముల గలిగించును.

అష్టమ లాభాధిపతుల సంబంధము జ్యేష్ఠభ్రాతృనష్టమునకు, దారిద్ర్యమునకు హేతువగును.

అష్టమ వ్యయాధిపతుల సంబంధము ఆయువును తగ్గించును. వృత్తిలో వ్యతిరేకతను కలిగించును. ఏ పని ప్రారంభించినను సరిగ సాగదు. ఏ వ్యాపారము చేసినను నష్టపడును.

నవమాధిపతి నవమమందున్న పితృభాగ్యము. మరియు తండ్రి జాతకుని కంటె అదృష్టవంతుడై యుండును. నవమ రాజ్యాధిపతులు పరివర్తనము నొందినను వారిద్దరు కలిసి అందే స్థానమందున్నను రాజయోగమని చెప్పుదురు. కాని మంచి అదృష్టయోగమని చెప్పవచ్చును. జాతకునకు ఉద్యోగ వ్యాపారరీత్యా అభివృద్ధి కలుగుటయేగాక పలుకుబడి, కీర్తి ప్రతిష్ఠలు, గౌరవమర్యాదలుగూడ కలుగును. నవమ లాభాధిపతుల సంబంధమేర్పడినను మంచి భాగ్యయోగము, అన్నలుగూడ భాగ్యవంతులుగా నుందురు.

నవమ వ్యయాధిపతుల సంబంధము పూర్వార్జిత నష్టమునకు పితృవియోగము నకు కారణమగును.

దశమాధిపతి దశమమందున్న మంచి లాభదాయకమైన వృత్తిలభించును.

దశమాధిపతి ఏకాదశమందున్నను, లాభాధిపతితో కలిసి యెచటనున్నను, లేదా వారిద్దరికి పరివర్తనము కలిగినను దశమాధిపతి యోగము తగ్గును. లాభాధిపతి యోగకారకుడగును,

దశమ వ్యయాధిపతుల సంబంధము వృత్తి భంగమునకు, ధన నష్టమునకు కర్మహీనతకు హేతువగును.

లాభాధిపతి లాభమందున్న అనేక విధములుగా లాభించును. శ్రమ లేకుండగనే వస్తువాహన ధనాదులు కలుగును.

లాభ వ్యయాధిపతుల సంబంధము దారిద్ర్యమును, అనేక విధముల ధన నష్టమును, జ్యేష్ఠ భ్రాతృదుఃఖమును కలుగజేయును.

వ్యయాధిపతి వ్యయమందున్న అధిక వ్యయము, అనారోగ్యము కష్టము, దుఃఖము కలుగును,

16. గుర్తుంచు కొనవలసిన కొన్ని ముఖ్య విషయములు లేక యోగములు :

1. **లగ్నమందుగాని, అరూఢమందుగాని, ఉప పదమందుగాని, కారకాంశ**

రాశియందుగాని శని రాహువులున్నచో ఏకారణము చేతనైనను. భార్యా వియోగము. కలుగును. లేదా Late marriage యగును.

2. పై లగ్నములను. శని రాహువులు చూచినను అనగా సప్తమందున్నయెడల అదేయోగము కలుగును.. భార్యావియోగమనగా వదలిపెట్టుటకు గూడ నన్వయించును.

3. పై లగ్నములకు సప్తమందు చంద్రశుక్రులు కలిసియున్నను లేదా అందున్న శనిని శుక్రుడు చూచినను అనేక భార్యలు గలవాడగును.

4. లగ్నసప్తమాధిపత్యము లందొకటి కలిగి అందే నిల్చియున్న శనిని శుక్రుడు చూచుచుండినచో కామాభిలాష ఎక్కువ గలవాడగును.

5. కుజుడున్నయింటినుండి 4, 10. స్థానములందు శని చంద్రులున్నను పై యోగమే తటస్థించును.

6, తృతీయమందు శనియుండి కుజుని చే చూడబడిన యెడల వానికి సోదరులు పుట్టి నశింతురు.

7. ద్వితీయాధిపతి బలహీనుడై రవిశుక్రులతో కలసి త్రికమందుండినను లేదా రవి శుక్రులు లగ్నద్వితీధిపతులతో కలసి లగ్న ద్వితీయములందెచట నుండినను జాత్యంధుడగును.

8. లగ్నద్వితీయములందు. శుభగ్రహములుండి తృతీయమందు పాపగ్రహమున్నయెడల ఆ జాతకునకు అన్నవస్త్రముల కెన్నడును లోటుండాదు.

9. శుక్రునకు షష్టాష్టములందు శనియున్న నపుంసకుడగును. లేదా ఆడంగ రేకులవాడగును,

10. అంశచక్రమందు కేతువును శని బుధులు చూచు చుండినను నపుంసకుడే యగును.

11. తండ్రిజాతకములోని ఉప పదమే కుమారుని జన్మలగ్నమైనచో ఆ కుమారుడు తండ్రికి కర్మచేసి తీరును అనగా అతడెంతరోగిష్టి యైనను తండ్రి కర్మ చేయువరకు జీవించి యుండునని భావము.

12. రాశి చక్రములోని గ్రహములన్నియు ఏదోఒక లరూఢమందుండుట గాని

లేదా ఏ ఆరూఢమును గ్రహ వర్జితము గాకుండుట గాని తటస్థించినపుడు ఆ జాతకుడు మొదట ఎంతతక్కువస్థితిలో నున్నను క్రమముగా ఉన్నత స్థితికి రాగలడు.

13. కేంద్రాధిపత్యము పట్టిన సహజ పాపులైన శని కుజుల కలయికగానీ సమసప్తకము గాని పట్టుట యోగదాయకము అంతకంటె వారికి. ద్విర్ద్వాదశస్థితి గలుగుట మంచి యోగకారణము.

14. అట్లే రవి శనులకును, రవి కుజులకును ద్విర్ద్వాదశస్థితియే యోగదాయకమగును. జాతకుడు, ధనవంతుడు, అధికారవంతుడు కాగలడు. ఇవి ఇతర యోగములకు బలము కలిగించును.

15. గురు బుధుల ద్విర్ద్వాదశస్థితి కొంత విద్యాయోగమునుగూడ గలిగించును. గురువునకేగాక శనిచంద్రులకుగూడ ద్విర్ద్వాదశములకు ఆచ్ఛాదన శక్తిగలదు, అందువలననే ఈ యోగమునకు బలము కలిగినది. అనఫా, సునఫా, దురుధురాయోగములకు ప్రాధాన్యం నిచ్చుటకుగూడ నిదియే కారణము.

16. శనిచేత గురువు చూడబడక ఎప్పుడును గురువు శనిని చూచుటయే మంచిది. అందుచేత శనిచేయు పాపత్వముగాని, మాంద్యముగాని చాలవరకు తగ్గును.

17. కుజుని కళత్ర కారకునిగా కొందరు చెప్పియున్నారు. అందువలననే వధూవరుల జాతకములు చూచునపుడు కుజ శుక్ర సంబంధము చూచుట జరుగుచున్నది. ఈ కారణముచేత కుజ శుక్రుల కలయిక ఉన్నప్పుడు కుజ దోషముగా పరిగణింపరాదు.

18. జన్మలగ్నమునకు చతుర్థము ఉపపదమగుట మంచిది. రాజ్యారూఢమైనను మంచిదే రెండును లగ్నచతుర్థమే యగుట మిక్కిలి మంచిది. అట్లున్న జాతకుడు చిన్నతనమునుండియే సంపాదనకు ప్రారంభించును. కుటుంబ బాధ్యత వహించుటయో, తన సంపాదన కుటుంబ పోషణకు సహాయము చేయుటయో జరుగును.

4 వ స్థానమును గ్రహించుటకు కారణము జన్మస్థానమునుండి ఒక సంవత్సరమునకొకరాశి చొప్పున లెక్కింపగా సది 16 వది యగును. 16 వ సంవత్సరమునుండి యౌవన ప్రాదుర్భావము. అతనికి స్వాతంత్ర్యేచ్ఛ కలుగును. అభిమాన మేర్పడును. అందువలననే అప్పటినుండి తండ్రి కొడుకును తనతో సమానునిగా చూడవలెనని శాస్త్రము చెప్పుచున్నది.

16 కళల కూడికతో చంద్రుడు పూర్ణుడగుచున్నాడు. గ్రహములకు షోడశాంశలు కట్టుటలోగూడ 16 సంఖ్యయొక్క ప్రాధాన్యత తెలియు చున్నది.

19. కేంద్రాధిపత్యము పట్టిని పాపగ్రహములకును, కోణాధిపత్యము పట్టిని శుభ గ్రహములకును 6, 8, 12 స్థానముల కాధిపత్యము కలిగినపుడు వారి కలయికగాని, పరివర్తనముగాని యోగదాయకమగును. ఇది విదేశయాత్రకు గూడ నుపకరించును. కీర్తి ప్రతిష్టలు, అధికారము కలిగించును. కాని శ్రమ తిరుగుడు, పరులతో సంబంధము, కళత్ర వియోగము, సుఖహీనత్వము, వ్యయము, స్వజనులకు దూరమగుట, అన్యమతాచారముల ననుకరించుట, అకాల భోజనము, మద్య మాంస భక్షణము మున్నగు ఫలితములుగూడ నిచ్చును. దీనిని విపరీత రాజయోగముగా గ్రహింపవచ్చును.

20. రంధ్ర లాభాధి పతుల సంయోగము గాని, పరివర్తనము గాని, సమ సప్తకము గాని ఒక్కొక్కప్పుడు యోగ హేతువగుచున్నది. (ఇతర సుయోగము లున్నపుడు) అట్లే లాభ వ్యయాధి పతుల సంబంధము గూడ యోగము నిచ్చుచున్నది. ఇది విదేశ యాత్రకును, పార్టీ ప్రచారమునకు, దేశ సంచారము చేయుటకును దోహదము చేయును. ఇట్టి విపరీత యోగములు గల వారు దేశనాయకులో ప్రజానాయకులో అయి ఎప్పుడో యొకప్పుడు అధికారమును గూడ చేపట్టి చరిత్ర ప్రసిద్ధి కలవారు కావచ్చును. కాని వారికి కళత్ర సౌఖ్యము సాధారణముగా తక్కువయై యుండును.

21. పురుషుని జన్మరాశికి గాని, తత్సప్తమాధి పతియున్న రాశికి గాని, లేదా వారున్న నవాంశ రాసులకు గాని ఆ జాతకుని భార్య యొక్క జన్మరాశి (చంద్రలగ్నము) కోణమై యుండును. (1, 5, 9) లేదా ఆ లగ్న సప్తమాధిపతుల ఉచ్చ నీచ రాసులలో నేదో యొకటి యై యుండును. వధూవరులకు వివాహమునకు ముందు పొంతనములు, కుజ దోషము మున్నగునవి చూచునపుడు వానితోపాటు ఈ యోగములను గూడ చూచుట మంచిది.

22. స్త్రీ జాతకములో సప్తమమున శనిచంద్రులు కలిసియున్న సాధారణముగా ద్వితీయవివాహము చేసికొనును ఈ యోగము కుటుంబమందున్నను అదే ఫలితములనిచ్చును. ఇట్టి కలయిక ఇతరస్థానములందున్నను లేదా ఆ శని చంద్రులకు సమసప్తకము పట్టినను ఒకనికి ద్వితీయ కళత్ర మగును.

23. ఇట్టి యోగము పురుషజాతకమందు కలిగిన ద్వికళత్రయోగము గాని నిర్ధారత్వముగాని చెప్పవచ్చును. ఇతరయోగములు బలముగా నున్నపుడు ఈ యోగము తప్పవచ్చును.

24. స్త్రీ జాతకములో అష్టమమందు పాపులున్న భర్తృమరణమును ద్వితీయమందున్న స్వమరణమును రెండింటియందున్న ఉభయుల మరణమును (కొద్ది దినములుగాని, నెలలుగాని తేడాగా) కలుగునని గ్రహింపవలెను.

25. శుక్రుడుగాని, సప్తమాధిపతి గాని, గోచారరీత్యా జన్మరాశికిగాని, నవాంశ రాశికిగాని, వానికోణములకుగాని వచ్చినపుడు జాతకునకు వివాహమగును. లేదా .. సప్తమాధిపతి సప్తమ స్థితగ్రహము ఆ స్థానమును చూచుచున్న గ్రహము అనువాని దశాంతర్దశలు వచ్చునపుడు వివాహమగును. లేదా_ గోచారరీత్యా గురువు సప్తమాధిపతి యున్న రాశికి గాని ఆగ్రహమున్న నవాంశరాశికిగాని, కోణములందు గాని, వచ్చినపుడు ఆ గ్రహదశాంతర్దశలు వచ్చిన వివాహమగును.

26. లగ్నమునకు దశమమందు చంద్రుడుండుట మంచిది. అది అతనికి స్వక్షేత్రమో ఉచ్చయో అయిన మిక్కిలి మంచిది. అందువలన కీర్తిప్రతిష్ఠలు కలుగును.

27. లగ్నాత్ నవమాధిపతి యొక్కయు, చంద్రలగ్నాత్ నవమాధిపతి యొక్కయు కళలు కూడి 12 చే భాగింపగా వచ్చిన శేష సంఖ్య చంద్ర లగ్నాత్ లెక్కింపగా వచ్చిన రాశియందు శుభగ్రహమున్నను, లేదా పాపగ్రహమైనను ఉచ్చయందున్నను ఆ బాలుడు గొప్ప ధనవంతుడగును. అంటే కేవలము పాపుడున్నను, నీచ శత్రుక్షేత్రగతుడగు శుభుడున్నను పై యోగము పట్టదు,

కళలు.. రవి_30; చం..16; కు..6; బు_8; గు..10; శు_12; శని_1.

28. శని గురుక్షేత్రమందున్నను, గురు నవాంశమందున్నను, గురువుచే చూడబడినను, అంశయందు చూడబడినను, అపకారము చేయలేదు. గురుక్షేత్రము లగ్నమై అందున్న శని మేలునే చేయును.

29. శనికి అసంగతత్వ దోషములేదు. రవికి సహజ శత్రువు రెండును పాప గ్రహములే. వారిద్దరికి కేంద్రాధిపత్యమువట్టి యోగకారకులైనపుడు వారి కలయికవలన ఒకరికంటె మరియొకరు మేలుచేయుటకు పూనుకొందురు. అట్టి యోగకారకులైన రవిశుక్రుల కూడిక ఉన్నప్పుడు ఉభయులును మేలునే చేయుదురు. (సహజ శత్రువులు కనుక).

30. సప్తమ దశమాధిపతుల కలయికగాని, ఇతరేతర కేంద్రస్థితిగాని, ఉద్యోగాభి వృద్ధిని అధికారమును కలిగించును. కేంద్రాధిపతులు ఒకరికొకరు కోణము లందు, కలిసిగాని విడివిడిగాగాని నిల్చియుండుట యోగదాయకము. అట్లే దుస్థానాధిపతులు ఒకరికొకరు దుస్థానములందుండుట యోగము.

31, శని క్షేత్రమందున్నను, శని నవాంశమందుగాని, కేంద్రమందుగాని నిల్చి యున్నను శనిచే చూడబడినను శుక్రుడు మేలుచేయును.

32. గ్రహములన్నియు, కేంద్రములందో, కోణములందో, పణఫరములందో, ఆపోక్లిమములందో, చరరాశులందో, స్థిరరాసులందో ద్విస్వభావములందో ఉండిన గొప్ప అదృష్ట యోగము.

33. గురు కుజ శని శుక్రు లొకరికొకరు కేంద్రమందున్న దీర్ఘాయుర్యోగము.

34. లగ్న, చంద్ర గురువులకు ఇతరేతర కేంద్రస్థితి ప్రజ్ఞా హేతువు కీర్తి ప్రతిష్ఠలును కలుగును.

35. నాలుగు గాని, అయిదు గాని, ఆరు గాని, గ్రహములు చంద్రుని చూచు చున్నను లేదా లగ్నము అంశ లగ్నము ఒకటి యైనపుడు ఆ లగ్నమును, నాలుగైదారు గ్రహములు చూచు చున్నను, గ్రహములన్నియు చంద్రునకు ఉపచయ మందున్నను గొప్ప అదృష్టయోగము. భాగ్యయోగము. జాతకుడు ధనవంతుడు పలుకుబడి కలవాడును సుఖవంతుడు కీర్తివంతుడు కాగలడు.

36. ద్వాదశమున శుక్రుడు, షష్ఠమున గురువు, అష్టమమున బుధుడు ఉన్న గొప్ప ధన యోగము.

37. అష్టమ భాగ్యాధిపతుల సంయోగము వలన పూర్వ భాగ్యము నశించును. లేదా సంపాదన అంతయు ఖర్చు అగును. కాని అష్టమ రాజ్యాధి పతుల కలయిక జీవనము నకే భంగము కలిగించదు.

38. కేంద్రాధి పత్యముతో పాటు పాపాధి పత్యమును కలిగిన సహజ పాపులకును, కోణాధి పత్యముతో పాటు పాపాధి పత్యము కలిగిన సహజ శుభులకును కలయిక ఉన్నపుడు వారివారి దశల యందు కొంత కాలము అవయోగమును ప్రాప్తించును.

39. బుధుడు జలగ్రహము యొక్క కొడుకు. కుజుడు అగ్నిసంబంధంషముగల భూ పుత్రుడు అందు వలన వారిద్దరికీ శత్రుత్వము మిగుల తీక్ష్ణమైనది.

వారికి యోగకారకత్వము కలిగినప్పుడు వారు కలిసి యున్నను ఒకరి క్షేత్ర మందు మరియొకరు నిల్చినను, ఒకరిని మించి మరియొకరు మేలు చేయుటకు ప్రయత్నింతురు.

40. చంద్రునకు వర్గోత్తమాంశ పట్టుట మంచిది. లగ్నమునకు చంద్రునకుగూడ వర్గోత్తమాంశము పట్టినపుడు చంద్రుడు లగ్నమునకు కేంద్రమందున్న గొప్ప అదృష్టయోగము.

41. చంద్రునకు పాపార్గళము పట్టుట అల్పాయుర్యోగము లేదా జాతకుడు క్షయ రోగముతోనో లేదా దీర్ఘవ్యాధితోడనో బాధింపబడి మరణించును.

42. కుజ చంద్ర రవులు ఒకరి కొకరు కోణమందున్న భాగ్యయోగము. కీర్తియు. అధికారమును గలుగును.

43. చరము లగ్నమైనపుడు అందు గురువును, స్థిరలగ్నమైనప్పుడు అందు శుక్రుడును, ద్విస్వభావము లగ్నమైనప్పుడు అందు బుధుడును అన్యగ్రహ సంబంధము లేకుండ నిల్చియున్న జాతకుడు సుఖజీవనము గలవాడగును.

44. ఏ భావాధిపతి వ్యయమందుండునో లేదా వ్యయాధిపతి ఏ భావమందుండునో ఆ భావ సంబంధమైన వ్యయము జాతకునకు ఎక్కువగా నుండును.

శ్రీరస్తు శ్రీ శుభమస్తు

రామచంద్ర పరబ్రహ్మణే నమః

జాతకరహస్యము

ద్వితీయ భాగము

తృతీయ ప్రకరణము

సాధారణ యోగప్రకరణము

1. విద్యా యోగములు

ప్రకృతము, ఆంగ్లవిద్యకును, ధార్మిక శాస్త్రమునకును, ఎక్కువ ప్రాధాన్యత గలదు. అన్ని విషయములకును డిగ్రీలు, ఏర్పాటు చేయబడినవి. విద్యా ప్రమాణములో హెచ్చు తగ్గులును. దానిని బట్టి ఉద్యోగార్హతలును, జాతకుని జీవనస్థాయియు, నిర్ణయింపబడుచున్నది. అదృష్టమునకును, ధనసంపాదనకును, చాలవరకు విద్యయే కారణమగుచున్నది. అందుచేత నేటి విద్యావిధానము ననుసరించి గ్రహముల యొక్కయు భావముల యొక్కయు కారకత్వముల యొక్కయు, విశేషములను తెలిసికొని విద్యావిషయము నిర్ణయింపవలెను.

ముందు ఈ క్రింది విషయములను గుర్తుంచుకొనవలెను. గురు బుధులు విద్యాజ్ఞానములకు కారకులు శుక్రుడు ధర్మశాస్త్రమునకు (చట్టము) సంగీతమునకును శిల్పమునకును, కారకుడు. శనిరాహువులు ఆంగ్లవిద్యా కారకులు. కేతువు చిత్ర కళలకు కారకుడు. కుజుడు యంత్ర లోహాదులకు కారకుడు. ఈ కుజుడు సాధారణ విద్యకు ఆటంకము గలిగించు స్వభావము గలవాడు, ఎంతతెలివి గలవానికైనను సమయము చిక్కినపుడు తప్పినాడు, అని అనిపించనగాని వానికి తృప్తితీరదు. లేదా విద్య నంతటితో నాపివేయును.

2, 4, 5, 11 భావములను తదధిపతులను అందున్న గ్రహములను గురు బుధులస్థితిని, బలమునుబట్టి విద్యా ప్రమాణము నిర్ణయింపవలెను. పైన చెప్పిన స్థానములకు కేవలము శుభ సంబంధము గలిగి పాపగ్రహ సంబంధము లేనియెడల జాతకుడు సంస్కృతాంధ్రముల యందు మాత్రమే ప్రవేశ ప్రావీణ్యములు గలిగియుండును గాని హూణ విద్య నభ్యసింపడు.

1. గురువు బుధుని చూచుట సమసప్తకమైన బల మెక్కువ. అందొకరికి పైన చెప్పిన స్థానాధిపత్యము గలిగి ఆ స్థానమందున్న మిగుల బలము, అప్పుడు చతుర్థ పంచమాధిపతులుగాని ఆ స్థానములుగాని పాప సంబంధము గలిగి యుండుట నీచశత్రుంశలను పొంది యుండుట బలమును తగ్గించును.

2. గురు బుధ సంబంధము అంశయందున్నను విద్య లభించును.

3. గురు బుధులు కలసి యుండుట పైన చెప్పిన స్థానములందుగాని కేంద్రములందుగాని కలుగుట మంచిది. ఇట్టి జాతకుడు చిన్నతనమందు గాకున్నను తరువాత నైనను ఉన్నత విద్యను సాధించి తీరును. ఈ కలయిక అంశయందైనను కొంతవరకు మేలునే కలిగించును.

4. గురు బుధులకు షష్ఠాష్టకము పట్టరాదు. అట్టి సమయమున ఆగ్రహముల భావస్థితిని గురించి చూచిగాని ఫలితము చెప్పరాదు. (భావస్థితిచేత ఆగ్రహములకు సమసప్తకముగాని కోణస్థితిగాని కలుగవచ్చును. లేదా గురు బుధులకు వేరువేరుగా చతుర్థ పంచమాధిపతులతో గల సంబంధమైనను అనుకూలముగా నుండవచ్చును) అందుచేత విద్యా ప్రమాణ నిర్ణయములో చాల జాగ్రత్త అవసరము.

5. చతుర్థ మందున్న పూర్ణ చంద్రుని గురువు చూచుట అప్పుడు రవి చంద్రులకు షష్ఠాష్టకము పట్టి యుండవలెను.

6. పైన చెప్పిన స్థానములందున్న శుక్రుని గురువు చూచుట, అప్పుడును రవి చంద్రులకు షష్ఠాష్టకము పట్టుట మంచిది. లేదా చంద్రుడు లగ్నాత్ షష్ఠ మందైనను ఉండవలెను.

7. పైన చెప్పిన యోగములున్నపుడు, గురు బుధ శుక్ర చంద్రులకుగాని చతుర్థ పంచమ భావములకుగాని తదధి పతులకుగాని కలిగిన రవిశనిరాహు కేతువుల సంబంధమును బట్టియు వారి బలమును బట్టియు హూణవిద్యా ప్రమాణమును, లేదా తర్కవ్యాకరణాది శాస్త్ర ప్రావీణ్యమును నిర్ణయింపవలెను.

8. గురు బుధులకు తృతీయైకాదశములును ద్విద్వాదశత్వములును పట్టినను విద్యా యోగము చెప్పవచ్చును. అయితే అందొకనికి స్వస్థానస్థితి తప్పక ఉండ వలెను. మరియు రవి చంద్ర సంబంధము ఇదివరలో చెప్పినట్లు ఉండవలెను.

9. గురు బుధులు నీచస్థులుగాని నీచశత్రుంశలను పొందిన వారుగాని అయియున్నపుడు చతుర్థ పంచమ స్థానములందు పాపులుగాని పాపస్థానాధి పతులు

గాని ఉన్నచో ఆ గురు బుధులు సమసప్తకములో నున్నను కలిసియున్నను విద్యా యోగము తగ్గును.

10. గురు బుధులకు వక్రత్వముగాని స్తంభనగాని కలిగినప్పుడు విద్యా భంగమగును.

11. గురు బుధులకుగాని 1, 4, 5, 11 స్థానములకుగాని కలిగిన కుజ సంబంధము విద్యా ప్రమాణమును తగ్గించును.

12. విద్యా యోగములున్నపుడు అందు బలవంతుడెవడో ఆ గ్రహము యొక్క కారకత్వమును బట్టియు అతడు నిలిచియున్న రాశి గుణ శీలములను బట్టియు ఆ జాతకుని అభిమాన విషయము చెప్పవచ్చును.

పై యోగములందు గురువు బలవంతుడైన భాషాజ్ఞానము అనగా భాషలు, బుధుడు బలవంతుడైన (Sciences) శుక్రుడు బలవంతుడైన చట్టము, రవి బుధులు కలిసియున్న గణితము. రవి కుజుల సంబంధము Medicine జాతకుని అభిమాన విషయమై యుండును. శని చంద్రుల యొక్కయు రవి బుధ కేతువుల యొక్కయు సంబంధము గణితమునందలి ప్రవేశమునే తెలుపును.

13. ఈ క్రింది గ్రహ సంయోగముల వలన సాధారణ విద్యతోపాటు మరికొన్ని విద్యలందు జాతకులకు ప్రవేశము అభిమానము కలుగును.

రవి బుధుల వలనను బుధ శుక్రుల వలనను జ్యోతిషమునందు ప్రవేశము గాని అభిమానముగాని (స్థితిని బట్టి) గలుగును.

ద్వితీయ చతుర్థ స్థానములకు గల శుక్ర సంబంధము సంగీతము నిచ్చును. చతుర్థ పంచమ లాభములకుగల శుక్ర సంబంధము కవిత్వము నిచ్చును.

అట్టి స్థితి బుధునికి కలిగినపుడు నాటకాది వచన రచనలకు నాటక పాత్ర ధారణమునకు ప్రాముఖ్యము నిచ్చును.

రవి కుజ సంబంధము Type మున్నగు వానియందు ప్రవేశము గలిగించును మరియు వైద్య విద్యకు దోహదము చేయును. గురు శనుల సమసప్తకము ఏదైన యొక శాస్త్రమునందు ప్రావీణ్యత కలిగించును. కేతు సంబంధము చిత్రకళలకు దోహదము చేయును. ద్వితీయ మందున్న సహజ పాపగ్రహమును చతుర్థ క్రుడును, చిత్రలేఖనమున ప్రవేశము గలిగించుదురు.

రవి శుక్రుల వలనను చంద్ర శుక్రుల వలనను మంత్రశాస్త్ర ప్రవేశమును లేదా వేదాధ్యయనమును కలుగును. రవి గురు సంబంధము పూర్వాచారములందు శ్రద్ధను స్వమతాభిమానమును కలిగించును. పంచమమున రవిగాని బుధుడుగాని నిలిచియున్నచో వేదాంత జిజ్ఞాస కలుగును, చంద్రుడున్న వేదముల జదువును రాహువుండిన యోగాభ్యాసము చేయును. శని యుండి గురుదృష్టి నొందినచో బ్రహ్మ జిజ్ఞాస గలుగును. గురు దృష్టి లేకున్న మందబుద్ధి యగును. (అది శనికి స్వక్షేత్రము కానపుడు)

శుక్రుడు బలముగానున్న కీర్తనలు రచించెడి కవి యగును. కేతువుండిన గణితశాస్త్ర ప్రావీణ్యత గలుగును. రవి వలన అనుష్ఠాన పరుడగును. కర్మాధిపతి లగ్నాధిపతి రవితో కూడినచో సమాధి యోగము సిద్ధించును.

లాభాధిపతి 5, 9, 11 స్థానములందుండిన యోగాభ్యాసము చేయును. పంచమాధిపతి భాగ్యమందుగాని వ్యయమందుగాని నిలిచినచో మంత్రసిద్ధి గలుగును. రవి గురు సంబంధము వ్యాకరణ శాస్త్రమునకు గూడ దోహదము చేయును. రవి బుధులు త్రికమందుగాక మరియే స్థానమందు కలిసియున్నను వారిని శని చూచుచున్నచో గణితజ్ఞుడగును. జ్యోతిష్కుడును పంచాంగ కర్తయునగును. రవిశని సంబంధము గూడ గణిత శాస్త్రజ్ఞానమునకు దోహదము చేయును.

రవి బుధ రాహువులు పంచమమందున్న సర్పమంత్రము తెలిసిన వాడుగాని విషవైద్యుడుగాని యగును. ద్వితీయ మందలి రవికుజ యోగము తర్కశాస్త్రమునకు ప్రాబల్యముఅని చెప్పబడినను మొండివాదన చేయుటకును కోర్టులలో వాదించుటకును ఈ యోగమిప్పుడు పనికి వచ్చును. రాజకీయ నాయకుల ఉపన్యాసములకు గూడ నిది కొంత ఉపకరించును. పంచమమందు రవి బుధ శనులున్న తప్పక వేదాంతి యగును. ఇది సంతానము లేకుండ నుపకరించు యోగముగాన సంతానము లేదను చింతచే వేదాంత జిజ్ఞాస కలవాటు పడవచ్చును.

ద్వితీయమందు కుజ చంద్రులున్న పౌరోహిత్యము చేయును. ద్వితీయ మందున్న శుక్రునకు శని సంబంధము కలిగిన విద్యాహీనుడగును.

ద్వితీయమున గురుడొక్కడే ఉండుటకన్న గురు కేతువులు కలిసియున్న మంచి వాగ్మియగును; శనికేతువుల వలన నత్తిగాని అస్పష్ట వాక్కుగాని వచ్చును. చంద్రుడొక్కడేయున్న తొందరగా మాట్లాడును. కుజు డొక్కడేఉన్న కఠిన వాక్కులు కలుగును. శనియొక్కడేయున్న మాట్లాడుటకు భయపడును. లేదా పదానముగాను స్వల్పముగాను మాట్లాడును. అది శనికి ఉచ్ఛయై ఏ గ్రహ సంబంధములేని యెడల మూకయగును.

చంద్ర శుక్రుల వలన మంచి వాచాలత గలుగును. గురు బుధుల వలన పాండిత్య ప్రకర్షతో శాస్త్రజ్ఞాన విశేషముతో కూడిన ఉపన్యాసము లిచ్చువాడగును. ఈ యోగము పాశ్చాత్త్యులకు బాగుగా నన్వయించును. రాహువుగాని నీచగ్రహము గాని ద్వితీయమందున్న అతి దీనముగా మాట్లాడును. ద్వితీయమందున్న గ్రహము సంభవలోనున్న యెడల జాతకుడు కొంత కాలము మాటలురానివాడై యుండును. లేదా ఆగ్రహ దశా సంబంధమును బట్టి జీవితములో నెప్పుడో యొకప్పుడు వాగ్బంధము గలుగును.

మొదట వ్రాయబడిన విద్యా యోగములున్నపుడు, ఆ యోగ కారకులకు రవిశనుల యొక్కయు రవిబుధుల యొక్కయు, రాహువు యొక్కయు సంబంధము బలముగానున్న యెడల ఇంజనీరుగాని, గణితశాస్త్ర ప్రొఫెసరుగాని కాగలడు. చంద్ర బుధ సంబంధముగాని రవి చంద్ర సంబంధముగాని రవి కుజ సంబంధముగాని రాహు సంబంధముగాని ఉన్నయెడల డాక్టరు అగును.

పాప సంబంధములేని చంద్రునియొక్కగాని బుధునియొక్కగాని సంబంధము వలన అయుర్వేద వైద్యుడగును. గురు కుజ సంబంధము వ్యవసాయ విద్యకు అనుకూలించును. రవి కుజ సంబంధము విద్యుత్తుకు అనుకూల విద్య నిచ్చును. శని కుజ సంబంధము యంత్రనిర్మాణ కౌశలము గలుగజేయును.

చతుర్థమందు శనికేతువులున్న ఆయాగ్రహముల ఆధిపత్యమును బలమును బట్టి దేశ సంచారముచేయు నుద్యోగమో, వ్యాపారమో లేదా భిక్షాటనమో నిర్ణయింపవలెను.

గురు కేతువులు చతుర్థ మందున్న మత ప్రచారమునకో, ఉపన్యాసము లిచ్చుటకో దేశ సంచారము చేయును. ఆ గురువు స్వక్షేత్ర మందున్న యెడల ఆ పనిని స్వస్థానమునందే చేయును.

2. ప్రజ్ఞాకారక యోగములు

1. రవి చంద్రులకు కలయికగాని, ఇతరేతర కేంద్రస్థితిగాని ఉన్న జాతకుడు ప్రజ్ఞావంతుడు కానేరడు. దీనికితోడు గురుడు బలహీనుడైగాని త్రికమందు నిలిచిగాని ఉన్నచో తప్పక మంద బుద్ధి యగును. రవి చంద్రులకు ద్విర్ద్వాదశత్వము గాని షష్ఠాష్టకముగాని పట్టుట తెలివి తేటలకు హేతువు. తృతీయైకా దశమములైన కొంతవరకు మంచిది. పూర్ణ చంద్రునిలో రవికి సమసప్తకము దోషము కాదు.

2. గురు బుధులకు సమసప్తకముగాని లేదా గురువు బుధుని చూచుటగాని లేదా గురు బుధులు కలిసి యుండుటగాని తెలివి తేటలను గలిగించును.

3. ఆ గురు బుధ సంబంధము లగ్నద్వితీయ చతుర్ధ పంచమ లాభస్థానము లందున్నపుడు మాత్రమే ప్రజ్ఞా విషయము విచారింపవలెను.

4 పంచమాధిపతి గురువుతోగాని బుధునితోగాని లేదా వారిరువురితోగాని కలిసి 2, 4, 5, 11 స్థానములందుండుట.

5. ఈ యోగములు అంశయందున్నను ప్రజ్ఞావంతుడగును.

6. చంద్రుడొక్కడే షష్ఠమందున్నను తెలివి తేటలు గలుగును.

7. బుధుడుగాని గురువుగాని బలము గలిగి పంచమ మందుండుట ప్రజ్ఞా హేతువు.

8. శని చంద్రుల కలయికగాని సమసప్తకముగాని గణిత శాస్త్రములో ప్రజ్ఞను కలిగించును.

9. రవి బుధుల కలయికయు గణిత శాస్త్ర ప్రవీణుని చేయును.

10. అందువలననే బుధాదిత్య యోగము జ్యోతిష్కుని చేయునని చెప్ప బడినది. ఆ శాస్త్రమునకు గణితము ప్రాధాన్యమగుటయే దానికి కారణము. అయితే ఆ బుధాదిత్య యోగము 1, 2, 4, 5, 11 స్థానము లందున్నపుడే పై ఫలితములు గలుగును. తక్కిన స్థానములందున్నపుడు జ్యోతిశ్శాస్త్రమునందు నమ్మకము ఉండవచ్చునుగాని గణిత శాస్త్రవేత్త కానేరడు.

11. బుధ శుక్రులు కలిసి యున్నను జ్యోతి శాస్త్రమునందు ప్రవేశము కలుగుట కవకాశము గలదు. రవి బుధులతో గురువు గూడ కలిసియున్నపుడు జ్యోతిశ్శాస్త్రజ్ఞానము హెచ్చుగా నుండుటయే గాక అతడు చెప్పు ఫలితములు correct గూడ నుండును.

3. కొన్ని సాధారణ యోగములు

1. బుధాదిత్య యోగము, శని చంద్ర యోగము, చంద్ర మంగళ యోగము జాతకుని జీవితమంతటికిని వర్తించుచు ఆ జాతకుని స్థాయిని నిర్ణయించు టలో సహాయపడు యోగములు మాత్రమే కాని గొప్ప యోగము నిచ్చునవి కావు.

2. ఇట్టిదియే శుక్ర చంద్రుల కలయిక యిక శుక్రుడు చంద్రునకు తృతీయ మందున్నపుడు రాజయోగమని చెప్పుదురుగాని దానిని వాహన యోగముగాను ధన యోగముగాను గ్రహింపవలెను. అందొకనికి స్వోచ్చస్వక్షేత్ర స్థితి కలుగుట వారిమధ్య మరియొక గ్రహము లేకుండుట ఆ యోగమునకు ప్రాధాన్యత కల్గించును. శుక్రునకు తృతీయమందు చంద్రుడున్న నీ యోగము బలముగలది కాదు.

3. శుక్రతృతీయమున చంద్రుడున్నపుడు ఆ చంద్రునకు తృతీయమున కుజకేతువులలో నొకరుగాని లేదా వారిరువురుగాని నిలిచిన వాహన యోగమగును.

4. చంద్ర శుక్ర కుజ కేతువులు ఏ వరుసలో నైనను ఒకరికొకరు తృతీయ మందుండుట గొప్ప వాహన యోగము. వారిమధ్య అన్యగ్రహములున్నను యోగ బలము తగ్గదు. ఆ గ్రహము లొకదాని నొకటి (జైమినీ దృష్టి) చూచు కొనుట మంచిది.

5. లగ్న చతుర్థ భాగ్యాధిపతులు లగ్నమున కలిసియున్న భాగ్యయోగము. ఒకే గ్రహమునకు రెండు ఆధిపత్యములు కలిగినపుడు రెండు గ్రహముల కలయిక చేతనే ఈ యోగము కలుగుచున్నది. కాని మూడు గ్రహముల కలయిక ఉన్నపుడే ఈ యోగ ఫలితము బాగుండును. అందువలననే సింహలగ్నమునకు రవి కుజులు కలిగియున్నంత మాత్రమున ప్రబల యోగకారకులగుటలేదు. పంచమాధిపతియగు గురువుగాని ద్వితీయ లాభాధిపతియగు బుధుడుగాని కలిసినపుడు మాత్రమే ఆ యోగము కలుగుచున్నది.

6. కన్యా లగ్నమునకును, కర్కాటక లగ్నమునకును, ఈ మూడును శుభ గ్రహములగుట చేతను, అందొకడు ఉచ్చుడగుట చేతను ఆ జాతకులకీ యోగము రాజయోగమువలె యోగించును.

7. రాశి చక్రమందు గ్రహములు వరుసగా గాకపోయినను జతలు జతలుగా నుండుట మంచిది, నాలుగు జతలుగానున్న చాల మంచిది. మూడు జతలున్నను కొంతవరకు మంచిదే. 4, 5 గ్రహములు కలిసియున్నపుడు ఆధిపత్యములను బట్టి వారి కలయికలోని శుభాశుభములను నిర్ణయింపవలెను. ఆ గ్రహములు 4, 5 పదములకు ఆధిపత్యము కలిగియున్నపుడు ఈ యోగము చెప్పవచ్చును.

8. లగ్నసప్తమ రాజ్యాధిపతులు కలిసి అందే స్థానమందున్నను స్వార్జిత ధనయోగము లేదా కేంద్రకోణ ద్వితీయ తృతీయ లాభములందున్నను ఆ గ్రహ

దశలు బాగుగా యోగించును. రాజ్యాధిపతి లగ్నములో నుండుట కంటె ద్వితీయ మందుండుట యోగదాయకము. భాగ్యాధిపతి లగ్నమందుండుట యోగప్రదము.

9. లగ్నాధిపతికి వ్యయాధిపతి సంబంధమును, చతుర్థాధిపతికి తృతీయాధిపతి సంబంధమును, పంచమాధిపతికి షష్ఠాధిపతి సంబంధమును, భాగ్యాధిపతికి అష్టమాధిపతి సంబంధమును, దశమాధిపతికి లాభాధిపతి సంబంధమును, జాతకములోని ఇతర యోగముల బలమును తగ్గించును.

10. భాగ్య రాజ్యాధిపతులుగాని చతుర్థ పంచమాధిపతులుగాని బలహీనులగుట లేదా యోగదాయకులు కాకపోవుట తటస్థించినపుడు లగ్నస ప్తమ, అష్టమాధిపతులను బట్టి జీవన నిర్ణయము చేయవలెను. వృత్తి నిర్ణయములలో శనివలన సర్వీసును, రవి కుజ శుక్ర సంబంధము వలస సర్కారు ద్రవ్యము ననుభవించు యోగ్యతను గుర్తింపవలెను. శుభ గ్రహముల వలన సౌమ్యమైన వృత్తియు రవి కుజ శని రాహువుల వలన కఠినమైన ఆజ్ఞలనిచ్చు అధికారము గల వృత్తియు, (పదవి) లభించును. లేదా పాపగ్రహముల వలస యంత్ర శాలలయందు ఉద్యోగము లభించును. శుభ పాపగ్రహ మిశ్రమము వలన డాక్టరో ఇంజనీరో కాగలడు.

4. వాహన యోగములు

సైకిళ్లు, స్కూటర్లు, విమానములులేని పూర్వకాలములో అశ్వవాహన కారకునిగా గురువును, రథ పల్యంకి కారకునిగా శుక్రుని అశ్వచ్ఛత్ర వాహన కారకునిగా చంద్రుని, గజవాహన కారకునిగా శనిని పేర్కొనియున్నారు.

ప్రస్తుతము పాశ్చాత్య నాగరికతా విశేషము వలన గలిగిన మార్పులను గమనించి ఈ క్రింది విషయములను పాటింపవలెను.

చతుర్థ స్థానమునకును, తదధిపతికిని పైన చెప్పిన కారకులకును గల బలమును సంబంధమును బట్టి ఆయా వాహన యోగనిర్ణయము చేయవలెను.

ఉన్నత పదవిలోనున్న వారికి (పరిశ్రమలలోనైనను గవర్నమెంటులోనైనను) వాహనములు సప్లయిచేయబడును.

అప్పుడు ఆయా దశలను బట్టియు, ఉద్యోగాభివృద్ధిని బట్టియు, యోగము చెప్పవలెను. ప్లీడర్లు, డాక్టర్లు, భాగ్యవంతులు వ్యాపారులు, మున్నగు స్వతంత్ర జీవనము గలవారికి ఈ యోగములు కలిగినపుడు ఆ వాహనములు వారి స్వంతములై యుండును. ఆయాదశల యోగబలమును బట్టి ఆ వాహన యోగము కొంత కాలమే యుండవచ్చును. లేదా జీవితాంతము వరకు ఉండవచ్చును.

సైకిలు, గుఱ్ఱము, గుఱ్ఱపు బండి, స్కూటరు, టాక్సీ, విమానము ఇవి ఒకదానికంటె మరియొకటి క్రమముగా బలమైన వాహనములు ఎప్పుడో యొకప్పుడు ఎక్కుటయేగాని ఎల్లకాలమును, ఏనుగును వాహనముగా నుపయోగించుట పూర్వపు రాజులకేగాని ఇప్పుడెవ్వరికిని ఆ యోగము లేదు. ఇప్పుడు పెద్ద వాహన యోగ మనగా సొంత విమానము కలిగి యుండుట. ప్రపంచము మొత్తముమీద బహు స్వల్ప సంఖ్యాకులకు మాత్రమే ఈ యోగము గలదు.

ఎడారులందు నివసించు వారికిని అందు తిరుగు వారికిని ఒంటె వాహనముగా నుపయోగపడును, అది జీవ జంతువు గనుక ఆ యోగము గురువు వలన గలుగును. గురు శనుల సంబంధము వలన విమానయాత్రచేయు యోగము గలుగును. పంచ భూతతత్త్వములలో గురువు ఆకాశమునకు శని వాయువునకు కారకులగుటయే ఇందులకు కారణము. ఈ క్రింద చెప్పబడు యోగముల సంఖ్యాధిక్యతను బట్టి వాహన యోగము నిర్ణయింపవలెను.

1. చతుర్థాధిపతి బలవంతుడై యుండగా గురు చంద్రులు 1, 4, 5, 9, 10, 11 స్థానములందు కలిసి యుండుట

2. చతుర్థాధిపతి పై విధముగా నుండగా, శుక్ర చంద్రులు పై స్థానములందు కలిసి యుండుట.

3. త్రికాధి పత్యము పట్టని పూర్ణ చంద్రుడు చతుర్థమందుండగా వానిని గురువు చూచుట లేదా శని శుక్రులు చూచుట

4. త్రికాధిపత్యము పట్టని పూర్ణ చంద్రుడు 4, 5, 7, 9, 10, 11 స్థానము లందుండగా వానిని గురు శని శుక్రులలోనే యొకడైన చూచుట

5. చతుర్థ మందున్న తదధిపతిని గురు శుక్రులు చూచుట

6. చతుర్థ మందున్న శుక్రుని గురు శనులు చూచుట

7. చతుర్థ పంచమాధిపతులు కలిసియున్నను, పరివర్తనము నొందినను, అందు చతుర్థమునుగాని చతుర్థాధిపతినిగాని గురు శుక్రులందొకడు చూచుట

8. లగ్న చతుర్థాధి పతులకుగాని చతుర్థ నవమాధి పతులకుగాని చతుర్థ దశమాధి పతులకుగాని చతుర్థ లాభాధిపతులకుగాని పరివర్తనము పటినపుడు శుక్రుడు బలవంతుడుగా నుండుట

9. చతుర్థ భాగ్యాధిపతులు కలిసి అందేస్థానము నందున్నను వారిని గురు శని శుక్రులలో నెవరైన చూచుట

10. అట్లే చతుర్థ దశమాధి పతులు కలిసి అందే స్థానమందున్నను వారిని గురు శని శుక్రులలో నొకరు చూచుట

11. పైన చెప్పిన యోగములున్నపుడు, శని గురువునుగాని గురువు శనిని గాని చూచుట ప్రబల వాహన యోగము. గురు దృష్టిలో అచ్ఛాదన గూడ పరిగణింపవలెను. పైవానితోపాటు యీ యోగము బలముగానున్నపుడు విమాన యానము తప్పదు,

12. చంద్రునకు మూడింట శుక్రుడుండుట అందొకరు స్వక్షేత్ర మందుండుట మంచిది.

13. చంద్ర శుక్ర కుజ కేతువులు ఏ వరుసలోనైనను ఒకరికొకరు తృతీయ మందుండుట

14. చతుర్థమున గురువు బలవంతుడై యుండగా వానిని శనిగాని శుక్రుడు గాని చూచుట

15. కేంద్ర కోణములందుగాని లాభమందుగాని ఉన్న చంద్రుని గురు శని శుక్రులు ముగ్గురును చూచుట

16. చతుర్థ భాగ్యాధిపతులు కలిసి లగ్నమందుండుట

17. చతుర్థాధిపతి గురువుతోగాని శుక్రునితోగాని చంద్రునితోగాని, శనితో గాని కలిసి కేంద్ర కోణములందుగాని లాభమందుగాని ఉండుట

18. వాహనాధిపతి చంద్రునితో కలిసి కేంద్ర కోణములందుగాని లాభమందు గాని ఉండగా వానికి శనిదృష్టి గలుగుట

19. కర్కాటకలగ్న జాతకులకు చతుర్థమందు బుధ శుక్రులు కలిసియుండుట

20. సప్తమము చతుర్థాత్ చతుర్థము గనుక చతుర్థమునకు చెప్పబడిన యోగములు కొంతవరకు సప్తమ స్థానమునకు గూడ వర్తించును.

21. చతుర్థాధిపతి చతుర్థమునందును, భాగ్యాధిపతి భాగ్యమందును నిలిచి యుండుట

22. పంచమాధిపతి పంచమ మందును, భాగ్యాధిపతి భాగ్యము నందును ఉండుట

23. ఇట్టి యోగములు కారకాంశరాశి నుండియు, ఆరూఢ లగ్నము నుండియు కలుగుట

24. ఆరూఢ భాగ్యాధిపాఢములుగాని వాహనారూఢ రాజ్యా రూఢములుగాని ఒకటి యగుట

25. వాహనా రూఢ రాజ్యా రూఢాధిపతులుగాని వాహనారూఢ భాగ్యా రూఢాధిపతులుగాని ఆరూఢలగ్నాత్ కేంద్ర కోణములందుగాని లాభమందుగాని కలిసి యుండుట

26. ఆరూఢ ద్వితీయము రాజ్యా రూఢ మగుట

27. ఆరూఢాత్ 4, 5, 9, 10, 11 స్థానాధిపతులలో నేయిద్దరైనను కలిసి ఆ స్థానము లందెచటనైన నుండుట

28. గురు శుక్రులు చతుర్థమందుండి శనిచే చూడబడుట

29. సప్తమమందున్న బుధ శుక్రులు చతుర్థాధిపతిచే చూడబడుట

30. చతుర్థాధిపతి ద్వితీయాధిపతితో కలిసి ఉచ్ఛ యందుండుట

31. గురుడుగాని శుక్రుడుగాని సప్తమాధిపతితో కలిసి కేంద్ర కోణము లందుండుట

32. ద్వితీయ భాగ్యాధిపతులకు పరివర్తనము గలుగుట లేదా వారిద్దరు కలిసి అందేస్థానము నందైన నుండుట

33. చతుర్థాధిపతి భాగ్యాధిపతికి తృతీయ మందుండుట

34. ఉచ్ఛ చంద్రుడు భాగ్యాధిపతితో కలియుట

35. ఉచ్ఛుడైన చతుర్థాధిపతి శుక్రునితో కలిసి కేంద్ర కోణములందుగాని లాభమందుగాని నిలుచుట

36. చతుర్థాధిపతి నీచుడై యున్నపుడు గురు శుక్రులు బలవంతులై కేంద్ర కోణములందుగాని లాభమందుగాని నిలిచి యుండుట

37. దశమ స్థానమందు ఉచ్ఛ గ్రహముండి లగ్నాధిపతిచే నైనను భాగ్యాధిపతిచే నైనను చూడబడుట

38. దశమాధిపతి చతుర్థాధిపతితోగాని భాగ్యాధిపతితోగాని కూడి చతుర్థమందుండుట

39. చతుర్థము తదధిపతి బలముగలిగి యున్నపుడు ఆ స్థానమునుగాని అధిపతిని గాని గురు శుక్ర చంద్ర బుధులలో ఏ యిద్దరుగాని చూచుట

40. శుక్ర కుజ కేతువులు ఒకరినొకరు జైమినీ దృష్టితో చూచుకొనుట

41. శుక్ర చంద్రులు సమస ప్తకములో నున్నపుడు ఆ రూఢాధిపతి ఆ రూఢమందును, వాహనారూఢాధిపతి వాహన స్థానము నందును ఉండుట

42. వాహనా రూఢాధిపతి భాగ్యారూఢము నందును, భాగ్యారూఢాధిపతి వాహనా రూఢమునందుగాని వాహన స్థానమందుగాని ఉండుట

43. చంద్రునకు మూడింట శుక్రుడుగాక శుక్రునకు మూడింట చంద్రుడుండినపుడు వారిద్దరిలో నొకనికి స్వోచ్ఛ స్వక్షేత్ర స్థితి కలుగుట

5. గృహ యోగములు

సాధారణముగా చతుర్థ స్థానమును గురువును పరిశీలించి వానిబలాబలములను బట్టి గృహ యోగమును చెప్పుదురు. ఈ చతుర్థస్థాన గురు సంబంధము వాహన యోగములకు గూడ వర్తించుటచేత వాహన యోగములకు గృహ యోగములకు కొంత సంబంధము కలదు. శుక్రునకు వాహన కారకత్వముతోపాటు విలాస భవన కారకత్వము గూడ కలదు. అందు వలన గూడ గృహ వాహన యోగములకు కొన్ని యెడల సామ్యము కన్పడును. ఆ హేతువు వలన ఆయీ యోగముల సంఖ్యాధిక్యతను జూచి యోగ నిర్ణయము చేయవలెను.

1. లగ్న చతుర్థాధిపతులకు పరివర్తనము గలుగుట

2. గురువు చతుర్థాధిపతితో కలిసి కేంద్ర కోణములందుగాని, 2, 11 స్థానములందుగాని ఉండుట

3. శుభక్షేత్ర మందున్న గురువునకు చతుర్థ స్థానము శుభ సంబంధము గలిగి యుండుట

4. కేంద్ర కోణములందున్న చతుర్థాధి పతిని శుక్రుడు చూచుట

5. లగ్నసప్తమాధి పతులు కలిసి 1, 4 స్థానములందెచటనైన నిల్చుట

6. లగ్నాధిపతియు చతుర్థాధిపతియు బలము గలిగియుండి శుభగ్రహ దృష్టి నొంది రేని అప్రయత్నముగా గృహలాభము గల్గును

7. చతుర్థ దశమాధి పతులను కలిసి స్థానము గలిగియున్నను అందెవరికైన గురు దృష్టి గలుగుట

8. లగ్న చతుర్థాధిపతులు కలిసి త్రికోణమందుగాని కలిసే స్థానమందుండినను వారికి శుభగ్రహ దృష్టి గలుగుట

9. చతుర్థాధిపతి చతుర్థమున బలవంతుడై యుండగా లగ్నాధిపతి అతనితో చేరనేని అప్రయత్న గృహ లాభము

10. కారకాంశరాశికి చతుర్థమున ఉచ్చగ్రహ ముండినచో మేడ లభించును

11. కారకాంశరాశికి చతుర్థమున చంద్ర శుక్రులుండినను. ఆ స్థానమును వారు చూచినను మంచి గృహము లభించును

12. కారకాంశరాశికి చతుర్థమున ఏ రెండు గ్రహములైనను కలిసియుండి గురు వీక్షణము నొందినచో జాతకునకు ఏదోయొక విధముగా స్వగృహ ముండును.

13. ఆ రూఢాధిపతి ఆ రూఢ మందుండగా ఆ రూఢ చతుర్థాధిపతి అతనితో చేరుట

14. వాహనారూఢాధిపతి వాహనా రూఢ మందుండగా ఆ రూఢ లగ్నాధిపతి గాని గురువుగాని అతనితో చేరుట

15. చతుర్థమందే గ్రహము లేకున్నను, బలవంతుడైన గురు చతుర్థాధి పతులు ఆ స్థానమును చూచుట

16. చతుర్థ భాగ్యాధిపతులు కలిసి అందే స్థానమునందైనను నిలుచుట

17. చతుర్థాధిపతి లాభ మందుండి గురు దృష్టి నొందుట

18. చతుర్థాధిపత్యము పట్టిన గురువును శుక్రుడు చూచుట

19. చతుర్థాధిపతి కాకపోయినను చంద్రునకు [illegible] స్థానములైన మేషసింహ మీనములందున్నపుడు గురువు చూచుట

20. చతుర్థాధిపత్యము పట్టిన శుక్రుని గురువు చూచుట

21. చతుర్థ పంచమాధిపతులకు పరివర్తనము గలుగుటగాని లేదా వారిద్దరు కలిసి అందొక స్థానమందుండి గురు శుక్రులందొకనిచే చూచుట

22. సప్తమమందున్న చతుర్థాధిపతిని గురువు చూచుట లేదా సప్తమ శుక్రుని గురువు చూచుట

23. గురు శుక్రులలో నొకరు లాభమందుండి చతుర్థాధిపతిని చూచుట

24. చతుర్థ సప్తమాధి పతులు కలిసి కేంద్ర కోణములందుండగా వారిని లగ్నాధిపతిగాని గురువుగాని చూచుట

25. గురు చంద్రులందొకనికి చతుర్థాధిపత్యము పట్టినపుడు వారిరువురు కలిసి కేంద్ర కోణములందుండుట

26. అట్లే శుక్ర చంద్రులలో నొకనికి చతుర్థాధిపత్యము పట్టినపుడు వారిరువురు కలిసి కేంద్ర కోణములందుండుట

27. సప్తమ దశమాధిపతులకు పరివర్తనము పట్టినపుడు అందొకనికి గురు సంబంధము గలుగుట

28. సప్తమ మందున్న చంద్ర శుక్ర బుధులలో నెవరినైనను గురువు చూచుట

29. చతుర్థ మందున్న గురువునకు లగ్నాధిపతికి [illegible] గల్గుట

30. వాహనారూఢాధిపతి ఆ రూఢమునకు చతుర్థమందుగాని లాభమందుగాని ఉండుట

31. ఆ రూఢ వాహనా రూఢములకు కోణస్థితిగాని త్రిషడైకాదశ స్థితిగాని గలుగుట

32. వాహనా రూఢాధిపతి గురు శుక్రులలో నెవరితోనైనను కలిసి ఆరూఢ మందుగాని మంత్రారూఢ మందుగాని భాగ్యారూఢ మందుగాని నిలుచుట

33. [illegible] పాపారూఢమునుగాని తదధిపతిని గాని [illegible]

34. [illegible] శత్రుస్థానముగాని సప్తమమును గాని [illegible]

6. సుఖ యోగములు

[illegible], అనువారిలో గూడ సుఖజీవితము లేని వారెందరో [illegible] అందుకు మానసిక తృప్తి అవసరము [illegible] మానసిక సంబంధమైనది మనఃకారకుడు చంద్రుడు. [illegible] సుఖకారకుడే. చంద్రునకు వృద్ధిక్షయములు [illegible] శుభుడును [illegible] పాపుడును నగుచున్నాడు. [illegible] బలమును బట్టి సుఖయోగము కలుగును. అందుచేత [illegible] ప్రత్యేకముగా వ్రాయుచున్నాను.

1. [illegible] చంద్రులందొకరైనను పాపసంబంధము లేకుండ చతుర్థమునందున్న [illegible]

2. చతుర్థాధిపతి [illegible] శుభగ్రహముచే చూడబడుచున్నను సుఖయోగమే.

3. చతుర్థ సప్తమములందు శుభులుండగా లగ్నాధిపతి కేంద్ర కోణములందు గాని స్వక్షేత్రమందుగాని ఉండిన సుఖయోగము.

4. లగ్న చతుర్థాధిపతుల పరివర్తనము

5. లగ్న చతుర్థ భాగ్యాధిపతుల కలయిక

6. చతుర్థ సప్తమములను గురువు చూచుట

7. చతుర్థాధిపతి కేంద్ర కోణములందుగాని 2, 11 స్థానములందుగాని నిలిచి గురు దృష్టిని పొందుట

8. కారకలగ్న, ఆరూఢలగ్న, ఉపపదములకు చతుర్థమున గురువు నిల్చుట

9. ఆ రూఢ చతుర్థాధిపతి ఆ రూఢమునకు కేంద్ర కోణములందుండి గురు దృష్టి పొందుట

10. చంద్ర లగ్నమునకు కేంద్రములందు గురు శుక్రు లుండుట

11. చంద్ర మంగళ యోగము, శుక్ర చంద్రుల సంయోగము, గురు బుధుల కలయిక శని శుక్రుల సపసప్తకము, శుభవేశి, అనుహాసునపా ధురుధురా చంద్రాధి యోగలగ్నాధి యోగములు, గజకేసరీ యోగము, పంచాసస యోగము జాతకునికి జీవిత 'సుఖమును' ను గలిగించును.

రవి గురు శుక్ర శని కుజులు నీచస్థితినిగాని నీచశత్రంశలనుగాని పొంది బలహీనులై యున్నపుడును, జన్మలగ్న ఆ రూఢలగ్న కారకాంశ లగ్నములకు కేంద్రములందు గ్రహములు లేకుండుట వాని కోణములందు పాపులుండుట ఆ లగ్నములకు పాపార్గళము పట్టుట లగ్నాష్టమాధి పతులకంటె షష్ఠాధిపతి బలవంతుడుగా నుండుట, చతుర్థమున పాపులుండుట పాపార్గళము పట్టుట జాతకుని సుఖహీనుని చేయును. చతుర్థ పాపస్థితి ఒకప్పుడు దేశద్రిమ్మరిగా చేయును.

7. క్షేత్ర యోగములు

క్షేత్రములనగా పంట పొలములు, దొడ్లు, తోటలు, గురు కుజు లిర్వురును దీనికి కారకులు. చతుర్థము క్షేత్రస్థానము. పై వాని స్థితిని బలమును బట్టి యోగ నిర్ణయము చేయవలెను.

గురువు బలవంతుడుగానున్న గృహములు, తోటలు, పశువులు ఎక్కువగా నుండును. కుజుడు బలవంతుడైన భూము లెక్కువగా నుండును. ఇరువురును సమాన బలవంతులుగా నున్నయెడల భూవసతి బాగుగానుండి స్వంతవ్యవసాయము చేసికొనును. లేదా చేయించుకొనును. దానివలన అధిక లాభము పొందును.

పండ్ల తోటలు మున్నగువాని విషయములో శుక్రునకు గూడ కొంత సంబంధము గలదు.

1. లగ్న చతుర్థాధి పతుల పరివర్తనము గాని లేదా వారిద్దరు కలిసి కేంద్ర కోణములందున్నపుడుగాని వారికి కుజ వీక్షణము కలుగుట

2. చతుర్థమందు కుజుడుండి శుభ వీక్షితుడగుట

3. చతుర్థాధిపతి కుజులు బలవంతులుగా నుండి చతుర్థమును చూచుట

4. చతుర్థ [illegible] స్థానము గలుగుట లేదా వారిరువురును కలిసి అందే స్థానము [illegible]

5. చతుర్థాధిప [illegible] త్రి [illegible]

6. గురు [illegible] గాని కలిసి కేంద్ర కోణములందుండుట

7. సప్తమ స్థా[illegible] గురు [illegible]జులు కలిసి యుండుట

8. [illegible] పైన నిల్చియుండి చతుర్థాధిపతిచే గాని గురునిచేగాని చూడబడుట

9. లగ్న [illegible] చతుర్థా[illegible] కలిసి [illegible]ందుండి గురు [illegible]జుల యందెవరిచే నైనను చూడబడుట

10. [illegible] వృ[illegible] గురు [illegible]జులున్నను [illegible] శుక్రు లున్నను [illegible] గలుగును

11. చతుర్థ [illegible]ధిపతులు [illegible] స్థానము పట్టినపుడు కుజుడు బలహీనుడు గానుండుట

12. చతుర్థ, చతుర్థాధిప [illegible] శుభ సంబంధ ముండుట

13. సప్తమ [illegible]ధిపతులు కలిసి చతుర్థ మందుండుట లేదా వారిరువురును చతుర్థమును చూచుట

14. గురు[illegible] రాశి చతుర్థ[illegible] కుజుడు బలవంతుడుగా నుండి చతుర్థాధిపతిచే చూడబడుట

15. తులాలగ్నమునందు కుజుడు శనితో కలిసి మకరమందున్న యెడల గొప్ప భూస్వామి యగును

16. వృశ్చికము లగ్నమై మకరమునందు శని కుజులు కలిసియున్నను గొప్ప భూస్వామి యగును

17. వృశ్చికము లగ్నమై శని, కుజులు కుంభమందు కలిసియున్నను లేదా కుంభమందు శని, లగ్నమందు కుజుడు నిలిచియున్నను గొప్ప భూవసతి యుండును

8. బాల్యవివాహములు

స్త్రీ, పురుషులకు చిన్న వయస్సునందే జరుగు వివాహములను బాల్య వివాహములందురు. ఇదివరలో అన్నియు బాల్య వివాహములే గదా ! ఇప్పుడు ఆ విధముగా ఎందుకు జరుగుటలేదు ? అను ప్రశ్న ఉదయించుచున్నది. శాస్త్రములోని లోపమా ? శాస్త్రజ్ఞుల లోపమా ? గ్రహస్థితిలో మార్పు వచ్చినదా ? అను అనుమానముగూడ కొందఱకు గలుగుచున్నది. అందుచేత పై ప్రశ్నలకు సమాధానము కుదురునట్లు యీ యోగములు వ్రాయబడుచున్నవి.

పూర్వపు బాల్య వివాహములను గూర్చి కొన్ని విషయములు తెలిసికొనినగాని సందేహములు తీరవు.

ప్రపంచ జనసంఖ్యలో హిందూ దేశములోని జనసంఖ్య ఎంత ? హిందూ దేశములోని జన సంఖ్యలో బ్రాహ్మణుల సంఖ్య ఎంత ? వారైనను 'అష్టవర్షా భవేత్కన్యా' అను శ్రుతిని ఎంత మంది పాటించిరి ? హిందూ బ్రాహ్మణ జాతిలోనైనను, ఎప్పటినుండి దీనికి ప్రాముఖ్యము వచ్చినది ? మొదలగు విషయములను గూర్చి తెలిసికొనినచో శాస్త్రమునందుగాని యోగములయందుగాని గ్రహస్థితియందుగాని మార్పులేదనియు జ్యోతిశ్శాస్త్రము కనుగొనినప్పటినుండి నేటి వరకు ఒకే విధముగా నున్నదనియు గ్రహింపగలము. దేశ కాల పరిస్థితులను బట్టి యోగ నిర్ణయము చేయుటలో శాస్త్రజ్ఞులు కొంచెము జాగ్రత్తగా ఉండవలసియున్నది

వేదకాలమునందు స్త్రీలకుగూడ అన్ని విషయములందును పురుషులతో పాటు సమస్త హక్కులుండెడివి. వారికిని ఉపనయన సంస్కారముండెడిది. ఉపనయనానంతరము బాలురతోపాటు బాలికలుగూడ గురుకుల వాసముచేసి విద్య నభ్యసించెడివారు. స్త్రీలుగూడ వేదవేదాంగములందు ప్రావీణ్యత గడించి పురుషులతో వాదము చేసి గెలిచిన సంఘటనలుగూడ గలవు. వయస్సు వచ్చిన తరువాతనే వారు వివాహము చేసికొనెడివారు. వివాహ విషయములో స్త్రీలకు పూర్తి స్వేచ్ఛ యుండెడిది. కులాచారములకు సమాజములో క్రమముగా ప్రాధాన్యత హెచ్చిన కొలది పూర్వ పద్ధతుల ప్రాధాన్యత సన్నగిల్లినది.

వేరు వేరు గురుకుల వాసములందు విద్య నభ్యసించువారికి వారి గురువుగాని సిద్ధాంతములు ఆచార వ్యవహారములు అలవాటై వానియందే విశ్వాసమున్నవారై వారును ఆ సిద్ధాంతములను ప్రచారము చేయుటకు పూనుకొనెడివారు. అందుచేత వేరు వేరు గురుకుల వాసములుచేసి వచ్చిన స్త్రీ, పురుషులు వివాహము చేసికొనిన తరువాత వారి సిద్ధాంతములందలి భేదముల ననుసరించి భార్యా భర్తలకు భేద

భావములు ఏర్పడి గృహస్థ కర్తృత్వమునకు ఆటంకములు గలుగ జొచ్చెను. అట్టి భేదములు [illegible] లు ఆలోచించి కొన్ని నిబంధనలనేర్పరచిరి స్త్రీలకు [illegible] తెలియని ఆ వయస్సుననే వివాహ సంస్కారము జేసినచో [illegible] ఆ తర్వాత [illegible] పంపవలెను. గనుక ఆ బాలిక భర్తృ గృహమునకు వెళ్ళి అచట వారి సిద్ధాంతములకు ఆచారములకు అలవాటుపడి గృహస్థ ధర్మ నిర్వహణలో [illegible] ప్రేమానురాగములతో ప్రవర్తింపగలదని భావించిరి. అప్పటినుండి ఈ పద్ధతి ఏర్పడినది కాని అందరును దీనిననుసరించినట్లు లేదు. ఆ కాలమునాటి [illegible] వృత్తాంతమే ఇందులకు తార్కాణము,

[illegible] ప్రభువులు మన దేశమును జయించి పరిపాలించుచు స్వేచ్ఛా ప్రవర్తకులై [illegible] బలాత్కారములు చేయుచున్నపుడు ఆత్మాభిమానము గలవారును, [illegible] గలవారును ఈ వివాహ పద్ధతి నవలంభించిరి. వారెంత ప్రయత్నించినను [illegible] వివాహముకాదు గనుక బాలికలను ఇంటినుండి వెలుపలికి [illegible] చేయుటకు స్త్రీలకు విద్య చెప్పించుట మానిరి, స్త్రీ [illegible] కారినది. వివాహ విషయములో స్త్రీలకు స్వాతంత్ర్యము [illegible]. పెద్దల ఇష్టప్రకారమే జరిగెడిది.

ప్రస్తుతము పాశ్చాత్య నాగరికతా ప్రభావమువలన స్త్రీ విద్య స్త్రీ స్వాతంత్ర్యం మున్నగువానికి ప్రోత్సాహము [illegible]నది. తిరిగి పూర్వపు పద్ధతి ఆచరణలోనికి వచ్చినది. [illegible] కాని సమాజము చెడిపోయినదని బాలికలకు వివాహ మగుట కష్టమగుచున్నదని భావించుట పొరపాటు. బాల్య వివాహములందుగూడ అనేకులు [illegible] వారును, హత్య చేసినవారును గలరు. అట్టివి యిప్పుడే జరుగుచున్నవని [illegible] అపోహము. వివాహముకాని స్త్రీలు పూర్వమందునుగలరు. ప్రభుత్వ [illegible] బాలికలకు 14 సంవత్సరములును, బాలురకు 21 సంవత్సరములును వివాహ యోగ్య [illegible] (శారదా Act) నిర్ణయించియున్నారు కాని బాలికలకు 16 సంవత్సరముల వరకు బాల్య వివాహములుగానే పరిగణింపవలెను ఆ వయసు దాటిన [illegible] వివాహములుగానే యెంచవలెను. పై వివరముల వలన వివాహ యోగ్య [illegible] లేదనియు ఆ శుభ సమయము ఎప్పుడు వచ్చిన [illegible] గురుబలము కేవలము శుభ గ్రహములు మాత్రమే శుభ కార్యములు [illegible] ననియు తలచుట పొరపాటు ఆ యోగమునిచ్చు గ్రహముల [illegible] వారికి షష్ఠాష్టకము పట్టినను లగ్నాత్ త్రికమందుండి నను అవి [illegible] గ్రహములైనను వివాహ శుభమును గలిగించునని గ్రహింపవలెను. ఆ దృష్టితో పై క్రింది యోగములను పరిశీలించి సంఖ్యాధిక్యతనుబట్టి నిర్ణయము చేయవలెను.

1. లగ్నాధిపతికి సప్తమాధిపతి సమీప మందుండుట

2. లగ్నమునకు ద్వితీయ తృతీయములందుగాని అష్ట మ సప్తమములందుగాని శుభ గ్రహములుండుట.

3. లగ్న సప్తమాధిపతులు కలిసి లగ్నమందుగాని సప్తమమందుగాని నిల్చి యుండుట లేదా వారికి పరివర్తనము గలుగుట.

4. సప్తమాధిపతి శుక్రుడు కలసి లగ్నమందుగాని ద్వితీయమందుగాని భాగ్య మందుగాని ఉండుట.

5. శని శుక్రులకు సమసప్తకము గలిగి అందొకరు లగ్నమునందుగాని లగ్నా ధిపతికిగాని సమీపమందుండుట.

6. లగ్న ద్వితీయ సప్తమములందు శుభులు నిలిచి శుభులచే చూడబడుట.

7. సప్తమాధిపతి లగ్నమును చూచుట లేదా లగ్న ద్వితీయము లందెచటనైననుండుట.

8. శుభ క్షేత్రమందున్న లగ్నాధిపతిని సప్తమాధిపతి చూచుట.

9. ఇతర దుర్యోగములు లేనవుడు అరూఢ దారా రూఢములొకటియైనను అరూఢ దారారూఢములకు సమసప్తకము పట్టినను అరూఢ తృతీయము దారారూఢ మైనను బాల్య వివాహము.

10. ఆరూఢ దారారూఢాధిపతులు కలిసి అందెచట నున్నను లేదా వారికి సమసప్తకము గలిగినను బాల్య వివాహమే.

11. ఆ రూఢాత్ సప్తమాధిపతి ఆరూఢ మందుండగా ఆ రూఢాధిపతి అతనిని చూచుట లేదా వారికి సమసప్తకముగాని పరివర్తనముగాని కలుగుట.

12. ఆ రూఢాధిపతి అరూఢమందుండగా దారారూఢాధిపతిగాని అరూఢ సప్త మాధిపతిగాని ఆరూఢ ద్వితీయ మందుండుట.

13. రాజ్యారూఢాధిపతి ఆరూఢమందుండుట లేదా ఆరూఢ రాజ్యారూఢాధి పతులకు పరివర్తనము గలుగుట.

14. లగ్న సప్తమాధిపతులకు ఏ విధమైన సంబంధమైనను గలుగుట

15. లగ్నాధిపతి సప్తమాధిపతిగాని దారాపదాధిపతిగాని శుక్రునితో కలిసి లగ్నాధమునందుగాని చంద్రలగ్నమునందుగాని ఆరూఢ సప్తమమునందుగాని ద్వితీయ మందుండుట.

16. [illegible] పత్యములలోని గురువు ద్వితీయ సప్తమము లందెచటనైన నుండుట.

17. ద్వితీయ సప్తమాధి పత్యములు పట్టిన గురువు ద్వితీయ సప్తమములను గాని లగ్నమునుగాని చూచుట.

18. ద్వితీయ సప్తమములందు శుక్రుడుండి గురుదృష్టి నొందుట

19. సప్తమాధిపతి శుక్రుడు లగ్నాధిపతి బలవంతులుగా నుండుట

20. లగ్నాధిపతి శుక్రుడు సప్తమాధిపతి కలిసినపుడు త్రికమందుగాక మరే స్థానమునందైనను ఉండిన బాల్య వివాహము.

9. వయోవివాహములు (Late Marriages)

ప్రస్తుతము నూటికి 90 వంతులు వయో వివాహములే గనుకను ఇది పూర్వాచార పరాయణులగు తల్లి దండ్రులను కలవర పరచుచుండుటచేతను అందులకు కారణములేమియో తెలిసికొని మనస్థిమితత్వము కలిగి యుండుటకు ఈ క్రింది యోగములు వ్రాయబడుచున్నవి. స్త్రీలకు 16 సంవత్సరములు. పురుషులకు 25 సంవత్సరములు దాటిన తరువాత జరుగు వివాహములు వయో వివాహములు

1. సప్తమాధిపతి త్రికమందుండుట

2. 6, 8 స్థానాధిపతులు సప్తమమందుగాని కుటుంబమందుగాని ఉండుట.

3. సప్తమ స్థానమునకుగాని సప్తమ కుటుంబాధిపతులకు గాని శుక్రునికిగాని పాపార్గళము పట్టుట.

4. సప్తమాధిపతి లగ్నాధిపతికి దూరముగా నుండుట.

5. కుటుంబ సప్తమ స్థానములందు పాప గ్రహములుండుట.

6. కారకాంశ రాశికి పాపార్గళము పట్టుట.

7. కుటుంబ సప్తమ స్థానములను పాపులు పొందుట.

8. కారకాంశ రాశియందును దానికి సప్తమ స్థానమున పాపులు నిల్చుట

9. కారకాంశ లగ్నాత్ సప్తమాధిపతి ఆ రాశికి త్రికోణమందు నిల్చుట.

10. ఉపపదమందు రాహు కేతువు లందొకటియుండుట.

11. ఉపపదమందును తద్ద్వితీయమునందును పాపులుండుట

12. సప్తమాధిపతికి శుక్రునకు షష్ఠాష్టకము పట్టుట.

13. రవి, శనుల యందొకనికి కుటుంబ సప్తమాధిపత్యములలో నొకటి కలిగినపుడు వారికి కలయికగాని సమసప్తకముగాని కలుగుట

14. అంశయందైనను అట్టి సంబంధము వారికి గలుగుట

15. కుటుంబ అష్టమ స్థానములందు ఆ శని, రవులు నిల్చుట

16. కారకాంశ రాశియందుగాని ఉపపదమందుగాని ఆ రవి, శనులకు కలయికగాని సమసప్తకముగాని కలుగుట

17. లగ్న కుటుంబ సప్తమాధిపత్యములలో నేదియో యొకటి కలిగినపుడు ఆ రవి, శనులకు మేష తులా సింహ రాసులందు కలయికగాని సమసప్తకముగాని పట్టుట.

18. ఆ రూఢమునకు దారారూఢము దూరముగా నుండుట.

19. ఆ రూఢాధిపతికి దారారూఢాధిపతిగాని ఆ రూఢాత్ సప్తమాధిపతిగాని దూరముగా నుండుట

20. ఆ రూఢాధిపతి తత్సప్తమాధిపతి కలిసి ఆరూఢమునకు త్రికమందుండుట

21. ఆరూఢ దారారూఢాధిపతులుగాని ఆరూఢ కోశారూఢాధిపతులుగాని కలిసి ఆరూఢమునకు త్రికమందుండుట

[illegible] పంచమగాని షష్ఠా ష్టకము పట్టుట

23. [illegible]

24. [illegible]

25. [illegible] బలహీనులై పాపస్థానములందుండుట

26. [illegible] స్థానములతో నేవిధమైన సంబంధము లేకుండుట.

27. [illegible] గలుగుట

28. [illegible] లగ్నాధ సప్తమాధిపతికిగాని షష్ఠాష్ట [illegible]

29. [illegible] స్థానములో గురువునకు ద్వితీయ సప్తమాధి పత్యములలో [illegible]

30. [illegible] స్థానమునందు పాపులు నిల్చియుండుట.

31. [illegible] వారు నిల్చియున్న స్థానాధిపతులకుగాని పాపార్గళము [illegible] బలహీనులై దుస్థానములందుండుట

32. [illegible] స్థానముగాని శుక్రునకు సప్తమ స్థానముగాని పాపగ్రహ [illegible] క్తమైగాని యుండుట

33. [illegible] లగ్నములకు ద్వితీయమందుగాని సప్తమ [illegible]

(దీనివలన [illegible] చేసినను తప్పక తప్పిపోవును)

10. ద్వికళత్ర [illegible]

[illegible] ద్వికళత్ర యోగము పట్టును. కొందరికి కొంత వయసు [illegible] 60 సంవత్సరముల వయసునందు ఈ యోగము [illegible] సందును. సంతానము కలిగిన పిదప వియోగము [illegible] సంతానమునందును వారి పురోభివృద్ధియందును శ్రద్ధ

చూపుటకు కొందరు ద్వితీయము మానుకొందురు. కొందరు ఆర్థిక సంబంధమైన ఇబ్బందులచేత మానుకొందురు. అట్టివారు నిర్ధనుల క్రిందికి వచ్చెదరు. అట్టి యోగములు ప్రత్యేకముగా వ్రాయబడుచున్నవి. జారత్వ దోషముచే కొందరు మానుకొందురు. అట్టివారు జారులగుదురు గనుక వారి యోగములు వేరుగా వ్రాయబడుచున్నవి, కొందరు పురుష సంతానము కోరుదురు సంతాన హీనులు ఏదోయొక సంతానము కోఱకును. భార్య యుండగనే ద్వితీయము చేసికొందురు. కొందరు దోషియని భార్యను విడిచి ద్వితీయము చేసికొందురు. అట్టివారికి సజీవ ద్వికళత్ర యోగములు కొందరికి త్రికళత్ర యోగములు పట్టును. సంతానము కొఱకు వారట్లు చేసికొందురు. పూర్వము రాజులును నవాబులును అనేక వివాహములు చేసికొనెడివారు ఇప్పుడట్టివిలేవు. ఆ యోగములు జార యోగములుగా పరిగణింపవలెను. ఈ విషయములన్నియు సంపూర్ణముగా తెలియుటకు ఆ యా యోగములు వేరు వేరుగా వ్రాయబడుచున్నవి.

1. సప్తమాధిపతి పాప గ్రహములతో కూడిగాని చూడబడిగాని అస్తంగతుడైగాని నీచశత్రుంశలను బొందిగాని ఉన్నపుడును పాపార్గళము నొందియున్నపుడును ద్వికళత్ర యోగము

2. లగ్న సప్తమాధిపతులు కలిసి దుస్థానగతులగుట

3. రాహువు బలవంతుడై 10, 11 స్థానములందెచటనైన నిలుచుట

4. శుక్రుడు బలహీనుడై యుండగా కుజుడు బలవంతుడై 2, 4, 7, 8 స్థానములందుండుట.

5. శుక్రుడు పాపులతో కలిసి మిధునమందుండుట.

6. శుక్రుడు బలవంతుడై లాభమందుండుట

7. ద్వితీయ సప్తమాధిపతులు పాప సంబంధము కలిగి ఏరాశి యందుందురో ఆ రాశ్యధిపతులు బలహీనులై యుండుట

8. అట్లే శుక్రుడు పాప సంబంధము కలిగియున్నపుడు ఆ రాశ్యధిపతి బలహీనుడై యుండుట

9. ఉపపదమందును తద్ద్వితీయము నందును పాపులుండగా వారికి శుభ దృగ్యోగము గలుగుట

10. ఏడవది ద్వి[illegible] రాహు [illegible] ద్వితీయాధిపతి నీచాంశను పొందుట.

11. ఏడవది ద్వితీయము [illegible]

12. ఏడవది ద్వితీయము [illegible]

13. శుక్రుడు [illegible] సప్త[illegible] గ్రహయుతుడైనను సంయోగము కలుగును.

14. శనికి ద్వితీయమునందు సప్తమమునందు [illegible] పలుకుట

15. ద్వితీయముగాని సప్తమముగాని పాప గ్రహములు కలిసియుండుట

16. లగ్నమునకు పాపార్గళము [illegible] లగ్నమందు పాపులు బలవంతులుగా నుండుట

17. శుక్రుడును సప్తమాధిపతియు ద్విస్వభావ రాశులందుండుట

11. త్రికళత్ర యోగములు

1. సప్తమాధిపతి శని రాహువులతో కలిసియుండుట

2. శుక్రుడు ద్విస్వభావరాశులందు [illegible] రాహువులతో కలిసియుండుట

3. సప్తమ లాభాధిపతులు కలిసిగాని పరివర్తనము చెందిగాని బలవంతులై కేంద్ర కోణములందుగాని నిల్చియుండుట

4. సప్తమ ద్వితీయాధి పతులతోగాని శుక్రునితోగాని ఎన్ని గ్రహములు కలిసియుండునో అందు బలమగు గ్రహసంఖ్యను బట్టి వివాహ సంఖ్య నిర్ణయింపవలెను.

5. సప్తమ రాజ్యాధిపతులు కలిసి ద్వితీయ సప్తమములందు ఏకటనున్నను వారికి కుజదృష్టి కలిగిన త్రికళత్ర యోగము

6. ద్వికళత్ర యోగము కలిగినప్పుడు గురుదృష్టి కుజుండు సప్తమములందుగాని సప్తమాధిప శుక్రులకుగాని కలిగిన జాతకునికి ఇద్దరు భార్యలు జీవించి యుందురు. (జారత్వ దోషము పట్టును)

7. ద్విస్వభావ రాశియందున్న శుక్రుడు తదధిపతిచే చూడబడెనేని సజీవ కళత్ర ద్వయముండును. (జారుడగును)

8. ద్వితీయ సప్తమములందు పాపులుండగా తదధిపతులు పాపపీడితులైరేని త్రికళత్ర యోగము

9. లగ్న ద్వితీయ సప్తమములందు పాపగ్రహములుండగా సప్తమాధిపతి నీచశత్రంశలచే బలహీనుడై యుండెనని త్రికళత్ర యోగము

10. ద్వితీయ ద్వాదశాధి పతులు కలిసి తృతీయ మందుండగా వారిని గురువు గాని భాగ్యాధిపతిగాని చూచుచున్న త్రికళత్ర యోగము

11. సప్తమాధిపతియుండు నవాంశ రాశ్యధిపతి రాశి చక్రమందు శుభగ్రహ యుక్తుడై యున్నచో ఎక్కువమంది భార్య లుందురు

12. సప్తమ దశమ కుటుంబాధిపతులు కలిసి అందేస్థానమందున్నను, లేదా సప్తమ దశమాధిపతులకు పరివర్తనము పట్టగా అందొకనితో ద్వితీయాధిపతి చేరి యుండిన బహుకళత్ర యోగము

12. నిర్ధార యోగములు

నిర్ధారత్వము జాతకున కేవయసునైనను పట్టవచ్చును. కాని తఱచుగా వయసు దాటిన వారికే కలుగుచుండును. ఇందులకు కారణము భార్యాభర్తల జాతకములందు కుజదోషము మున్నగునవి సమానముగానుండి యుండును. ఆ దోషము యొక్క బలాబలములను నిర్ణయించినపుడు పురుషజాతకములో కుజబలము అధికముగా నున్న నిర్ధారత్వము కలుగును. స్త్రీ జాతకములో కుజబలము ఎక్కువగానున్న వైధవ్యము ప్రాప్తించును. ఒక్క కుజ దోషమేగాక ఇతర దోషములను గూడ గమనింపవలెను. కుజ శుక్రుల బలములను లగ్నలగ్నాధి పతుల బలములను గూడ గమనింపవలెను.

1. ఉపపదమందును తద్ద్వితీయము నందును పాపులుండుట

2. లగ్న కుటుంబాధి పతులుగాని లగ్న సప్తమాధి పతులుగాని కలిసి త్రికమందుండుట

3. కుటుంబాధిపతి గాని సప్తమాధిపతిగాని త్రికాధిపతులతో కలిసియుండుట

4. గురు శుక్రుల కలయికగాని సమసప్తకముగాని కలిగినపుడు గురువు

2, 7 స్థానాధిపత్యములలో [illegible] యుండుట

5. కుజుడు 1, 2, 4, 7, 8 స్థానములందు బలవంతుడై యుండగా శుక్రుడు బలహీనుడై యుండుట

6. చంద్ర లగ్నాత్ ద్వితీయ సప్తమములందు కుజుడుగాని శనిగాని మరియొక పాపగ్రహముతో కలిసియుండుట

7. జన్మలగ్న చంద్రలగ్న [illegible] లగ్నములకు సప్తమమందు పాపులుండుట

8. ఆరూఢ [illegible] దారా [illegible]లందు పాపులుండుట

9. చంద్ర శుక్రులకు సప్తమ స్థానము పాపాక్రాంత మగుట

10. సప్తమ ద్వితీయాది [illegible] క్షేత్రములనుగాని తదంశలనుగాని [illegible]

11. సప్తమాధిపతి దుస్థానము నందున్నపుడు శుక్రుడు బలహీనుడై యుండగా కుజుడు బలవంతుడై యుండుట

12. [illegible] లగ్నమందుగాని సప్తమమందుగాని రాహు కేతువు లందొక డుండగా శుక్రుడుగాని సప్తమాధిపతిగాని బలహీనుడై యుండుట లేదా దుస్థానము లందుండుట

13. జార యోగములు

జారత్వ యోగము ప్రబలముగా నున్నపుడు జాతకమునకు ద్వికళత్ర త్రికళత్ర యోగములు ఒకప్పుడు తప్పవచ్చును. జాతకుని యొక్క Character చతుర్థ స్థానమును దానితో సంబంధముగల గ్రహశీలములను బట్టి చెప్పవలెను. గురువుతప్ప చతుర్థమందు మరియే గ్రహమున్నను అతని ప్రవర్తనను గురించి అనుమానించవలసి వచ్చును. ఆ స్థానాధిపతియే అందున్నపుడును పాపులుండగా వారిని గురు శుక్రులు చూచుచున్నను దోషము చాలవరకు తగ్గును. చతుర్థము గ్రహవర్జితమై యుండుట మంచిది.

1. కుజ శుక్రులు కలిసియుండుట లేదా వారు ఒకరింటను మరియొకరుండుట
2. చతుర్థమున గురువుగాక మరియొక గ్రహము నిల్చి యుండుట

3. అందున్న గ్రహము పాపియైనను శుభుడైనను గురు దృష్టి నొందిన దోషబలము తగ్గును. కుజుడేగాక శుక్రునితో కలిసే గ్రహము కలిసినను జారుడగును. కాని రాహు కేతువులతో కలిసినచో సంసార సుఖము తప్పక యగును. జారుడు కాడు

4. గురు శుక్రులు కలిసిన ఈ యోగము లేకపోవుటయే గాక సంసార సుఖము గూడ తప్పక యగును.

5. సప్తమమందు పాపులున్నను జారుడగును. ముఖ్యముగా రవి రాహువులు, కుజరాహువులు, శని రాహువులు, కుజ శనులు, రవి కుజులు నిలిచియున్న గొప్ప జార యోగము

6. పైన చెప్పిన పాపగ్రహ ద్వయమునకు శుభగ్రహ దృష్టి యున్న దోషము కొంత తగ్గును. లేకున్న భార్యను వదలి పెట్టును

7. శని శుక్రుల కలయికగాని సప్తమము గాని ఉచ్చ స్థానము భార్యా ఫలము కామమునే అధికమని చెప్పవలెను.

14. బ్రహ్మచారి యోగములు

బ్రహ్మచారి యనగా వివాహము కానివాడు. వివాహము కాకపోవుటయేగాని తక్కిన సుఖభోగములు అనుభవించువారు గలరు. బ్రహ్మచర్యమును నిష్ఠతో నడుపువారును గలరు. ఈ యోగములకు రవి శని చంద్రుల సంబంధముగాని లగ్నాధిప శనుల సంబంధముగాని లగ్నమునకుగాని లగ్నాధిపతికిగాని గురు సంబంధము ఉన్నపుడును బ్రహ్మచర్యము నడుపువాడగును. అట్టి సంబంధములు లేనివాడు జారుడగును. యోగములను జాగ్రత్తగా పరిశీలించి నిర్ణయించు కొనవలెను

1. రవి శనుల కూడిక లేదా సప్తమ వర్గము లేదా అంశలో సప్తమ వర్గము ఈ కూడిక గాని సప్తమవర్గముగాని ఉచ్చయందో నీచయందో కలుగుట యోగమునకు బలము

2. కారకాంశరాశి యందును దానికి సప్తమమందును రాహు కేతువులలో కేతు రాహువులలో ఉండుట లేదా ఆ రెండు స్థానములందును పాపగ్రహము లుండుట. ఈ పాపగ్రహములు రవి శనులైన యోగమునకు బలమెక్కువ

3. ఆరూఢ, దారారూఢ ఉపపదముల నుండి ఇట్లుండుట

4. ఉపపద [illegible] పాపులుండుట

5. [illegible] శుక్రులు [illegible] మీనమందుండుట అందువలన బలవంతులైన జార యోగము

6. సప్తమాధిపతి త్రికమున నుండుట లేదా త్రికాధిపతులు సప్తమ ద్వితీయముల నుండుట

7. ఇట్టి అనేక యోగము లున్నప్పుడు గురుడు పాపయుతుడు గాక ఏ విధముగానైనను [illegible] సప్తమ స్థానములతో గాని తదధిపతులతో గాని సంబంధము కలిగియున్న యెడల ఎప్పటికైనను వివాహ మగును.

8. అట్లుగాక గురుడు పాపగ్రహ సంబంధము గలిగియున్న యెడల ఆయా గ్రహ జాతి గుణ శీలములను బట్టి ఆయా జాతి స్త్రీలతో సంబంధము గలుగును

9. శని చంద్రులు సప్తమమున రాశి యందైనను అంశ యందైనను కలుగుట లేదా శని చంద్రులకు [illegible] యోగము లభ్యముగా జరుగు పెండ్లికిని సన్యాస స్వీకారమునకును గూడ వర్తించును.

10. ఆరూఢ దారారూఢ ఉపపద చంద్రలగ్నములకు సప్తమము నందు పాపు లుండుట లేదా ఆ సప్తమాధి పతులు పాప సంబంధము కలిగియుండుట లేదా త్రికమందుండుట లేదా ఆ లగ్నములకు పాపార్గళము పట్టుట

11. సప్తమాధిపతికి శుక్రునకు ఉపపద ద్వితీయాధిపతికి నీచస్థితిగాని నీచాంశగాని పట్టుట లగ్న సప్తమాధిపతులకు షష్ఠాష్టకము పట్టుట. యోగముల సంఖ్యాధిక్యతను బట్టి నిర్ణయింపవలెను గాని ఒకటి రెంటిచే నిర్ణయము చేయరాదు. ఎందువలననగా ఇతర యోగములు బలముగా నుండవచ్చును.

15. పరివ్రాజక యోగములు

జాతకునకు సన్యాస యోగము చిన్నవయస్సులో నైనను, వయసు దాటిన పిదప నైనను గలుగవచ్చును. కొందరు పూర్వాచారపరాయణులు వృద్ధాప్యము వచ్చిన పిదప ఇక కొంది కాలములో చనిపోవుటకు ముందు సన్యాసము స్వీకరించి చతుర్థాశ్రమమును స్వీకరించితిమను తృప్తి చెందుదురు. ఈ యోగములతోపాటు విద్యా యోగము గలవారు సత్ప్రచారకులు బోధకులునై కీర్తిప్రతిష్ఠల నార్జింతురు.

1. గురువు లగ్నమందుండుటగాని లగ్నమును చూచుటగాని ఉన్నప్పుడు శని చంద్రులకు సమసప్తకము గలుగుట

2. ఉపపదమందును తద్ద్వితీయము నందును పాపగ్రహము లుండుట

3. ఈ యోగములతోపాటు ఇతర రాజయోగములు గలిగినచో మతాధిపతి యగును.

4. లగ్నమందున్న శనిని గురు చంద్రులు చూచుట

5. ఇతర గ్రహ సంబంధము లేకున్న లగ్నాధిపతి శనిని చూచుచున్నచో వైరాగ్యము చెందును

6. లగ్న మందున్న చంద్రుని గురు శనులు చూచుట

7. బలహీనుడైన లగ్నాధిపతిని బలవంతుడైన శని చూచిన విరాగి యగును

8. శని ఏ గ్రహముతోడను ఏ విధమైన సంబంధము కలిగియుండక నవమ స్థానమందున్న విరాగి యగును

9. బుధుడు చతుర్థమున బలముగా నుండి శనిచే చూడబడుచున్న సన్యాసి యగును

10. రాహు కేతువులుగాక తక్కిన గ్రహములలో నేనాలుగైనను కలిసి యున్న సన్యాస యోగమని యొకమతము కాని ఇది నిజము గాదు. రవి శని చంద్ర గురువులు కేంద్ర కోణములందు కలిసియున్న కొంత వరకు ఇది వర్తింప వచ్చును.

11. సాధారణముగా మేష సింహ వృశ్చిక లగ్న జాతకులు సన్యసింపరు ధర్మాత్ములు, సత్యసంధులు కావచ్చును

12. సన్యాసము స్వీకరించిన వారి లగ్నములు ఎక్కువగా మీన కటక తులా లగ్నములగు చున్నవి. ధనుర్లగ్న జాతకులు గూడ కొందరు గలరు

13. సన్యాసము స్వీకరించు వారికి బ్రహ్మచారి యోగములు గూడ కొన్ని ఉండును, వివాహము కాకుండగనే సన్యసించువారు చాలమంది ఉందురు,

16. సంతాన యోగములు

కొందరికి సంతానము పుట్టుకనుండదే కలుగును. కొందరికి కొంత కాలము నకు గాని గలుగదు. కొందరికి పురుష సంతానమును, కొందరికి స్త్రీ సంతానమును గలుగును. కొందరికి ఉభయ సంతానమును సమముగా గాని హెచ్చు తగ్గులుగా గాని ఉండును. కొందరికి చాల కాలమునకు గాని ఏదోయొక సంతానము గలుగదు. అది పూర్వకర్మ ఫలము వలననో లేదా ఏదోయొక దేవుని అనుగ్రహము వలననో కలిగినట్లు భావింపబడు. కొందరికి ద్వితీయ వివాహము చేసికొనిన సంతతి కలుగును. పైన చెప్పిన విషయము లన్నిటికి సంబంధించిన యోగములు వ్రాయ బడుచున్నవి.

1. పంచమాధిపతియు గురుడును కలిసి కేంద్ర కోణములందు గాని 2, 11 స్థానములందు గాని ఉండుట

2. పంచమ స్థానమును పంచమాధిపతిని గురుడు చూచుట

3. గురుడు బలవంతుడై యుండుట

4. గురుడు లగ్నమందున్నను సంతానము గలుగును

5. గురుడున్న రాశికి పంచమమందు శుభగ్రహ ముండుట

6. పంచమమున రాహు కేతువులలో నెవరున్నను శీఘ్ర సంతాన ప్రాప్తి

7. గురుడు పంచమమందున్న పంట పుత్రులని చెప్పబడినది. కాని ఆ రాశి మేష ధనుర్మకర కర్కాటకములుగా నున్న కొంత వరకు నిజము

8. గురుడుగాని రవిగాని పంచమమున ఉచ్ఛయందున్న స్త్రీ సంతానము రవి వలన స్వల్ప సంతానము

9. పంచమమైన మేషమందు గురుడున్న సంతానము గలుగునుగాని అందు చాల వరకు నష్టమగును. బ్రతికినవాడు ప్రసిద్ధికి వత్తురు

10. ధనుస్సు పంచమమై అందు గురువున్న సంతాన నష్టము తక్కువ

11. నీచ గురువు లగ్న మందున్నను పంచమ మందున్నను పుత్ర శోకము తప్పదు.

12. పంచమమందు నీచగ్రహముండి లేదధిపతి బలహీనుడుగానున్న పుత్ర శోకము తప్పదు

13. పంచమమందు కుజుడున్న గర్భస్రావములో పుట్టిన వారిలో కొందరు నెలలలో నశించుటయో జరుగును

14. శని పంచమ స్థానమందున్న స్వల్ప సంతానము. లగ్నము సింహముగా నున్న పురుష సంతానము గలుగును

15. పంచమమందు బుధుడున్న స్వల్ప సంతానము లేదా నష్ట సంతానము

16. పంచమ మందు శని బుధులు కలిసియున్న పుట్టిన వారు బాల పరకు నశింతురు. గురు సంబంధమున్న దత్తస్వీకారము జరుగును

17. పంచమ చంద్రుడు సంతానము నిచ్చును, ఆ చంద్రుని బలమును బట్టి సంతాన విశేషమును గ్రహింపవలెను. చంద్రుడు స్త్రీ సంతానము నెక్కువగా నిచ్చును. క్షీణ చంద్రుడు స్వల్ప సంతాన కారకుడు

18. పంచమ శుక్రుడు అధిక సంతానము నిచ్చును, ఉభయ సంతానమును గలిగించును

19. పంచమాధిపతియు సప్తమాధిపతియు బలవంతులుగాను శుభులుగాను ఉండిన యెడల సంతానము మంచి అభివృద్ధిలో నుండును

20. పంచమ కేతువు స్త్రీ సంతానము నిచ్చును. అది కర్కాటక తులా రాసులందొకటియైన ఉభయ సంతాన ప్రాప్తి

21. పంచమమందు శుభ పాపగ్రహములు కలిసియున్న యెడల లభించిన సంతతి పెద్దవారైన పిదప నశింతురు

22. ఆరూఢ లగ్నాత్ గాని, కారకాంశ లగ్నాత్ గాని, ఉపపదాత్ గాని పంచమ స్థానమున గురు శుక్ర పూర్ణ చంద్రులలో నెవరున్నను మంచి సంతానము గలుగును

23. పుత్ర స్థానాధిపతి పురుష గ్రహముతో గూడి పురుష రాసులందుండిన ముందుగా పురుష సంతానము గలుగును

24. స్త్రీ గ్రహములతో గూడియున్నను, స్త్రీ రాసులందున్నను ముందుగా స్త్రీ సంతానము గలుగును

25. బుధునితో కలిసియున్నవాడు నిల్చియున్న రాశిని బట్టి ఏ సంతానము గలుగునో తెలిసికొనవలెను

26. గురువు భాగ్యమందున్న తప్పక పురుష సంతానమే ముందు కలుగును

27 పంచమాధిపతి సప్తమాధిపతితో కలిసినను సప్తమమందుగాని స్త్రీ రాసుల యందుగాని ఉండినను మొదట స్త్రీ సంతానమే కలుగును.

28. పుత్ర స్థానాధిపతి లగ్నాధిపతి తోడను, చంద్రునితోడను కూడియున్న ఒక్కడే కుమారుడు కలుగును.

29. లగ్న పంచమాధిపతులు కలిసి అందెచటనున్నను లేదా వారికి పరివర్తనము గలిగినను సంతాన ప్రాప్తి గలదు.

30. సప్తమాధిపతి యేరాశి యందుండునో ఆరాశి నాథుడు బలవంతుడుగా నుండిన సంతాన ప్రాప్తి గలదు.

31. రాశి చక్రమందెట్లున్నను అంశ చక్రము నందు చంద్రుడు గురువుచే చూడబడెనేని తప్పక సంతానము కలుగును.

32. పంచమాధిపతి పంచమమందును నవమాధిపతి నవమమందును ఉన్న యెడల సంతాన ప్రాప్తి గలదు.

33. లగ్న చతుర్థాధిపతులు కలిసియున్నను లేదా లగ్నాధిపతి చతుర్థమును చూచుచున్నను. లేదా లగ్న చతుర్థాధిపతులకు ద్విర్ద్వాదశత్వము పట్టినను ముందుగా స్త్రీ సంతానము గలుగును.

34. చతుర్థమున పాపులుగాని గురువుగాని ఉండగా చంద్రుడు 5ట గాని 6ట గాని ఉండిన యెడల 30 సం॥ దాటిన తర్వాత గాని సంతతి గలుగదు.

35. పంచమమందు పాప గ్రహమున్న యెడల 30 సం॥ దాటిన తరువాత గాని సంతతి గలుగదు.

36. ఉపపద సప్తమమునకు శని గురు రాహువు సంబంధమున్నచో విశేష సంతాన ప్రాప్తి గలుగును.

37. ఉపపద సప్తమమునకు 9ట చంద్రుడున్న ఒక్క కుమారుడు గలుగును

38. పైన చెప్పిన స్థానమందు గురు శనులుగాని. శుక్ర శనులుగాని. శని చంద్రులుగాని ఉన్నయెడల ఆలస్యముగా సంతతి కలుగును.

39. సప్తమాధిపతి గురువు తోడను, పంచమాధిపతితోడను కలిసియున్న యెడల జాతకునికి ఇద్దరు భార్యలవలనను సంతాన ప్రాప్తి యుండును

40. శుక్రుడు స్థిర రాశియందు రవి బుధులతో కలిసియుండిన మొదటి భార్యకు సంతానము కలుగదు కలిగినను నశించును. రెండవ భార్య సంతానవతి యగును.

41. స్థిర రాశి యందు శుక్ర కేతువులు కలిసియుండి గురు దృష్టి నొందిన యెడల ప్రథమ భార్య సంతానవతియై నశింపగా ద్వితీయ కళత్రమునందు స్త్రీ సంతానము మాత్రమే గలుగును.

17. సంతాన హీన యోగములు

1. లగ్నమునుండిగాని. ఆరూఢ లగ్నమునుండిగాని, కారకాంశ లగ్నము నుండిగాని, చంద్ర లగ్నమునుండిగాని, పుత్రా రూఢమునుండిగాని, పంచమాధిపతి శత్రు నీచాంశలను పొంది యుండినను, ఆ పంచమాధిపతులు షష్ఠాధిపతుల యొక్క గాని షష్ఠ స్థానముల యొక్కగాని సంబంధము కలిగి యుండినను లేదా ఆ పంచమాధిపతులు ఆ యా స్థానములనుండి దుస్థానములందు నిల్చి యుండినను సంతానము కలుగదు.

2. పై యోగములున్నపుడు వానికి తోడుగా గురువుగాని సప్తమాధిపతిగాని లేదా వారిద్దరుగాని బలహీనులై యుందురు.

3. గురువు బలహీనుడుగాక పంచమ స్థాన పంచమాధిపతులను చూచినను, ద్వితీయమందుగాని ఉపపదమందుగాని నిల్చియుండినను పుత్రత చేసికొనును.

4. సంతాన ప్రాప్తి లేనివారికి రవి శని సంబంధముగాని శని బుధ సంబంధము గాని లేదా రవి శని బుధ సంబంధముగాని తప్పక ఉండి తీరును. అంశ చక్రము నందైనను ఈ సంబంధము ఉండి యుండును.

5. లగ్నమునకును తత్పంచమమునకును ఆరూఢమునకును తత్పంచమము నకును ఉపపదమునకును తత్పంచమమునకును కారకాంశ రాశికిని తత్పంచమము నకును తప్పక పాపగ్రహ సంబంధముండి తీరును. ఉపపదమునందును తద్ద్వితీయము నందును పాపులుండుట సంతానహీనతకు కొంత కారణమగుచున్నది. ఈ ఉపపద తద్ద్వితీయ పాపగ్రహ స్థితి బ్రహ్మ చర్యమునకును, నిర్ధారత్వమునకును, సన్యాసమునకును, వైరాగ్యమునకును, దీర్ఘకాల రుగ్మతకును ముఖ్యమైనది.

6. పంచమ షష్ఠస్థాన తదధిపతులకు గలుగు సంబంధము రవి శని, శని బుధ రవి శని బుధ సంబంధము పుత్రు పోయిన వారికిని దత్తు తీసికొనువారికిని ముఖ్యముగా

నంద వచ్చును. దీనిని బట్టి నిర్ణయము చేయునపుడు సప్తమాధిపతి బలమును గురు బలమును స్థితిని చూచి, పుత్రుడో దత్తత తీసికొనువాడో నిర్ణయింపవలెను.

7. చతుర్థ స్థానమునుండి జాతక చక్రములోని దశమ స్థానమును బట్టియు, మాతా పితృ కారకులను కర్మ స్థాన కర్మ రాశి కర్మాధిపతులను బట్టియు దత్తత యోగము గ్రహింపవలెను.

8. వృశ్చికము లగ్నమై అచట గురు శుక్రులున్నను లేదా శని బుధులుండినను సంతానము గలుగదు.

9. సప్తమ పంచమ స్థానములందు పాపులుండిన సంతాన ముండదు,

10. గురుని పంచమము పాపము క్షేత్రమైనను లగ్నాధిపతికి పాప సంబంధమున్నను సంతానముండదు.

11. పంచమస్థానమున పాప గ్రహము సప్తమమున శుక్రుడు, దశమ మందు చంద్రుడు సంతానము గలుగనీయడు.

12. పంచమమందున్న శనికి పాప సంబంధముగాని బుధ సంబంధముగాని ఉన్న సంతానము లేదు. కలిగినను నిలువదు.

13. పంచమ కుజుడు గర్భస్రావమునకు శిశు సంతాన నష్టమునకు హేతు వగును.

14. పంచమ స్థానము మేష, కటక, మకర ధనుర్లగ్నము లందొకటియై అచట గురు వున్నచో పెద్దవారైన తర్వాత కొంత సంతానము నశించును.

15. 12 నుండి చెప్పబడిన యోగములు చంద్ర లగ్నము నుండిగాని ఆరూఢ లగ్నము నుండిగాని కలిగినను అదే ఫలితము నిచ్చును.

16. అంశలో నున్న చంద్రుని, అంశలోని గురువు చూచుచున్నచో ఎన్ని అవయోగములున్నను ఒక సంతానమైన కలిగి తీరును.

17. లగ్నము నుండిగాని గురువున్న రాశి నుండిగాని పంచమ స్థానము మేష వృషభ కటక తులా రాసులలో నొకటియై అచట రాహు కేతువులున్నచో శీఘ్రముగా సంతానము గలుగును. తక్కిన రాసులు పంచమ స్థానములైన అచట రాహు కేతువులున్న సంతానము కలుగదు, గురు సంబంధమున్నచో స్వల్ప సంతానముగాని స్త్రీ సంతానముగాని కలుగును.

18. పంచమ నవమాధిపతులకు సమస్త ప్తకము పట్టిన యెడల సంతానము గలుగదు.

19. లగ్న పంచమాధిపతులు కలిసి దుస్థానము లందున్నను సంతానము గలుగదు.

20. లగ్నాధిపతి షష్ఠ అష్టమ వ్యయాధిపయులతో కలిసి పంచమ మందున్నను సంతానము లేదు.

21. లగ్నాధిపతి గురువుతో కలిసి దుస్థానము లందున్నను సంతానములేదు.

22. లగ్న పంచమాధిపతులు నీచ రాశి యందుగాని నీచాంశయందుగాని ఉన్నను సంతానములేదు.

23. పంచమ సప్తమాధిపతులు నీచాంశయందున్నను సంతతి కలుగదు.

18. దత్తత యోగములు

1. జన్మ లగ్న ఆరూఢ లగ్న కారకాంశ లగ్న చంద్ర లగ్న ఉపపదముల నుండి పంచమాధిపతికిని తత్ షష్ఠాధిపతికిని సంబంధముండుట

2. పంచమ షష్ఠాధిపతులు లగ్నాధిపతితో కలిసి యుండుట.

3. రవి శనుల సంబంధము ముఖ్యముగా కలంబక లేదా ఉచ్చ నీచలయందు సమసప్తకము.

4. అంశ చక్రము నందైనను రవి శనుల కిట్టి సంబంధము కలుగుట

5. చంద్ర చతుర్థాధిపతులు బలహీనులుగా నుండుట

6. పితృ కారక పితృ స్థానాధిపతులు బలహీనులుగా నుండుట

7. పితృ స్థానమున కంటె మాతృ స్థానమునకు బలమెక్కువగానున్న Widow దత్తు

8. ద్వితీయ షష్ఠాధిపతులకుగాని షష్ఠ భాగ్యాధిపయులకుగాని పరివర్తనము గలుగుట లేదా ఆ యిద్దరు కలిసి ఆ రెండు స్థానములందు ఎచటనైన నిలుచుట

9. ఉపపద పంచమాధిపతుల కూటికగాని వారిద్దరు కలిసి ఉపపద పుత్రారూఢములకు పంచమమందుండుటగాని తటస్థించుట

10. శని బుధుల సంబంధముగాని, రవి శని బుధుల సంబంధముగాని ద్వితీయ పంచమ సప్తమ స్థానములందుండుట

11. శ॥ సంబంధము అంశయందు కలిగినను, ఈ యోగమునకు కొంచెము బలము గలుగును

12. పంచమ షష్ఠాధిపతులకు సంబంధము అంశయందు కలిగినను యోగమునకు బలమే

13, ద్వితీయ దశమాధిపతులకు పరివర్తనము పట్టినను లేదా వారిద్దరు కలిసి పంచమమందున్నను

14. లగ్న షష్ఠాధిపతులు కలిసి పంచమమందున్నను

15, పంచమ షష్ఠాధిపతులు కలిసి లగ్నమందున్నను

16. కుటుంబ షష్ఠాధిపతులు కలిసి లగ్నమందున్నను దత్తత యోగము గలుగును

19. భ్రాతృ యోగములు

జ్యేష్ఠ భ్రాతల విషయము గురువును లాభ స్థానమును బట్టియు కనిష్ఠ భ్రాతల విషయము తృతీయ స్థాన కుజులను బట్టియు ఆ స్థానములందును ఆ గ్రహములతోడను చేరిన గ్రహములను బట్టియు విచారింపవలెను.

1. లాభాధిపతి దుస్థానములందుండగా లాభమందు గురువుగాని శనిగాని ఉన్నయెడల అన్నలుండరు.

2. లాభమందు పాప గ్రహములున్నను శనిచేత చూడబడుచున్నను జ్యేష్ఠ సోదరులుండరు కలిగినను నశింతురు

3. గురువును లాభస్థానాధిపతియు కలిసి కేంద్ర కోణములందున్నను లగ్నాధిపతి గురువుతోగాని లాభాధిపతితోగాని కలిసి కేంద్ర కోణములందున్నను లేదా 2 11 స్థానములందున్నను జ్యేష్ఠ సోదరులుందురు

4. లాభమందు నీచ గ్రహముండి లాభాధిపతి బలహీనుడుగాను గురువు బలవంతుడుగాను ఉన్నయెడల జాతకునకు జ్యేష్ఠ భ్రాతృ సౌఖ్యము కలుగును.

5. లాభ స్థానమునందు శుభగ్రహ మున్నయెడల (గురు శుక్ర) జ్యేష్ఠులుందురు. ఆ గ్రహములు పురుష గ్రహములైన అన్నలును, స్త్రీ గ్రహములైన అక్కలును ఉందురు. శుభ పాప గ్రహములును, స్త్రీ పురుష గ్రహములును కలిసియున్న యెడల ఉభయులును ఉందురు పాప సంబంధముచే కొందరు చిన్నతనమందే నశించుదురు.

6 లాభమందు పాపగ్రహాధిక్యత కలిగినను గురుడు బలవంతుడుగా నున్నను అన్నలుగాని, అక్కలుగాని ఉండరు. ఒకవేళ కలిగినను నశింతురు.

7. కుజుడును తృతీయాధిపతియు కలిసి దుస్థానములందున్నను లేదా 6, 8, 12 స్థానాధిపతులతో తృతీయాధిపతి పరివర్తనము నొందినను లేదా 6, 8, 12 స్థానాధిపతులు తృతీయమందున్నను తృతీయాధిపతియు కుజుడును నీచ శత్రుంశలను పొందినను జాతకునకు కనిష్ఠ సోదరులుండరు. ఉండినను నశింతురు.

8. తృతీయమందు పాపులున్నను పాపులచే చూడబడుచున్నను తృతీయాధిపతి పాపులతోచేరి యున్నను కుజుడు బలహీనుడుగా నున్నను సోదరులుండరు.

9. కుజుడు తృతీయమున స్వస్థానమందున్నచో కనిష్ఠ సోదరులుందురు.

10. తృతీయాధిపత్యము పట్టని కుజుడు తృతీయమందున్నపుడు గురువీక్షణముగాని ఇతర శుభ గ్రహ వీక్షణముగాని కలిగినచో సోదరులుందురు.

11. తృతీయమునకును కుజునకును పాపార్గళము పట్టినచో పుట్టిన సోదరులు నశింతురు.

12, తృతీయమునందు శుభులుండి శుభవీక్షణము కలిగియున్న యెడల కనిష్ఠ భ్రాతృ వృద్ధి గలదు.

13. కుజుడుగాని తృతీయాధిపతిగాని శుభులతో కలిసి కేంద్ర కోణము లందున్నను శుభవీక్షితులైనను సోదరవృద్ధి గలదు.

14. తృతీయాధిపతియైనను కుజుడైనను ఉచ్ఛయందుండినను లేదా స్వక్షేత్ర మూల త్రికోణములందుండినను సోదర వృద్ధి గలుగును.

15. లగ్న తృతీయాధిపతులు బలవంతులై యున్నపుడు వారికి పాప సంబంధమున్నను కేంద్ర కోణ యోగమున్నచో స్వల్పముగా సోదర సోదరీవృద్ధి యుండును. లాభాధిపతి తృతీయాధిపతియై లాభమందున్నను స్వల్పసోదర వృద్ధి గలదు లేదా సవతితల్లికి సంతానము గలుగును.

16. తృతీయాధిపతి పంచమభాగ్యాధి పతులతోగాని చతుర్థ పంచమాధి పతులతోగాని భాగ్యరాజ్యాధిపతులతోగాని కూడి యుండిన సోదరులు భాగ్యవంతులై యుందురు.

17. తృతీయము పురుష గ్రహములలో గూడిన సోదరులు స్త్రీ గ్రహములతో గూడిన సోదరీలు కలుగుదురు. రాశియొక్క స్త్రీ పురుష భేదముగూడ గమనింపవలెను

18. కుజుడును తృతీయాధిపతియును లగ్నమునకు 6, 8, 12 స్థానము లందున్నను లేక తృతీయమునకు కేంద్రములుగాని కుజ తృతీయాధిపతులకు స్వక్షేత్ర ఉచ్చ క్షేత్రములుగాని అయినచో సోదర వృద్ధి గలదు. అందుచేత తృతీయాధికారకులు గ్రహించుటగనే నిర్ణయము చేయక ఈ విషయమునుగూడ గమనింపవలసియున్నది.

ఉదా : మేషలగ్న జాతకునకు కుజుడు 6 న నుండిన అది తృతీయమునకు చతుర్థ కేంద్రమగుట చేతను అష్టమము స్వక్షేత్ర మగుటచేతను ధనుర్మీనములు మిథునమునకు కేంద్రములగుట చేతను అచటనున్న కుజుడు సోదరులనిచ్చును. అట్లే మిథునమునకు 6వ స్థానము కుజునకు స్వక్షేత్రమగుటచేతను మకరము ఉచ్చ యగుటచేతను వృషభము మిత్ర క్షేత్రమగుటచేతను అచటనున్న బుధుడు సోదరుల నిచ్చును. ఇట్లే తక్కిన లగ్నములను గూడ చూచుకొనవలెను.

19. తృతీయము, తృతీయాధిపతి, కుజుడు, కుజుడున్న రాశ్యధిపతి ఈ నాల్గింటికి పాపసంబంధమున్న యెడల సోదరులు కలుగరు.

20. జన్మలగ్నమునకే గాని, కారకాంశ రాశికిగాని, ఆరూఢమునకు గాని తృతీయమున శని బలముగానున్న యెడల సోదర సోదరీ లెవ్వరును ఉండరు. కలిగినను నిలువరు.

(శనినా స్వమాత్ర శేషః) అని జైమిని సూత్రము. కాని కుంభము తృతీయమై అచట శనియున్నచో సోదర సోదరీ వృద్ధి యుండును. తృతీయ మందున్న శని బలహీనుడుగా నున్నపుడు కుజుడు బలముగా నున్న సోదర వృద్ధి స్వల్పముగా నుండును. అట్లే లాభ శని బలహీనుడుగా నున్నపుడు గురువు బలవంతుడుగా నున్న జ్యేష్ఠ సోదర వృద్ధి యుండును

21. తృతీయము మకరమై అపట శనియున్న చెల్లెండ్రు కలుగుదురు

22. మేషము తృతీయమై అపట శనియున్నను కటకము తృతీయమై అపట కుజుడున్నను సోదరులుగాని సోదరీలుగాని కలుగరు. ఒకవేళ కలిగినను నిలువరు

23. తృతీయమగు కర్కాటకమున గురువున్న చెల్లెండ్రు కలుగుదురు. తమ్ములు కలుగరు. ఒకవేళ కలిగినను నశింతురు

24. కన్యాలగ్నమునకు తృతీయ లాభాధి పతుల పరివర్తనము సోదరుం నీయదు

25. లాభమందుగాని తృతీయ మందుగాని కేతువున్న యెడల అన్నలుగాని తమ్ములుగాని ఉండరు. అక్కగాని చెల్లెలుగాని ఉండవచ్చును. ఆ కేతువునకు శుభ సంబంధమున్న నుందురు

20. భాగ్యయోగములు

ధన యోగములు చెప్పబడిన తరువాత భాగ్య యోగములు గూడ వేరుగా వ్రాయవలయునా ? ధనముండుట భాగ్యము కాదా ? భాగ్యవంతులకు ధనముండదా? భాగ్యవంతులు ధనవంతులు ఒకటి కాదా ? అని కొందరికి అనుమానము కలుగ వచ్చును. అందుచేత ఈ క్రింది విషయములను గమనింపవలెను. గృహముగాని భూములుగాని లేనివారు కొన్ని వేల రూపాయలు బ్యాంక్‌లో ఉంచుకొని ఏ లోపము లేకుండ సుఖభోగముల ననుభవించుటయు ఆస్తి ఎంత యున్నను కొందరు దానిని తాకట్టుపెట్టి ఎక్కువ వడ్డీతో డబ్బుతెచ్చుకొని అప్పులను గడుపుకొనుటయు కొందరు ధనము నిల్వగాని ఆస్తిగాని లేకపోయినను ఏదోయొక విధముగా చేతినిండ ధనము కలిగియుండి సుఖముగా కాలక్షేపము చేయుచుండుటయు మనము చూచు చున్నాము. కొందరు భాగ్యవంతులును ధనవంతులునునై యుండవచ్చును. అందుచేత నీ భాగ్య యోగములు వేరుగా వ్రాయబడుచున్నవి. ధన యోగములు మాత్రమే కలిగి భాగ్య యోగములు పట్టని వారిని ధన వంతులుగాను, భాగ్య యోగములు మాత్రమే కలిగి ధన యోగములు పట్టని వారిని భాగ్యవంతులుగాను గుర్తింపవలెను. రెండు విధములైన యోగములు గలవారు అదృష్టవంతులని భావింపవలెను. వీనితోపాటు సంతాన యోగము గూడ నుండి ఆ సంతానమభి వృద్ధిలో నున్నపుడు పూర్తి అదృష్ట జాతకముగా నిర్ణయింపవలెను. భాగ్య యోగములలో కొన్ని పూర్వార్జితమైన ఆస్తి సంక్రమించుట వలనగాని ఏదోయొక విధముగా ఇతరుల ఆస్తి సంక్రమించుట వలనగాని తటస్థించును. మరికొన్ని స్వార్జితముగా వ్యాపారము వలనగాని ఉద్యోగము వలనగాని కలుగవచ్చును.

భాగ్య యోగములకును రాజ యోగములకును భేదము కలదు. రాజ యోగమునకు ధనముతోపాటు అధికారము ముఖ్యము. పలుకుబడి, వ్యక్తిత్వము, పదిమందిచే పొందిన సత్కారము నిలచి యుండునట్లు రాతిపై పేరు చెక్కించుకొనుట మున్నగునవి రాజ యోగములో గలుగును. అందుచేత రాజ యోగములు గూడ వేరుగా వ్రాయబడును.

1. భాగ్య రాజ్యాధిపతులు కలిసి భాగ్యమందుగాని రాజ్యమందుగాని, లగ్నమందుగాని బలముగా నుండుట లేదా, వారికి పరివర్తనము గలుగుట

2. లగ్నము మకరమై అచట రవి, శని, కుజ, బుధులు కలిసి యుండుట

3. లగ్న షష్ఠ సప్తమ రాజ్యాధిపతులు కలిసి కేంద్రములందు గాని కోణములందుగాని నిలుచుట

4. భాగ్యాధిపతికి 1, 2, 4, 5, 11 స్థానాధిపతులతో పరివర్తనము గాని, లేదా ఇట్టివారు కలిసి ఒకొక స్థానమందు ఉండుటగాని సంభవించినపుడు, వారికి పాప సంబంధము పట్టకుండుట

5. సప్తమ భాగ్యాధిపతులకు పరివర్తనము కలిగినపుడు. 1, 5, 10 స్థానాధిపతులలో నొకడు స్వక్షేత్రమందుండుట

6. లగ్న సప్తమ రాజ్యాధిపతులు కలిసి అందెచటనైన నుండుట

7. ద్వితీయాధి పత్యము పట్టిన బుధుడుగాని లేదా బలవంతుడైన బుధుడు గాని ఒక్కడే షష్ఠమందున్న జ్ఞాతుల ధనము సంక్రమించును

8. బుధునకు లాభస్థానమున గురు వుండుట

9. మేషము లగ్నమై అచట గురు, శుక్ర, కుజ లుండగా వృషభమున రవి, చంద్ర శనులుండుట గొప్ప భాగ్య యోగము

10. ఎనిమిది గ్రహములు వరుసగా నాలుగు జతలుగా నుండగా అందొకటి లగ్నమగుట

11. గురు శుక్ర బుధ పూర్ణ చంద్రులకు పాప సంబంధము లేకుండగా వారు కేంద్ర కోణములందుగాని 2, 11 స్థానములందుగాని నిలిచి యుండుట

12. 3, 6, 11 స్థానములందు పాప గ్రహములుండగా లగ్న నవమాధిపతులు బలహీనులు గాకుండుట

13. చతుర్థాధి పత్యము పట్టిన శుక్రుడు సప్తమ భాగ్యాధిపతులతో కలిసి లాభమందుండి శనిచే చూడబడినచో గొప్ప భాగ్య యోగము

14. లగ్న చతుర్థాధిపతులు రాజ్యాధిపతితో కలిసి లగ్నమందుగాని రాజ్య సప్తమములందుగాని ఉండుట భాగ్య యోగము

15. రవి బుధ శుక్రులు పంచమమందును గురువు లాభమందును నిలుచుట.

16. సప్తమ భాగ్యాధిపతులు పరివర్తనము నొందినచో భార్య భాగ్యవతి యగును.

17. ఏ భావాధిపతి తద్భావ కారకునితో కలిసి వ్యయ మందుండునో ఆ భావమునకు అదృష్టము పట్టును. అనగా లగ్నాధిపతి రవితో కలిసి వ్యయమందున్న జాతకుడు అదృష్టవంతుడగును. నవమాధిపతి రవితో కలిసి వ్యయమందున్న తండ్రి భాగ్య వంతుడై యుండును. ఇట్లే తక్కిన వానిని చూచుకొనవలెను.

18. పంచమ భాగ్య రాజ్యాధిపతులు భాగ్యమందు కలిసి యుండగా వారిని లగ్నాధిపతి చూచుచుండెనేని గొప్ప యోగము.

19. వైభవ పదములలో ఏ నాలుగు పదముల అధిపతులైనను కలిసి ఆరూఢమునకు కేంద్ర కోణ లాభములందుండుట వారు నలుగురుగా నుండవలెను. అనగా ఒక్కడే రెండు ఆధిపత్యములు గలవాడై యుండగూడదు.

20. భాగ్యాధిపతి అష్టమ సంబంధము కలిగి యుండక అట్టి సంబంధములేని శుక్రునితో కలిసి కేంద్రత్రికోణములందుగాని 2, 11 స్థానములందుగాని నిలుచుట మరియొక గ్రహముతో కలియకుండుట

21, ద్వితీయమున చంద్రుడు నవమాధిపతితో కలిసి యుండుట చంద్రుడు పాప స్థానాధిపతి కారాదు.

22. సప్తమమున గురు బుధ శుక్రులు చేరి యుండిన భాగ్య యోగము రాహు కేతువులతో కలియరాదు

23. 5, 9 స్థానాధిపతులు ఉచ్చయందు శుభ క్షేత్రమందుండిన భాగ్య యోగము. వారు నీచ శత్రుంశలను నొందరాదు.

24. పాప సంబంధములేని లగ్న చతుర్థ భాగ్యాధిపతులు ముగ్గురు కలిసి లాభమందుగాని మరియే శుభ క్షేత్రమందుగాని నిలిచియున్న భాగ్య యోగము

25. భాగ్యాధిపతి అస్తంగతుడుగాని నీచస్థుడుగాని నీచాంశగతుడుగాని అయి బలహీనుడుగానున్నపుడు ఆ జాతకునకేవిధమైన భాగ్యము కలుగదు. అనగా పైతృకముగాగాని జ్ఞాతులవలనగాని బంధువులవలనగాని భార్యవలనగాని తల్లివలన గాని ఆస్తి సంక్రమించదు. ఒకవేళ యితర యోగముల బలమువలన సంక్రమించినను అది నిలువదు. భాగ్యాధిపతి బలవంతుడై యున్నను షష్ఠ అష్టమ వ్యయాధిపతులతో చేరి దుస్థానములందున్న యెడల పూర్వ భాగ్యము నశించును.

3, 6, 11 స్థానములందు పాపులున్నపుడు చంద్రుడు ఉచ్చయందుండగా వానిని శుక్రుడు చూచుచుండెనేని గొప్ప భాగ్య యోగము.

26. 1, 2, 3, 4, 9, 11 స్థానములందు నీచగ్రహములున్న భాగ్య యోగము ఆ గ్రహ దశలలో శుభ ఫలమే గలుగును. మూడు నాలుగు గ్రహములైనను నీచయందుండవలెను.

27. బాలారిష్టయోగములుగా చెప్పబడిన తొమ్మిదింటిలో ఏ నాలుగు పట్టినను జాతకుడు అదృష్టవంతుడు అయుష్మంతుడు నగును.

28. భాగ్య రాజ్యాధిపతుల సంబంధము యోగముగా చెప్పునపుడు వారి పరివర్తనమునకు ప్రాధాన్యత నీయవలెను. వారిరువురు కలిసి అందేస్థానమందైనను లేదా మరియే శుభ స్థానమునందైనను కలిసి యుండుట మధ్యమ యోగమేగాని పూర్ణ యోగము కాదు. ఇక వారిరువురును ఏవరి యింటియందు వారుండుటయు (ధనుర్లగ్నమునకు తప్ప) మధ్యమ యోగమే. ధనుర్లగ్నమునకు పరివర్తనము కంటె ఈ యోగమునకే బలమెక్కువ. వారికవి మూలత్రికోణములు అగుటయే ఇందులకు కారణము.

29. 1, 5, 9 స్థానాధిపతులలో ఏ యిద్దరైనను ఉచ్చయందున్న భాగ్య యోగము. వారు సహజ పాపులైనను దోషము లేదు. అయితే 5, 9 స్థానములందు ఉచ్చులైన సహజ పాపులుండరాదు.

30. భాగ్యారూఢాధిపతి రాజ్యారూఢమందును, రాజ్యారూఢాధిపతి భాగ్యారూఢమందును నిలుచుట

31. రాజ్యారూఢాధిపతి, అరూఢ వాహనారూఢ మంత్రారూఢాధిపతులతో గాని, భాగ్యారూఢాధిపతి వాహనారూఢ మంత్రారూఢాధిపతులతోగాని పరివర్తనము నొందుట లేదా వారిద్దరు కలిసి అందొక స్థానమందుండుట భాగ్య యోగము.

32. భాగ్యారూఢ రాజ్యారూఢాధిపతులు కలిసి ఆ రూఢ లగ్నమునకు కేంద్ర కోణములందుండుట లేదా 2, 3, 11 స్థానము లందుండుట ఇది పై 31 వెంబడ యోగము కంటె తక్కువ బలము గలది.

33. రాజ్యారూఢ కోశా రూఢాధిపతులకు పరివర్తనము కలుగుటగాని లేదా వారిద్దరు కలిసి అందొక స్థానమందుండుటగాని లేదా వైభవ పదములలో ఏదో యొకదాని యందుండుటగాని భాగ్య యోగము.

34. వైభవా రూఢ పదముల అధిపతులలో ఏ నలుగురు కలిసి యున్నను. వారు ఏపదమందులేకున్నను ఆరూఢమునకు కేంద్ర కోణములందో 2, 11 స్థానము లందో ఉండవలెను లేకున్న ఆ యోగమునకు ప్రాధాన్యతలేదు. వైభవ పదాధి పతులలో ఏ యిద్దరైనను కలిసి నపుడు ఆ వైభవ పదములలో ఏదో యొకదాని యందుండవలెను. అనగా జైమినీ పద్ధతిలో ఏ వైభవ పదమును గ్రహ వర్జితమై ఉండరాదు మరియు అందు శుభ గ్రహములుండుట మిగుల మంచిది అట్లే గ్రహము లన్నియు నేదో యొకపదము నందుండుటయు మంచి యోగమే యగును.

35. గ్రహమాలికా యోగము పట్టినపుడు అందొకటి జన్మలగ్నమై యుండ వలెను. ఆమాలికలో రాహు కేతువులందొకడు లేకున్నను దోషములేదు ఈ మాలికా యోగములో లగ్నము లేకున్నను అది మేషాదిగాగాని శుభ స్థానాదిగాగాని ప్రారంభ మైన యోగించును,

36. పదమాలికా యోగము పట్టినపుడు ఆరూఢమునకు ద్వితీయము రాజ్యా రూఢమై యుండుట మంచి భాగ్య యోగము.

37. ఆరూఢ భాగ్యా రూఢము లొకటి యైనపుడు అది గ్రహ వర్జితముగాక అందు వైభవ పదాధిపతులలో నొకరు నిల్చుట

38. ఉపపద రాజ్యా రూఢ కోశా రూఢము లొకటియై నపుడును కోశా రూఢ వాహనా రూఢములొకటి యైనపుడును అందొక వైభవ పదాధిపతి ఉండిననే ఈ యోగమునకు ప్రాధాన్యత ఉండును.

39. కారకాంశ రాశికి కోణములందు పాపులుండక కేంద్రములందును లాభ మందును శుభులున్న భాగ్య యోగము.

40. ఆ రూఢ లగ్న కారకాంశలగ్న జన్మ లగ్నము లొకటియై అందు తదధి పతిగాని ఉచ్ఛ గ్రహముగాని ఉండిన భాగ్య యోగము

21. నిర్ధన యోగములు

1. ధనాధిపతి వ్యయ మందును వ్యయాధిపతి ధనమందును నిలుచుట లేదా ధనాధిపతి వ్యయ మందుండి వ్యయాధిపతి మరియొక దుస్థాన మందుండుట లేదా వ్యయాధిపతి ధన మందుండి పాప సంబంధము గలిగి యుండుట.

2. జన్మ లగ్న ఆరూఢలగ్న కారకలగ్న ఉపపదముల నుండి 1, 5, 9 స్థానములు పాపాక్రాంతములగుట లేదా 1, 4, 7, 10 స్థానములందు పాపులుండుట

3. లగ్న ధనాధిపతులుగాని లగ్న పంచమాధిపతులుగాని లగ్న నవమాధిపతులుగాని కలిసి దుస్థానములందుండుట

4. పంచమాధిపతి షష్ఠ మందును నవమాధిపతి అష్టమ మందును. రాజ్యాధిపతి లాభ మందును చతుర్థాధిపతి తృతీయమునందును నిల్చుట లేదా పై అధిపతులకు పరివర్తనము గలుగుట

5. ధనాధిపతి, గురువు నీచ శత్రుక్షేత్రములనుగాని తదంశలనుగాని పొందుట

6. రంధ్ర లాభాధిపతులు కలిసి దుస్థానము లందుండుట లేదా రంధ్రలాభము లందెవరైనను నిలుచుట

7. దశమాధిపతి స్వస్థానముకాని తృతీయమున నిలిచి పాపవీక్షితుడగుట

8. చంద్ర లగ్నమునుండి పై విధమైన గ్రహ స్థితి గలుగుట

9. లగ్న చతుర్థ భాగ్యాధిపతులు బలహీనులై పాప క్షేత్రములందుండుట

10. ఆరూఢ లగ్న, జన్మ లగ్న, చంద్ర లగ్న, కారకాంశ లగ్నములకు గాని ధన స్థానమునకుగాని పాపార్గళము గలుగుట

11. గురువు లగ్న ధన చతుర్థ పంచమ నవమ రాజ్య లాభాధిపతులతో కలిసి త్రికమందుండుట

12. కేంద్రాధిపత్యము కలుగని గురువు నీచుడై లేదా నీచాంశను పొంది యుండి దుస్థానములందు నిలుచుట

13. ధనాధిప గురువులకు షష్ఠాష్టకము పట్టుట

14. ఆరూఢ ద్వితీయాధిపతిగాని కారకాంశ ద్వితీయాధిపతిగాని కోశారూఢాధిపతిగాని నీచస్థితి నొంది యుండగా గురుడు బలహీనుడై యుండుట

15. గురువు శుక్రునితోగాని బుధునితోగాని కలిసి దుస్థానము నందుండగా ధనాధిపతి పాప యుక్తుడై యుండుట

16. చంద్ర లగ్నమునుంచి పై విధమైన గ్రహస్థితి కలుగుట

17. చంద్రుడు బలహీనుడై దుస్థానములందుండగా అతనిపై గురు దృష్టి లేకుండుట

18. భాగ్యాధిపతి శుక్రుడు కలిసి దుస్థానములందుగాని నీచ శత్రు క్షేత్రము లందుగాని తదంశలయందుగాని నిలుచుట

19. జన్మ లగ్నమునకైనను చంద్ర లగ్నమునకైనను ఉపచయములందు ఒక శుభ గ్రహమైననులేక ఆ స్థానములందు పాపులుండుట

20. పాప స్థానాధిపతులకు పరివర్తనము కలుగుట ఉపచయ స్థానములందు పాపులుండుట

ఈ యోగములు ఏ జాతకము నందెక్కువగా నుండునో ఆ జాతకుడు తన జీవితములో దారిద్ర్య బాధ నెక్కువగా అనుభవించును

21. అష్టమ మందు పాప గ్రహ మెప్పుడును యోగము నీయదు (శని, బుధులు తప్ప) రెండు మూడు పాప గ్రహము లచట చేరుట మిక్కిలి అపయోగము

అవమానము, దారిద్ర్యము, దుఃఖము, కష్టము, ఋణము, రోగము, బంధు మిత్ర విరోధము, కారాగారవాసము మున్నగు అరిష్టములు ఆగ్రహ దశాంతర్దశల యందు కలుగును. శుభ పాప గ్రహ మిశ్రమమునకు ఆ దోషము కొంత తగ్గును

22. అట్లే దశమమందు ఒకటి కంటె ఎక్కువ పాప గ్రహములున్నపుడు అవి జాతకునకు సరియైన జీవనాధారము కల్పించక మిగుల కష్ట జీవిగానో భిక్షుకుని గానో చేయును, అట్లే శుభ గ్రహములు రెండున్నపుడును అంతకంటె ఎక్కువగా నున్నపుడును అనేక వృత్తులను మార్చుచు నిలకడలేని వానినిగా చేయును ధనార్జన గూడ తక్కువగానే యుండును.

22. రాజయోగములు

పూర్వము రాజులు సర్వాధికారులు. వారు తలచిన పనిని మంచిదైనను చెడ్డదైనను చేయవచ్చును. వారికి అధికారము, పట్టుదల, శౌర్యము, ధైర్యము త్యాగము మున్నగు గుణములుండును ఇవి సాధారణముగా ప్రతిప్రభువునకు ఉండును. మరియు రాజరికము వంశపారంపర్యముగా వచ్చునది యగుటచేత గొప్ప యోగములు పట్టకపోయినను తండ్రి తరువాత రాజ్యమునకు వచ్చుట తటస్థించును.

యోగ బలము తక్కువయైనచో అట్టివారు రాజ్య భ్రష్టులగుటయు శత్రువులకు ఖైదీలుగా చిక్కుటయు లేదా వీర మరణము నొందుటయు జరుగును.

ఇప్పుడు రాజులులేరు, రాజ్యములు లేవు. అన్ని దేశము లందును ప్రజా స్వామ్యమే అమలులో నున్నది ఒకవేళ కొన్ని దేశములలో ఇంకను రాజులున్నను వారి అధికారము నామమాత్రమే. ఆ కారణమున నేటి రాజయోగములను వేరొక దృష్టితో చూడవలసియున్నది ఇప్పుడు సైన్యాధిపతులు, నియంతలు, ప్రెసిడెంట్లు, ప్రధానులు, హైకోర్టు, సుప్రీమ్‌కోర్టు జడ్జిలు రాజయోగములు కలిగియుందురు. జడ్జిలకు సేవకావృత్తి గూడ నుండవలెను. ఎందువలననగా వారికి కొన్ని విద్యా యోగ్యతలు వయఃపరిమితి సర్వీసు నిబంధనలు మున్నగునవి అవసరము. మంత్రులకు విద్యా యోగ్యతలతోగాని వయసుతోగాని పనిలేదు. ప్రజలెన్నుకొనుటయే వారి యోగ్యత. అందుచేత నేడు రాజయోగములు ముఖ్యముగా ప్రజా నాయకులకు వర్తించును. యోగకారక గ్రహములను బట్టియు వారి బలమును బట్టియు ఆ యోగములు కొంతకాలము మాత్రమే యుండును. కాని జీవితాంతము వరకు నుండుట తటస్థింపదు. ఇట్టి వానిని విపరీత రాజయోగ యోగములనవచ్చును.

ఇట్టివారు ఒకవేళ మంత్రులుగాకున్నను మంత్రులను నిర్ణయించు రాజకీయ పక్షనాయకులుగా నుందురు. ఇప్పటి రాజయోగములు గలవారికి దేశవిదేశాటన యోగములు ఉపన్యాసములిచ్చు యోగములు గూడ నుండును.

1. భాగ్య రాజ్యాధి పతులకు పరివర్తనము గలిగినపుడు లగ్నాధిపతి బలవంతుడుగాగాని లగ్నమందు ఉచ్చగ్రహమో శుభగ్రహమో ఉండుటగాని తటస్థించును.

2. ద్వితీయ రాజ్యాధి పతులకు పరివర్తనము పట్టుట లేదా రాజ్యాధిపతి ద్వితీయమందుండగా ధనాధిపతి మరియొక శుభస్థానమందుండుట.

ఈ రెండు యోగములందును లగ్నాధిపతి బలవంతుడుగా నుండవలెను.

3. రాహువు 4, 5, 9, 10 స్థానములందున్నపుడు అది కేంద్రమైన కోణాధిపుని తోడను, కోణమైన కేంద్రాధిపుని తోడను కలిసియున్న ఆ రాహు దశయందు రాజయోగము పట్టును.

4. లగ్న తృతీయమున చంద్ర శుక్రులు కలిసియున్న యెడల శుక్రదశలో రాజయోగము పట్టును. అది వారియిద్దరిలో నొకనికి స్వక్షేత్రమో ఉచ్ఛయో అయి యుండవలెను.

ఉదా :— మకరలగ్నమునకు ఈ శుక్ర చంద్రులు మీన మందును, మీన లగ్నమునకు వృషభమందును, వృషభ లగ్నమునకు కటకమందును, సింహ లగ్నమునకు తుల యందును కలిసియున్న గొప్ప యోగము.

5. తృతీయమందు కేతువు శుభగ్రహముతో గూడియున్నను లగ్నాధిపతితో గూడియున్నను రాజయోగము.

6. దుస్థానాధిపత్యము పట్టని శని సప్తమమందు స్వక్షేత్రమునగాని ఉచ్ఛ యందుగాని ఉన్నచో ఆ శనిదశయందు రాజయోగము పట్టును.

7. ధనుర్లగ్నమునకు కుంభశనియు, కుంభలగ్నమునకు తులాశనియు, తన ధశయందు రాజయోగము నిచ్చును.

సింహ లగ్నమునకు తృతీయ శని గొప్ప యోగమునీయదు సామాన్యముగా ఉండును.

8. పంచమ రాజ్యాధిపతుల పరివర్తనము రాజయోగమని చెప్పుదురుగాని స్వల్పఫలితమునే ఈయగలదు.

9. 1, 6, 7, 10 స్థానాధిపతులు కలిసి కేంద్ర కోణములందున్న రాజ యోగము.

10. అట్లే 7, 9, 10 స్థానాధిపతులు కలిసి సప్తమమందుగాని ఇతర కేంద్ర కోణములందుగాని ఉండిన రాజయోగము.

11. మేషమున రవి, కటకమున గురు చంద్రులు తులలో శని మకరమున కుజుడు నిలిచియున్న పూర్తి రాజయోగము.

12. ఈ క్రిందివి రాజయోగములని చెప్పబడినను ఆ యోగములకు తగిన బలము లేదు. రెండు మూడు యోగములు కలిసియున్నపుడు రాజ యోగముగా గ్రహింపవచ్చును.

ఎ. కర్కాటకము లగ్నమై అందు గురు చంద్రు లుండుట

బి. మకరము లగ్నమై లగ్నమున గురువు కటకమున చంద్రుడు ఉండుట

సి. కటకము లగ్నమై లగ్నమున చంద్రుడు మకరమున గురువు నిలుచుట

డి. మేషము లగ్నమై లగ్నమున రవి కటకమున చంద్రుడు నిలుచుట

ఇ. కటకము లగ్నమై లగ్నమున చంద్రుడు, మేషమున రవి నిలుచుట

ఎఫ్. కటకము లగ్నమై లగ్నమున చంద్రుడు తులలో శని నిలుచుట

జి. తులా లగ్నమై లగ్నమున శని, కటకమున చంద్రుడు నిల్చుట

హెచ్. మేషము లగ్నమై కటకమున చంద్రుడు తులలో శని నిల్చుట

ఐ. మేషము లగ్నమై తులలో శని మకరములో గురువు నిల్చుట

జె. కటకము లగ్నమై తులలో శని మేషమున రవి నిల్చుట

కె. మకరము లగ్నమై లగ్నమున గురువు తులలో శని నిల్చుట

ఎల్. మకరము లగ్నమై లగ్నమున గురువు తులలో శని ఉండుట

ఈ యోగములలో కనీసము రెండైనను పట్టినగాని రాజ యోగము కాదు. ఒక్కటి మాత్రమే పట్టిన ధన యోగముగా గ్రహింపవలెను. ఈ యోగముల వలన కొన్ని ముఖ్య విషయములు తెలిసికొనవచ్చును.

ఎ. మేష కటక తులా మకర లగ్నములు తక్కిన లగ్నములకంటె యోగ ప్రదములు అనగా ఈ లగ్న జాతకులు తక్కిన లగ్న జాతకులకంటె అధికముగా రాణింతురు.

బి. చంద్రుడు ఉచ్చయగు వృషభము నందుండుట కంటె స్వక్షేత్రమగు కటకమందున్నపుడే బాగుగా యోగించును.

సి. గురువు నీచయందున్నను యోగించును.

డి. ఉచ్చస్థితి తక్కిన గ్రహముల కంటె రవి శని గురువులకు బలము ఎక్కువ గలిగించును.

13. కనీసము 3 గ్రహములైనను ఉచ్ఛయందుండగా అందొకటి లగ్నమగుట

14. కనీసము 4 గ్రహములైనను స్వక్షేత్రము లందుండగా అందొకటి లగ్నమగుట

15. రాశి యందెట్లున్నను అంశలో 4, 5 గ్రహములు ఉచ్చాంశను పొందుట లేదా వర్గోత్తమాంశను పొందుట

16. ఆరూఢ రాజ్యమందు శుక్రుడును, భాగ్యమందు గురువును, లాభమందు బుధుడును, ఉండగా చంద్రుడు శుక్రునితో చేరియుండిన రాజయోగము.

17. ఆరూఢ లగ్నాధిపతి నవమాధిపతితో కలిసి కేంద్ర కోణములందుండగా ఆరూఢ రాజ్యమందు శుక్రుడును, ద్వితీయమున గురువును ఉండిన రాజయోగము,

18. భాగ్యారూఢ రాజ్యారూఢాధి పతులును వాహనారూఢ పుత్రారూఢాధి పతులును ఆరూఢ కోశారూఢాధి పతులును కలిసియున్న రాజయోగము.

19. ఆరూఢ లగ్నమున పూర్ణ చంద్రుడును, భాగ్యమందు శుక్రుడును, చతుర్థమున గురువును ఉండిన రాజయోగము.

20. ఆరూఢాత్ భాగ్య రాజ్యాధిపతులు శుక్ర చంద్రులతో కలిసి కేంద్ర కోణములందున్న రాజయోగము.

21. భాగ్యారూఢమందు గురు చంద్రులును, కోశారూఢమునందు శుక్రుడును ఆరూఢ తృతీయమున బుధుడును ఉన్నయెడల రాజయోగము.

22. ఆరూఢమునకు పంచమ నవమములందు శుక్ర బుధులును ఆరూఢమున పూర్ణ చంద్రుడు తదధిపతితో కలిసి యును ఉండిన యెడల రాజయోగము.

23. ఆరూఢమున పూర్ణ చంద్రుడు, చతుర్థమున గురువు, భాగ్యమందు శుక్రుడు ఉండగా ఆరూఢాధిపతి అందెవరితో చేరియుండినను రాజయోగము.

24. ఆరూఢ పంచమము ఏ గ్రహమునకు స్వక్షేత్రమో ఆ గ్రహము అపటనే ఆరూఢాధిపతితో కలిసియుండిన గొప్ప ధనయోగము. అప్పుడు గురుశుక్ర బుధ పూర్ణచంద్రులలో నొకరు. ఆరూఢలాభమందు బలముగానున్న రాజయోగము

25. ఆరూఢ లగ్నమునకు కోణములందుగాని 4, 11 స్థానములందుగాని శుభగ్రహములుండుట కోశారూఢ మందుగాని ఆరూఢ ద్వితీయమందుగాని శుభ

గ్రహము యుండుట ఆరూఢాధిపతి యెవరైనను, ఉచ్చయందుగాని స్వక్షేత్రమందు గాని బలవంతుడై యుండుట జైమినీ పద్ధతిలో గొప్పయోగము.

ఇట్టి గ్రహస్థితి జన్మలగ్నమునుండి యున్నను మంచి యోగమే

26. జన్మ లగ్నమునుండి యే భావాధిపతి నీచాస్తంగతాది దోషములచే బలహీనుడై యుండునో తద్భావాధిపతి ఆరూఢలగ్నాత్ బలవంతుడై కోశారూఢాధిపతితో కలిసి ఆరూఢ లాభమందుగాని ద్వితీయమందుగాని, దశమమందుగాని ఉన్న యెడల జాతకునకు తత్సంబంధమైన వారి ఆస్తి సంక్రమించును.

27. 7 లేక 8 పదములు మాలికానున్నను 7 పదముల అధిపతులు ఒకచోట కలిసినను లేదా ఒక్క గ్రహమునకు 7 పదముల ఆధిపత్యము పట్టినను రాజయోగము

28. 8 పదములు 5 లేక 6 రాసులందు వరుసగా నున్నను 5 లేక 6 పదముల అధిపతులు ఒకచోట కలిసినను 5 లేక 6 పదములకు అధిపత్యము ఒక్క గ్రహమునకు గలిగినను రాజయోగమే. అయితే వానిలో నాలుగైనను వైభవ పదములై యుండవలెను.

29. ఆరూఢ లాభమందు శుభగ్రహములు 4 కలిసియున్నను లేదా ఏ ఆరు గ్రహములైనను లాభస్థానమును చూచుచున్నను రాజయోగము.

30. జన్మలగ్న ఆరూఢలగ్న కారకాంశ లగ్నముల మూడింటి యందును తదధిపతులు నిలిచియున్నను లేదా తదధిపతులచే చూడబడుచున్నను రాజయోగము.

31. 5 గాని 6 గాని గ్రహములు బలవంతుడైన చంద్రుని చూచుచున్న గొప్ప రాజయోగము 3, 4 గ్రహములు చూచుచున్న ధనయోగము.

32. లగ్నాధిపతితోగాని లేదా మేషాధిపతితోగాని 5, 6 గ్రహములకు పరివర్తనము గలుగుట రాజయోగము. 3, 4 గ్రహములకు పట్టుట గొప్ప ధన యోగమే. 3, 4 గ్రహములకు పట్టినపుడు అందు దుస్థానాధి పతులుండరాదు.

33. ఇట్టి పరివర్తనయోగము 3, 6, 8, 12 స్థానాధిపతులకు పట్టిన విపరీత రాజయోగము.

34. 1, 3, 6, 8, 11, 12 స్థానాధిపతులు నీచరాసులనుగాని నీచశత్రుంశలను గాని పొంది బలహీనులుగా నుండగా 2, 4. 5, 7, 9, 10 స్థానాధిపతులు బలవంతులై యున్న రాజయోగము. దీనికి భిన్నముగానున్న విపరీత రాజయోగము.

23. కర్మహీన యోగములు

ఎవరు పూర్వ మతాచారములందు విశ్వాసము చేయరో సత్కర్మల నాచరింపరో, దైవభక్తి లేకుందురో, కుల మతాచారములను పాటింపక వానిని నిర్మూలించుటకు ప్రయత్నింతురో అట్టివారికి పట్టు యోగములే కర్మహీన యోగములు.

గురువునకును, పంచమ నవమ దశమ స్థానములకును తదధిపతులకును, సహజ పాపులతోగాని దుస్థానాధిపతులతోగాని కలుగు సంబంధమును బట్టి ఇట్టి యోగములు ఉత్పన్న మగును.

1. చతుర్థాధిపతి పాపులతో చేరి 6, 8, 12 స్థానము లందుండిన జాతకుడు మూఢుడును స్వేచ్ఛాజీవియునగును.

2. ద్వితీయ సప్తములందు గురు రాహువులు చేరి యుండిన నీచస్త్రీ సంగమముచే అపకీర్తి పాలగును

3. నవమాధిపతి గురువులు రాహువుతో చేరి యెచట నుండినను జాతకుడు కుల భ్రష్టుడగును

4. ద్వితీయాధిపతి క్రూరునితో గూడి సప్తమమందున్న జాతకుడు మాంస భోజి యగును

5. సప్తమమున కుజ రాహువులుండిన కులభ్రష్టుడగును

6. పాపులైనను శుభులైనను చతుర్థమున ఒక గ్రహమున్న యెడల జాతకుడు జారుడగును. అది పాప గ్రహమైన దోషము తక్కువ గ్రహపరిశీలనపై యుండుట మంచిది. అది స్వక్షేత్రస్థిత గ్రహమైనను గురువైనను దోషములేదు.

7. దశమాధిపతి అస్తంగతుడైనను నీచ శత్రు క్షేత్రములను తదంశలను నొందినను దుస్థానములందున్నను జాతకుడు కర్మహీనుడగును. జాతి కుల మత విశ్వాసము లేనివాడును అన్య కర్మల నాచరించు వాడును నగును

8. కర్మాధిపతి రాహువితో జేరి దుస్థానములందున్న కర్మ భ్రష్టుడగును

9. ద్వాదశమందు పాపగ్రహములుండి పాపులచే చూడబడుచుండినను నీచ శత్రు క్షేత్రములందుండినను దుర్వ్యయము చేయువాడును, జనద్వేషియునగును.

10. నవమమందు శని రాహువులుండి నవమాధిపతి క్రూర శత్రు నవాంశల యందుగాని దుస్థానములందుగాని ఉండిన యెడల జాతకుడు క్రూరుడును ప్రాణి హింస చేయువాడును నగును

11. బుధ గురు శుక్రులు షష్ఠాష్టమ ద్వాదశములందు పాప గ్రహ దృష్టి గలిగియున్నచో జాతకుడు పాప కర్ముడగును

12. రవి శనులు దశమమందుండి పాప గ్రహ నవాంశలను పొందినవారై పాప గ్రహ దృష్టి నొందిన యెడల అపకీర్తి పొందును

13. రాహు వొక్కడే నవమ మందుండిన అసత్యవాది యగును

14. కారకాంశ రాశియందు కేతువుండి శుభదృగ్యోగములేని యెడల దొంగ యగును

15. కారకాంశ రాశియందు రవి రాహువులుండి కుజునిచే చూడబడుచున్నచో గృహ దాహకుడగును

16. ఆ శని రాహువులను గురువు చూచుచున్న యెడల ఆ గృహదాహకు లకు తోడ్పడును

17. కారకాంశ రాశి గుళికా కాల రాశియై చంద్రునిచే చూడబడుచున్నచో దొంగ వస్తువులు కొను వాడగును.

18. కారకాంశ రాశికి నవమ స్థానమందు శని రాహువులున్నచో గురు ద్రోహి యగును

18. ఆరూఢ లగ్నమునకు షష్ఠస్థానమున సహజ పాపులున్న దొంగయగును

20. జన్మ లగ్న ఆరూఢ లగ్న చంద్ర లగ్న కారకాంశ లగ్నములందుగాని వానికి కోణములందుగాని ఒక్క శుభ గ్రహమైనను లేకుండ సహజ పాపులు నిలిచి యున్నచో మోసగాడును క్రూరుడును పాప భీతిలేని వాడునునగును

21. నవమ స్థానమందు రాహువుండి కుజునిచే చూడబడినచో నాస్తికుడగును

22. గురు బుధ రవులు నీచస్థులుగాని నీచాంశగతులుగాని అయి యుండగా నవమ స్థానమున పాపులున్నను లేదా నవమాధిపతి పాపులతో కలిసియున్నను దైవ దూషకుడగును

24. బంధక శిక్షా యోగములు

1. లగ్నమునకుగాని ఆరూఢమునకుగాని వ్యయమందు రవి రాహువు లున్నచో జరిమానాచెల్లించును

2. పై విధముగా శని రాహువులుండగా వారిని శుక్రుడు చూచుచున్నచో పై శిక్షా యోగము తప్పక గలుగును

3. పై విధముగా గురు రాహువులున్నచో ఇతర Taxes చెల్లించుటకు ధన వ్యయమగును

4. లగ్నమునకు 2, 12 స్థానములందుగాని 5, 9 స్థానములందుగాని 8, 12 స్థానములందుగాని 3, 11 స్థానములందుగాని 4, 10 స్థానములందుగాని పాప గ్రహ సామ్యమున్న యెడల శృంఖలా బద్ధుడగును

5. అట్లే 1 2, 4, 5, 10, 11 స్థానములను పాపార్గళము పట్టినను బంధక యోగమే

6. చతుర్థ మందు పాప గ్రహముండి పాపులచే చూడబడినను బంధక యోగమే

7. కారకలగ్నమునకు పాపార్గళము పట్టి సప్తమమందు పాపగ్రహమున్న యెడల బంధక యోగమే

8. పై గ్రహస్థితి ఆరూఢమునకు కలిగినను జన్మ లగ్నమునకుగాని చంద్ర లగ్నమునకుగాని కలిగినను బంధక యోగము

9. చతుర్థ అష్టమాధిపతులు పరివర్తనము చెందినను బంధక యోగమే

10. చతుర్థ సప్తమ స్థానములందుగాని, చతుర్థ అష్టమ స్థానములందుగాని పాపులుండిన బంధక యోగము.

11. లగ్నచతుర్థాధి పతులు కలిసి దుస్థానము లందుండి పాపవీక్షితులైన బంధక యోగము.

12. రవి పంచమమందున్న లగ్నాధిపతికిగాని పంచమాధి పతికిగాని పాపార్గళము కలిగినను బంధక యోగమే.

25. ధార్మిక యోగములు

1. ఆత్మకారకుడు కుంభాంశయందున్న యెడల దేవాలయ నిర్మాత యగును.

2. కారకుడు మీనాంశ యందున్నను ధర్మకార్యములు చేయును.

3. కారకాంశరాశి యందు గురువున్న యెడల యజ్ఞాది కర్మలు చేయును.

4. కారకాంశరాశి యందు కేతువుండి శుక్రునిచే చూడబడినచో సత్కర్మ నిరతుడగును.

5. కారకాంశరాశికి దశమమున రవి యుండి గురునిచే చూడబడినచో గోవుల పోషించు వాడును, గోదానము చేయువాడునునగును.

6. కారకాంశరాశికి నవమ స్థానమున శుభగ్రహముండి మరియొక శుభ గ్రహముచే చూడబడుచుండిన ధర్మబుద్ధి గలవాడును సత్యము పలుకువాడునునగును

7, కారకాంశరాశికి నవమస్థానమున రవి గురువులు కలిసియున్నచో తల్లిదండ్రుల యందును గురువుల యందును భక్తి శ్రద్ధలు గలవాడగును.

8. కారకాంశరాశికి ద్వాదశమందు శుభ గ్రహమున్నచో పుణ్యలోకప్రాప్తి గలుగును.

9. మేషముగాని ధనుస్సుగాని కారకాంశరాశియై అచట శుభ గ్రహమున్నచో సాయుజ్యము కలుగును, అచట కేతువుండిన పుణ్యలోక ప్రాప్తి గలుగును.

10. కారకాంశ రాశియందు రవి కేతువులున్న శివ భక్తుడగును. అచట స్త్రీ గ్రహములు, స్త్రీ దేవతల నుపాసించువాడగును. పాపగ్రహములున్న క్షుద్రదేవతల నుపాసించువాడగును. బుధశనులు కలిసియున్న విష్ణు భక్తుడగును. రాహుస్థితి ఉగ్రదేవతల నుపాసింపజేయును.

11. కారకాంశరాశికి 5, 9 స్థానములందు పాపులున్న భూత ప్రేత పిశాచముల దొలగించు మాంత్రికుడగును.

12. కారకాంశరాశికి చతుర్థమున బుధుడున్నను ఆ స్థానమును బుధుడు చూచినను పరమహంస యగును.

13. కారకాంశ రాశియందుగాని దానికి పంచమమందుగాని గురువుండిన వేదాంతి యగును. రవి యుండినను వేదాంతియే యగును.

14. ఆరూఢాత్ ధనలాభాది పతులకు పరివర్తనము పట్టి పుత్రా రూఢాధి పతి ఆరూఢ మందున్న యెడల గొప్ప ధర్మాత్ముడగును.

15. అట్లే జన్మలగ్నమునుండి ధనలాభాది పతులకు పరివర్తనము గలిగి పంచమాధిపతి లగ్నమందుండిన గొప్ప ధర్మ బుద్ధిగల వాడగును.

16. గురువు ఆరూఢ నవమాధిపతియై బుధునితోగాని చంద్రునితోగాని కలిసియుండి ధనాధిపతి యొక్కగాని కోశారూఢాధిపతి యొక్కగాని వీక్షణము కలిగి యుండిన యెడల భాగ్యముతోపాటు ధర్మబుద్ధియు కలిగియుండును.

17. వాహనా రూఢమందు గురు బుధులు తదధిపతితో కలిగియున్న యెడల గొప్ప ధనయోగముతోపాటు ధర్మబుద్ధియు కలిగియుండును.

18. మేషము లగ్నమై అచట గురు శనులున్న యెడల, గంగా స్నానము చేయును.

19. వృషభము లగ్నమై కుజ, శని, బుధులు మకరమందును, రాహువు కుంభ మందును ఉన్నయెడల గంగా స్నానము చేయును.

20. మిధునము లగ్నమై కుంభమందు శని గురువులు కలిసియున్న గంగా స్నానము చేయును.

21. కర్కాటకములగ్నమై బుధ గురువులు లాభమందున్నను శని రాహువులు పంచమ మందున్నను గంగా స్నానము చేయును.

22. కర్కాటకము లగ్నమై రవి, గురు, కుజులు పంచమమందును, లగ్న మందు శనియు ఉన్నయెడల శని దశలో గంగా స్నాన ప్రాప్తి గల్గును.

23. కన్యా లగ్నమై 5, 7, 9 స్థానాధిపతులు గురువుతో కలిసి జలరాశి యందున్న యెడల గంగా స్నానము చేయును.

24. తులాలగ్నమై కుంభమందు శని, బుధ, గురు, కుజులు కలిసియుండగా దశమమందు రాహు వుండినచో గంగా స్నాన యోగము.

25. కర్మకారకుడైన గురువు కర్మాధిపతితో కలిసి కేంద్ర కోణము లందు గాని ద్వితీయ లాభములందుగాని నిలిచియున్నచో సత్కర్మ నిరతుడగును.

26. 5, 7, 9 స్థానాధి పతులు గురువుతోడను దశమాధిపతితోడను కలిసి జలరాసులందెచట నున్నను గంగా స్నాన యోగము.

27. ఏ అధిపత్యము పట్టినను గురు, బుధ, శుక్రులు కలిసి కేంద్ర కోణము లందు గాని 8, 11 స్థానములందుగాని ఉండిన గొప్ప ధార్మికుడగును.

28. దశమాధిపతి బలహీనుడుగాకుండ నుండి చంద్రునితో కలిసిన తపోవంతుడగును. బుధునితో గూడిన బైరాగి యగును. గురునితో గూడిన యజ్ఞాది కర్మలు చేయును. శుక్రునితో గూడిన తటాకా రామములు నిర్మించును.

29. మేషము నవమస్థానమై బలిష్ఠముగా నుండిన జాతకుడు ధర్మశీలు డగును. వృషభము నవమమై బలముగానున్నచో గోప్రదాత యగును. మిధునము నవమస్థానమై బలముగానున్న అన్నదాత యగును. కర్కాటకము నవమమైన తీర్థయాత్రా పరుడగును. సింహము ధర్మస్థానమైన పరోపకారి యగును. కన్యగాని తులగాని ధర్మస్థానమైన ధర్మాత్ముడగును.

30. బలమైన వృశ్చిక లగ్నమున బుట్టినను అది నవమమైనను స్వధర్మ నిరతుడగును.

31. ధర్మకర్మాధి పతులు కలిసి పంచమమందుగాని నవమ మందు గాని ఉండిన దాత యగును.

32. బలిష్ఠమైన మీనలగ్నమున జన్మించినవాడు తటాకారామ నిర్మాత యగును.

33. ఉచ్చ రవి నవమ రాజ్యము లందెచట నుండినను ధర్మాత్ముడగును.

34. శని నవమ స్థానమున స్వక్షేత్రగతుడై యుండిన ధర్మకార్యములు చేయును.

35. వ్యయభావ మందు శుభులు నిలిచినను దానిని శుభులు చూచుచున్నను సత్కార్యములకు ధనము వెచ్చించును.

36. గురు కేతువులు కలిసి 1, 3, 5, 9, 11 స్థానములందున్న తన కున్నంతలో దానధర్మములు చేసి కీర్తి నార్జించును.

37. లగ్నాధిపతి శుభ క్షేత్రమున ఉచ్చ యందుండగా ద్వితీయమందు శుభ గ్రహమున్న యెడల అన్నదాత యగును.

38. నవమాధిపతి ఉచ్ఛయందుండి శుభగ్రహ వీక్షణము కలిగియున్న దాత యగును.

39. శుభాంశలను పొందిన నవమాధిపతిని లగ్నాధిపతిని గురువు చూచు చుండిన మహాదాత యగును.

40. భాగ్యాధిపతి కేంద్రకోణము లందెచటనైనడుండి లగ్నాధిపతితో గూడిగాని చూడబడుచుగ్గాని ఉన్నచో దాత యగును.

41. నవమాధిపతి చతుర్ధ మందును, దశమాధిపతి కేంద్ర మందును ఉండగా గురువు వ్యయాధిపతితో గూడెనేని గొప్ప వితరణశీలి యగును.

42. బుధుడు ఉచ్ఛయందుండిన నవమాధిపతిచే చూడబడుచుండగా లాభాధిపతి కేంద్ర మందున్న నెలుదాత యగును.

43. బుధుడు గురువుతోగాని శుక్రునితోగాని కూడి దశమ మందుండిన గోపుర ప్రాకార మంటపాదులు నిర్మించును.

44. బుధుడు దశమాధిపతితో కలిసి దశమమందున్న జీర్ణ దేవాలయముల నుద్ధరించును.

45. లగ్న ధనాధిపతులకుగాని ఆరూఢ కోశారూఢాధి పతులకుగ్గాని పరివర్తనము గలిగిన అన్నదాత యగును.

46. నవమ స్థానమందుగాని నవమాధిపతితోగాని కూడిన గ్రహములలో బలమైన గ్రహముయొక్క గుణశీలములను బట్టి జాతకుని మత విశ్వాసములు నిర్ణయింపవలెను.

47. రవి దశమమందును, దశమాధిపతి పంచమ మందును ఉండగా వారికి బుధ సంబంధము గలిగెనేని జాతకుడు జ్ఞాని యగును. తీర్ధయాత్రలు సేవించును.

48. దశమాధిపతి 1, 2, 3, 4, 5, 7, 9 స్థానము లందెచటనున్నను జాతకుడు పాపభీతిగలవాడును, పరోపకారియు, పారమార్థిక చింత గలవాడును కాగలడు.

49. భాగ్య యోగములుగాని రాజయోగములుగాని శుభగ్రహ సంబంధముచే కలిగినప్పుడు జాతకుడు దాతయు సత్కర్మ నిరతుడును కీర్తి వంతుడును నగును.

50. జన్మలగ్నమునకు గాని చంద్ర లగ్నమునకు గాని గురు సంబంధము గల జాతకులు సర్వసాధారణముగా మంచి గుణములు గలవారును, పాపభీతి గల వారునునై యుందురు.

51. ఎంత బలహీనముగా నున్నను నవమాధిపతి గురువులు శుభ స్థానమందెచటనైనకలిసిన వారెంత దరిద్రులైనను పాపభీతియు ధర్మబుద్ధియు గలవారై యుందురు.

శ్రీరస్తు   శ్రీ   శుభమస్తు

[illegible]

జాతక రహస్యము:

ద్వితీయ భాగము

ఆరూఢ ప్రకరణము

[illegible] ప్రకరణము.

1. ఆరూఢ యోగములు :

1. ఆరూఢదారారూఢములు ఒకేరాశి యైనప్పుడు జాతకునిభార్య భర్తచేగాని, భయముచేగాని [illegible] అన్యోన్యముగానుండును భర్తచెప్పినట్లు వినును

2. ఆరూఢము, దారాస్థానము ఒకటైనప్పుడు జాతకునకు స్వార్జితమేగాక పూర్వార్జితము గూడ [illegible] యుండును.

3. దారారూఢ దారాస్థానములు ఒకటైనప్పుడు జాతకునికి భార్య తాలూకు ఆస్తి [illegible], లేదా [illegible] అదృష్టము కలుగుటగాని జరుగును.

4. ఆరూఢదారారూఢములు [illegible] పరము ఉన్నప్పుడు గూడ భార్యా భర్తల అన్యోన్యత యుండును. అయితే [illegible] స్థితినిగూడ గమనింపవలెను.

5. ఆరూఢ పుత్రారూఢము ఒకేరాశియైనప్పుడు జాతకునకు సంతానము వలన సుఖప్రాప్తి గలదు. వానికి సమస్తభోగము కలిగినను, అట్లే, జరుగును. అష్టానాధిపతుల, [illegible] స్థితినిగూడ గమనింపవలెను.

6. దారారూఢ పుత్రారూఢములు ఒకేరాశి యైనప్పుడు. సంతానమువలన జాతకుని భార్య సుఖపడును.

7. పుత్రారూఢ దారాస్థానము ఒకటైనప్పుడు పుత్రులు అదృష్టవంతులై అభివృద్ధిలోనికి వత్తురు.

ఆరూఢ పద సంబంధములు

1. ఆరూఢ వారా బాధములను షష్టాష్టకము పట్టును.

2. అట్లే ఆరూఢ మిత్రా బాధములను గూడా షష్టాష్టకము పట్టును.

3. భాగ్యారూఢ రాజ్యారూఢములు షష్టాష్టకము పొందవు. అవి ఒకదానికొకటి లేదా ద్విర్ద్వాదశములుగానే యుండును లేదా ఒకదానికొకటి కేంద్రస్థితి పొందియుండును కొన్నిటిలో మాత్రము షష్టాష్టకము పట్టును. అట్టివారు సాధారణముగా సర్వీసును చేయరు. ఆ యా రాశ్యధిపతులు బలహీనులై యుండినను లేకపోయినచో వృత్తి ఉద్యోగములు తరచు మారుచుండును ఉద్యోగమునందు ఒడిదుడుకుయోగము లున్నపుడు గొప్ప అధికారముగాని గొప్ప ఉద్యోగముగాని వచ్చును. సాధారణముగా స్త్రీజాతకములో ఇట్టి షష్టాష్టకము ఎక్కువగా కలుగును వారు గృహిణులుగా నుందురు.

ద్విర్ద్వాదశముగా గాని షష్టాష్టక కేంద్రములుగా గాని యున్నపుడు ఆ జాతకులకు జీవనవృత్తులు ఒడిదుడుకులు లేకుండా సాగును ఉద్యోగము లేదా వ్యాపారము లేక వ్యవసాయము వారివృత్తి యగును.

భాగ్యారూఢమునకు రాజ్యారూఢము ద్వితీయముగా గాని ద్వాదశముగా నున్నచో పరివర్తనమువలె కొంతవరకు యోగమును కలిగించును. లేదా సర్వీసు గూడ ఎక్కువ లాభసాటిగా నుండును.

అట్లే భాగ్యారూఢమునకు రాజ్యారూఢము చతుర్థముగాను రాజ్యారూఢమునకు భాగ్యారూఢము చతుర్థమగుట కొంత ఎక్కువ యోగమును కలిగించును భాగ్యారూఢ రాజ్యారూఢములకు అధిపతి ఒకడే అయినచో వానికి షష్టాష్టకము పట్టును, ఏదో యొక సర్వీసును చేయును, రాజ్యారూఢమందు శనియుండుట లేదా శని వీక్షణము కలిగియుండుట. (జైమిని వృష్టి) మంచియోగము

రాజ్యారూఢమునకు శని అధిపతియై బలవంతుడు గానున్నను, మంచిదే రాజ్యారూఢమందు రాహు, రవి, కుజులు, బలవంతులుగానున్నను యోగింతురు. రాజ్యారూఢాధిపతి ఆస్థానమందుండుట. శుభయోగము రాజ్యారూఢాధిపతిని శని చూచుచున్నను. ఆ జాతకుడు సేవకావృత్తి నవలంబించును. భాగ్యారూఢమందు ఉచ్చగ్రహముండుట మంచిది. నీచగ్రహమున్నచో యోగభంగమగుట యేగాక కష్టములు గూడ ప్రాప్తించును.

4. ఆరూఢ ఉప పదములు గూడ ఎప్పుడును ద్విర్ద్వాదశత్వము గలిగి గాని చతుర్దశము కేంద్రములుగా గాని యుండును. ఎక్కడనో యొకచోట మాత్రము షష్ఠాష్టకము పడును. షష్ఠాష్టకముగా నున్నప్పుడు అట్టి జాతకులకు జీవన వృత్తిలో ఆటంకములు గలుగుచుండును. లేదా గృహస్థమునకు సంబంధము లేని వృత్తి జీవనాధారమైయుండును. ఇట్టి షష్ఠాష్టకము స్త్రీ జాతకములలో తఱచుగా కన్పట్టును. అందుచేతనే స్త్రీ జనాభాలో ఎక్కువ భాగము గృహిణులుగానే ఉన్నారు.

ఆరూఢ స్వత పదములకు ఆరూఢ ఉప పదములకు భాగ్యారూఢ రాజ్యారూఢములకు షష్ఠాష్టకము పట్టిన జాతకములలో ఇతర యోగము లున్నపుడు వారు అత్యున్నతమైన పదవుల నధిష్ఠించుటయో లేక రాజకీయాధికారము సంపాదించుటయో దేశ నాయకుడో, మంత్రియో అగు పలుకుబడి సంపాదించుటయో జరుగును. ఈ యోగము దశాంతర్దశా నాథుల బలాబలములను బట్టి కొంతకాలము మాత్రమే యుండును

5. ఉప పద రాజ్యారూఢములు ఒకే రాశి యగుట ఉన్నతాధికార సూచన ఇది ఉద్యోగము చేయని స్త్రీ జాతకములో నున్నచో భర్తకు యోగించును. ఈ పదములకు సంబంధము లేనిచో యోగము ఉండదే. ఉప పద కోశా రూఢములు గాని రాజ్యారూఢ కోశారూఢములు గాని ఏకరాశి యగుట ధనయోగము. రాజ్యారూఢ కోశారూఢములు కలియుటచేత స్వార్జిత ధన సంపాదన ఎక్కువగానుండును. ఉప పద కోశా రూఢములవలన మెట్టినింటి ఆస్తి కొంత ఉండకతప్పదు. లేదా ఇతర బంధువుల ఆస్తి యైనను కొంత సంక్రమించును.

6. ఆరూఢ లగ్నమునకు లాభమందు గురు వుండుట మంచి యోగము. ఈ గురుడు స్వక్షేత్ర ఉచ్ఛ మిత్రక్షేత్రము లందుండుట రాజ యోగ లక్షణము. అటుగాక నీచ శత్రు క్షేత్రము లందున్నను, నీచ శత్ర్వంశలను నొందినను, వక్రించి యున్నను యోగము లేదు. అటుల శుక్ర పూర్ణ చంద్ర పాప రహిత బుధ లున్నను వారి వారి బలమును బట్టి రాజ యోగము చెప్పెదరు. రెండు లేక మూడు శుభ గ్రహము లచ్చట బలము గలిగి యున్న నిజముగా రాజ యోగమే. అందొకరు గురుడు గాని చంద్రుడు గాని అయినచో మహారాజ యోగము చెప్ప వచ్చును. ఒక శుభ గ్రహమును ఒక పాప గ్రహమును కలిసి యున్న స్వల్ప యోగము చెప్పవలెను. పాపులున్నయెడల యోగములేదు. ఈ యోగము అధియోగమువలె జాతకుని **Status** ను చెప్పుటకు ఉపకరించును.

7. రాజ్యారూఢ కోశారూఢ ఉప పదములొకటి యైనపుడు ఆ జాతకుడు చేయుచున్న సర్వీసులో తదధిపతి బలమును బట్టి మిగుల ఉన్నతమైన పదవిని పొందగలడు

ఉదా :- బి. ఇ. డి. టీచరుగా పని చేయువాడు హెచ్. ఎమ్. అగును. లెక్చరరుగా చేరినవాడు ప్రొఫెసరు గాని ప్రిన్సిపాల్ గాని అగును. ఉద్యోగము చేయనివాడు Land lard అగును. రాజకీయ ప్రవేశము గలవాడైనచో ఎప్పుడో ఒకప్పుడు శాసన సభ్యుడు గాక తప్పదు.

8. కోశా రూఢమును చంద్రుడు గాని లేదధిపతి గాని ఉండి గురుదృష్టిచే చూడబడిన మంచి ధనయోగము. అధిపతి పాపగ్రహమైనను యోగభంగములేదు. అధిపతినిగాని కోశారూఢమునుగాని చంద్రుడు చూచుటయు యోగదాయకమే. కోశారూఢ కోశారూఢాధిపతులకు శుభవీక్షణము కలుగుటయు మంచిదే, చంద్రునితోగాని గురువుతో గాని కలిసి యుండుటయు మంచిదే. కోశా రూఢము పాప గ్రహ యుక్తమై పాప వీక్షణము కలిగి యున్నను, కోశా రూఢాధిపతి నీచ రాశ్యంశలను పొంది యున్నను కోశా రూఢాత్ గాని ఆరూఢాత్ గాని మస్థానము లందున్నను శుభ వీక్షితుడుగా నున్నను, ఆ జాతకుని ఇతర యోగములు ధనాగమన పసరులు, కలిగి యున్నను, పైకమునకు ఎప్పుడును ఇబ్బంది పడుచుండును.

ఆరూఢ కోశారూఢము ఒకటి గాను కేంద్రముగా అయినచో ధనాదాయమును గూర్చి చెప్పునప్పుడు కోశా రూఢము, లాభారూఢము ఉప పదములతో కూడి యున్నపుడు స్వార్జిత ధన యోగము చెప్పవలెను. వాహనా రూఢముతో గూడి యున్నపుడు బంధువుల వలన గాని తల్లి వైపు నుండి గాని కొంత ఆస్తి లేక ధనము సంక్రమించును. అట్లే దారా రూఢముతో గూడి యున్నను భార్య వలనను, భాగ్యా రూఢముతో గూడియున్నను పితృస్వార్జిత వలనను, వేదా ఆరూఢములు దానములు మున్నగువాని వలనను ధన యోగము గలుగును.

వాహనారూఢ మంత్రారూఢములుగూడ ఒకటియగుట లభించవచ్చు ఆరూఢ కోశారూఢములు వాహనారూఢ మంత్రారూఢ భాగ్యారూఢ రాజ్యారూఢములు ఆరూఢఉప పదములు ఒకే రాశి యగుట లభసించవచ్చును. అందొకటిచేసి స్థానమును మరియొకటి సరిస్థానమును నుండుటయే కారణము ఇది అయోభావము లందే ఉండుటకు వీలున్నది గనుక జైమినీ పారాశర్య పద్ధతులను గల సన్నిహితమును, మనము బాగుగా గుర్తించ వచ్చును.

9. ఏజాతకమునందైనను, దశమాధిపతి ద్వితీయమునందుండుట అదృష్ట యోగము స్వార్జితముగా గాని ఇతరుల ఆస్తి సంక్రమించుటవలన గాని లేక భాగ్యవంతుడగును. ఇట్లే, రాజ్యారూఢము, ఆ రూఢమునకు ద్వితీయమగుట అదృష్ట యోగము ఈ యోగముచాలఅరుదుగా కన్పడుచున్నది. ఈయోగముగలవారు విదేశములకు వెళ్ళుదురు.

10. రాజ్యారూఢము. [illegible] గుర తముగా అనేక జాతకములందు [illegible] భావమునకు ద్వితీయము ఉపపదము [illegible] చేపట్టినందు. లేదా ఏదో యొకవిధముగా [illegible] యున్నది. ఆరూఢమునకు వ్యయము ఉపపద [illegible] యున్నందున దానికి ప్రాధాన్యత [illegible].

11. [illegible] పట్టినను ఆరూఢాధిపతి ఆరూఢ [illegible], [illegible] ను, ఆరూఢ రాజ్యారూఢాధిపులు [illegible] లందుగాని లేదా [illegible] రూఢాద్ కేంద్ర కోణములందుగా [illegible] (అధికారములోగూడిన యోగము)

12. అట్లే [illegible] పరివర్తనము పట్టినను భాగ్యా రూఢాధిప [illegible] ఉన్నను వారిరువురును కలిసి [illegible] లేదా [illegible] భాగ్యారూఢ రాజ్య [illegible] అదృష్టయోగము అనగా [illegible].

13. ఆరూఢ ఉపపదా [illegible] పట్టినను వారిరువురు ఆరూఢ మందు గాని ఉపపద [illegible] ఆరూఢమందును, ఉప పదాధిపతి [illegible] ఆరూఢ లగ్నాధిపతి ద్వితీయాదిపతితో కలిసి [illegible] భ్రష్టుడగును. అట్లే రాజ్యాధిప [illegible].

14. వాహనారూఢ [illegible] మంత్రారూఢాధిపులు కలిసి వాహనారూఢమందుగాని మంత్రారూఢ [illegible] దుగాని, [illegible] లేదా వారి పరివర్తనము గలిగినను, లేదా వారిరువురు [illegible] ఉపపదాది పదములతో కలిసియున్నను అదృష్టయోగము. [illegible] పారాశర్యములోని చతుర్థ [illegible].

15. వాహనారూఢ [illegible] రూఢ ఉప పదములకు పై [illegible] పరివర్తనమును వారి వారి [illegible].

16. [illegible] కేంద్ర కోణములందుగాని [illegible] ఉన్నపుడు ఆయా భావములకు గల బలమును [illegible] కారకత్వమును, [illegible] చెప్పవలెను.

ఉదా_ ఆరూఢ వాహనారూఢాధిపతులు కలసి ఆరూఢవాహనార్థాధములం చెచటనున్నను వారి బలమునుబట్టి వాహనయోగము చెప్పవలెను.

17. ఒకరాశికి 5 ఆరూఢములు పట్టుటగాని 5 పదముల అధిపతులు అందొక పదమందుకలసి యుండుటగాని పదమూరికా యోగమువలె చెప్పవలెనుయోగము అయితే అందులో నలుగురు. వైపథ పదాధిపతులై యుండవలెను. 5 వ అధిపతి ఆరూఢాధిపతిగాని అయి ఉండుట మంచిది

18. ఉప పదమందును. తద్ద్వితీయమందును పాపగ్రహములున్న యెడల బ్రహ్మచారియో. సన్యాశియోలేదా కళత్రరహితుడో యగును. ఒకవేళ ద్వితీయ కళత్రయోగము పట్టినను ఆ దాంపత్య సుఖము బహుస్వల్పకాలము మాత్రమే యుండును.

19. ఉప పదమును తద్ద్వితీయమును. అందలి గ్రహములును ఉప పద ద్వితీయాధిపతుల సంబంధమును బట్టియు ఆగ్రహముల స్వభావములను బట్టియు కళత్రముయొక్క రూపురేఖాదులను, గుణశీలములను, ... అదృష్టమును రోగములను చెప్పవచ్చును.

ఉదా_ ఉప పదమందుగానీ తద్ద్వితీయమునగాని ... శని, ... రాహు కేతువులలో ఏ రెండుగ్రహములున్నను జాతకునిభార్య రోగిష్టియగును. గ్రహముల గుణశీలములను బట్టి రోగనిర్ణయము చేయవలెను.

a. ఉపపద ద్వితీయమున రవియున్న పాపముగాదు.

b. ఉపపదద్వితీయమునకు పాప దృగ్యోగ సంబంధమున్నయెడల అంత దోషములేదు.

c. ఉపపద ద్వితీయమున నీచగ్రహములున్న కళత్రనాశనము తప్పదు.

d ఉపపద ద్వితీయమున ఉచ్చగ్రహములున్న యెడల బహుభార్యలు గలవాడగును.

e. ఉపపదద్వితీయాధిపతి స్వక్షేత్రమందుండినను, లేదా ఉపపద ద్వితీయమున ఆత్మకారకుడున్నను జాతకునికి ... భార్య ... మరణించును

f ఉపపద ద్వితీయాధిపతి ఉచ్చరాశియందుగాని ఉచ్చాంశయందు. గాని యుండిన జాతకునిభార్య ఉత్తమవంశ జాతయు జాతకుని కంటె ఉన్నతగుణములు గలది యునై యుండును.

g. ఉపపద ద్వితీయమున శుభగ్రహ ములున్నయెడల పైన చెప్పిన దానికి వ్యతిరేకముగా జరుగును.

h. ఉపపద ద్వితీయమునందున్న గ్రహములనుబట్టి కళత్ర గుణశీలములను తెలిసికొనవలెను.

ఉదా- అచట శని రాహువులున్న యెడల భార్య అపవాదము గలదియగును

i. బుధ కేతువులున్న యెడల అస్థిస్రావ రోగము గలది యగును.

j. శని కేతువులున్న యెడల ముఖమందు బొబ్బగలది యగును. మరియు స్థానచ్యుతము గలదియగును.

ఉపపద ద్వితీయము బుధ రాశి, క్షేత్రములలో నొకటియై అచట శని రాహువులున్నయెడల నాసికారోగము గలదియగును గురు శనులున్న కర్ణరోగము. గురు రాహువులున్న దంతరోగము. ఆద్వితీయము కన్యా తులలో నొకటియై అచ్చట శని రాహువులున్న గూనిదియగును పైన చెప్పిదానికి శుభదృగ్యోగము గల్గినచో ఆయోగములు పట్టజాలవు.

ఉపపద తృతీయమునందు శని సంబంధమున్నచో కనిష్ఠ సోదరులుండరు.

20. వాహనారూఢ కేంద్రారూఢములొకటి యైన గొప్ప ధనయోగము అరూఢ భాగ్యారూఢము లొకటి యైనప్పుడు కలుగు యోగమే ఇప్పుడు కలుగును. అరూఢ ఉపపదాధిపతులు కలిసి ఆరూఢమందుగాని ఉప పదమందుగాని ఉన్నయెడల వాహనయోగము.

కేంద్రారూఢ వాహనారూఢము లొకేరాశి యగుయోగముగూడ చాల మంచిది స్త్రీజాతకములో పట్టినచో యోగము వారు స్వతంత్ర వృత్తి గలవారు కానప్పుడు భర్తకు అన్వయించును.

21. రాహుకేతువులలో ఒకరున్న తక్కిన తారాబింబగ్రహములన్నియు అనగా 8 గ్రహములున్న ఏదో యొకపదమున నుండుట గొప్పయోగము. ఇది అరుదుగా కనపడును. పూర్వుల జాతకములలో పదమాలికా యోగము గ్రహమాలికా యోగము ఎక్కువగా కనబడుచున్నది. 6 పదములు లేక అంతకన్న ఎక్కువ పదముల అధిపతులు ఒకచోటకలిసి యుండుట అది పాపస్థానము గాకుండుట గూడ గొప్ప యోగమే ఇవి చాల అరుదుగా కనపడుయోగములు. 6 పదముల అధిపతులు కలిసినపుడు అందు నలుగురైనను. వైభవపదాధి పతులగుట మంచిది.

2. గొప్పయోగములు

1. నృప పదమందు ఉచ్చ గ్రహములు లేదా రాజ్యారూఢాధిపతి ఉచ్చయందున్న ఆగ్రహము ఆత్మకారకుడైనచో ఆ గ్రహదశయందు గొప్పయోగము పట్టును.

2, భాగ్యపదమందు 4 గ్రహములున్నచో గొప్పయోగము.

3. దారారూఢ ఉపపదములనుండి ... 6 పదములు అధిపతులలో 5 పదముల అధిపతులైనను గుంపుగ ఏదో ఒకపదమందున్న గొప్పరాజయోగము.

4. అష్టపదములలో ఏవైనా రెండు పదముల అధిపతులొకచోట కలియుట.

5. ఒక గ్రహమునకు 7 పదముల ఆధిపత్యము కలుగుట లేదా ఏడుపదముల అధిపతులొకచోట కలియుట.

6. ఒక గ్రహమునకు 6 పదముల ఆధిపత్యము పట్టుట లేదా 6 పదముల ఆధిపతులొకచోట కలియుట

7, ఒకగ్రహమునకు 5 పదముల ఆధిపత్యము కలుగుట లేదా 5 పదముల అధిపతులొకచోట కలయుట అయితే అయిదింటిలో 1 వైభవపదములుండవలెను. (ఇది అదృష్టయోగము)

8. ఆరూఢకేంద్రములందు శుభగ్రహములుండి గురు శుక్ర బుధ చంద్రులు దోషరహితులై పాపసంబంధములేకయున్న యెడల గొప్ప రాజ్యయోగము.

9. గురువు ఆరూఢమందు లగ్నాధిపతియైయుండి లాభస్థానమందు తక్కిన శుభగ్రహములగు బుధ శుక్ర చంద్రులందేవి ఇద్దరైనను ఉండి మూడవవానిచే చూడబడినచో గొప్పపండితుడగును,

10, పంచమస్థానమును, పూర్ణాయుస్థానమందును తదధిపతిని వాహనారూఢ రాజ్యారూఢాధిపనులతో పరివర్తనము కలిగినను ఆయా స్థానములందు వారితో కలిసి యున్నను అదృష్టవంతుడగును.

11. వైభవ పదాధిపతులలో ఏ ఒకరిద్దరైనను. పరివర్తనము నొందినను లేదా అందు నలుగురు వానిలోనేదోయొక పదమందు కలిసియుండుటయు మంచి భాగ్యయోగము,

12. ఆరూఢలగ్నము జన్మలగ్నము కారకాంశరాశి అనుమూడును ఒకటి యైన ఫలితములు బాగుగా చెప్పుటకు వీలగును, యోగకారకులైన గ్రహముల

నిర్ణయించుటకును. మిగుల అపరాశముందును. కనీసము ఆరూఢలగ్న జన్మ లగ్నములోకటియైనను కొంత పరకు మంచిదే లగ్నాధిపతి లగ్నమందున్నపుడు ఇది సంభవించును. ఆ గ్రహము పరమోచ్చ, ఉచ్చ, మూలత్రికోణం స్వక్షేత్రము లందున్నపుడు ఆ బలమునుబట్టి ఫలితమును చెప్పవలెను. ఉప పదాధిపతియైనను, ఆపదములందున్నపుడు శుభ పాపత్వములను చూపగూడదు ఆ పదాధిపతి కాకపోయి నపుడు అచ్చట శుభగ్రహముండుట మంచిది అయినను కొన్నిపదములకు కొన్ని గ్రహములకు ప్రాధాన్యత ఈయబడినది.

ఆరూఢమునందు వరుసగా చంద్ర శుక్ర బుధ గురువులకు అవరోహణను క్రమములో ప్రాధాన్యత ఈయబడినది.

కోశారూఢమునకు చంద్రుడు వాహనారూఢ భాగ్యారూఢములకు గురువు ఉపపదమునకు శుక్రుడును ముఖ్యుడు.

13. వైభవ పదములకును శుభగ్రహములకును గల సాహచర్య దృక్సం బంధములను బట్టియు ఆ గ్రహములకు గల బలమును బట్టియు, శత్రునీచ పాపగ్రహసంబంధ రాహిత్యములను. బట్టియు జాతకుని Status నిర్ణయించి, ఫలితమును చెప్పవలెను.

14. ఆరూఢరాజ్యారూఢములతో కలిసి ఏమూడు రాసులకైనా 5 ఆరూఢ పదములు పట్టి అందుగురుకున్నను రాజ్యారూఢమున శుక్ర చంద్రులును, ఉన్నయెడల గొప్పవాహన యోగముతో గూడిన అదృష్టయోగము.

పైదానికి వ్యత్యయముగా ఆరూఢమున గురుడుగాని చంద్రుడు గాని ఉండి సృపపదమందు గురు శుక్రులు గాని గురు చంద్రులుగానీ ఉన్నను, మంచివాహన యోగమే.

15. ఆరూలగ్నాధిపతి తద్వ్యతీయాధిపతితో కలసి దుస్థానములందున్న యెడల తప్పక పదవీచ్యుతుడగును.

16. రాజ్యాధిపతి తృతీయమందున్నను, అట్లే జరుగును. తృతీయరాజ్యాధి పతులకు పరివర్తనము పట్టిన అట్లు జరుగదు (ఇతర అపయోగములు గూడ నుండ వలెను.)

3. ధనయోగములు :

1. ఆరూఢలగ్నమునకు పంచమస్థానము ఏగ్రహమునకు స్వక్షేత్రమగునో అచట ఆగ్రహముండి ఆరూఢ లగ్నాధిపతి అతనితో కలిసియున్నను, లేదా ఆరూఢ

లగ్నాధిపతిగాని శుక్రుడుగాని ఆ రూఢలాభమందున్నను మంచి ధనయోగము.
(లక్షాధికారియగును)

2. లగ్నద్వితీయమున గురుడును ఆరూఢలగ్నాత్ పంచమమున చంద్రుడును సప్తమమున బుధుడును ఉన్నయెడల గొప్పధనయోగము

3 శుక్ర చంద్రులు ఆరూఢద్వితీయమందుగాని పంచమమందుగాని ఉండి బుధుడు ఆరూఢకేంద్రమందున్నయెడల గొప్పధనయోగము.

4 కోశారూఢ వాహనారూఢములును, ఆరూఢభాగ్యారూఢములును, లగ్న భాగ్యారూఢములును ఒకటియైన ధనయోగము అయితే తదధిపతి బలహీనుడుగాగాని దుస్థానగతుడుగా గాని ఉండగూడదు.

5. ఆరూఢ ఉపపదాధిపతులు కలిసి మంత్రారూఢాధిపతితో సంబంధము కలిగి యున్నయెడల ధనయోగము,

6. ఆరూఢమున చంద్రుడు కోశారూఢమున బుధుడు ఆ బుధునకు ద్వితీయమున గురువున్నయెడల గొప్ప ధనయోగము.

7. ఆరూఢ లగ్నాధిపతి ఆరూఢభాగ్యమందు తదధిపతితో కూడియుండగా బుధుడు ఆరూఢపంచమమందుండెనేని గొప్పధనయోగము.

8. వాహనారూఢమందు గురుబుధులు తదధిపతితో కలసి యున్నయెడల గొప్పధనయోగము.

9. త్రికాధిపత్యము పట్టని బుధ చంద్రులు కలసి లగ్నమునకు కేంద్రకోణము లందుగాని 2, 11 స్థానములందుగాని ఉండిన ధనయోగము వారిలో సహజపాప గ్రహములు కలియగూడదు. చూడగూడదు. దానివలన యోగబలముతగ్గును అట్లే త్రికాధిపత్యము పట్టని శుక్ర బుధులు కలసి ఇతర పాపగ్రహ సంబంధములేక లగ్నమునకు కేంద్రకోణములందుగాని 2, 11 స్థానములందుగాని ఉండిన విద్యా ధనయోగము మొదటిది. వ్యాపారమూలకముగాను రెండవది ఉద్యోగరీత్యాను యోగించును.

ఇట్లే గురు బుధులుండిన విద్యాయోగము ప్రజ్ఞావంతుడగును. కొంత ధనప్రాప్తి గూడగలుగును.

ఇట్లే శుక్ర చంద్రులు కలిసి యున్న కీర్తిప్రతిష్ఠలతో పాటు సుఖవివాహన యోగము గలుగును. ఇట్లే గురు చంద్రులు కలిసి యున్న ధన యోగముతో పాటు అభిజాత్యము మంచి గుణములు గలుగును. ఇట్లే గురుశుక్రులు కలిసిన పాండిత్యము కంటె కవిత్వమునకు ప్రాధాన్యత అధికము. కళత్ర విషయములో మాత్రము ఏదో యొక లోపముండును అనగా కామాభిలాష తక్కువ అగుటయో భార్య తఱచుగా రోగములకు గురి యగుటయో జరుగును. ఇతర కారణములు బలముగా నున్న కొంతకాలము ఎడబాటు గాని మధ్య వయసు దాటిన తరువాత వియోగము గాని గలుగును. గురు శుక్రులు 1, 2, 4, 5, 11 స్థానము లందున్నపుడు మాత్రమే విద్యా విషయము బలోపేతమగును. గురు శుక్రులు పూర్ణ శుభులగుట వారికి కేంద్రాధి పత్యము పట్టినప్పుడు కేంద్రస్థితి వలన యోగ బలము తగ్గును. సింహ లగ్నమునకు గురు శుక్ర సంబంధము యోగ ప్రదము.

10. శుభ గ్రహములు 2, 5, 9 స్థానాధి పత్యములు కలిగి ఆ స్థానము లందు పాప సంబంధము లేకుండ నిలుచుట గాని లేదా వాటి పరివర్తనము గలుగుట గాని ధన యోగము

11. లగ్న, ఆరూఢలగ్న ఉప పద కారకాంశరాసులకు ద్వితీయ మందు త్రికాధి పత్యము పట్టని శుభ గ్రహములు ఒకటి గాని, రెండు గాని మూడు గాని ఉన్న యెడల వాని వాని బలమును బట్టి గొప్ప ధన యోగము. ఆస్తి పాస్తులు లేకున్నను, వాని చేతిలో ఎప్పుడును ఏదో యొక విధముగా ధనము తిరుగుచుండును.

12. జైమిని పద్ధతిలో ఛాయా గ్రహములకు వక్ర గ్రహములకు ప్రాధాన్యత లేదు, అట్టి గ్రహములు శుభ గ్రహములైనను యోగము నీయ జాలవు. జైమిని పద్ధతి ప్రకారము చూచునపుడు జైమిని దృష్టినే గ్రహింపవలెను గాని పారాశర్య దృష్టిని గ్రహింపరాదు.

గ్రహములు వైభవ పదములలో నొకదానికి ఆధిపత్యము గలిగి మరియొక పదములలో నున్నపుడు వానికి షష్ఠాష్టకముగాని ద్విర్ద్వా దశత్వముగాని పట్టినను, యోగ భంగము కాదు.

13. జాతక చక్రము మీద షష్ఠాధిపతికి వానితో ఆస్థానములకును సంబంధము లేనప్పుడును అట్లే అష్టమ భాగ్యాది పతులకు వానితో ఆ స్థానములకు సంబంధము లేనప్పుడును ఈ క్రిందివి ధన యోగములు,

లగ్న ధనాధి పతులకు, ద్వితీయ చతుర్థాధిపతులకు, ద్వితీయ పంచమాధి పతులకు ద్వితీయ సప్తమాధి పతులకు, ద్వితీయ భాగ్యాధిపతులకు, ద్వితీయ

రాజ్యాధిపతులకు, ద్వితీయ లాభాధిపతులకు, పరివర్తనముగాని కలయిక గాని ఉన్నప్పుడు ధనయోగము కలయికపై స్థానములందే ఉండవలెను.

14. ధన పంచమాధి పతులుగాని, భాగ్య రాజ్యాధిపతులు గాని ధన రాజ్యాధిపతులు గాని కలిసి రాజ్య మందున్న గొప్ప ధనయోగము.

15. పాప గ్రహములు 3, 6, 11 స్థానములందు ఒక్కొక్కటిగా గాని జంటగాగాని ఉన్న యెడల ధన యోగము.

16. ధనాధిపతి, ధనకారకులైన గురు బుధులతో కలసి కేంద్ర కోణము లందుగాని 2, 11 స్థానములందుగాని ఉన్న యెడల ధన యోగము. వారికి దుస్థానాధి పత్యము పట్టరాదు.

17. పంచమ భాగ్యాధిపతులు అస్థానము లందున్నను ధన యోగము వారు పాపులైన, అతడెంత భాగ్యవంతుడైనను డబ్బునకు ఇబ్బంది పడును. అనగా ఋణజాతక మగును.

18. ధన లాభాధిపతులకు పంచమ భాగ్యాధి పతులేవరితో నైన సంబంధము కలిగి యున్నప్పుడే మంచి ధన యోగము గలుగును లేకున్న స్వల్ప ధన యోగము గలుగును.

19, లగ్నాధి పతి లగ్నము నందును, ధనాధిపతి ధనమందును లాభాధిపతి లాభమునందును, ఉన్నయెడల ధనయోగము

20. సప్తమాధిపత్యము. పట్టిన చంద్రుడు ధనస్థానమందున్నను 1. 2. 4. 5. 9. 10. 11 స్థానాధిపత్యముగలిగిన చంద్రుడు ద్వితీయమందున్నను మంచి ధన యోగము రాదని ఆశవదలుకొనిన ధనము గూడపచ్చును. అట్టి చంద్రునకు గురు సంబంధము గలిగినచో నిక్షేపము దొరకును.. లేదా లాటరీ ద్వారా ధనములభించును. చంద్రునకు గల బలమునుబట్టియు గురువునకు పాపాధిపత్యము పట్టకపోవుటను బట్టియు ఆధన ప్రమాణమును నిర్ణయింపవలెను.

21. ధనస్థానాధిపతి చంద్రునిలోగూడి కేంద్రమున ఉచ్చయందుండినచో ఆజాతకుడు ఎప్పుడును వెండిపళ్ళెములో భోజనము చేయువాడగును. ద్వితీయాధిపతి గురువులలో నెవరితోనైనను కలసి లగ్నకేంద్రములందున్న పై యోగముగలుగును.

22.ధనాధిపతి శుభుడై బలవంతుడుగా నున్నపుడు ధనస్థానమందు శుభుడుండి మరియొక శుభగ్రహముచే చూడబడుచుండిన యెడల అతనికి నిక్షేపము దొరకును. లేదా లాటరీలో ధనప్రాప్తి గలుగును.

23. షష్ఠ అష్టమాధిపతులైనను, షష్ఠవ్యయాధిపతులైనను, అష్టమవ్యయాధిపతులైనను. కలసి అయోదుస్థానములందుండినను ఆజాతకునికి ఆకిస్మిక ధనప్రాప్తిగలుగును. (మిగతాయోగము లెట్లున్నను) అటులే పైనచెప్పినవారిలో షష్ఠాధిపతికి పంచమాధిపత్యమును, అష్టమాధిపతికి నవమాధిపత్యమును, వ్యయాధిపతికి లాభాధిపత్యమును. పట్టగూడదు. లాభాధిపత్యము నైనను కొంతవరకు ఒప్పుకొనవచ్చును గాని పంచమభాగ్యాధిపతులకు షష్ఠాష్టమాధిపతుల సంబంధము పూర్తిగా వరనీయము వీరి సంయోగము 5, 9, స్థానాధిపతులను చెడగొట్టి వారీయగల ధనయోగమునకాటంకము గలిగింతురు.

24. పంచమనవమస్థానములు పుణ్యస్థానములు గనుక వారికేమాత్రమును పాప సంబంధము కలుగ రాదదు. అందువలనవారు. పుణ్యహీనులును, దుర్మార్గులును నగుటయేగాక, పూర్వార్జితమును పోగొట్టుకొనువారగుదురు. ఆస్థానములందు సహజ పాపులు ఉచ్చలో నున్నయెడల మిగుల అపయోగము, పాపాధిపత్యము పట్టినశుభులు ఉచ్చయందున్నను, యోగభంగమే ఒకవృషభమునకు మాత్రము 5, 9, స్థానములందున్న ఉచ్చగ్రహములు యోగించును. ఆ లగ్నమునకు పంచమాధిపతియగు బుధుడు స్వోచ్చగతుడగుడచేతను అతనికి కలిగిన రెండవ అధిపత్యము, ధనాధి పత్యమగుటచేతను బాగుగా యోగించును., సప్తమస్థానమున కుజుడు పాపుడైనను, ఉచ్చయందున్న యోగించును. సప్తమకేంద్రాధిపత్యముచేత కుజుడు శుభుడై యోగకారకుడైనాడు. రెండవ అధిపత్యము వ్యయాధిపత్యమగుటచేత సప్తమాధిపత్యమునకే బలము కలిగినది. అందుచేతకుజుడు యోగించును. తక్కిన లగ్నములకేల యోగింపదో తెలిసికొందము.

మేషము—5, 9, స్థానములు ఏగ్రహమునకును ఉచ్చస్థానములుకావు. అయినను పంచమాధిపతి యగురవి, తనమూలత్రికోణమైన సింహమందున్నపుడు భాగ్యస్థానమున భాగ్యాధిపతిగాని మరియొకశుభగ్రహముగాని ఉండకపోయినచో రవికొంత మేలుచేయును. మిధునమునకు పంచమస్థానము శనికి ఉచ్చ. శనికి అష్టమాధిపత్యము పట్టుటచేత పంచమస్థితి యోగభంగము ఈ శని భాగ్యమిందున్నచో అష్టమాధిపతియైనను, నవమాధిపతియునై మూలత్రికోణమున నుండునుగనుక యోగించును.

కర్కాటకమునకు 9 వ స్థానమున శుక్రునకు ఉచ్చ ఆ శుక్రునకు కేంద్రాధిపత్యము చేతను లాభాధిపత్యముచేతను పాపత్వము సిద్ధించునుగనుక యోగకారకుడు

కాదు. కాని స్వల్పముగ యోగించును. సింహమునకు 9 వ స్థానము రవికి ఉచ్చ లగ్నాధిపతి యగుటచేత కొంతయోగించును. కాని మేషలగ్నమై అచట నున్నపుడు యోగించు నంతఎక్కువగా యోగింపదు.

కన్యకు 5 స్థానము కుజునికి ఉచ్చ, 9వ స్థానము చంద్రునకు ఉచ్చ కుజుడు తృతీయాష్టమాధిపతి యగుట చేతను చంద్రుడు లాభాధిపతి యగుట చేతను, యోగింపరు. చంద్రుడు కొంత యోగించును అయినను ఆ ధనార్జన అక్రమ పద్ధతుల వలననో బంధు స్త్రీలను మోసము చేయుట వలననో లభించునదగును.

తులకు, 5, 9 స్థానములు ఏ గ్రహమునకు ఉచ్చగాదు.

వృశ్చికమునకు 5 శుక్రునకు, 9 గురువునకు, ఉచ్చ శుక్రుడు సప్తమ కేంద్రాధి పత్యముచే యోగింపడు. ఇతర లగ్నములకు పంచమ శుక్రుడు యోగించును. ద్వితీయ పంచమాధి పత్యము పట్టిన గురువు కొంత యోగించును. కోణాధి పత్యము పట్టినను శుభ గ్రహము కోణము నందే యుండుట మధ్య రకమైన శుభము. అచ్చట ఉచ్చ స్థితి అంత మంచిది కాదు. అందుచేత గురువు పూర్తిగా యోగ కారకుడు కాలేదు.

ధనుస్సునకు 5 వ స్థానము, రవికి ఉచ్చ కొంత యోగించును కాని స్వల్ప సంతాన ప్రాప్తి.

మకరమునకు 5, చంద్రునకు 9, బుధునకు ఉచ్చ. ఈ బుధ చంద్రు లిద్దరు ఒకప్పుడు పాపులును, ఒకప్పుడు శుభులును అగుట కవకాశ ముండుట చేత సందర్భమును బట్టివారి శుభ పాప యోగములు తెలిసి కొనవలెను.

కుంభమునకు 9 స్థానము శనికి ఉచ్చ లగ్నాధిపత్యముచేత కొంత యోగించును.

మీనమునకు 5, గురువునకు ఉచ్చ గురువు కేంద్రాధిపతి యైనను, లగ్నాధిపతి గూడ నగుటచేత కొంత యోగించును.

కేంద్ర కోణములందు ఉచ్చ గ్రహములున్న బాగుగా యోగింతురను భావము చాల మంది జ్యోతిష్కుల కుండుట చేత పై వివరములు వ్రాయబడినవి.

మూడు గ్రహములు ఉచ్చ యందున్నను, స్వక్షేత్ర మందున్నను గొప్ప రాజ యోగమని చెప్పబడినను, దానిని నమ్మక పై విషయములను గూడ చూచుకొని విమర్శించి అది రాజ యోగమో, అవ యోగమో నిర్ణయింపవలెను

4. పరివర్తన యోగములు :

తృతీయాధిపతితో పట్టిన పరివర్తనయోగము దోషయుక్తముగాదు. షష్ఠాధిపతిలో పట్టిన పరివర్తనయోగము సందర్భమునుబట్టి ఒకప్పుడు యోగించును. కాని ఈ యోగము స్వల్పకాలికము, 3–6 ; 3–8 ; 3–12; 6–8; 6–12; 8–12; అధిపతులకు పట్టిన పరివర్తనయోగము కష్టములనిచ్చును. లగ్నాధిపతికి 2,3,4,5,7,9 10,11, స్థానాధిపతులతోడను ద్వితీయాధిపతికి 1,3,4,5,7,9,10,11 స్థానాధిపతులతోడను, తృతీయాధిపతికి 2,10,11 స్థానాధిపతులతోడను చతుర్థాధిపతికి 1,2,5 7,9,10,11 స్థానాధిపతులతోను పంచమాధిపతికి 1,2,4,7,9,10,11, స్థానాధిపతులతోడను సప్తమాధిపతికి 1,2,4,5,9,10,11, స్థానాధిపతులతోడను భాగ్యాధిపతికి 1,2,4,5,9,10,11, స్థానాధిపతులతోడను రాజ్యాధిపతికి 1,2,4,3,5,7,9,11 స్థానాధిపతులతోడను పరివర్తనము కలిగినపుడు ఆ గ్రహములు యోగకారకములగును ఈ పరివర్తనములను గూర్చి ఆలోచించునపుడు ఒకనికి కేంద్రాధిపత్యము మరియొకనికి కోణాధిపత్యము గల యోగమునకు ప్రాధాన్యత నీయవలెను,

5. నీచ భంగరాజయోగములు :

ఈ యోగము జీవితమంతటిని వర్తించునదికాదు. ఏదోకొన్నిదశల యందు మాత్రమే అదియోగించును. ఆ గ్రహదశలురాక పోయినచో అసలుయోగింపక పోవుటయు గలదు ఈ యోగము మేష, కటక, కన్యా, తుల, మకర మీన రాసులకు పట్టును. మేషములో దానికంటె తులలోపట్టినదియు మీనములోకంటె కన్యలో పట్టినదియు మకరములోకంటె కర్కాటకములో పట్టినదియు నెక్కువయోగము నిచ్చును. నీచ భంగరాజయోగమనగా, నీచగ్రహమున్న రాశియందే ఉచ్చగ్రహమును ఉండినచో ఆ నీచగ్రహముయొక్క నీచత్వముబోయి యోగకారకుడగును. ఇదియొక పద్ధతి రెండవ పద్ధతియేమనగా నీచగ్రహమున్న రాశ్యధిపతియు, నీచగ్రహము యొక్క ఉచ్చరాశ్యధిపతియు జన్మలగ్నమునకు గాని చంద్రలగ్నమునకుగాని కేంద్రములందుండుట అందువలన నీచభంగము గలిగి యోగకారకుడగును.

6. కొన్ని విశేషయోగములు :

అష్టమాధిపత్యము పట్టిన గ్రహమేదైనను నవమస్థానముందుండుట యోగ భంజకము. గురునకు మాత్రము దోషములేదు.

ఏ లగ్నమునకైనను తనకుగల బలానుసారముగ గురువుయోగించును. అట్లే అష్టమ బుధుడుగూడా యోగించును. ద్వితీయ చంద్రుడు పంచమ శుక్రుడు

గూడా యోగించుదురు. పంచమమున ఉచ్చ స్వక్షేత్రగరులు కాని శనియున్న మందబుద్ధియగును. అనగా ప్రజ్ఞావంతుడు కానేరడు. అయితే సంతానవంతుడగును. ఆ శనిని గురువు చూచుచున్న ఆ దోషము చాలవరకు తగ్గును. పంచమముతులగాని కుంభముగాని అయి అచట శనియున్నయెడల సంతాన మెక్కువ కలిగినను కొంత నిలువదు. శుభదృగ్యోగముండిన నిలుచును. స్త్రీ సంతాన మెక్కువ. ఆ శనికి బుధ సంబంధమున్న యెడల కలిగిన సంతతి అంతయు నశించును. గురు సంబంధమున్న దత్తతయోగము.

అష్టమమందు శుభగ్రహములుగాని శనిగాని ఉన్న యెడల ఆయువునిచ్చుదురు. ఇద్దరు సహజ శత్రువులైనను పాపులు పేరును అందొకరి స్వక్షేత్రమునందు కలిసియున్న ఇరువురును కలసియున్న మేలునే చేయుదురు. ఇది రవి శనులకు ముఖ్యముగా సింహకుంభములందు కలిసియున్నపుడు చెప్పవలెను.

ఉచ్చరవి, ఉచ్చగురువు స్త్రీ సంతానమును మాత్రమే ఇచ్చెదరు. పంచమ గురువు పంచపుత్రుల నిచ్చునని చెప్పబడినది. కాని ఆ స్థానము మేష కటక ధనుర్మీనములు కానిచో కొంతవరకు సరిపోవును.

పంచమమందు చంద్రశుక్రులుండిన సంతాన మెక్కువ. రాహువు పంచమమందుండినను సంతాన మెక్కువేకాని పురుష సంతానమెక్కువగా ముందు కలిగినచో మారకమునకు ప్రాధాన్యత వచ్చును. కేతువుండిన స్త్రీ సంతానము కలుగును.

ఏ భావమందు నీచగ్రహముండునో లేదా యే భావాధిపతి నీచాంశను పొందునో లేదా నీచయందుండునో ఆ భావ సంబంధమైన దుఃఖము లేదా లోపము ఆ జాతకునకు కలుగును.

ఉదా : తృతీయమందు నీచగ్రహమున్నచో కనిష్టసోదరులుగాని సోదరీలుగాని కలుగకపోవుటయో లేదా వారు నశించిరను దుఃఖమో కలుగును. లగ్నమందు నీచ గ్రహమున్న అనారోగ్యము తప్పదు. భాగ్యమందున్న నీచగ్రహమువలన పూర్వార్జితము పోవుటయో పితృవియోగమో తప్పదు. ఆయా భావాధిపతులకు నీచపట్టినపుడును పై యోగము కలుగును. భావమందు నీచగ్రహముండుటతోపాటు భావాధిపతిగాని భావకారకుడుగానీనీచుడైన ఫలితమును స్పష్టము. కారకుడుమాత్రము బలవంతుడైయున్న యెడల ఆ దోషమునకు కొంత పరిహారము కలుగును.

కారకో భావనాశాయ, అను మాత్రము అన్ని చోట్ల వర్తింపదు. అది ఆ గ్రహమునకు స్వక్షేత్రము కానపుడును. ఆ కారక గ్రహము సహజ పాపుడై శుభ సంబంధము లేనపుడు మాత్రమే ఇది జరుగును.

ఉదా :—తృతీయమున కుజుడున్న యెడల అది అతనికి స్వక్షేత్రము కానిచో సోదరులు కలుగరు. కలిగినను నిలువరు. అట్టివానిని దత్తుగానిచ్చిన ఆ దోషము పోవును. శుక్రుడు సప్తమమందున్నప్పుడు అది స్వక్షేత్రము కానియెడల కళత్ర వియోగముకాని లేదా. కళత్రము రోగిష్ఠి యగుట గాని జరుగును, లాభ గురువు జాతకుని జ్యేష్ఠునిగా చేయును. అక్కలుండ వచ్చునుగాని అన్నలు మాత్రముండరు. ఉండిన నశింతురు. ఏ భావమునకైనను పట్టిన పాపార్గళమును, పాపసాహచర్యముగాను శుభార్గళమును శుభసాహచర్యముగాను భావించవలెను

లగ్నమందు షష్ఠ. అష్టమ వ్యయాధి పతులున్నను, వేధాలగ్నాధిపతి ఆ స్థానములందున్నను, జాతకుడు రోగియగును. వారు లగ్నాధిపతితో కలిసి ఆ స్థానము లందున్నను అదియే ఫలితము గలుగును.

షష్ఠాధిపతి లగ్నమందున్న శత్రువి జయమని చెప్పబడియున్నది కాని జాతకుడు దీర్ఘ వ్యాధితో బాధపడును. లేదా తఱచుగా అనారోగ్యమునకు గురి యగుచుండును. రాశి గ్రహ, గుణ శీలములను బట్టి రోగ నిర్ణయము చేయవలెను. అష్టమ వ్యయాధి పతుల వలన గూడ అనారోగ్యము కలుగును గాని వయసు మీరిన కొలది పలు విషమమైన జబ్బులు వెంటబడును. ఆయా గ్రహముల బలమును బట్టి రోగబలమును నిర్ణయింపవలెను. పై మూడు యోగములందును జాతకుడు సత్త్వహీనుడుగా నుండును. ఇతర యోగముల వలన శరీరము లావుగా నున్నను సత్త్వహీనుడే యగును.

ఏ జాతకునకైనను. రవి చంద్ర కుజ శనులు బలముగా నుండుట మంచిది తక్కిన యోగము లెట్లున్నను, వీని వలన దృఢ శరీరము మానసిక స్థయిర్యము, ఆయుర్దాయము గలుగును. రవి బలహీనుడైన ఆత్మ విశ్వాసము తక్కువ. అనగా అనుమాన మెక్కువ. ఏ విషయమును ధైర్యము చేసి నిర్ణయింపలేడు. చంద్రుడు బలహీనుడైన మనః స్థిమితము తక్కువ. తఱచుగా మనసు మారుచుండును. జాలి గుండెయగును. కష్టములకు తట్టుకొనలేనపుడు మనశ్చాంచల్యముగూడ గలుగును. కుజుడుబలహీనుడైన శక్తి సామర్థ్యములు తక్కువగును. శని బలహీనుడైన అల్పాయుర్దాయము,

నీచగ్రహము లెక్కువగామున్నయెడల సంసారములో అనేక లోపము లుండును. సుఖముతక్కువ. సంతానహీనుడగుట అనారోగ్యమునకు గురియగుట బంధువులు విరోధులగుట ఉద్యోగము చేయువారిపై పై అధికారుల ఒత్తిడిగలుగుట భార్యకు జబ్బుచేయుట మున్నగుబాధలు గలుగును.

లగ్నాధిపతి సప్తమాధిపతి కంటె బలవంతుడుగా నుండవలెను, అప్పుడు జాతకుడు చెప్పినట్లు భార్య వినును. లేనిచో భార్య చెప్పినట్లు భర్త వినకతప్పదు. వ్యయాధిపతికంటె ధనాధిపతి బలవంతుడు కానిచో ఆదాయమునకు మించిన వ్యయముండును, లగ్నాధిపతికంటె తృతీయాధిపతి బలవంతుడుగా నున్నయెడల జాతకుని కంటె అతని కనిష్ఠసోదరుడు అనేకవిషయములలో నధికుడై యుండును. అట్లే లగ్నాధిపతికంటె పంచమాధిపతి బలవంతుడుగా నున్నచొ పుత్రులఉన్నతస్థితిని భాగ్యాధిపతి బలవంతుడై యున్నచొ తండ్రిగారి హోదాను లాభాధిపతి బలవంతుడై యున్నపుడు జ్యేష్ఠసోదరుని ఉన్నతస్థితిని గ్రహింపవచ్చును.

లగ్నాష్టమాధిపతులిరువురును బలవంతులుగానున్న ఆయుర్దాయమెక్కువ వానికితోడు శనిగూడ బలవంతుడుగానో అష్టమస్థితుడుగానో ఉండిన జాతకుడు దాదాపు 100 సంవత్సరములు జీవించును.

జన్మలగ్నమునుండిగాని, ఆరూఢము నుండిగాని కారకాంశలగ్నమునుండిగాని 5, 9, స్థానములందు సహజపాపులు నిలుచుట మంచిదికాదు. అవి వారికి స్వస్థానములైనను, అపయోగము తప్పదు. ఈ యోగమువలన జాతకుడు కోపిష్ఠియు ఋణగ్రస్తుడును. జూదరియు చోరుడును, దొంగవస్తువులు కొనువాడును పూర్వార్జితమును పోగొట్టుకొనువాడును, శృంఖలాబద్ధుడును. బంధువిరోధియునగుట తటస్థించును. లగ్న, చతుర్థ, పంచమ, సప్తమస్థానములకు పాపార్గళము పట్టినను బంధకయోగమే,

కారకుడు వ్యయమునందున్నపుడు అభావమునకు భాగ్యయోగము చెప్పబడుచున్నది. రవివలన పితృభాగ్యము చంద్రుని వలన మాతృభాగ్యము, బుధుని వలన మేనమామల భాగ్యము. గురునివలన పుత్ర కళత్రముల భాగ్యము, శుక్రుని వలన కళత్ర భాగ్యము శని వలన పిత్ర భాగ్యము సేవక భాగ్యము రాహువు వలన మాతామహభాగ్యము కేతువు వలన పితామహభాగ్యమును చెప్పుదురు కాని అకారకుడు భావాధిపతితో కలిసి యున్నప్పుడే ఈయోగమునకు బలముకలుగును.

జన్మలగ్న ఆరూఢలగ్న కారకాంశలగ్నముల కేంద్రములు గ్రహవర్జితములై యుండరాదు. అట్టి జాతకులు కష్టజీవులు దుఃఖభాగులు నగుదురు. లేదా అంగహీనులో దేశద్రిమ్మరులో రోగగ్రస్తులో అగుదురు. గురుచంద్రులకు ఏవిధమైన సంబంధము లేనపుడు చంద్రుడు జన్మలగ్న ఆరూఢలగ్న కారకాంశలగ్నములకు కేంద్రములందు లేనపుడు. ఆలగ్నములకు గురుసంబంధము లేనపుడును పై యోగము యొక్క ప్రాబల్యము కనపడును, దీనిని కేమద్రుమయోగమని చెప్పుదురు ఇతర యోగములెన్నియున్నను, లగ్నము కుంభద్వాదశాంశమైనపుడు జాతకుడు కష్టజీవియు, సుఖహీనుడును సంసారసుఖములేనివారును నగును.

భార్యాభర్తల జన్మలగ్నములుగానీ జన్మరాసులుగానీ సింహవృశ్చికములు కారాదు. అట్లున్నవారికి దాంపత్యసుఖములేదు సింహలగ్నజాతకములో శనికంటె రవి బలవంతుడుగను కుంభలగ్నజాతకములో రవికంటె శని బలవంతుడుగను ఉండవలెను, లేకున్నవారికి సంసారసుఖము తక్కువ యగుటయేగాక కళత్రమువలన అనేక కష్టములును అవమానములును గలుగును, లేదా వియోగమైనను సంభవించును భార్యాభర్తల జన్మలగ్నములొకటి యైనను కుంభమైన, స్త్రీజాతకములో రవి బలవంతుడుగను సింహమైన శని బలవంతుడుగను ఉండవలెను. కటక సింహలగ్నములకు కుజదోషము లేదని చెప్పబడినను ఎక్కువగా ద్వికళత్ర యోగముగాని నిర్ధారత్వముగాని సంభవించుట తరచుగ కనబడుచున్నది.

ద్వితీయ సప్తమస్థానములు మారకస్థానములు. ఆస్థానాధిపతులుగాని అందున్న గ్రహములుగాని శనిగాని మారకులగుదురని. భావించెదరుగాని రాశి చక్రముపై గల ఆయుర్దాయమునుబట్టి అప్పుడు నడచుచున్న గ్రహదశయేదియైనను మారకముచేయును. షష్ఠాష్టమ స్థానగ్రహములునుగూడ మారకత్వము పట్టును కోణాధిపతులు మారకములచే గాని లేదా మారకస్థాన సప్తమ కేంద్రాధిపత్యముచే గలిగిన శుభత్వములోగాని కారకులు గూడనగుటచేత శని సింహలగ్నమునకు మారకస్థానమందుండినను మారకముచేయుటలేదు. స్థితినిబట్టి ఒకప్పుడు రోగపీడితుని చేయును.

షష్ఠాష్టమ వ్యయాధిపతుల సంబంధము యోగమని చెప్పబడినది కాని అట్టి సంబంధమున్నప్పుడు వారి దశలలో నెప్పుడో యొకసారి ఆకస్మిక ధనప్రాప్తి గలుగవచ్చునుగాని దశాకాలమంతయు యోగింపదు.

శనిచంద్రుల కలయిక ధనయోగమని చెప్పుదురు. కానీ నీచచంద్రుడు గాని నీచ శనిగాని కానపుడును, కలయిక 2. 11. కేంద్రకోణములు అయినపుడును కొంత ఫలితము గలుగును. దీనినొక యోగముగా చెప్పుటకు కారణము సమాగమము. చంద్రుడతిశీఘ్రగామియు శని మిగుల మందగామియు నగుటలో విశేషముగలదు. అందుచేత పూర్ణచంద్రుడైనపుడు ఈ యోగమునకు కొంత ప్రాధాన్యత వచ్చును. అట్లే చంద్ర మంగళ యోగమునందుగూడ చంద్రుడు బలవంతుడై యుండుటలో మంచిది. తక్కిన తారాగ్రహములు శుభగ్రహములగుటచే సమాగమమున వాని శుభత్వము హెచ్చి శుభయోగము నిచ్చుచున్నవి రవితో కలిసిన చంద్రుడు పూర్తి బలహీనుడగుటచేత శుభఫలితము నీయజాలడు.

7. రాహు కేతు యోగములు

రాహు కేతువులు ఛాయా గ్రహములు. తమో గ్రహములు. వీనికి స్వక్షేత్రాదులు లేవు కాని కొందరు వానిని కల్పించిరి. ఈ గ్రహములు తక్కిన

గ్రహములకు ఎదురుగా నడచును. ఈ రాహు కేతువులకు అతి చారస్థంభన వక్ర గమనాదులుగాని అసంగత దోషము కాని సమాగమను భత్వము గాని లేవు. వీరిద్దరికి స్వభావ గుణశీలములలోను యోగముల నిచ్చుటలోను భేదముగలదు. అందుచేత ఏ యోగమును గాని ఫలితమునుగాని చెప్పు నపుడు ఇద్దరికి కలిపి చెప్పరాదు.

రాహువు మిక్కిలి పాపి ఇతడెవరితో కలిసినను ఆ గ్రహ కారకత్వమునకో లేదా ఆ భావకారకత్వమునకో తప్పక ఏదో యొక చెఱుపు చేయును. వీరికి దృష్టి యోగము లేదని చెప్పుదురుకాని జైమిని వీరికి ప్రాధాన్యత నిచ్చినాడు. రాహు కేతువు లెప్పుడును ఏ రాశి యందైనను సమాన భుక్తిని గలిగి యుందురు. గనుక అందు రాహువు ఆత్మ కారకుడగుటకు గూడ అవకాశము గలిగినది. వీరు ముఖ్యముగా తాము నిల్చియున్న స్థానములను బట్టియు కలిసిన గ్రహములను బట్టియు శుభ పాప ఫలితముల నిచ్చుదురు. కొన్ని విషయములలో వీరికి ప్రత్యేకత గలదు. అందువలన వీరిని గురించియు వీరిచ్చు శుభ పాప యోగములను గూర్చియు ప్రత్యేకముగా వ్రాయబడుచున్నది.

రాహువునకు స్వక్షేత్రాదులు :-

మిధునము - ఉచ్ఛ సింహము మూల త్రికోణము ధనస్సు నీచ - కన్య స్వక్షేత్రము శుక్ర శనులు మిత్రులు రవి కుజ చంద్రులు శత్రువులు తక్కినవారు సమము.

కేతువునకు స్వక్షేత్రాదులు :-

ధనుస్సు-ఉచ్ఛ, మిధునము-నీచ, కుంభము-మూల త్రికోణము, మీనము-స్వక్షేత్రము-శుక్ర శనులు-శత్రువులు రవి కుజ చంద్రులు-మిత్రులు తక్కిన వారు సములు.

చరరాశి యందున్న కేతువు శుభుడు. కొందరు దైవజ్ఞులు వీరి స్వక్షేత్రాదులు మరి యొక విధముగా చెప్పిరి.

రాహు కేతువు లెప్పుడును సమ సప్తమములో నుందురు. పైన చెప్పిన క్షేత్రాదులును శత్రు మిత్రాదులను అదే విధముగా వ్యతిరేకముగా నుండుట చేతను ఎక్కువ మంది వీనినే గ్రహించుట చేతను, అనుభవము వలనను పైన చెప్పిన క్షేత్రాదులనే గ్రహించడ మైనది.

కాలసర్ప యోగము :

ఇది రాహుకేతువుల సమిష్టియోగము. గ్రహములన్నియు రాహుకేతువుల మధ్యనున్న కాలసర్పయోగమందురు. ఇవి వెనుకకు నడచు గ్రహములగుటచేత రాహువుయొక్క దంష్ట్రాయుతవక్త్రము ముందువైపున నుండును. అందువలన రాహువునకు ముందును కేతువునకు వెనుకను ఉన్నపుడు మాత్రమే కాలసర్ప మనియు తద్వ్యతిరేకముగా నసగా కేతువునకు ముందును. రాహువునకు వెనుకను గ్రహములున్నప్పుడు ఈ యోగము కాదని కొందరు చెప్పుదురు. పాఠకులకు తడ బాటు లేకుండుటకై మొదటిదానిని రాహుకేతువుల మధ్యస్థమనియు రెండవ దానిని కేతురాహువుల మధ్యస్థమనియు వ్రాయుదును రెండవది మొదటిదానియంత దోష యుక్తము కాకపోవచ్చును కాని దోషరహితము మాత్రముకాదు. ఇతర యోగములు బలముగానున్నప్పుడును లగ్న ఆరూఢలగ్న ఉపపద కారకాంశలగ్నములు అన్ని గాని వీనిలో కొన్నిగాని ఆ గ్రహముల మధ్య పడకపోయినప్పుడును, ఆ యోగ దోషము కొంత తగ్గును. లేదన్న ఆ జాతకునికి 33 సం॥ నాడువరకును, సరియైన జీవనోపాధిగాని సుఖముగాని కలుగదు. ముఖ్యముగా కళత్ర విషయమున కది పెద్ద ఆటంకము. Late marriage కిని జారత్వదోషమునకును, దేశసంచారమునకును ఇది ఉపకరించును ఒకవేళ బాల్యమందే వివాహమైనను, కళత్ర సుఖము ఉండదు.

పాపార్గళముగాని, శుభార్గళముగాని పట్టినదని చెప్పునపుడు ఈ రాహుకేతువు లను గ్రహింపరాదని కొందరందురు. ఇవి ఛాయాగ్రహములు గనుక ఆ దోషము లేదని వారి ఉద్దేశము. కాని అన్ని విషయములందును వీరిని పాపులుగా గ్రహించు చున్నప్పుడు ఈ అర్గళ విషయమునందును అట్లే గ్రహింపవలసియున్నది. అయితే కేతువు ద్వితీయమందున్నపుడును రాహువు వ్యయమందున్నపుడును ఈ అర్గళము నకు బలమెక్కువ. చరేతర రాశియందున్నపుడు మాత్రమే కేతువును పాపునిగా తీసికొనవలెను. చరరాశియందున్నపుడు శుభునిగా గ్రహింపవలెను.

కాలసర్పయోగమున్నను జాతకమునందుగల ఇతర యోగములవలన వాని ప్రభావము కొంతవరకుగాని పూర్తిగాగాని తగ్గుటకు అవకాశముగలదు. ఈ క్రింది యోగములున్నప్పుడు ఆ దోషము పూర్తిగా కాకపోయినను ఎక్కువ భాగము. అనగా నాలుగింట మూడు పంతులు తగ్గును.

1. లగ్నాధిపతి ఉచ్చుడై యుండుట లేదా లగ్నమందు ఉచ్చగ్రహముండుట.

2. లగ్నమునకుగాని లగ్నాధిపతికిగాని శుభార్గళము పట్టుట

3. చంద్రునకు దురుధురా యోగముపట్టుట

4. ఆ రాహుకేతువులున్న నక్షత్రమందే ఏదైనా శుభగ్రహముండి అదేరాశి యందుండుట,

5, గ్రహమాలికా యోగముగాని పదమాలికా యోగముగాని కలుగుట

6. చంద్రునకు తృతీయమున శుక్రుడుండుట

7. శుభగ్రహములు నాలుగును పాపసంబంధములేక రెండుజతలుగా నుండుట

8. పదములన్నియు ఏదోయొక గ్రహముతో కూడి యుండుట లేదా గ్రహము లన్నియు నేదో యొక పదమునందుండుట

9, చంద్రమంగళయోగము, బుధాదిత్యయోగము పంచానన యోగము ఈమూడింటిలోనే రెండైన జాతక చక్రముపై నుండుట.

10. మూడుగ్రహములు స్వక్షేత్రమందుగాని రెండుగ్రహములు ఉచ్ఛయందు గాని ఉంచుట.

కాలసర్పయోగమున్నను. కొన్నిజాతకములు బాగుగా యోగించుటకు పై యోగములేగాక రాజయోగములు పరివర్తనయోగములు కూడా కొన్నియుండుటయే ముఖ్యకారణము. అదియునుంగాక రాహువు కేంద్రమునందును. కేతువు 3, 11,స్థానము లందును ఉన్నపుడు యోగకారకులగుటచే కాలసర్పయోగ దోషము పరాభూతమగు చున్నది.

అన్య గ్రహ సంబంధములేకుండ రాహుకేతువులాయాభావము లందున్నపుడు సామాన్యముగానుండు ఫలితములు వ్రాయబడుచున్నవి,

రాహువు లగ్నమందున్న సామాన్యముగానది స్త్రీజాతకమగును. పురుష జాతకమైన అతడు బిడియముగలవాడో భార్యచెప్పినట్లు వినువాడో కాగలడు, లగ్నము బేసిరాశి యైన ఆదోషము తగ్గును.

2. ద్వితీయమందు రాహువున్న జాతకుడు వ్రాతమూలకముగా తనఊహలను బాగుగా వెల్లడించువాడగును. చక్కని వస్తూరియు చిత్రలేఖనము మున్నగు లలిత లలితకళల యందు ప్రవేశమును గలుగును. కొంతధనయోగమును విద్యాయోగమును గలుగును కుటుంబ బలము తక్కువయగును.

3. తృతీయమందున్నప్పుడు అది పాపగ్రహ క్షేత్రమైన ధైర్యసాహసములు గలవాడగును, వ్యాపారము, ఉద్యోగము మున్నగు వానియందు మిగుల చొరవ తీసుకొని పురోగమింపగలడు. ఆ స్థానమునకును స్థానాధిపతికిని గల బలమునుబట్టి సోదరులుగాని సోదరీలుగాని కలుగుదురు, అందుచేరినను మరియొక గ్రహముయొక్క గుణశీలబల అధిపత్యములను బట్టి మంత్రాధికారయోగము గూడగలుగును.

4. చతుర్థ రాహువు స్వస్థానము యొక్క మార్పునకు దేశాటనకు విదేశీ యాత్రకు మాతృ వియోగము మాతృ దీర్ఘాయువునకు చిన్న ఉద్యోగమునకు కారకుడగును.

5. పంచమ రాహువు పుత్ర సంతానమును స్త్రీ సంతానమును దేశాటనమును గలుగ జేయును. వేదాంత జిజ్ఞాసను, యోగాభ్యాసమును కలిగించును. విషగ వైద్యునిగానో సర్ప మంత్రమును నేర్చిన వానినిగానో చేయును. అది పురుష క్షేత్రమైనపుడు పురుష సంతానము గూడ గలుగును. అది కటకతులా వృషభములలో నొకటి యైన సంతాన నష్టము.

6. షష్ఠ రాహువు రోగ కారకుడు. జాతకుని సర్ప దష్టుని చేయును. జార యోగము కలిగించును. కలిసి యున్న గ్రహముల గుణ శీలాదులం బట్టి పలు రోగములు గలుగ జేయును.

7. సప్తమ రాహువు కళత్ర సుఖ హీనునిగను, దేశ సంచారిగను, రోగ పీడిత కళత్రము గలవానిగను, లేదా Late marriage గలవాని గను చేయును. అచట సహజ పాపులైన రవి కుజ శనులతో చేరిన పూర్తి కళత్ర దోషము. ఆ రాహువునకు సప్తమాధి పతితోగాని శుక్రునితో గాని సంయోగము గలిగెనేని. కామ సౌఖ్యము తక్కువ గలవాడగును. కుజునితో చేరిన కులభ్రష్టుడగును. రవితో జేరిన విధవా సంపర్కము గలుగును. శనితో చేరిన నీచస్త్రీగామియగును. సప్తమున రవి రాహు సంబంధము సంతాన హీనుని చేయును. రాహువు గురు శుక్రు లిద్దరితో కలిసి యొక్కచోట నున్నను బ్రాహ్మణ వితంతు సంపర్కము గలుగును. సప్తమమున రాహువున్నపుడు చతుర్థమున గురువుగాక తక్కిన గ్రహములందేదైన యొకటి యుండిన జార యోగమునకు బలము. చతుర్థమున రెండు గ్రహములున్నను లేదా అంతకంటె ఎక్కువ గ్రహములున్నను ఈ యోగము లేదు.

8. అష్టమ రాహువు జాతకునకు అవమానము గలిగించును. అచట రవితో చేరిన ఆ యోగమునకు బలము. ఆ యువునకు బలము తగ్గును. అనేక దుష్పంఘట

నలను కరిగించును. ఏ పనిని సాగ నీయడు. ఆ రాశి పాప క్షేత్రమైనను, కర్కాటక మైనను కొంత ఆయువు నిచ్చును. లగ్నాష్టమాధి పతులలో నొకడైనను బలవంతుడుగా నుండవలెను.

9. నవమ రాహువు పితృకర్మకు కారకుడు అది మకరకుంభము లందొకటి యైన తీర్థయాత్రలు గంగాస్నానము చేయించును. దశమాధి పతితో గూడిన రాజ యోగము. మకరకుంభేతర రాసులందున్న మతాచారములను పాటింపనివాడగును. అసత్యమును పలుకువారునుసగును రాహువు చంద్రునితో కలసినపుడు చంద్రుని ప్రాబల్యము పూర్తిగా తగ్గును అతడిచ్చుయోగమును గూడరాహువే యిచ్చును. తులాలగ్నమై మిధునమందుగాని కటకమందుగాని చంద్రరాహువులు కలిసియున్న రాజయోగము.

10. దశమ స్థిత రాహువు ఏ గ్రహ సంబంధము లేకుండినను యోగ కారకుడే యగును. అచట చతుర్థ పంచమ నవమ రాజ్యాధి పతులలో నెవరితో నైనను చేరి యున్న మంచి యోగము దశమ స్థానము మేషమై అచట కుజునితో కలిసి యున్నను కర్కాటకమై అచట చంద్రునితో కలిసి యున్నను సింహమై అచట రవితో కలిసి యున్నను కుంభమై శనితో కలిసి యున్నను అధికారముతో గూడిన గొప్ప పదవిని నొందగలడు. తక్కిన గ్రహములతో నా విధముగా కూడి యున్నను ఉన్నత పదవి లభించును గాని అధికారము తక్కువ.

ఉదా :- ధనుర్లగ్నమై కన్యలో బుధ రాహువులు కలిసి యున్నపుడు కలుగు యోగము కంటె కన్యా లగ్నమై బుధ రాహువులు మిధున మందున్నపుడు కలుగు యోగమును మిధునము లగ్నమై మీన మందుండి గురు రాహువు లిచ్చు యోగమును, తక్కువ ఫలితము నిచ్చును. బుధ సంబంధము ముద్రాధికారము గలిగించునుగాని గురు శుక్ర సంబంధము ధనార్జనకు ఎక్కువగా తోడ్పడునుగాని అధికారము తక్కువ యగును.

11. లాభ రాహువు ధన పసు లాభమును విద్యా లాభమును గూడ కలిగించును. ఆ రాశి గురు బుధ క్షేత్రమైనపుడు విద్యా యోగము బాగుండును. మిధున రాహువు కళత్రవి యోగము కలిగించును. జ్యేష్ఠ సోదర సోదరీలుందురు ఒంటరిగా నున్న రాహువు విదేశస్థుల యొక్క గాని అన్య మతస్థుల యొక్కగాని అధి పత్యముగల సంస్థలలో ఉద్యోగి యగును. లేదా వారి ఏజంటుగా పనిచేయును. అన్య గ్రహ సంబంధమున్నపుడు ఆయా గ్రహ శీలములను బట్టి ధనా దాయ హేతువును. గుర్తింపవలెను.

12. ద్వాదశ రాహువు దుర్మరణమును సూచించును. లేదా దీర్ఘ రోగ పీడితుని చేయును. ఎక్కువగా ప్రయాణ ప్రయాసలకు గురిచేయును, దుఃఖమును నిరుత్సాహమును, నిరాశను కలిగించును. మరియొక గ్రహముతో చేరినపుడు అది కేంద్రకోణాధిపత్యము లందొకటిగలదియైనచో కొంతధనయోగమును కలిగించును. ఆగ్రహము పాపగ్రహమైన దుష్ఫలఘటనలను గలిగించును.

రాహువు సహజ పాపులందరిలో మిక్కిలిపాపి. అందువలన కేంద్రకోణాధిపతులతో కలిసి కేంద్రస్థానములందున్నపుడు తప్ప సాధారణముగా మేలు కలిగింపదు. లాభము నందున్నపుడు మాత్రము కొంత యోగించును. పాపులతో చేరినను శుభులతోచేరినను, ఆగ్రహములకు కారకత్వముగల భావములకు హాని గలిగించును.

రాహువు శనివలె సహజపాపి యగుటచేత చాల విషయములందు శనివలెనే పనిచేయును. లగ్న చతుర్థ, షష్ఠ, సప్తమ, అష్టమ, నవమ రాజ్య లాభవ్యయము లందున్నపుడు శని చేయుపనినే చేయును. ఉపపదమందుగాని రాజ్యారూఢమందుగాని ఉన్న శనివలెనే అచటనున్న రాహువు యోగించును. శుక్రునితో కలసిన రాహువు కళత్ర దోషమును గలిగించును.

కేతువు — చరరాశియందుండు గ్రహము శుభగ్రహమగుటచేత ఆయా భావస్థితి గ్రహసంయోగము ఒకటియే యైనను చర, చరేతర రాశులనుబట్టి ఫలితములో భేదము కలుగును, కేతువు తన్వాది భావములందునపుడు సామాన్యముగా నుండు ఫలితములు వ్రాయబడుచున్నవి.

1, కేతువు తనుభావమునందున్న జాతకుడు సామాన్యముగా అందవికారిగాను, పండ్లెత్తుగానుండు వాడుగను, పొట్టివాడుగను లేగా కొంచెము వంగిన శరీరము గలవాడుగను ఉండును. దైవభక్తి మంచిగుణములు గణితమునందు ప్రవేశము కలిగియుండును. దేశసంచారిగాని తీర్థయాత్రాపరుడుగాని యగును. ఈ రాశి చరరాశి కాకపోయినను ధనుర్మీనక్షేత్రములైన భక్తిజ్ఞానములందాసక్తి ఎక్కువగా నుండును. జలరాశియైన తీర్థయాత్రలు చేయును.

2. కేతువు ద్వితీయందున్న పుట్టిన కొన్నినెలలోనే మాటలు వచ్చును. ఆ మాటలు స్పష్టముగా నుండును. వాగ్ధాటి బాగుండును. పెద్దవారైన తరువాత అతడు చెప్పు మాటలలో హెచ్చులు ఎక్కువగా నుండును. ప్రగల్భములు పలుకును. అతని మాటలలో అసత్యముగాని మోసముగాని ఉండవచ్చును. సంసార సుఖము తక్కువ. లేదా జారుడగును. అచట గురువుతో చేరిన మంచి వాగ్ధాటియు గంభీర స్వరమును గలుగును. ద్వితీయ రాహువు దీనవాక్కుల నిచ్చును. దానికి

వ్యతిరేకము ద్వితీయకేతువు శనితో కలిసియున్న నత్తిగాని మాటల తడబాటుగాని కలుగును. బుధునితో కలిసిన నిజముపలుకుటని చెప్పుదురుకాని బుధుడు సమమాధిపతియైనపుడే ఈ యోగము చెప్పవలెను. లేకున్న స్వప్రయోజనము కొఱకు అబద్ధములు చెప్పువాడే యగును. ఇది వ్యాపారస్థుల కుపకరించును. గురు బుధ క్షేత్రమైన చిత్రకళాసక్తియు ధనాదాయమును గలుగును. శుక్రుని కూడిక జారత్వదోషమును కలిగించును. కుజ సంబంధము గడియారములు మున్నగు యంత్ర నిర్మాణ కౌశలము కలిగించును. రవి చంద్రుల కలయిక సౌరోహిత్యము చేయించును. శనికుజ లిరువురితో కూడిన Late marriage.

3. తృతీయ కేతువు సోదర సోదరీలను కలిగించును. ఉద్యోగ ప్రాప్తిని ధైర్యసాహసములను, స్వార్జిత ధనాదాయమును కలిగించును. దానగుణమును గూడ గలుగజేయును. దైవభక్తిని జ్ఞానమునుగూడ కలుగజేయును. గురువుతో చేరిన తప్పక దాతయగును. అది గురుక్షేత్రమైన పై యోగమునకు బలమెక్కువ శనితో చేరిన అయుర్యోగము. అన్యగ్రహములతో చేరిన ఆయాగ్రహముల కారకత్వ భావములకు కొంతహాని గలిగించును. తృతీయమందలి బుధకేతు సంబంధము కర్ణవ్యాధినో ఆ అవయవ లోపమునో కలుగజేయును.

4. చతుర్థ కేతువు ఆజాతకుని దేశభ్రిమ్మరిని చేయును. లేదా, పరప్రదేశ నివాసము గలిగించును. మాతృనష్టమును గృహచ్ఛిద్రమును, బంధువిరోధమును. విద్యాభంగమును, సుఖహీనత్వమును గలిగించును. ఒకప్పుడు బంధన యోగమును గూడ కలుగజేయును. లేదా సర్కారువారి ఆజ్ఞలను తిరస్కరించి అజ్ఞాతవాసము (కొంతకాలము) చేయించును.

5. పంచమకేతువు మంత్రానుష్ఠానమును, పూర్వాచార పరాయణత్వమును, స్త్రీప్రసంతానమును, స్త్రీసంతానమును కలిగించును. ఆ రాశి కటకవృలల యందొకటియైన ఉభయ సంతానమును కలిగించును. అందు స్త్రీసంతానమెక్కువగా నుండును. వృషభమైన స్వల్పముగా ఉభయ సంతానమును గలుగును. తక్కిన రాసులైన స్త్రీ సంతానమే గలుగును.

శనిరాహువులకు అనేక విషయములందు పోలికలున్నట్లే గురుకేతువులకు గూడ పలువిషయములలో సమానత్వము గలదు. భక్తి, జ్ఞానము, వేదాంతము, తీర్థయాత్ర చరణము, తపము, జపము, దాతృత్వము, వాగ్ధాటి, మోక్షము, వైరాగ్యము, సంతానము మున్నగువాని కారకత్వములలో పోలికగలదు. గురుకేతువులు ఏ భావమందు కలిసినను, అచట గురువు చేయుపనికి ప్రోత్సాహ మెక్కువగా

లభించును. గురుదశకంటె కేతుదశ ముందువచ్చినచో ఆగురువుచేయు యోగమును కేతువే చేయును. పంచమ మందలి ఉచ్చగురువు స్త్రీ సంతానమునిచ్చును. అట్లే ధనుస్సు నందున్న పంచమకేతువు స్త్రీ సంతానమునే యిచ్చును.

6. షష్ఠ స్థానము చరరాశియై అచట కేతువున్న శత్రువృద్ధి ఋణవృద్ధి రోగములు మున్నగునవి సంభవించును. అది స్థిరేతర రాశియైన అందులకు భిన్నముగా జరుగును. శత్రువులను మోసగించి వారి దారినుండి తప్పించుకొనును. తేళ్ల వలనగాని పాముల వలనగాని భయము గలుగును.

7. సప్తమ కేతువు జారత్వ యోగకారకుడు. శుక్రకుజ సంబంధము ఆ యోగమునకు బలము నిచ్చును. గురువుతో చేరిన సత్ప్రవర్తన గలవాడును వైరాగ్యముగలవాడును కాగలడు. లగ్నమందు గురు కేతువులున్న గలుగు ఫలితములే ఇచ్చటగూడ గలుగును. రవి శని సంబంధము (అవి వారికి స్వక్షేత్రములు కాని యెడల) Late marriageకి నీచ స్త్రీసంగమమునకు దారితీయును, చంద్ర సంబంధము హృదయ వైకల్యమునకు గాని పత్నీ వియోగమునకు గాని దోహదము చేయును. ఇంకను ఉదర రోగమునకుగాని జల రోగమునకుగాని కారణమగును. బుధ సంబంధమున్న వివాహ విషయమైన మోసముగాని లేదా మొదటినుండి అనుకొనిన సంబంధము తప్పిపోవుటగాని తటస్థించును.

8. అష్టమ కేతువు యోగకారకుడు కాకపోయినను అపకారికాడు. అష్టమ గురువు చేయుపనులనే చేయును. జీవనాధారమును గలిగించును. సంబంధముగల గ్రహముల గుణశీలాదులను బట్టి ఫలితముల నిచ్చును.

9. భాగ్య కేతువుశుభుడు కాడు గురు సంబంధమున్న తీర్థయాత్రలు చేయించును. శని సంబంధమున్న పితృ వియోగము కలిగించును. శుక్ర సంబంధము కళత్ర వియోగమునకో పూర్వార్జిత నష్టమునకో దారితీయును. పాపగ్రహ సంయోగము అన్యమతాచారములందు ఆసక్తిని గలిగించును. దురాభ్యాసములకు లోను జేయును.

10. దశమకేతువు రాహువువలె జీవనాధారమగువృత్తినో ఉద్యోగమునో కలుగజేయక కర్మప్రాధాన్యత గలిగించి కీర్తి ప్రతిష్ఠల నార్జింపజేయును. పితృపితామహాదులకు జ్ఞాతులకు శ్రాద్ధ కర్మలు చేయించును. గయా పిండములు వేయించును.

11. లాభకేతువు మిగుల యోగకారకుడు. అన్ని భావములందుకంటె ఇచటనే కేతువు మిగుల యోగించును. ఈ రాశి కేతువునకు స్వక్షేత్ర మూల

త్రికోణ ఉచ్చస్థానము లదొకటియైనచో లేదా చరరాశిగాని గురుక్షేత్రముగాని అయి నచో యోగమునకు బలమెక్కువ. అనేక విధముల ధనార్జన కలుగును, వ్యాపార లాభము గలుగును. సుఖవాహన సంతాన యోగములు అధికారాభివృద్ధి గలుగును. నీచగాని చరేతర రాశిగాని అయిన పై ఫలితములు గలుగవు. పూర్వమున్న వానికి హానిగూడ గలుగును. (కేతుదశవచ్చినచో)

12. ద్వాదశము చరరాశియైన గురు ద్వాదశస్థితివలెనే కేతుద్వాదశస్థితియు ఫలితము నిచ్చును. పుణ్యలోక ప్రాప్తిగాని మోక్షముగాని కలుగును. ఇతరరాసులైన పలువిధములైన కష్టనష్టములు దేశాటనము దుఃఖము దుస్సంఘటనలు కలుగును.

8. విదేశ యాత్రాయోగములు.

ప్రస్తుతము, విదేశయాత్రా విషయమునకు ప్రాధాన్యత హెచ్చినది. అనేకములగు పనులకొఱకు విదేశములకు వెళ్లవలసి వచ్చుచున్నది. విద్య, విజ్ఞానము. వ్యాపారము మున్నగువానికి విదేశ సంబంధము చాల అవసరమైనది. మరియు దేశములన్నియు స్వాతంత్ర్యమును పొందుటచేత ఒకదానితో మరొకదానికి అన్ని విషయములందును సన్నిహితత్వము అవసరమైనది. ఈ కారణములన్నిటిని పురస్కరించుకొని ఏయే గ్రహ. భావసంబంధముచే అట్టి యోగములు కలుగునో తెలిసికొనవలసియున్నది.

పూర్వము విదేశయాత్రకు సప్తమ భావమును, స్థాన చలనమునకు చతుర్థ భావమును, తీర్థయాత్రా చరణమునకు నవమ స్థానమును, ఉపాధికి దశమస్థానమును చూచెడివారు. దేశ సంచారమునకు రాహుకేతువులకు ప్రాధాన్యత నిచ్చిరి.

ఇప్పుడు ఈ విదేశయాత్రా విషయమును గురించి తెలిసికొనుటకు 1,3,4,6, 7,8,9,10,12 స్థానములను తదధిపతులులను వారి బలమును సంయోగమును, రాశి యందుగాని, అంశయందుగాని వారు నిల్చియున్న చర స్థిర ద్విస్వభావాది రాశి విశేషములను తదధిపతులకు చరరాసులతోను చరగ్రహములతోనుగల సంబంధమును రాహుకేతువులనేగాక శని కుజ చంద్ర గురువులను, వారి స్థితిని ఆధిపత్యమును. గ్రహ సంయోగములను గురించియు బాగుగా నిర్ణయించి యోగ నిర్ణయమును చేయవలెను. కొన్ని ముఖ్యమైన యోగములను ఈ క్రింద వ్రాయుచున్నాను.

1. షష్ఠ సప్తమాష్టధిపతులకు అస్థానములతో సంబంధముకాని లేదా అస్థాన ధిపతులకు ఒకరితో నొకరికిగాల సంయోగ పరివర్తనాది సంబంధముగాని ఉండవలెను

అనగా షష్ఠ అష్టమాధిపతులకు పైనచెప్పిన సంబంధముగలుగుట, సప్తమాష్టాధిపతులకు పైనచెప్పిన సంబంధముగలుగుట.

2. షష్ఠ అష్టమ వ్యయాధిపతులకు పైనచెప్పిన సంబంధము కలుగుట.

3. శని లగ్నమందుండిగాని, 6,7,8, స్థానములందుండిగాని 3,6.8,12 స్థానాధిపతులను చూచుటగాని లేదా ఏచటనుండియైనను ఆస్థానములను చూచుటగాని

4. గురుశనులొకరి కొకరు కేంద్రములందుండుట లేదా శని గురువునుగాని గురువు శనినిగాని చూచుట అప్పుడందొకనికి 3,6,8.11,12 స్థానాధిపత్యములలో నొకటి పట్టుట

5. 3,4,10,11,12 స్థానాధిపతులకు పైనచెప్పిన విధముగా సంబంధము గలుగుట

6. ఆరూఢ ద్వితీయము రాజ్యాధిపతి గుట

7. 4,7,10,12 స్థానములందు రాహువుండుట

8. చతుర్థ సప్తమ వ్యయములందు శనిగాని కేతువుగాని నిలుచుట

9. లగ్నాధిపతికి 3,6,8,11,12 స్థానాధిపతులతో నెవరితోనైన సంయోగ పరివర్తనాది సంబంధముగలుగుట

10, చతుర్థ దశమాధిపతుల కలయికగాని పరివర్తనముగాని ఉన్నపుడు లగ్నాధిపతి షష్ఠమందుండుట లేదా దుస్థానాధిపతులతో సంబంధము కలిగియుండుట

11. ఉపపదమందు రాహుకేతువులలో నొకడుండుట లేదా నోచ్చ స్వక్షేత్ర స్థితిని నొందిన ఎద్దైన యొకగ్రహముగాని నీచపట్టని శనిగాని నిల్చుట

12. సప్తమ స్థానము చరమై అచట శని రాహు కేతువులుగాని కుజ చంద్రులుగాని ఉండుట

13. లగ్న దశమ స్థానములు చరరాశులై తదధిపతులు చరరాసులందుండుట లేదా చరగ్రహములతో కలిసియుండుట

లగ్నము చరరాశియైన 4,7,10 స్థానములు చరరాసులే యగును. లగ్నము ద్విస్వభావమైనను అవి ద్విస్వభావరాసులే యగును.

14. రాజ్యా రూఢమందు శని, చంద్ర కుజ రాహువు కేతులందొకరుగాని ఇద్దరుగాని నిలుచుట.

15. 1,4,7,10 చరరాసు లయినపుడు ఆస్థానములందు చరగ్రహములుండుట లేదా తదధిపతులు చరరాసులనుగాని చరరాశ్యంశలనుగాని నొందుట

16. లగ్న దశమస్థానములు చరరాసులై అచట చరగ్రహమున్నను లేదా తదధిపతులు చరరాసులనుగాని తదంశలనుగాని పొందినను జీవనము కొఱకు స్వదేశమునుగాకున్నను, స్వరాష్ట్రముగాని. స్వస్థలమునుగాని తప్పక వదులుట తటస్థించును. చతుర్థస్థాన తదధిపతుల బలమును బట్టియు స్థితిని బట్టియు పరస్థల నివాస కాలమును గ్రహింపవచ్చును.

17. తృతీయ దశమాధిపతుల సంబంధము

18. పైన చెప్పిన యోగములుగల జాతకములలో భాగ్యరాజ్యాధిపతుల సంబంధము, బలముగా నున్నపుడు అధికారమైన విదేశయాత్ర తప్పదు.

ఈ చెప్పబడిన యోగములలో కొన్ని సర్వసామాన్యముగా ఎక్కువ జాతకములలో కనిపించును. అంత మాత్రముచేత విదేశయాత్ర చెప్పగూడదు. సంఖ్యాధిక్యతను బట్టియు, ఆయా గ్రహముల బలములను బట్టియు,నిర్ణయింపవలెను.

జాతకముపై రాజ యోగములు పట్టినపుడు ఈ యోగములలో ఏ రెండు మూడు ఉన్నను విదేశ యాత్రకు దోహదము చేయును గొప్ప భాగ్య యోగము గలవానికి గృహ వాహన యోగములను గురించి ప్రత్యేకముగా చూడనవసరము లేనట్లు రాజయోగ జాతకులకు ఈ విదేశ యాత్రాయోగములను గురించి ప్రత్యేకముగా పరిశీలంపనవసరములేదు.

పూర్వము విదేశములకు పోవుటకు జలమార్గమొక్కటియే ముఖ్యసాధనము అందుచేత జలగ్రహములగు శుక్ర చంద్రులకు ప్రాధాన్యతనిచ్చి అట్టి యోగములు నిర్ణయించెడివారు ఇప్పుడు విమానము ముఖ్యసాధనమగుటచేత గురు శనులకు ప్రాధాన్యత ఈయబడుచున్నది. గురువు ఆకాశమునకును శని వాయువునకును కారకులగుటయే ఇందులకు హేతువు.

పూర్వము విదేశములకు వెళ్ళువారిని కులమునుండి బహిష్కరించెడివారు. అట్టి యోగములు రాహు కేతు శనులవలనను, దుస్థానములను నొందిన శుభ గ్రహములవలనను, అశుభులకు పాపులతో కలిగిన సంబంధమువలనను నిర్ణయించెడి

వారు. అది ఇప్పుడు ఘనతకు కారణమైనది. విదేశయాత్రా యోగములు కీర్తి ప్రతిష్ఠలను కలుగజేయు యోగములుగా చలామణి యగుచున్నవి.

మరియు స్వస్థానమును వదలి జీవనోపాధికొఱకు అన్య ప్రదేశములకు వెళ్లుట వలన విధానము, దానిని చతుర్థ స్థానమునందున్న పాపగ్రహమును బట్టియు లగ్నాధిపతికి గలిగిన దుస్థానస్థితిని బట్టియు నిర్ణయించెడివారు. ఇప్పుడది విదేశ ధన సంపాదనము సూచించుచున్నది. లగ్న చతుర్థ వ్యయ భావములందలి కేతువువలనను చతుర్థ దశమ భావస్థిత రాహువువలనను దేశద్రిమ్మరులగుదురని అట్టివి బైరాగులకు కలుగు యోగములని భావించెడివారు. ఇప్పుడవి ఉద్యోగరీత్యాగాని వ్యాపార నిమిత్తముగాని పార్టీ ప్రచారమునకుగాని మంత్రిత్వమువచ్చినపుడు అధికారిక సంచారమునకుగాని పనికి వచ్చుచున్నవి

చతుర్థ శని వలన గ్రామాంతరనివాసముగాని స్వస్థానవియోగముగాని శిథిలగృహ నివాసముగాని కలుగునని తలచెడివారు. ఇప్పుడది ఉద్యోగరీత్యా తఱచు స్థలములు మారుచుండుటకును, పలురకములైన గవర్నమెంటు Quartersలో నివసించుటకును ఉపకరించుచున్నది.

చతుర్థాధిపతి లగ్నగతుడైన శత్రువిజయుడని లేదా జన్మ స్థానమును వదలి పోవునని (దత్తత) భావించెడివారు. కాని యిప్పుడది అధికారికముగా పరస్థలమునకు పోవుటను సూచించుచున్నది.

తృతీయ దశమాధిపతుల సంబంధము రాజులను రాజ్యభ్రష్టులను చేయునని ఆ రాజు రాజ్యమును వదలి పారిపోవునని చెప్పెడివారు. ఇప్పుడది దేశము వదలి ఉద్యోగమునకు సెలవు పెట్టిగాని లేదా వదలుకొనిగాని విదేశములకు పోవుటను సూచించును. విదేశయాత్రా యోగము బలముగాలేనిచో ఉన్న ఉద్యోగమును వదలుకొని మరియొక దానిని చేపట్టుటగాని లేదా మరియొక Department లో చేరుటగాని తటస్థించును. ఒకప్పుడు సర్వీసును వదలి ఏదో యొక విధముగా జీవయాత్ర సాగించుటగాని జరుగును. ఆయా గ్రహముల బలమునుబట్టియు స్థాన బలమును బట్టియు వాని గుణ శీలములను బట్టియు ఆయా వృత్తులయొక్క ప్రాధాన్యతను వానివలన జాతకునకు గలుగు లాభ నష్టములను గ్రహింపవచ్చును. తృతీయ దశమాధిపతులు ఒకరే అయినపుడుగాని లేదా వారికి పరివర్తనము గలిగి నప్పుడుగాని యీ యోగము చెప్పరాదు

ఈ విదేశ యాత్రా లక్ష్యములు పలు విధములుగానున్నవి,

1. అధికారికముగా సర్కారువారి పనిమీద వెళ్లుట

2. వ్యాపారము నిమిత్తము వెళ్లుట

3. విద్యా విజ్ఞాన సముపార్జన కొఱకు వెళ్లుట

4. జీవనాధారము కొఱకు వెళ్లుట

5. సుహృద్భావ పర్యటన

6. వింతలు విశేషములు ముఖ్యముగు (?) చూచుటకు వెళ్లుట

7. రాయబారులగాగాని విశ్వ విద్యాలయములందు బోధకులుగాగాని వెళ్లి కొంత కాలమచటనివసించుట

యోగకారకులలో బలవంతమైన వారి గుణశీలములను బట్టియు గ్రహముల యొక్కయు స్థానములయొక్కయు అప్పటి దశాంతర్దశానాధుల యొక్కయు బలమును బట్టియు ఆయాలక్ష్యములను తెలిసికొనవలెను.

యోగకారములు రవికుజ శుక్రులైనపుడు సర్కారు సంబంధం ఉండును. గురు చంద్రులు యోగకారకులైనపుడు సుహృద్భావ పర్యటనకుగాని వింతలు విశేషములు దర్శించుటకుగాని సంబంధముండును. గురు బుధులు యోగకారకులైనపుడు విద్యావిజ్ఞానములకు సంబంధముండును. శని బుధ చంద్రులు యోగకారకులైనపుడు వ్యాపార సంబంధమునకు ప్రాధాన్యత యుండును.

శని రాహుకేతువులకు కారకత్వము పట్టినపుడు జీవనాధారముగు వృత్తికొఱకు విదేశములకు వెళ్లును. ఆయాగ్రహముల బలమునుబట్టి ఎక్కువ కాలమచట నివసించుటయో లేదాపలుపర్యాయములు పర్యటించుటయో జరుగును. జాతక చక్రములో శని గురువులకు సంబంధము లేక శుక్ర చంద్రులకు సంబంధమున్నచో విదేశములకు విమాన ప్రయాణమేగాక స్టీమరు ప్రయాణము గూడ చేయును. ఈ యోగములిచ్చు గ్రహముల దశాంతర్దశలు వచ్చునపుడుగాని యాత్ర చేయుట తటస్థించదు.

9. జైమినీ పారాశర్య పద్ధతుల సామరస్యము

జైమిని పదముల నెనిమిదింటిని 2 వర్గములుగా విభజింపవచ్చును. మొదటి వర్గములో ఆరూఢ, సం[illegible]ారూఢ, దారారూఢ, భాగ్యారూఢములు చేరును. ఈ రూఢములకెప్పుడును ఒకదానికొకటి షష్ఠాష్టకము పట్టదు, రెండవ వర్గములోని పదములతో మాత్రమే షష్ఠాష్టకము పట్టును.

రెండవ వర్గములో కోశారూఢ, వాహనరూఢ, రాజ్యారూఢ ఉపపదములు చేరును. వీనిలో వీనికి [illegible]గా షష్ఠాష్టకము పట్టుట కవకాశమున్నది. కనుక ఈ షష్ఠాష్టకస్థితికి ప్రాధాన్యత లేదు. అందుచేత మొదటి వర్గములోని పదములకును, రెండవదానిలో ముఖ్యమైన ఉపపద రాజ్యారూఢములతోడను, భాగ్యారూఢమునకు రాజ్యారూఢ ఉపపదములతోడను, పట్టిన షష్ఠాష్టకమునకు ప్రాధాన్యత గలదు. ఇట్టి యోగములు ఒకటి రెండు మాత్రమే యున్నపుడు ఆయాభావములకుగల వ్యతిరేకతను గ్రహింపవచ్చును. మూడు నాలుగున్నపుడు విపరీత రాజయోగముగా మారి ఆకస్మిక ధనయోగమునో అధికారమునో గలుగజేయును.

పారాశర్య పద్ధతికిని జైమిని పద్ధతికిని భేదముగాని వ్యతిరేకముగాని లేదు. ఒకదానిలో అస్పష్టముగానున్న యోగమును రెండవదాని వలన నిర్ణయించుటకు అవకాశముగలదు, అందుచేత రెండు పద్ధతుల వలనను బాగుగా పరిశీలించి విషయ నిర్ణయముగావించుట మంచిది. పారాశర్యమున భావాధిపతుల సంబంధము మాత్రమే చూడబడుచున్నది. జైమిని పద్ధతిలో ఆయాపదాధిపతుల సంబంధమునేగాక పదముల కలయికనుగూడ పరిశీలింపవలసి యున్నది. అందువలన ఏయేపదముల కూడిక యోగదాయకమో అట్టి యోగములు ఉన్నప్పుడు పారాశర్యమున భావకారక భావస్థానములకును, భావాధిపతులకును సంబంధమెట్లు ఉండునో తెలిపి వాని సమన్వయమును వివరించుదును.

ఆరూఢపదములు ఈ క్రింది విధముగా నుండిన యోగదాయకము

1. ఆరూఢమునకు ద్వితీయము రాజ్యారూఢ మగుట

2. ఆరూఢమునకు వ్యయమందుగాక ద్వితీయమందు ఉపపద ముండుట.

3. ఆరూఢమునకు చతుర్థము, రాజ్యారూఢముగాని ఉపపదముగాని యగుట

4. దారా రూఢము ఉపపదమునకు వ్యయమందుగాక ద్వితీయ మందుండుట

5. జన్మలగ్నమునకు చతుర్థము, రాజ్యారూఢము గాని ఉపపదముగాని యగుట

6. ఆరూఢ దారారూఢములుగాని, ఆరూఢ భాగ్యరూఢములుగాని యొకటి యగుట లేదా వానికి సమసప్తకము పట్టుట

7. ఉపపద రాజ్యారూఢములుగాని లేదా కోశారూఢ ఉపపద రాజ్యా రూఢ ములుగాని ఒకటి యగుట

8. వాహనారూఢ కోశారూఢము లొకటి యగుట

9. మంత్రారూఢ భాగ్యరూఢము లొకటి యగుట

10. రాజ్యారూఢమునకు భాగ్యరూఢము ద్వితీయ మందుండుట

11. ఒక వర్గములోని పదములన్నియు నొకరాశి యందుండగా రెండవ వర్గములోని పదములన్నియు మరియొక రాశి యందుండుట

12. ఆరూఢ పదములన్నియు ఏ లెక్కలోనైనను మూడురాసు లందుండుట రెండు రాసులలో నెప్పుడును నిలువవు.

లగ్నాధిపతికి దశమాధిపతి షష్ఠ మందున్నపుడును, వ్యయమందున్నపుడును మాత్రమే, ఆరూఢద్వితీయము రాజ్యారూఢమగును. లగ్నదశమాధిపతులకు కలిగిన యోగకారకత్వబలము, బాగుగానున్నపుడు ఈ యోగముగూడనున్నచో ఆజాతకునకు అన్నివిధముల కలిసివచ్చి అదృష్టవంతుడగును. అట్లులేనిచో ఈ యోగము కొంత సహాయపడును. అచట విదేశయాత్ర యోగము స్పష్టముగా కనపడుచున్నచో ఈ యోగము దానికెక్కువగా దోహదము చేయును.

ఆరూఢద్వితీయమును ఉపపదమనికొందరును, వ్యయారూఢమును ఉపపద మని కొందరును, కోశారూఢమునే ఉపపదమని మరికొందరును, భావించుచున్నారు. కాని వ్యయారూఢమునే ఉపపదముగా చూచుట వాడుకలోనున్నది. అయితే ఆరూఢ ద్వితీయమును గ్రహించుటతో ద్వితీయమును కుటుంబ స్థానముగా చూచినట్లే యగుచున్నది. అందువలన వ్యయారూఢమే ఉపపదమగుటలోనే విశేషముగలదు. జన్మలగ్నము కుంభమైనపుడును, లగ్నవ్యయాధిపతులు కలిసి యున్నపుడును, లేదా లగ్నవ్యయాధిపతులకు సమసప్తకము పట్టినపుడు ఆరూఢమునకు ద్వితీయము ఉప

పదమగును. ఉపపద ద్వితీయాధిపతియేగాక ఉపపద సప్తమాధిపతియు ఉచ్చమూల త్రికోణ స్వక్షేత్రగతులైనచో కళత్రము జాతకునికంటె హెచ్చుస్థితిగల కుటుంబము నుండి వచ్చును.

ఆరూఢమునకు ద్వితీయము ఉపపదమగుట పూర్వాపుణ్యమునకును తత్ఫలితమును అతిశీఘ్రకాలములోనే అనుభవించుటకును అవకాశము కలిగించును. జాతకుడు చిన్నతనమునుండియే స్వార్జిత సంపాదనకు పూనుకొనును. లేదా విద్య పూర్తియగుటయే తడవుగా ఉద్యోగ ప్రాప్తి నొంది స్వార్జిత ధనసంపాదనకు పూనుకొనును. లేదా దత్తతవలనగాని మరియే ఇతర కారణముల వలనగాని ఆస్తిసంక్రమించి దానిపై అధికారము గలవాడై స్వార్జిత ధనార్జనగల వాడగును. లేదా చిన్నతనమందే పితృవియోగము కలిగి మైనరు వెళ్లగానే గృహ నిర్వహణ బాధ్యతను స్వీకరించి స్వార్జితముగాగాని పూర్వార్జిత ఆదాయమువలన గాని కుటుంబ పోషణ బాధ్యత వహించును.

లగ్నాధిపతికి రాజ్యాధిపతి అష్టమందున్నపుడుగాని ఆరూఢ చతుర్థము రాజ్యారూఢముకాదు. అట్లే లగ్నాధిపతికి వ్యయాధిపతి అష్టమమందున్నపుడుగాని ఆరూఢమునకు చతుర్థము ఉపపదము కాదు. ఇట్లుండుట జాతకుడు చిన్నతనమునుండియే ఏదోయొక విధముగా ధనమార్జించి కుటుంబ పోషణ భారమును కొంత వహించువాడగును. బంధు మిత్రులకు చేతనైనంత సహాయము చేయువాడగును. కుటుంబములో అతనికంటె పెద్దవారు సోదరులున్నను గృహనిర్వహణ బాధ్యత నెక్కువగా నతడే వహించును.

వ్యయాధిపతికి సప్తమాధిపతి లాభమందున్నపుడు ఉపపదమునకు ద్వితీయము దారారూఢమగును. సప్తమవ్యయాధిపతులకు ఇతరేతర కేంద్రకోణస్థితి గలిగినపుడు గూడ దారారూఢము ఉపపద ద్వితీయమేయగును. కాని లాభస్థితి వలన గలిగిన యోగమునకే బలమును సత్ఫలితమును గలుగుచున్నది. అట్టి యోగ జాతకులు వృద్ధదంపతులుగా చాలకాలము గౌరవమర్యాదలు పొందుదురు. అట్లుగాక ఉపపదమునకు వ్యయమందు దారారూఢమున్నచో నిర్దారత్వమో ద్వికళత్రయోగమో పట్టుటకవకాశము గలదు. ఇతర యోగములు శుభాధిక్యత గలిగియున్న ఈ ఫలితములు తప్పుట కవకాశము గలదు.

జన్మలగ్నమునకు చతుర్థము రాజ్యారూఢముగాని ఉపపదముగాని అయినప్పుడుగూడ స్వార్జిత సంపాదనకు బాల్యమునుండియే పూనుకొని కుటుంబ భారము వహించువాడు కాగలడు. ఆరూఢమును జన్మలగ్నమును ఒకటిఅయి చతుర్థము ఉపపదమైనపుడు ఈ యోగము యొక్క పూర్తి ఫలితమును సులభముగా గ్రహింప వచ్చును.

లగ్న సప్తమాధిపతులకు చతుర్థ దశమ కేంద్రస్థితి గలిగినపుడు మాత్రమే ఆరూఢదారారూఢము లొకటియగును. లగ్నసప్తమాధి పతులకు సమసప్తకము పట్టుటగాని వారిద్దరి కలయికగాని తటస్థించినప్పుడు మాత్రమే ఆరూఢదారా రూఢములకు సమసప్తకము గలుగును. రెండు పద్ధతుల యందును ఫలితమున భేదములేదు. ఇట్టి అనుకూల్యత పూర్వవాసనను తెలియజేయును.

లగ్నాధిపతికి భాగ్యధిపతి లాభమందున్నప్పుడు మాత్రమే ఆరూఢ భాగ్య రూఢములొకటి యగును. లగ్నాధిపతికి భాగ్యాధిపతి ద్వితీయమందున్నపుడు మాత్రమే ఆరూఢ భాగ్యరూఢములకు సమసప్తకము కలుగును. ఈ యోగములు రెండు పద్ధతుల యందును సమానఫలితమునే యిచ్చును. కానికొన్ని జాతకములలో లగ్నభాగ్యధిపతులకు షష్ఠాష్టకము పట్టినప్పుడును. ఆరూఢభాగ్యరూఢములకు సమసప్తకము కలుగును. కాని ఈ రెండింటిని ఫలితమునందు భేదము కలదు. అట్టి జైమిని యోగము సత్ఫలితమునీయలేదు. కనుక సమసప్తకము పట్టినపుడు అదేవిధమైనదో తెలిసికొని ఫలితము చెప్పవలెను. ఆరూఢ భాగ్యరూఢము లొకటి యగుటగాని వానికి సమసప్తకస్థితినిగాని కలిగినప్పుడు జాతకుడు అదృష్టవంతుడగును. పూర్వార్జితము కొంతఉండి యుండును. లేదా ఏదో విధముగా ఇతరుల ఆస్తి కొంత సంక్రమించి తీరును.

వ్యయాధిపతికిరాజ్యాధిపతి వ్యయమందున్నపుడు మాత్రమే ఉపపద రాజ్యా రూఢము లొకటి యగును. కేంద్రాధిపత్యము పట్టిన రెండు పాపగ్రహములకు గాని కోణాధిపత్యము పట్టిన రెండు శుభగ్రహములకు గాని లేదా కేంద్రాధిపత్యము పట్టిన పాపగ్రహమునకును కోణాధిపత్యము పట్టిన శుభగ్రహమునకును సంయోగము కంటె ద్విర్ద్వాదశత్వములు పట్టుట యోగమునకు బలము. అందు శుభ గ్రహము గురువును పాపగ్రహము శనియునై యుండవలెను. ఈ యోగమే జైమినిపద్ధతి ప్రకారము ఉపపదరాజ్యా రూఢములొకటి యగుటకు హేతువగు చున్నది. ఈ యోగము వలన జాతకుడు ఉద్యోగియైనచో ఆ department లో ఉన్నత పదవిని పొందగలడు. ప్రధానాయకుడైనచో మంత్రియో, గవర్నరో రాయబారియో కాగలడు. అది యేకోశారూఢమున నగుట మిగుల మంచిది. అందే దైవగ్రహము నిలుచుట మంచిది. యోగమునకు బలము ఉచ్చగ్రహమైన మిగుల మంచిది. అందు శనియున్నను యోగభంగములేదు. అస్థానాధిపత్యము పట్టని మరియొక పాపగ్రహమున్నను లేదా ఆయోగము రాజ్యవ్యయాధిపతుల షష్ఠాష్టకము వలన నేర్పడినదైనను లేదా అందేగ్రహము నిలువకున్నను యోగబలము హీన మగును.

ధనస్థానాధిపతికి సుఖస్థానాధిపతి ద్వితీయమందున్నపుడే కోశారూఢ వాహనారూఢములొకటి యగును. ఈ యోగము రెండుపద్ధతులవలనను సమాన ఫలితమునే యిచ్చును. ఇట్టి జాతకులకు చేతిలో ఏదో విధముగా ధనము ఎప్పుడును నిలువ యుండును. ధనచతుర్థాధిపతులకు గల మరియే యితర సంబంధము వలన నీయోగము కలిగినను దానికి బలము తగ్గును. దానికి తగినట్లే ఫలితము నుండును.

పంచమ నవమాధిపతులకు తృతీయైకాదశ స్థితి కలిగినపుడు మంత్రారూఢ భాగ్యారూఢము లొకటి యగును. అప్పుడు రెండు పద్ధతుల ఫలితము ఒకటిగానే యుండును. మరియొక విధముగా నీ యోగము కలిగిన యోగ బలము తగ్గును. ఈ యోగముగల జాతకులు సంతానము అదృష్టవంతులగుటయేగాక తండ్రికి అనుకూలురును, పితృ పోషకులునగుదురు. జాతకునికి ఆ రూఢ భాగ్యారూఢము లొకటియైన యోగమురంటె ఈ యొగమే సుఖ, సంతోషములనిచ్చును.

భాగ్యరాజ్యాధిపతులకు కలయికగాని సమసప్తకముగాని పట్టినపుడు మాత్రమే రాజ్యారూఢమునకు ద్వితీయము భాగ్యారూఢమగును. అప్పుడే దానివలె నిదియును గొప్ప యోగమగును. అందువలన దీనికి ప్రాధాన్యత నీయదగినది.

ఆ రూఢములెనిమిదియు నుండగల కనీసపు రాసులసంఖ్య మూడు, అధికసంఖ్య యెనిమిది. పదములన్నియు మూడు రాసులలో నున్నపుడు మూడు గ్రహములే యెనిమిది పదములకు అధిపత్యము వహించును.

ఆ రాసులందు ఏవైన గ్రహములుండుట మంచిది ఉచ్చస్వక్షేత్ర గ్రహములుగాని శుభ గ్రహములుగాని ఉండుట మిగుల మంచిది. అట్టి జాతకులకు ఆ గ్రహ దశలు బాగుగా యోగించును. ఆ రాసులు గ్రహవర్జితములైన యోగ ఫలితము మిగుల స్వల్పము.

జైమినీ పారాశర్య పద్ధతుల సంబంధము చూపుటకై వ్రాయబడిన ఈ యోగములు సామాన్యమైనవి. బహు జాతకములందు కనబడును, పద సంబంధములవలన నేర్పడు విశేష యోగములు రాజ యోగ ప్రకరణమునందును ఆ రూఢ యోగములందును వ్రాయబడినవి.

10. సమసప్తక యోగములు

ఒక గ్రహము మరియొక గ్రహమునకు సప్తమస్థానమున నుండిన ఆ గ్రహము దీనికి సప్తమందే యుండును. గ్రహములకు ఇట్టి సమసప్తక స్థితి కలిగినపుడు జాతకముపై కొన్ని నిర్దిష్ట ఫలితములు చెప్పవచ్చును, అందువలన నీ యోగమునకు

ప్రాధాన్యత గలదు. ఇట్టి సమసప్తక స్థితి కొన్ని గ్రహములకు మాత్రమే పట్టును కొన్ని గ్రహములమధ్య ఈ స్థితి కలుగదు. సప్తమదృష్టి అన్ని గ్రహములకును పూర్ణ దృష్టియే గనుక దృగ్బలము అన్నిటికిని సమానముగా నుండును. ఆ గ్రహములకుగల ఇతర బలములుగూడ సమానముగా నున్నచో ఫలితము స్పష్టముగాను, సరియైనదిగాను ఉండును, లేకున్న బలాధిక గ్రహమునుబట్టి ఫలితమునందు మార్పు వచ్చును. నీచయందును నీచాంశయందును శత్రుక్షేత్ర శత్రంశలయందును ఉండి యున్నను, గ్రహ యుద్ధంలో ఓడిపోయినను అస్తంగతత్వము నొందినను, వక్రత్వము నొందినను, అతిచారమందుగాని స్తంభనయందుగాని ఉన్నను గ్రహములు సత్ఫలితములనీయజాలవు. ఉచ్చమూల త్రికోణ, స్వక్షేత్రములను తదంశలను, పొందిన గ్రహములు వర్గోత్తమాంశనొందిన గ్రహములును శుభార్గళము నొందిన గ్రహములును బలముగలవియై సత్ఫలితముల నిచ్చును. ఇట్టి యోగములు అంశయందు పట్టినను. అవే ఫలితములు గలుగును.

ఈ సమసప్తకస్థితి గలిగిన గ్రహములు, అన్యగ్రహ సంబంధము లేకుండుట మంచిది. అట్టి సంబంధమున్నచో ఆ గ్రహ గుణ శీలమును బలమునుబట్టి చెప్ప బడిన ఫలితములో మార్పు వచ్చును.

ఈ సమసప్తకస్థితి గలిగిన గ్రహముల సహజ శుభపాపత్వములను ఆధిపత్యమువలనను స్థితివలనను కలిగిన శుభపాపత్వములనుగూడ పరిశీలింపవలెను.

ఈ సమసప్తక యోగములను మూడు విధములుగా విభజింప వచ్చును.

1. రెండును సహజ శుభ గ్రహములుగాని ఆధిపత్య శుభ గ్రహములుగాని యగుట.

2. రెండును సహజ పాపులుగాని ఆధిపత్య పాపులుగాని యగుట

3. ఒకడు శుభుడును, మరియొకడు పాపుడును ఐ యుండుట

ఈ క్రింది గ్రహములెప్పుడును సమసప్తకము పట్టదు.
1. రవి, బుధులు 2. రవి, శుక్రులు 3. బుధ, శుక్రులు

రాహుకేతువులెప్పుడును సమసప్తకముననే నడచుదురు. ఆ యోగములు ప్రత్యేకముగా వ్రాయబడినవి.

రవి చంద్రులకు పున్నమినాడుగాని దానికి వెనుక ముందుండు తిధులయందుగాని జన్మించినవారికి మాత్రమే సమసప్తకముగలును. సమసప్తకము నిర్ణయించుటకు ముందు ఆ గ్రహములకు స్ఫుటముచేసి మధ్య దూరమును తెలిసికొనవలెను. వాని మధ్య దూరము 180° ఉండిన సమసప్తకమగును. 5° హెచ్చు తగ్గులలో నీ యోగమును నిర్ణయింపవచ్చునుగాని భేద మెక్కువైనచో ఫలితము సరిగా నుండదు. మరియు ఆ గ్రహములు భావాది గ్రహములో భావమధ్య గ్రహములో భావాంత గ్రహములో సంధిగత గ్రహములోగూడ తెలిసికొనవలెను. సంధిగతములైనచో ఫలితము శూన్యము అంత్యగ్రహములైనచో ఫలితము స్వల్పము.

సాధారణముగా ఈ క్రింది సమసప్తకములు కలుగుట కవకాశము గలదు.

1. రవి, కుజులు 2. రవి, గురువులు 3. రవి, శనులు 4. బుధ, చంద్రులు 5. చంద్ర, శుక్రులు 6. గురు, చంద్రులు 7. శని, చంద్రులు 8. కుజ, చంద్రులు 9. గురు, కుజులు 10. కుజ, శుక్రులు 11. కుజ, శనులు 12. కుజ, బుధులు 13. గురు. బుధులు 14. గురు, శుక్రులు 15. గురు, శనులు 16. శని. బుధులు 17. శని, శుక్రులు 18. రవి, చంద్రులు

రాశి చక్రమందలి సమసప్తకములు, షష్ఠాష్టకముగాను, షష్ఠాష్టకము సమసప్తకముగాను, భావమున మారుటకవకాశముగలదు. భావాది సంధిగత గ్రహములను గూర్చియు భావమువలననే తెలియును. అందువలన ఫలితములను చెప్పునపుడు భావచక్రమునకు ప్రాధాన్యత నీయవలెను. సమాన స్థితియందున్న గ్రహముల సమసప్తకస్థితిని గూర్చియే వ్రాయబడుచున్నది. ఈ ఫలితములు ఇతరయోగముల వలనగూడ కలుగునని గుర్తుంచుకొనవలెను.

1. రవి, కుజులు

వీరు సహజ పాపులు, సహజ మిత్రులు వీరికి కేంద్రాధిపత్యము పట్టి అందొకనికి కేంద్రకోణ ద్వితీయ లాభస్థితి గలిగినపుడును, వీరు బలవంతులుగా నున్నపుడును ఈ యోగమువలన రాజకీయోద్యోగి యగును. అందును పోలీసు, మిలిటరీ మున్నగు శాఖలయందుగాని Medical Department లోగాని పనిచేయువాడును కాగలడు. ఆ గ్రహముల బలా బలములనుబట్టి ఉద్యోగ ప్రాధాన్యతను తెలిసి **కొనవలెను.**

శుభస్థానాధిపత్యముగాని శుభస్థాన స్థితిగాని పొందని రవి, కుజుల సమసప్తక జాతకుని యంత్రముల repair చేయువానిగను మందులమ్ముకొనువానిగను గడియారములు బాగుచేయువానిగను జేయును.

మిగుల బలహీనముగానుండు రవి కుజుల సమసప్తకము క్రొప జీవిగను పౌరోహిత్యము చేయువానిగాను దానములు పట్టువానిగను ఇంకను ఏదోయొక విధమైన వృత్తిగలవానిగను చేయును.

2. రవి, గురువులు

వీరు సహజ మిత్రులు ఇందెవరికైనను కేంద్రకోణాది పత్యములందొకటి గలిగి యున్నచో వీరి సమసప్తకము సాహిత్య జ్ఞానమును, వేద విద్యాధిక్యతను, మత విశ్వాసమును, సదాచారమును, భక్తి జ్ఞాన వైరాగ్యములను, పాపభీతిని ముద్రాధికారములేని ఉద్యోగమును కలుగజేయును. ఆ రవి, గురువులు బలహీనులుగ నున్నపుడు పై ఫలితములు బహుస్వల్పముగా గలుగుటయో లేదా అసలు కలుగక పోవుటయో తటస్థించును.

3. రవి, శనులు

వీరు సహజ శత్రువులు వీరికి మేష, తులలయందుగాని సింహ, కుంభముల యందుగాని సమసప్తకము కలిగినపుడు సమాన బలవంతులుగా నుండి ఆధిపత్యములను పట్టి వారిరువురును కలిసి శుభమునుగాని అశుభమునుగాని అధికముగా నిచ్చెదురు. ఇతర రాసులందున్నపుడు కొన్నిటిలో శనియు మరికొన్నిటిలో రవియు బలవంతులగుదురు. అప్పుడు బలవంతునిది పైచేయి యగుటచేత ఆ గ్రహముయొక్క గుణ శీల ఆధిపత్యములను బట్టి ఫలితము చెప్పవలెను.

సాధారణముగా రవి, శనుల సమసప్తకము ఉద్యోగాభివృద్ధిని ధన లాభమును అధికారమును, వేదాంత జిజ్ఞాసను, వైరాగ్యమునందాసక్తిని గలిగించును. వారికి ఏ విధముగానైనను కళత్ర సంబంధము గలిగినను, తత్సంబంధమైన లోపము గలుగును లేదా Late Marriage యో, సంతాన హీనత్వమో గలుగును. సందర్భమును బలమును బట్టి యోగాధిక్యతనుగాని యోగ హీనత్వమునగాని కలిగించుటలోనిది ముఖ్యమైనది. సమసప్తకమువలన దీనికి ప్రాధాన్యత గలదు.

4. బుధ, చంద్రులు

వ్యాపార గ్రహములు, బలమునుబట్టి వ్యాపారాభివృద్ధిని పలుకుబడిని సాటి వారిలో శ్రేష్ఠత్వమును కలిగించుదురు. వారి బలహీనతనుబట్టి వ్యాపార నష్టమును వ్యాపారముయొక్క అనిశ్చతత్వమును చెప్పవచ్చును

ఉదా :- బుధుడు కన్యలో చంద్రుడు మీనములో నున్నపుడు వ్యాపారభివృద్ధిని అందులకు భిన్నముగా నున్నపుడు తద్వ్యతిరేకతను చెప్పవలెను.

చంద్ర, శుక్రులు

వీరు కీర్తి ప్రతిష్ఠలకు వాహన యోగమునకు కారకులైనవారు. అందుచేత రు బలవంతులుగా నుండి సమసప్తక స్థితి నొందినచో జాతకుడు పేరు ప్రఖ్యాతులు లవాడు, భాగ్యము గలవాడు, వాహనప్రాప్తి గలవాడు, కళత్ర పుత్ర సౌఖ్యము లవాడు, ఉద్యోగములో మంచిపేరు గలవాడు, సుఖ జీవితముగడపువాడనుకాగలడు రు బలహీనులుగానున్న పై ఫలితములు బహుస్వల్పముగా గలుగును. చంద్రు ప్పుడును పూర్ణ చంద్రుడుగా నుండుట మంచిది,

, గురు, చంద్రులు

వీరి సమసప్తకము గజకేసరీ యోగము. అందుచేత నిది చాలముఖ్యమైనది గ్రహముల బలా బలములను బట్టి ఫలితముయొక్క విశేషములు గుర్తింపవలెను. త సుఖము, కీర్తి ప్రతిష్ఠలు, సంతానప్రాప్తి ధన లాభము, ఉన్నతోద్యోగము హ వసతి గృహ వసతి మున్నగు ఫలితములు గల్గును.

. శని, చంద్రులు

వీరి సమసప్తకము పురుషులకు ద్వికళత్రమునుగాని నిర్ధారత్వమునుగాని లుగ జేయును. స్త్రీలకిది ద్వితీయ కళత్ర మగుటయో లేదా ఆలస్యముగా వివాహ మగుటయో కలిగించును అందు చంద్రునకు ధనలాభ స్థితిగాని తదాధిపత్యముగాని లిగినచో జాతకుడు ధనము నిలుప జేయును.

కుజ, చంద్రులు

వీరి సమసప్తకము చంద్ర మంగళ యోగము. జీవిత సుఖమును, పేరు ప్రతిష్ఠలను, భూ వసతిని, అక్రమ ధనార్జనను, డాక్టరు వృత్తినిగాని, మందుల వ్యాపారమునుగాని గలుగ జేయును, చంద్రుడు బలవంతుడుగా నున్నపుడే మంచి ఫలితము గలుగును, చంద్రునితో ఏ గ్రహమునకు సమసప్తకము పట్టినను, చంద్రుడే బలవంతుడుగా నుండవలెను. క్షీణ చంద్రుడు బలహీనుడు, అస్తంగత చంద్రుడు పూర్తిగా నిర్వీర్యుడు.

9. కుజ, గురువు

వీరు సహజ మిత్రులు బలమునుబట్టి వీరి సమసప్తకము. భూ వసతి వ్యవసాయవృత్తిని వాక్పారుష్యమును చురుకుతనమును, ఉద్యోగాభివృద్ధిని ఇతరుల ఆస్తి

సంక్రమించుటను. ధన లాభమును కలిగించును. బలహీనము పాపత్వము
కలిగిన యెడల ఆస్తి నష్టమును, సోదరులకు కష్టములను లేదా సోదరులపట్ల
వ్యతిరేక భావమును కలిగించును.

10. కుజ, గురువులు

వీరు కాముకీ కాముకులు వీరి సమసప్తకము జారత్వమునుగాని, అతి
సంభోగాపేక్షనుగాని కలిగించును. శుక్రుడు బలహీనుడైన సకళత్ర దోషము సం
నించును. పురుష జాతకములో కుజునకు బలము కలిగి యుండవలెను.

11. కుజ, శనులు

వీరు అధిక పాపులు వీరికి కేంద్రాధిపత్యమువలన శుభత్వము పట్టినపు
వీరి సమసప్తక యోగము బాగుగా యోగించును. లేకున్న జీవితములో అనే
కష్టములను, శ్రమ జీవితమును, చెడ్డ అలవాట్లను కలిగించును.

12. బుధ, కుజులు

వీరు సహజ శత్రువులు. వీరి సమసప్తకములో బుధుడు బలవంతుడుగా
నున్న యోగించును. లేకున్న శ్రమజీవితము ఊహించవని సంఘటనలు. భూమిపై
పడుట గాయములు తగులుట దొంగతనమునుగాని చెడ్డపనులనుగాని చేయు
మున్నగు ఫలితములు గలుగును.

13. గురు. బుధులు

వీరిరువును విద్యకు ప్రజ్ఞకు కారకులు. అందుచే వీరి సమసప్తకము
ఉన్నత విద్యకు హేతువు. వీరు బలవంతులై యేదోయొక విద్యాస్థానమున కాధి
పత్యము గలిగి అందేరాశి యందైనను ఉన్నపుడు జాతకుడు తప్పక Graduate
కాగలడు. వారిలో నెవరికైనను రాశియందుగాని అంశయందుగాని నీచపట్టినను,
వక్రత్వము గలిగినను, కుజ సంబంధము కలిగినను, విద్యకు కొంత ఆటంకము
గలుగును. ఇతర కారణములు గూడ విద్యాయోగమునకు బలము గలిగించుచున్న
పుడు జాతకునికి ఇంకను ఉన్నత విద్యనుగాని విశేషశాస్త్ర జ్ఞానమునుగాని కలుగ
జేయును. శని గురువులకు సంబంధము కలిగినచో తప్పక అత్యున్నతవిద్య (M A)
లభించును. సమసప్తక యోగములలో నిదిచాల ముఖ్యమైనది.

14. గురు, శుక్రులు

వీరు సహజశత్రువులు. అందొకడు విరాగి మరియొకడు భోగి వీరి సమ సప్తకము శాస్త్ర వేదాంత సంగీత విద్యాయోగమును రాజకీయములందభిరుచిని ఉద్యోగాభివృద్ధిని కలిగించును. లేదా కళత్ర సౌఖ్యహీనునిగా జేయును. ఒకప్పుడు పురుషునకు నిర్దారత్వమును స్త్రీకి వైధవ్యమును కలిగించును. వారి బలమును ఆధిపత్యమును స్థితినిబట్టి యోగము చెప్పవలెను.

15 గురు. శనులు

వీరు సమసప్తకము శాస్త్రరచనను చేయునని చెప్పుదురు. అది వారి బలమునుబట్టి నిర్ణయింపవలెను. సాధారణముగా గ్రంథరచయితయో పబ్లిషరో అగును. భక్తిజ్ఞాన వైరాగ్యములందు ఆసక్తిగలవాడగును. విద్యా యోగముతోపాటు నీయోగముబలము గలిగియున్నచో డిప్పక Ph-D సంపాదించును. వారునిల్చియున్న రాశిని స్థానమునుబట్టి తత్త్వవేత్తలో సన్యాసులో అగుటకు అవకాశము గలదు.

16. శని, బుధులు

వీరి సమసప్తకము వ్రాయసకానినిగా జేయును. వచన రచన కెక్కువ ప్రాముఖ్యత గలదు, నాటకములు, నాటికలు, రేడియో నాటికలు సినిమాడైలాగ్సు వ్రాయించును. నాటకములలో వేషములు ధరింపజేయును. వేదాంత విజ్ఞానమును గలిగించును. వ్యాపారమునకు దోహదము చేయును. సినిమా field లో ఏదో యొక విధమైన సంబంధము గలిగించును. ఆటలందు అభిరుచిని కొంతప్రాధాన్యతను గూడ కలిగించును. Late marriage కి కారణమగును.

17. శని, శుక్రులు

వీరు సహజ మిత్రులు. శని దృష్టి శుక్రుని పైబడిన యోగదాయకము అందుచేత వీరి సమసప్తకము జీవితసుఖమును ముఖ్యముగా కళత్ర సంబంధమైన కామసుఖమును అధికముగా కలిగించును. జారత్వ యోగమునికిది వ్యతిరేకము.

18. రవి, చంద్రులు

వీరి సమసప్తకము ప్రజ్ఞాకారకము. కీర్తిప్రతిష్ఠలను, అధికారమును ఘనతనుగూడ కలిగించును. ఆధ్యాత్మికమునకుగూడ సహాయపడును. ఈసమసప్తకములో

1. చంద్రుడు రవి కంటె బలవంతుడుగా నుండవలెను.

2. పూర్ణచంద్రుడై యుండినను, వృశ్చికమున నీచయందున్నను యోగ బలము కొంచెము తగ్గునుగాని వ్యర్థముకాదు.

3. చంద్రుడు ఇతరగ్రహములతో కలియరాదు.

4. చంద్రుడు వృషభ కర్కాటకములలో నున్నపుడు యోగమునకు బల మెక్కువ

5. మీనమేష సింహములలో నున్నపుడు పై దానికంటె యోగబలము కొంచెము తగ్గును.

6. తక్కిన స్థానము లందున్నను, పాపగ్రహములతో కలిసియున్నను ఫలితములేదు.

7. చంద్రునకు కేంద్రకోణ ద్వితీయ లాభాధిపత్యములు గాక, తక్కిన స్థానాధిపత్యములు పట్టినను యోగఫలితములేదు

8. గురువులో కలిసిన దోషము లేదు

9. చంద్రుడు లగ్నమునకు కేంద్రకోణము లందుండుట మంచిది.

సమసప్తకముగాక రవి చంద్రులకు ఇతరేతర కేంద్రస్థితి యోగము నీయక పోగా ప్రజ్ఞాహీనునిచేయును. రవి చంద్రులకు షష్ఠాష్టకముగాని ద్విర్ద్వాదశత్వము గాని పట్టుట మంచిది. అది జాతకునికి తెలివి తేటలు గలిగించును. తృతీయైకా దశ స్థితి రెండవ రకము. ఇతరేతరకోణ స్థితి మూడవ రకము. రవి చంద్రులు కలిసియున్నపుడు (అమావాస్యనాడు) చంద్రుడు రవి కంటె ముందున్న కొంత యోగము గలదు, అప్పుడు జాతకుడు తెలివి తేటలుగలవాడగును. కాని మనస్వి కాడు. అనగా దయార్ద్ర హృదయుడు కానేరడు. మహమ్మదీయులు అమావాస్యను వివాహమునకు శుభ దినముగా భావించుటలో రహస్యమిదియె. అట్టివారికి పాప భీతిగాని దయార్ద్ర హృదయముగాని కలుగదు. స్వయముగా ఆలోచింపకుండ లీడరు చేయుమనిన పనిని ఎంత క్రూరమైనదానినైనను సంకోచింపక చేయుదురు. వారికి ఐక్యమత్యము ఎక్కువగా నుండుటకుగూడ నిదియే హేతువు,

అట్లుగాక చంద్రుడు రవికి వెనుకనున్నచో కష్ట జీవియు ప్రజ్ఞాహీనుడును కాగలడు, లేదా చోరుడుగాని, వారికి లీడరుగాని కాగలడు. అమావాస్యనాడు పుట్టినవాడు దొరగాని, దొంగగాని అగునని ఒక సామెత మనదేశములో వాడుకలో నుండుట గమనార్హము.

11. రాజకీయ యోగములు

రాజకీయములలో పాల్గొను వారికిని శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు మంత్రులు, పార్టీ నాయకులుగా ఉండువారికిని ఈ క్రింద చూపబడిన యోగము లుండును.

1, రవి చంద్రుల సమసప్తకము, చంద్రుడు బలముగా నుండవలెను.

2, రవి శనుల సమసప్తకము, కలయిక ద్విర్ద్వా దశత్వము. ద్విర్ద్వా దశత్వము కలిగినపుడు బలవంతుడు ముందు బలహీనుడు వెనుక నుండుట మంచిది.

3. శని కుజుల సమసప్తకము, కలయిక ద్విర్ద్వాదశస్థితి, ద్విర్ద్వా దశత్వము కలిగినపుడు శనికి ద్వితీయమున కుజు డుండుట శ్రేష్ఠము.

4. రవి శుక్రుల కలయిక పూర్తి అస్తంగతత్వము బలహీనత కలిగించును.

5. రవికి; దశమ భావమునకు, దశమాధిపతికి రాజ్యా రూఢమునకు తదధిపతికి వీనిలో ఒకటి; రెండిటికి శుభార్గళముగాని బింబార్గళముగాని కలుగుట.

6. రాహు, కేతు, కుజ, చంద్రులు చర రాసులందుండుట

7. శనికి తృతీయ సప్తమ భావ సంబంధము గలుగుట

8. మంచి యోగములు అధికముగా నుండగా ఆరూఢ రాజ్యారూఢములకు ఆరూఢ ఉప పదములకు, ఉప పద రాజ్యారూఢములకు షష్ఠాష్టకముగాని ద్విర్ద్వా దశత్వముగాని కలుగుట

9. ఉప పద రాజ్యారూఢము లొకటి యగును,

10. మంత్రారూఢము బలముగా నుండుట.

11, సంత్రారూఢ భాగ్యారూఢములొకటి యగుట

12. కుజ రవులు కలిసి యుండుట

13. చంద్రునకు కేంద్రములందు, కుజ, బుధ, గురు, శుక్ర,శనులుండి మహా పురుష యోగములు కలిగించుట,

14. లగ్న లగ్నాధిపతులు బలముగా నుండుట.

ఇతర యోగముల బలమును శుభత్వమును బట్టియు జన్మ లగ్న, చంద్ర లగ్న, కారకాంశ లగ్న, అంశ లగ్న ఉప పదముల బలమునుబట్టియు జాతకుని status అంచనా వేసికొని ఈ చెప్పిన యోగముల సంఖ్యాధిక్యతను, బలమును యోగ కారకత్వమును తెలిసికొని రాజకీయములలో ఆ జాతకుని ప్రాముఖ్యతను నిర్ణయింపవలెను,

—||—

సంకీర్ణ ప్రకరణము

1. తల్లిదండ్రుల జన్మలగ్నములే సంతానమునకు జన్మలగ్నములగుట :

తండ్రి అనంతరము జ్యేష్ఠ పుత్రుడు కుటుంబమునకు యజమానుడై తండ్రి నాటి పద్ధతులు చెడకుండ నడుపుట, వంశమర్యాదలను కాపాడుట, తండ్రి వృత్తినే అవలంబించుట, మనహిందూ సంప్రదాయ లక్షణము.

పాశ్చాత్య నాగరికత ఇంత ఎక్కువగా మనలో వ్యాపింపకముందు అట్టి పద్ధతులు అనుసరణీయములుగా నుండెను. ఇప్పటికిని పల్లెటూళ్ల యందు అట్టి సాంప్రదాయములు అవలంబింపబడుట మనము చూడగలము. తండ్రి గుణశీలములు కుమారునికి కలిగినప్పుడే అట్లు జరుగును. అందుచేత తండ్రి జన్మలగ్నమే కుమారుని జన్మలగ్నము కావచ్చును. లేదా తత్సంబంధముగల రాసులైనను జన్మ లగ్నము కావచ్చును. సాధారణముగా స్త్రీ పురుష భేదము లేకుండ ప్రథమ సంతానము ఒకరికిగాని ఇద్దరికిగాని తండ్రి జన్మలగ్నమే జన్మలగ్నమగుట లేదా దానికి ద్విర్ద్వాదశములుగాని సప్తమముగాని జన్మలగ్నమగుట బహుజాతకము లందు కనబడుచున్నది. తండ్రి లగ్నమే కాక తల్లియొక్క జన్మలగ్నము నుండియును యిట్లు జరుగును. తల్లిదండ్రులకు అన్యోన్యత బాగుగానున్నపుడే తల్లిజన్మలగ్నము నుండి చూడవలెను.

ఒకప్పుడు స్త్రీ. పుం. భేదము లేకుండ సోదర సోదరీలకు యిద్దరికిగాని, ముగ్గురికిగాని ఒకటే జన్మలగ్నమగుటయు తటస్థించును. అప్పుడు ఆ సోదరులు సమాన ప్రతిపత్తిగలవారై యుందురు. వారి గుణ స్వభావములు గూడ దాదాపు సమానముగా నుండును.

తల్లిదండ్రుల లగ్నములకు సంబంధములేని రాసులందు జననమొందినవారు వారికంటె చాల విషయములలో భిన్నులై యుందురు. వారికి తల్లిదండ్రులతో అన్యోన్యతయు, ప్రేమానుబంధములును తక్కువగానే యుండును. వారు వారి లగ్న గ్రహ బల విశేషాదులనుబట్టి వారికంటె ఉన్నతస్థితి పొందగలవారుగాని లేదా హీనస్థితిని పొందగలవారుగాని అయి యుందురు.

స్త్రీగాని, పురుషుడుగాని తల్లిదండ్రుల లగ్నములకు ద్విర్ద్వాదశములుగాని సప్తమముగాని జన్మలగ్నము గా గలవారు, వారికి సేవచేయువారును, వారి యందు భక్తిశ్రద్ధలు గలవారును నగుదురు.

తండ్రియొక్క ఉపపదము జన్మలగ్నముగా గలవాడు తండ్రికి తప్పక కర్మ చేయునని జైమిని పద్ధతి చెప్పుచున్నది. ఉపపదము కాకపోయినను తండ్రి లగ్నమునకు ద్వాదశము జన్మలగ్నమైనవాడు గూడ తప్పక పితృకర్మ చేయును.

దత్తత తీసికొనిన వారియందుగూడ ఈ పద్ధతులు కాననగును. ఇట్టి సన్నిహితత్వము లేకపోవుటచేతనే అనేకుల విషయములో ఇది భిన్నమై తండ్రి కొడుకులకు సంబంధము లేకుండపోవుట తటస్థించుచున్నది. ఈ చెప్పబడిన విషయములకు తగిన ఉదాహరణము తీయబడుచున్నవి.

Ex. 1 : Father Date of birth 28—12—'40

ఉ

కే	(శ) (గు)		
	రాశి		
			ల
ర చ బు	కు శు		రా

		ల శ రా	బు
	అంశ		కు చం
			ర గు శ
	కే		

Son Date of birth 15—7—'65

		ల గు రా	ర
శ	రాశి		బు శు
చ			
	కే		కు

	శ	కు	ల రా
శు	అంశ		
బు			గు చం
కే			

తండ్రియొక్క ఉపపదము కుమారుని జన్మలగ్నమైనది.

Father Date of birth 3—5—1898

(గాయకుడు)

ఉ

కు	ల రబు	శు	కే
	రాశి		
రా	శ		గు చం

గు శ్చ			కే
	అంశ		
శ రా		ర కు	బు

Son Date of birth 24—4—'35

(గాయకుడు)

	ర బు	శు	
శ	రాశి		క
రా			
చ	గు	ల	కు

			కు శు
రా	అంశ		రగు బు
ల శ			కే
		చ	

తండ్రి కొడుకుల జన్మలగ్నములకు సమసప్తకము.

ఉభయుల జాతకములలో అనేకములైన సామ్యములు కలవు.

ఉభయులును గాయకులగుట గమనార్హము.

Ex. 3 : Father Date of birth 18—8—1931

ఉ



Son Date of birth 26—5—'68



తండ్రి కొడుకుల జన్మలగ్న మొకటే అయినది.

Ex. 4 : Mother (M. A) Date of birth 2—5—34

ఉ



1 st Son (B. Tech) Date of birth 31—7—1950

రా			శు
ల చ గు	రాశి		ర
			బు శే
		కు	కే

శు కే	బు	ల	
చ	అంశ		
గు			
	ర శ	కు	రా

2 nd Son (C. A) Date of birth 20—5—52

	గు చ బు శు	ర	
ల రా	రాశి		
			కే
		కు	శ

	చ శ కే		ల
ర	అంశ		గు
కు			
శు		రా	బు

తల్లి కొడుకుల జన్మలగ్నములందు ద్విర్ద్వాదశత్వము కలిగినది. సోదరుల జన్మలగ్నము లొకటి యగుట సమానమైన Qualification, సర్వీసు కల్గుట గమనార్హము.

Ex. 5 : Father (M Sc) Date of birth 24—9—1929

	రా	గు చ	
	రాశి		
			ల శు
	శ	కు కే	ర బు

ర గు శ	కే	శు	
	అంశ		చ
			ల బు
		కు రా	

Son (M Sc)   Date of birth 27—9—1955

		కే		లగ్నా	ర	శ	శు
చ	రాశి		ల గు		అంశ		చ
			కు				
	రా	శ బు	ర శు	కు	బు		కే

కుమారుని జన్మలగ్నము తండ్రి జన్మలగ్నమునకు వ్యయమైనది.

Ex. 6: Brothers

2 nd Son   Date of birth 14—5—'60

కు	బు శు	ర					చ కే
కే	రాశి		ల		అంశ		గు
			రా	ర			
(శ) (గు) చ				రా	బు శ		ల కు శు

1 st Son   Date of birth 26—7—'58

	కు కే		శు		కే	బు	
	రాశి		ల ర	శ	అంశ		కు
			బు	శు			
	(శ) చం	గు రా			ల	గు చ	ర

ఉభయులును కాలేజి చదువు చదువుచున్నారు.

శ్రీ జవహర్ లాల్ యొక్కయు శ్రీమతి ఇందిరాగాంధీ యొక్కయు జన్మ లగ్నములు కర్కాటకమగుట గమనార్హము. ఉభయులును ఒకే పదవిని అధిష్ఠించుట గమనింపవలెను.

Ex. 7 : Father Son (పుత్రుడు)

	గు శు		
ర శ బు కే	రాశి		ల
			రా
చ		కు	

ర శ బు	కే		
గు శు	రాశి		
కు		ల చ రా	

ఉ

తండ్రి ఉపపదము దత్తపుత్రుని జన్మలగ్నమైనది.

Ex 8 : Father (M. A. B. Ed) Date of birth 14.10.1927

(గు)		చ రా	
ఉ	రాశి		ల
			శు
	కే శ	బు కు	ర

కే	బు		చ
	అంశ		గు
			ల
		కు శ	ర రా శు

Son - విద్యలేదు Date of birth 25.9.57

	కే		
	రాశి		
			బు
ు	శ	ల శురా	రచ గుకు

రార కుచు		ల	గు
	అంశ		
			చ బు
	శ		కే

తండ్రి జన్మలగ్న ఉపపదములలో సంబంధములేదు.

2. కారకాంశ రాశి

జనన కాలమునకు గ్రహములన్నిటిలో ఎక్కువ భాగము నడచిన గ్రహమును కారకుడని యందురు. ఆ గ్రహము ఏ నవాంశను పొందునో ఆరాశి, రాశి చక్రమున కారకాంశరాశి యగును.

జన్మలగ్నము, అంశలగ్నము, ఆరూఢలగ్నము, చంద్రలగ్నము, చంద్ర నవాంశ లగ్నము, ఉపపదము అను వానియందు ఒకటిగాని వానికి ద్విర్ద్వాదశము లందొకటిగాని, వానికి సప్తమముగాని కారకాంశ రాశియైయుండును.

సాధారణముగా జాతకములో బలవంతుడైన గ్రహముయొక్క రాశిగాని అతడు నిలిచియున్న రాశిగాని, నవాంశరాశిగాని, కారకాంశరాశియై యుండును.

నిర్ణయము చేయుట కవకాశము కలుగనప్పుడు, బలము తెలియనప్పుడు, రవి రాశిగాని అతడు నిల్చియున్న రాశిగాని, నవాంశరాశిగాని కారకాంశరాశియై యుండునని గ్రహింపవలెను.

కారకుని యొక్కయు, కారకాంశరాశియొక్కయు, తదధిపతి యొక్కయు, బలమును బట్టి జాతకుని వ్యక్తిత్వము, పేరుప్రతిష్ఠలు, గౌరవ మర్యాదలు గ్రహింపవచ్చును.

కారకాంశరాశియు, దాని కేంద్రములును గ్రహవర్జితములు గాకుండుట మంచిది మరియు కోణములందు పాపులు నిలువరాదు. సాధారణముగా కారకాంశ రాశియందున్న గ్రహములు తదధిపతియును, బలముగా నుండు కారకుడును జాతకమునకు యోగకారకులగుదురు. వారివారి దశాంతర్దశలు బాగుగా యోగించును

Ex : 1 Male Date of birth 30.12.50

ఆ ఉ

ల గు రా	రాశి		
కు			చ కే
ర(బు) శు			శ

ల	శ		రా
	అంశ		కు
గు			ర
కే	శు	చ బు	

ఆత్మ కారకుడు – శుక్రుడు

కార కాంశరాశి – వృశ్చికము.

వృశ్చికము ఉపపదమునకు సమసప్తక మైనది.

కారకాంశరాశికి, చతుర్థ కేంద్రమున గురువు దశమ కేంద్రమున చంద్రుడు ఉన్నారు. మరియు తృతీయమున కుజుడు లాభమున శని ఉన్నారు. దశమాధిపతి యైన రవి ద్వితీయమున నున్నాడు. మరియు కారకాంశరాశ్యధిపతి ఉచ్ఛ (అంశలో నీచాంశను పొందుటచేత కొంత బలము తగ్గును) కారకుడు బలముగా నున్నాడు. కాని అస్తంగత్వము కలిగినది. రాశిని శని చూచుచున్నాడు. అందువలన ఉన్నత విద్యాయోగము ఉన్నను ఆలస్యముగా ఉద్యోగము లభించుట, వివాహ మగుట తటస్థించును.

Ex. : 2   Male   Date of birth

ల	కు రా	ర బు	గు శు
	రాశి		
(శ)		కే	చ

	శు		రా
	అంశ		ల ర కు
బు			శ
కే		గు	చ

ఉ   ఆ

ఆత్మకారకుడు -- చంద్రుడు.   కారకాంశరాశి — కన్య

కన్య ఆరూఢమును, చంద్రలగ్నమును ఉపపదమునకు వ్యయమును జన్మ లగ్నమునకు సప్తమమును అయినది. తదధిపతికి రవి సంబంధము గలుగుట గమనార్హము. లగ్నమున చంద్రుడు దశమమున గురుశుక్రులు భాగ్యమున బుధుడు నిల్చుటచేతను కేంద్రములందు గ్రహములుండుటచేతను అధిపతి శుభక్షేత్రమున నిల్చుటచేతను కారకునికి వర్గోత్తమాంశ గల్గుటచేతను ఆ కారకాంశరాశికి బలము లగ్నమున కంటె అధికముగా ఉన్నది. అందువలన కొంత వయస్సు దాటిన పిదప సౌమ్యమైన సర్కారు ఉద్యోగము ప్రాప్తించినది. కారకాంశరాశ్యధిపతికి రవి సంబంధము గలుగుట గమనార్హము.

3. స్త్రీ పురుష జననము నెఱుంగు విధము :

1. లగ్నము 2. నవాంశలగ్నము 3. కారకాంశరాశి 4. చంద్రలగ్నము 5. చంద్ర నవాంశలగ్నము 6. రవిలగ్నము 7. రవి నవాంశలగ్నము 8. గురురాశి 9. నవాంశము 10. లగ్నాధిపతిఉన్న రాశి 11. తన్నవాంశము 12. లగ్నస్థిత గ్రహములు 13. లగ్నమున అన్యగ్రహ సహితముగాని రాహువు 14. లగ్నమును చూచుచున్న గ్రహములు 15. గ్రహములు వర్గోత్తమాంశను స్వనవాంశను పొందుట 16. రవి, గురు, చంద్రుల ఉచ్ఛనీచస్థితి 17. శుక్ర చంద్రుల బలాధిక్యత 18. కుజ గురు బుధ శుక్రుల వక్రత్వము 19. గ్రహముల నీచాంశ 20. లగ్న సప్తమాధిపతుల బలాబలములు అను వానిని పరిశీలించి స్త్రీ పురుష జననమును నిర్ణయింపవలెను.

1. స్త్రీజాతకములో చంద్రలగ్న, చంద్రనవాంశలకు ప్రాధాన్యత నీయవలెను

2. లగ్నాధిపతికంటె సప్తమాధిపతి స్త్రీ జాతకములో బలవంతుడుగాను రుష జాతకములో బలహీనుడుగాను ఉండవలెను.

3. బృహజ్జాతకములో రవి గురువులు నిల్చినరాశికి ప్రాధాన్యత నీయలెనని చెప్పబడినది కాని నవాంశరాశినిగూడ పరిగణించుటచేత ఫలితము స్పష్టముగా దును.

4. రవి గురు చంద్ర కుజులలో నొకరిద్దరికిగాని లగ్నాధిపతికిగాని నీచ త్రు స్థితిగాని నీచాంశగాని కలిగిన స్త్రీ జననమునకే హేతువగును.

5. ఏ గ్రహములైనను రెండింటికి నీచస్థితి నీచాంశలుగాని వక్రత్వముగాని లుగుట స్త్రీ జననమునకు దారి తీయును.

6. పురుష గ్రహములైన రవి కుజ గురువులు లగ్నాత్‌గాని, చంద్ర గ్నాత్‌గాని కారకాంశరాశినుండిగాని, దుస్థానము లందున్న (6, 8, 12) తప్పక జననమే కలుగును.

ప్రతి రాశి నుండిగాక రెండు రాసుల నుండి అట్లు నిల్చినను అదే ఫలితము లుగును.

7. నపుంసక గ్రహములైన శని బుధ రాహువులు సమరాసులలోనున్న గ్రహములుగాను, ఓజరాసులలోనున్న పురుష గ్రహములుగాను గ్రహింపవలెను

8. లగ్న, చంద్రలగ్న, కారకాంశరాశి, నవాంశ, చంద్ర నవాంశ గ్నములకుగాని పురుషగ్రహ పురుష రాసులకుగాని రాశియందేగాక అంశయందును వానికి గల సంబంధమును బట్టి స్త్రీ పురుష జననమును నిర్ణయింపవలెను. శుక్ర, చంద్ర, రాహువుల సంబంధము స్త్రీ జన్మకే హేతువు.

9. పురుష జాతకములో నీచగ్రహములుగాని వక్రగ్రహములుగాని రెండు అంతకంటె ఎక్కువ ఉన్నచో వానిని పతిత భ్రష్టునిగానో కులభ్రష్టునిగానో లేదా త్రాగుడు, జూదము మున్నగు వ్యసనములకు లోనగు వానినిగానో చేయును. అప్పుడు కుజ శుక్రుల సంబంధము బలముగా నున్నచో వ్యభిచారమునకు ప్రాధాన్యత అధికము. స్త్రీ జననమయినచో అట్లు జరుగదు. వాని దోషము స్త్రీ జననమునకు హేతువగుట తోడనే సరిపోవును.

10. మేష కుజుడు పురుష జన్మకు వృశ్చిక కుజుడు స్త్రీ జన్మకు ప్రాధాన్యత నిచ్చును. అట్లే మిధున బుధుడు పురుష జన్మకు, కన్యా బుధుడు స్త్రీ జన్మకును తులా శుక్రుడు పురుష జన్మకును, వృషభ శుక్రుడు స్త్రీ జన్మకును ధనుర్గురువు పురుష జన్మకును, మీన గురువు స్త్రీ జన్మకును కుంభ శని పురుష జన్మకును. మకర శని స్త్రీ జన్మకును కారకులగుదురు, ఈ యొక్క విషయము మీదనే ఆధారపడక ఇతర యోగములనుగూడ పరిశీలించి నిర్ణయింపవలెను.

11. ఇతర గ్రహ సంబంధములేని లగ్న రాహువు స్త్రీ జననమునకు ఎక్కువ బలము నిచ్చును. ఆ రాశి సమరాశియైనను ఆ రాహువు శుక్ర చంద్రులతో కలిసినను స్త్రీ జన్మకు ప్రాధాన్యత. రవి చంద్రులు ఓజ రాసులను తన్నవాంశలను పొందియున్నను, అన్య గ్రహ సంబంధములేని రాహువు లగ్నమందున్నచో స్త్రీ జన్మకే ప్రాధాన్యత కలుగుచున్నది.

12. బృహజ్జాతకమును బట్టి లగ్నమును, రవి గురువులును, చంద్రుడును బేసి రాసులందును, బేసి నవాంశములందును ఉన్నయెడల పురుష జన్మయనియు సమరాశి, సవాంశల యందున్న యెడల స్త్రీ జన్మయనియు చెప్పబడినది. రెండిటి యందును ఉన్నయెడల సంఖ్యాధిక్యతను బట్టియు సమసంఖ్యగా ఉన్నయెడల బలాధిక్యతను బట్టియు స్త్రీ పురుష జన్మలు నిర్ణయింపవలెను. రవి గురువులు రాశి చక్రమున ఓజరాశి యందును, అంశలో సమరాశి యందును ఉన్నపుడు రాశి చక్రమునకే ప్రాధాన్యత నీయవలెను.

13. వర్గోత్తమాంశ పట్టిన గ్రహము పురుష గ్రహమై రాశి ఓజరాశియైన పురుష జన్మకును సమరాశియైన స్త్రీ జన్మకును ప్రాధాన్యత నీయవలెను,

వీనిని పరిశీలించు విధము తెల్పుచు కొన్ని ఉదాహరణము లీయబడుచున్నవి.

Ex. : 1 స్త్రీ జననము Date of birth 30.10.1963

కా. రాశి

చ (గు)			రా
ల	రాశి		
శ			
కే	కు	రబు శు	

ఉ

	రా		ల శు
	అంశ		శ
ర బు			
గు	చ	కు కే	

ఓజరాశి	సమరాశి
లగ్నము	చంద్రుడు
నవాంశలగ్నము	చంద్రనవాంశము
రవి	గురువు
కుజనవాంశము	కుజుడు
కారకాంశరాశి	రవినవాంశము
తదధిపతి	లగ్నాధిపతి
గురునవాంశము	తన్నవాంశము

ఇంతవరకు సమముగా నున్నవి.

ఇతర విషయములు :

1. కారకాంశరాశి యందు రాహువు
2. రాహువు లగ్నమును చూచుట
3. గురు వక్రత్వము
4. రవి చంద్రుల నీచక్షేత్ర, నీచాంశస్థితి

   వీని వలన స్త్రీ జననమునకు ప్రాధాన్యత కల్గినది.

Ex. : 2 పురుష జననము Date of birth 24.6.1957



ఓజరాశి	సమరాశి
లగ్నము	అంశలగ్నము
రవి	కుజుడు
రవి నవాంశము	కుజ నవాంశము
గురువు	చంద్ర నవాంశము
గురు నవాంశము	
కారకరాశి	
తదధిపతి	
లగ్నాధిపతి	
తన్నవాంశము	
చంద్రలగ్నము	

ఓజరాశి సంబంధము ఎక్కువగా నుండుట చేతను రవి గురువులు బలముగా నుండుటయే గాక లగ్నాధిపతి ఓజరాశి యందు వర్గోత్తమాంశను పొందుటచేతను అచట రాహువు నిలిచియున్నను (పురుషరాశి యందున్నాడు) చంద్రుడు లగ్నమును చూచుచున్నను (కుజుడు గూడ చూచుచున్నాడు) పురుష జన్మయే అయినది.

కేరళ శాస్త్రప్రకారము స్త్రీ పురుష జననము తెలిసికొనుటకొక పద్ధతి గలదు. అది ఏదనగా సూర్యోదయాది జననకాల ఘటికలను విఘటికలను, విఘటికలుగా మార్చి 225 చే భాగింపగా వచ్చు శేషమును బట్టి ఈ క్రింది విధముగా నిర్ణయించుట.

1	నుండి	15	వరకు	పురుష	జననము
16	నుండి	45	వరకు	స్త్రీ	"
46	నుండి	90	వరకు	పురుష	"
91	నుండి	150	వరకు	స్త్రీ	"
151	నుండి	225	వరకు	పురుష	"

ఇది యొక విధము

మరియొక విధమేమనగా

15×15=225 అందుచేత ఈ 15 భాగములలో మొదట పురుష జన్మతో ప్రారంభము గనుక బేసి సంఖ్యగల భాగములందు పురుష జననమును సమసంఖ్య గల భాగములందు స్త్రీ జననమును గలుగును.

వీనిని పురుష ఖండము, స్త్రీ ఖండము అనియు కొందరు చెప్పుదురు. పైన చూపిన మొదటి ఉదాహరణలో సూర్యోదయాది జననకాల ఘటికలు 23–25 వి. వీనిని విఘటికలుగా మార్చి 225 చే భాగింపగా 45 శేషము వచ్చినది. మొదటి పద్ధతిననుసరించి 16 నుండి 46 వరకు స్త్రీ జననము గనుక సరిపోయినది. రెండవ పద్ధతి ననుసరించి మూడవ ఖండమగును గనుక పురుష జననము కావలసి యుండును. అందుచేత నిది కుదురలేదు.

రెండవ ఉదాహరణలో జననకాల ఘటికలు 20–45 వి. వానిని విఘటికలుగా మార్చి 225 చేత భాగింపగా 120 శేషము. 91 నుండి 150 వరకు స్త్రీ జననము గనుక స్త్రీ కావలసియుండును. రెండవ పద్ధతి ప్రకారము 8 వ ఖండములో పడినది గనుక సరిసంఖ్య యగుట చేత స్త్రీ కావలసియున్నది. కాని పురుషజన్మ కదా! కాబట్టి ఈ పద్ధతి అన్నిటికిని సరిపోదు. అందుచేత అదియే సరియైనదని భావింప రాదు. కాకతాళీయ న్యాయమున కొన్ని జాతకములందు సరిపోవచ్చును. కాని అన్నిటి యందును సరిపోదు, ఇటీవల కొందరు దీనికి ప్రాధాన్యత కల్పించి సరిపోవుటకుగాను కొన్ని నిముషములు జనన కాలమునకు కలుపుటయో లేదా అందుండి తీసివేయుటయో చేయుచున్నారు. అది మంచి పద్ధతి కాదు. శాస్త్రప్రకారము ప్రథమమున వ్రాయబడిన విషయములను తెలిసికొని గ్రహముల బలాబలములు తెలిసికొనినచో సులభముగా స్త్రీ పురుష జననమును గ్రహింపవచ్చును.

కొంచెము క్లిష్టముగానుండు ఉదాహరణములిచ్చి విమర్శించెదను.

Example 3 : స్త్రీ జాతకము   Date of birth 12—3—1942

		శకు (గు)	
ల రకే	రాశి		
బు శు			రా
చ			

కుకే	ల		ర గు శు
	అంశ		
శ			
	చ		బు రా

చక్రము చూడగనే పురుష జాతకమేమోయని తోచును.

ఓజరాశి	సమరాశి
లగ్నము	చంద్రనవాంశము
నవాంశలగ్నము	గురురాశి
రవి	కుజరాశి
రవినవాంశము	కారకాంశరాశి
చంద్రుడు	తదధిపతి
గురునవాంశము	లగ్నాధిపతి
	తన్నవాంశము

రవి లగ్నములో ఉన్నను ఓజరాశిని, ఓజరాశ్యంశను పొందినను సమరాశి సంఖ్య అధికముగా నుండుటయేగాక చంద్రుని నీచాంశ, గురువక్రత్వము, చంద్ర లగ్నాల్ కుజగురువుల అష్టమస్థితి స్త్రీ జన్మకు హేతువైనది.

Ex. 4 : స్త్రీ జననము Date of birth 1—6—1961



కా. రాశి

ఓజరాశి	సమరాశి
లగ్నము	అంశలగ్నము
చంద్రలగ్నము	రవి
తన్నవాంశము	గురువు
రవినవాంశము	తన్నవాంశము
లగ్నాధిపతినవాంశము	కుజుడు
కార – రాశి	తన్నవాంశము
తదధిపతి	లగ్నాధిపతి

ఉభయరాసులును సమాన సంఖ్య గల్గియున్నవి. అయితే కారకాంశరాశిని తదధిపతియగు శుక్రుడు (స్త్రీ గ్రహము) చూచుట శని గురువుల వక్రత్వము, కుజుని నీచక్షేత్రస్థితి, లగ్నమునకు షష్ఠభావమున కుజుడు, వ్యయమున గురువు, కారకాంశరాశికి అష్టమమున రవి నిల్చుట స్త్రీ జన్మకు హేతువైనది.

Ex. 5 : పురుష జాతకము Date of birth 3—7—1938

శ		కే	ర బు కు
(గు)	రాశి		శు
	ల రా		చ

ల ర రా	బు	కు	
	అంశ		
చ శు శ			
గు			కే

ఓజరాశి	సమరాశి
రవి	లగ్నము
గురువు	అంశలగ్నము
తన్నవాంశము	చంద్రలగ్నము
కుజుడు	జన్మనవాంశము
లగ్నాధిపతి	రవినవాంశము
	కుజునవాంశము
	కారకాంశరాశి
	తదధిపతి
	లగ్నాధిపతినవాంశము

సమరాశి సంఖ్య అధికముగా నున్నది గాని మిధున మందున్న బుధునితో పురుష గ్రహములగు రవి కుజులు కలియుట, గురుదృష్టి నొందుట, అంశలగ్నమున రవి నిల్చుట, గురువు స్వనవాంశమును పొంది బలముగా నుండుట, లగ్నాధిపతి యైన కుజునకు పురుషగ్రహ, రాశి, సంబంధము పూర్తిగానుండుట అను హేతువుల వలన సమరాశి లగ్నమైనను అచట రాహువు నిల్చినను, గురువు వక్రియైనను, పురుష జననమే అయినది. పురుషగ్రహముల బలమును, లగ్నాధిపతికి పురుష గ్రహ, పురుష రాసులతోగల సంబంధమును బాగుగా నాలోచించినిర్ణయింపవలెను.

Ex 6 : పురుష జాతకము Date of birth 19- 2--1951

కు శు			ల		గు శ		రా
ర గు రా	రాశి		చ		అంశ		కు శు
బు			కౌ				బు
			(శ)	ర కే ల			చ

ఓజరాశి	సమరాశి
లగ్నము	చంద్రలగ్నము
అంశలగ్నము	చంద్రనవాంశము
రవి	కుజుడు
రవినవాంశము	కుజనవాంశము
గురువు	లగ్నాధిపతి
గురునవాంశము	
కారకాంశరాశి	
తదధిపతినవాంశము	
లగ్నాధిపతినవాంశము	

మరియు లగ్నమును గురుకుజాలు చూచుట పురుష రాశియందు రవి గురు రాహువులు కలిసి లగ్నకోణమున నిలిచియుండుట పురుష జననమునకు స్పష్టమైన హేతువులు కనబడుచున్నవి.

Ex. 7 స్త్రీ జాతకము Date of birth 30--8--1956

		కే	ల చ (శు)	కే	బు		కు శు
(కు)	రాశి				అంశ		
			ర గ				ర శ
	శ రా		బు	చ		ల	గు రా

ఓజరాశి	సమరాశి
లగ్నము	లగ్నాధిపతి
నవాంశలగ్నము	గురునవాంశము
చంద్రుడు	కారకాంశరాశి
చంద్రనవాంశము	తదధిపతి
రవి	
రవినవాంశము	
గురువు	
లగ్నాధిపతినవాంశము	

ఓజరాశి ప్రాబల్యము పురుష జననమును చెప్పుచున్నది. కాని లగ్నమందలి శుక్ర చంద్రులకు పురుష గ్రహదృష్టి లేకపోవుట, లగ్నాధిపతి స్వక్షేత్రమగు కన్యయందు బలముగా నుండుట, స్త్రీ రాశి బుధునకు స్త్రీత్వమునను బలము అనగా లగ్న, చంద్రలగ్న, కారకాంశ రాశి, లగ్నాధి పతులకుగల స్త్రీ సంబంధాధిక్యత వలన స్త్రీ జననమైనది. లగ్నమునకు పురుష గ్రహదృష్టి లేకపోవుట గమనార్హము.

Ex. 8 : స్త్రీ జాతకము Date of birth 19—11—1917

Smt. Indira Gandhi (P. M. of India)

ఓ. కార.రాశి

		(గు)	కే
	రాశి		(శ) ల
చం			కు
శు రా	ర బు		

ల		గు	
చ	అంశ		రా
శ కే			ర కు
		బు శు	

ఓజరాశి	సమరాశి
రవినవాంశము	లగ్నము
చంద్రనవాంశము	నవాంశ లగ్నము
కుజుడు	రవి
కుజనవాంశము	చంద్రలగ్నము

లగ్నాధిపతినవాంశము •	గురువు
	గురునవాంశము
	కారకాంశరాశి
	తదధిపతి
	లగ్నాధిపతి

లగ్నమునకుగాని, అంశలగ్నమునకుగాని, కారకాంశ రాశికిగాని పురుష గ్రహ సంబంధము లేకపోవుట గమనార్హము. మరియు గురుశనులు వక్రత్వము **గూడ** స్త్రీ జన్మకే దోహదము చేయును.

Ex. 9 : పురుష జాతకము Date of birth 10-8-1946

		రా	
ల	రాశి		ర శ బు
చ	కే		గు కు శు

ఉ

కా.రాశి

కు శు			
ర కే	అంశ		
			రా
చ	ల	బు	గు శ

ఓజరాశి	సమరాశి
లగ్నము	నవాంశలగ్నము
రవినవాంశము	రవి
చంద్రలగ్నము	గురువు
చంద్రనవాంశము	గురునవాంశము
	కుజుడు
	కుజనవాంశము
	లగ్నాధిపతి
	తన్నవాంశము
	కారకాంశరాశి
	తదధిపతి

సప్తరాశి సంఖ్య అధికముగానున్నది కాని కారకాంశరాశియందు గురుకుజాలు నిల్చుటయేగాక అందు గురుడు వర్గోత్తమాంశ బలమును పొందియున్నాడు. లగ్నాధిపతి కారకాంశరాశ్యధిపతి రవిలో చేరినారు. కుజుడు చంద్రుని చూచుచున్నాడు, జన్మలగ్న, చంద్రలగ్న కారకాంశరాశుల అధిపతులకు ఆ రాసులకుగల పురుష గ్రహ ప్రాబల్యమును బట్టియు, ఆ గ్రహముల బలమును బట్టియు, స్త్రీ పురుష జననములలో దేనికి ఎక్కువ ప్రాధాన్యత నీయవలెనో తెలిసికొనవలెను.

ఇట్లు విమర్శనాత్మకముగా పరిశీలించి స్త్రీ పురుష జననము నెరుంగవలయును

4. బాలారిష్టములు — తద్భంగములు

ఏ యోగమునకైనను ఆయుర్దాయము ముఖ్యము. ముందు బాలారిష్టములు తొలగిన కదా ఆయుర్దాయము గలుగుట, ఏ జాతకము దోషము ఉండినను చిన్న పిల్లలయందు బాగుగా పనిచేయును. ఆయుష్యోగనే బాలారిష్టములు దాటిన తరువాత యోగ విశేషములనుగూర్చి ఆలోచింపవలెనని కొందరు చెప్పుదురు. ఈ అరిష్టములు 12 సం॥ వరకు పనిచేయునని తరువాత అవి పని చేయవని తెలుపుట పరిపాటియైనది.

ఆకారణమున వానిని గురించి ఇచ్చట వ్రాయబడుచున్నది.

1. చంద్రాష్టమము, కుజసప్తమము, రాహుర్నవమము, శనిజన్మము' గురు స్తృతీయము, రవి పంచమము, భృగుషట్కము, బుధ చతుర్థము. కేతు వ్యయము అనునవి సద్యోమరణమునకు కారణములగు అరిష్టములని ముఖ్యముగా చెప్పుదురు. వీనిలో ఏవి తప్పినను బుధ చతుర్థము, భృగుషట్కము తప్పదని కొందరి నమ్మకము. కాని అవియును తప్పుటకు కారణములు గలవు. అయితే వారి దశాంతర్దశల కాలములో ఆ దోషబలమును చూపును.

ఈ చెప్పిన వానిలో 1, 2, 3 దోషములున్నప్పుడు దోషమునకు బలమెక్కువగాని అంతకంటె ఎక్కువగాని ఉన్నప్పుడు ఆ దోషముతగ్గి ఆయుర్దాయము గల్గును ఇంతేగాక ఇతర సుయోగములుగూడ కొన్ని యున్నచో ఆ దోషము విపరీత రాజ యోగముగా మారి జాతకునికి అత్యున్నత స్థితిని గలిగించును. పైన చెప్పిన వానినేగాక ఈ క్రింద చెప్పబోవు వానిని గూడ బాలారిష్టములుగా గ్రహించి వాని బలమును గుర్తించి తెలిసికొనవలెను.

2. పాపులగు శని, కుజ, రవి, రాహువులు కేంద్ర త్రికోణములందును శుభులగు గురు, శుక్ర, బుధ, చంద్రులు 3, 6, 12 స్థానములందును, నిల్చుట బాలారిష్టము.

3. శని, కుజ, రవులు సప్తమమున ఉండగా చంద్రుడు లగ్నమందుండగా శుభులు కేంద్రములందు నిలుపకుండుట.

4. 4, 7, 8 స్థానములందున్న రవికి పాపార్గళము పట్టుట.

5. ఒక కేంద్రమున చంద్రుడుండి తక్కిన మూడు కేంద్రములందు సహజ పాపులు నిల్చుట.

6. సప్తమమున కుజుడు, పంచమమున రవి, నవమమున శని నిల్చిన సద్యో మరణము.

7. ద్వితీయ సప్తమ వ్యయములందు పాపులు శుభులు కలిసి ఎక్కువ సంఖ్యలో ఉన్నచో బాలారిష్టము.

8. జనన కాలమునకు లగ్నాధిపతి దశగాని, ద్వితీయ సప్తమ వ్యయము లందున్న గ్రహదశగాని వచ్చుట.

9. గురువులగ్నమునుగాని చంద్రునిగాని చూడకుండగా ఇంతవరకు చెప్పిన బాలారిష్ట గ్రహముల దశ జనన కాలమునకు వచ్చుట.

10. షష్టాష్టకము పట్టిన పాపగ్రహముల దశలు జనన కాలమునకు దశాంతర్దశలుగా వచ్చుట.

వీనికి కొన్ని ఉదాహరణము చూపబడుచున్నవి.

Ex. 1 : Date of birth 8—2—1943
Date of death 9—2—1943 } పుట్టిన మరునాడే మరణము

చం		ల (శ)	గు
శు కే	రాశి		
ర బు			రా
కు			

	శ రా	గు	
శు	అంశ		
బు			ల రకు
		కే	చ

శని జన్మము, శని స్వ..., నీచాంశ, జనన కాలమునకు శని దశలో శుక్రాంతరము అనగా లగ్నాధిపతి భుక్తి. శనిలో శుక్రాంతరము, శుక్రదశలో శన్యంతరము ఏదో యొక దానిలో ... మూలము మరియు ఆ శని, శుక్రుల పరివర్తనము సప్తమ వ్యయాధిపతియైన కుజునికి అష్టమస్థితి. అందువలన సద్యో మరణమునకు కారణమేర్పడినది.

Ex. 2 : Date of birth 27—2—1939 Died in 3rd month.

శ	కే	చ		రా	గు బు		
ర బు గు	రాశి			ర కు	అంశ		
				ల శ శు			చ
శు	కు	ల రా					కే

చంద్రాష్టమము, శని పంచమము. జనన కాలమునకు ద్వితీయ సప్తమాధిపతి ద్వితీయస్థితిగల కుజ మహాదశలో రాహ్వంతరము రాహువులగ్నములో దశానాధునికి వ్యయమందున్నాడు.

Ex. 3 : Date of birth 7—2—1940 Date of death 26—7—1940

గు శు	కు శ కే				కు శ కే	చం	
బు	రాశి		లి		అంశ		శు
ర చ							ర
		రా			గు ల	బు రా	

లగ్నమునకు చతుర్థ, సప్తమ, దశమ మందు 6గురు పాపులు నిల్చుట. లగ్నాధిపతి అస్తంగతుడై సప్తమమందుండుట [illegible] కారకునకు ఆ లగ్నాధిపతి దశలో గురు భుక్తి వచ్చినది. అది [illegible] వరకు ఉండినది. తరువాత శని భుక్తి శని సప్తమాష్టమాధిపతి, కారకునకు [illegible] కేంద్రమున ఇద్దరు పాపులతో గూడియున్నాడు. చంద్రుని చూచుచున్నాడు [illegible]లో వర్గోత్తమాంశను పొంది యున్నాడు. అందువలన శనిభుక్తిలో [illegible] గలిగినది.

Ex. 4 : Date of birth 25—7—'28 Died in 1934

ల	కు గు	రా				రా	
	రాశి				అంశ		
							గు
	శ కే	చ		కు	ల శు కే		ర

బుధ చతుర్థము, రవి పంచమము. చంద్రాష్టమము, భాగ్యమున శని కేతువులు లగ్నమునకు ద్వితీయ మందున్న లగ్నాధిపతి దశ దశానాధునికి అష్టమ మందును. చంద్ర లగ్నమునకు ద్వితీయ మందున్న కేతుభుక్తిలో మరణము. కేతువు వర్గోత్తమాంశను పొందుట, నవాంశ లగ్నమునందుండుట గమనార్హము గురువు చంద్రుని చూచుటచేతను శని స్వనవాంశను పొందుటచేతను 6 సం॥ జీవించినాడు.

Ex. 5 : Date of birth 18—4—1935 Death 13—6—1945

బు	ర	శు		బు శు		ర	కు
శ	రాశి		కే	రా	అంశ		ల గు
రా				శ			కే
	ల గు	చ	కు			చ	

అష్టమాధిపతికి నీచ, నీచనవాంశ (వర్గో త్తమాంశము) బలమైన పాపార్గళము లగ్నాధిపతికి శత్రు క్షేత్ర స్థితి, శత్రునవాంశ, శత్రు వీక్షణము. రవి, చంద్రులు లగ్నాత్ షష్ఠ వ్యయము లందుండుట అష్టమాధిపతికి కారకునికి ద్విర్ద్వా దశత్వము. గురు లగ్నస్థితి లగ్నాధిపతిపై ఆచ్ఛాదన జనన కాలమునకు వచ్చిన కుజ దశను దాటించినవి. కాని తరువాత వచ్చిన రాహుదశలో రాహువునకు ద్వితీయమందును లగ్నమునకు చతుర్థ కేంద్రమునను ఉన్న శన్యంతరము మారకము గావించినది. గురు బలము 1[illegible] సం॥ ఆయువు నిచ్చినది.

Ex. 6 . Date of birth 4—9—1940 Death 2—7—1952

కే	ల శగు		
	రాశి		శు
			రకు బు
			రా చ

కు	చ		
	అంశ		బు రా
ర కే			ల
శు		గు శ	

రవి పంచమము, కేతువ్యయము, శని జన్మము (నీచ), షష్ఠాధిపతి బలము జనన కాలమునకు రవి దశా శేషం 1సం॥ 6నె॥ 2రో॥ చంద్రదశ 10సం॥ — 5-3-'52 వరకు. గురువు లగ్నమందుండుట చతుర్థ కేంద్రమున శుక్రుడుండుట గురు శుక్రుల బలము వివాహ యోగ్యతను కలిగించుట అను హేతువులు 12సం॥ లోపుననే వివాహము చేయించి 12సం॥ నిండకముందే మారకము కలిగించినవి. చంద్ర వ్యయస్థితియు షష్ఠాధిపతి సంబంధమునుగల కుజుని దశ (లగ్నాష్టమాధిపతి దశ) వచ్చుటతోడనే కుజాంతరములోనే మారకము గల్గినది.

Ex. 7 : Sri Kasinadhuni Nageswararao

చ బు	ర	శు	
గు కే	రాశి		కు
			రా
ల	శ		

గురు స్తృతీయము, బుధ చతుర్థము, రవి పంచమము, భృగుషష్ఠము రాహుర్నవమము. 5బాలారిష్టములు పట్టుట చేత రిష్ట భంగము గలుగుటయేగాక ఉన్నత స్థితికి పోగల జాతకప్రసిద్ధి గొప్ప దాతయని అనిపించుకొనుటయేగాక సంఘసేవ, భాషాసేవ చేసి రాజకీయములలో పాల్గొని చరిత్ర ప్రసిద్ధి కాంచినాడు. ఇట్టివి విపరీత రాజయోగములుగా పరిగణింపబడును. వీనిని గురించి 'ప్రస్తుత రాచకీయము' అను ప్రకరణములో వివరించెదను.

5. రిష్ట భంగములు.

1. గురువు దశమమున శుక్రుడు లగ్నమున ఉండి వారికి రవి సంబంధము లేకుండిన ఎన్ని అరిష్టములున్నను అవియన్నియు తొలగి పోవును,

2. లగ్నాధిపతి బలవంతుడై లగ్నమునగాని, కేంద్రములందుగాని ఉండుట.

3. చంద్రుడు పూర్ణచంద్రుడై శుభగ్రహ క్షేత్రములందు దుస్థానములందుగాక ఇతర స్థానములందుండగా ఆ చంద్రుని బలముగల గురువు చూచినచో అరిష్ట భంగము గలిగి ఆయుర్దాయము కలుగును.

4. ఆ చంద్రుడు గురుక్షేత్రములందుండి గురువుచే చూడబడిన సంపూర్ణ ఆయుర్దాయము కల్గును.

5. గురు బుధ శుక్రులలో నొకడు అస్తంగతుడై కేంద్రమునందుండగా తక్కిన వారికి పాప సంబంధము లేకపోవుట.

6. శుభగ్రహములు శుభక్షేత్రములందు శుభ నవాంశలందుండుట

7. రవి మూడు, పదకొండు స్థానములందు బలవంతుడై యుండగా కేంద్రమందు గురువున్న అరిష్ట భంగము గలుగును.

8. చంద్రుడెచ్చటనున్నను గురు బుధ శుక్రులలో నెవరైన బలవంతుడై ఆ చంద్రుని చూచుచుండిన రిష్ట భంగము గల్గును.

9. కన్యాలగ్నమై అచ్చట బుధుడు బలము గలిగి యుండగా గురువు కేంద్రమునందున్న రిష్ట భంగము.

10. పాపులు 3, 6, 11 స్థానములందును, శుభులు 1, 4, 5, 9, 10 స్థానములందున్న అరిష్టములు నశించును.

11. చంద్రుడు శుభార్గళము పొందినను అరిష్ట భంగమే.

12. శుభ పాప యోగములు సమముగా ఉన్నపుడు పాపత్వమునకే బలము గల్గును.

కొన్ని ఉదాహరణము తీయబడుచున్నవి.

Ex. 1 : Date of birth 28—12—1960

చం			కు
కే	రాశి		ల
			రా
గు శ శు	ర	బు	

కే		బు	కు
	అంశ		
			గు
చ		ర శ శు	ల రా

బుధ చతుర్థము, రవి పంచమము, భృగుషట్కము లగ్నమునకు పాపార్గళము జనన కాలమునకు బుధ దశ వచ్చినను శుభ గ్రహములగు గురు బుధ శుక్ర చంద్రులు శుభక్షేత్రములందుండుటవలనను ఆయుష్కారకుడగు శని ఉచ్చాంశనొంది బలముగా నుండుటచేతను అష్టమ స్థానముపై తదధిపతియగు శని దృష్టియు గురుని ఆచ్ఛాదనయు ఉండుటచేతను రిష్ట భంగము కలిగి ఆయుర్యోగము పట్టినది.

Ex. 2 : Date of birth 16—2—1905 Death in 1975

శు	గు		చ
ర శ కే	రాశి		
బు			రా
		కు ల	

కే	కు	చ గు	బు
	అంశ		
ల శు			
	ర	శ	రా

బుధ చతుర్థము. రవి పంచమము, భృగుషట్కమము జనన కాలమునకు గురుదశ వచ్చినను, లగ్నముపై గురు దృష్టి చంద్రునిపై ఆచ్ఛాదన, షష్ఠమందున్నను, లగ్నాధిపతి ఉచ్చస్థితి కారకుడైన శని బలము, శనికి శుభార్గళత్వము అష్టమమునకు శుభార్గళము అరిష్ట భంగ మొసరించి సంపూర్ణాయుర్యోగము నిచ్చినది 70 సం॥ జీవించినాడు.

Ex. 3 : Date of birth 2—3—1950

రా			
ర	రాశి		చం
గు బు శు			శ
		ల	కు కే

ర	శు	ల కే	కు
చం	అంశ		
			గు బు
		శ రా	

బుధ చతుర్థము, రవి పంచమము, కేతు వ్యయము జనన కాలమునకు బుధ దశ వచ్చినను, శుభగ్రహములన్నియు పాప సంబంధము లేకుండ కేంద్రము లందుండుటచేతను, గురు బుధ శుక్రులు చంద్రుని చూచుటచేతను, కారకుడైన శని లాభగతుడగుటచేతను, అష్టమాధిపతికి శుభ సంబంధము గలుగుటచేతను, అష్టమ భావమును గురువు చూచుటచేతను రిష్ట భంగము కలిగినది. మంచి ఆయుర్దాయ యోగము పట్టినది.

Ex. 4 : Date of birth 14—11—1955

		కే	ల
	రాశి		
			గు
	చ శ శు రా	ర బు	కు

		గు	ర
ల బు రా	అంశ		చ శ
			కే
శు			కు

గురుస్తృతీయము, రవి పంచమము, భృగుషట్కము, కేతు వ్యయము జనన కాలమునకు గురు దశ వచ్చినను, ఆత్మకారకుడు. తను కారకుడునగు రవి నీచ నొందినను, జన్మలగ్నము, కారకాంశ రాశి ఒకటికాగా దానిని, తదధిపతిని కారకుని గురువు ఆచ్ఛాదించుటచేతను, అష్టమాధిపతియు, ఆయుష్కారకుడును నగు శని ఆ భావమును చూచుటచేతను, చంద్ర సమాగమము కలిగియుండుటచేతను చంద్రుడు స్వనవాంశచే బలము కలిగియుండుటచేతను, లగ్నాధిపతి మిత్రక్షేత్రము, మిత్ర నవాంశను పొంది మిత్రునితో చేరి పంచమ కోణమందుండుటచేతను రిష్ట భంగము కలిగినది.

6. అల్పాయుర్దాయము

ఏ జాతకమునకైనను అష్టమము ఆయుస్థానము. తృతీయము ఆయురాలయము. శని ఆయుఃకారకుడు.

లగ్నము, లగ్నాధిపతి, తృతీయాధిపతి, అష్టమాధిపతి, దశమాధిపతి అనువాని యొక్కయు గురువు యొక్కయు బలమును లగ్న తృతీయ అష్టమ దశమ భావములయొక్క బలమును చూచి ఆయువు నిర్ణయింపవలెను. 2. 7, 12 భావము లందున్న గ్రహములు పూర్తి మారక లక్షణము గలవి యగును. ఏకాధి పత్యము గల రవి చంద్రులీస్థానములందున్న ముఖ్యముగా మారకులగుదురు. తరువాత అష్టమాధిపతియు ఆ స్థానమునందున్న గ్రహమును మారకత్వ దోషమునధికముగా కలిగియుండును. శని ఆయుష్కారకుడైనను మారక లక్షణములు గలిగిన యెడల ముందుగా తానే మారకుడగును. 3, 8 భావములందున్న శని ఆయుర్దాయము నిచ్చును. అచ్చట మూల త్రికోణ స్వోచ్చలనొంది యున్నచో సంపూర్ణాయువు నిచ్చును. యోగ విషయములో ఎట్లున్నను నీచ గ్రహము ఆయుర్విషయములో దోషయుక్తుడగును. మారక లక్షణములుగల నీచగ్రహ దశ వచ్చినపుడు పలు విధములైన వ్యాధులతో బాధలను భవింపజేయును. 50 సంవత్సరములు దాటిన తరువాత శని దశ వచ్చినచో ఆ దశ యందు అనేక విధములైన వ్యాధులకు, బాధలకు జాతకుడు గురియగును. పైన చెప్పిన భావముల యొక్కయు భావాధి పతులయొక్కయు బలమును శుభత్వమును బట్టి ఆయుర్దాయము నిర్ణయింపవలెను. వానిని బట్టియే అల్ప, మధ్య, పూర్ణాయుర్యోగములు గలుగును. వివాహము, సంతానము మున్నగు యోగములు బలముగానున్నపుడు వాని కొరకు ఆయువు పెరుగును. రిష్ట భంగములవలన బాలారిష్టములు తొలగినవారికి ఆయా బాలారిష్ట గ్రహ దశలు వచ్చునపుడు మారకము చేయుట తటస్థించును.

12 సం॥ వరకు బాలారిష్టములుండుననియు, అప్పటి నుండి 32 సం॥ వరకు అల్పాయువనియు, అప్పటి నుండి 50 సం॥ వరకు మధ్యాయుర్దాయమనియు ఆపైన పూర్ణాయుర్దాయమనియు కొందరు చెప్పుదురు.–

1. లగ్నాధిపతి, రవి, గురువు, చంద్రుడు, తృతీయ, అష్టమ రాజ్యాధిపతులలో ఇరువురుగాని అంతకంటె ఎక్కువగాని నీచక్షేత్ర, నీచాంశలను పొందుట దుస్థాన గతులగుట అల్పాయుర్దాయమునకు హేతువు.

2. లగ్నము, చంద్రుడు, తృతీయ, చతుర్థ దశమ భావములకుగాని, శనికిగాని పాపార్గళము గలుగుట.

3. పైన 1. లో చెప్పబడిన భావాధిపతులకు శనికి పాపార్గళము గలుగుట.

4. పై భావములందు నీచగ్రహములు నిల్చుట.

5. పైన చెప్పబడిన యోగములున్నను శని గురువుల బలమును, లగ్న, లగ్నాధిపతి, చంద్ర శనులపై గల గురు ప్రభావమును పరిగణించి ఆయుర్నిర్ణయము చేయవలయును.

Ex. 1 : Date of birth 1—5—1937 Death 13—9—1966

శ (శు)	ర	బు కే	
ల	రాశి		
గు			
చ	కు రా		

శు	ల		
గు రా	అంశ		
బు			కే
చ		కు	ర శ

బుధ చతుర్థము, ద్వితీయ వ్యయాధిపతుల పరివర్తనము, లగ్నమునకు కుజ దృష్టి, కేంద్రమున శుభులు నిలువకుండుట అష్టమాధిపతియగు బుధుని కుజ రాహు, గురు, శనులు చూచుట అనువాని వలన ఆయుర్దాయమునకు బలము లేదు. అయితే కళత్ర కారకుని యొక్కయు, కళత్ర స్థానాధిపతి యొక్కయు బలాధిక్యత

వివాహ యోగ్యతను సూచించుచున్నది. అందుచేత వివాహము అగు వరకు జీవితము సాగవలసి యున్నది దారాయాధాధి పత్యము ద్వితీయ లాభాధి పత్యము వ్యయ స్థితిగల గురువు, స్వక్షేత్ర శయ్యా సుఖమును కలిగింప వలసియున్నది. అందువలన రాహు దశలో గురుభుక్తిలో వివాహము, శనిభుక్తిలో మరణము. శనికి పట్టిన మారక లక్షణములు స్పష్టముగా నున్నవి.

Ex. 2 : Date of birth 14—8—'46 Death 19—11—'68

		రా	
చ	రాశి		ర బు శ
			ల
	కే		గు శుకు

ర	కు శు		
కే	అంశ		
చ			రా
	ల	శ బు	గు

ఏడు గ్రహములును మూడు మారక స్థానములలో నున్నవి. సద్యో మరణము కావలసినది. కాని కారకుని ఉచ్చాంశము, అష్టమాధిపతి వర్గోత్తమాంశ బలము కొంత కాలము అపినది. గురు దశలో శుక్ర భుక్తిలో మారకము. గురువు కర్మాధిపతితోను, ధర్మాధిపతితోడను కలిసియుండి కర్మస్థానమును చూచు చున్నారు గనుక ఉపనయనము వరకు జీవించి యుండవలసి యున్నది, శుక్రాంతర ములోనే ఉపనయనము

Ex. 3 : Date of birth 29—8—1926 Death 30—8—1952

	ల కు	చ	రా
	రాశి		బు శు
గు			ర
కే		శ	

బు	ల రా		శ
	అంశ		ర
చ శు			
		కే	కు గు

బుధ చతుర్థము, రవి పంచమము లగ్నములో లగ్నాధిపతి యున్నను శని దృష్టి కలిగినది. తృతీయాధిపతి నీచ, పాపార్గళము. చతుర్థాధిపతికి అష్టమ భావమునకు పాపార్గళము. జనన కాలమునకు రవి దశ. రవి చంద్ర కుజులు బలము గలిగి యుండుటచేతను శని సప్తమ మందున్నను, ఉచ్చయందుండుటచేతను పంచమ భావము యొక్క బలము, గురు పంచమ స్థాన బలము, గురువు చంద్రుని చూచుట అనునది సంతాన యోగమునకు బలము గనుక వివాహము, సంతాన ప్రాప్తి కలుగు వరకు జీవించి యుండవలెను. అందుచేత ద్వితీయ సంతానము కలిగిన వెంటనే, 5వ నాడే మారకము: ద్వితీయమున చంద్రుడు బలముగా నుండుటచేతను, జలరాశ్యంశను పొందుటచేత శని గూడ బలము గలిగి యుండుట చేతను బలవన్మరణము. ప్రవాహములో కొట్టుకొని పోయెను. రాహు దశలో శన్యంతరము, శనికి పట్టిన మారక లక్షణములు స్పష్టముగా కనపడుచున్నవి,

7. మధ్యమాయుర్యోగము

Ex. 4 : Date of birth 3—5—1898 Death Oct 1948

కు	ర బు ల	శు	కే
	రాశి		
రా	శ		గు చ

గు చ శు			కే
	అంశ		
శ రా		ర కు	బు

లగ్నమున ఉచ్చ రవి యున్నను. నీచాంశ పొంది యున్నాడు. లగ్నమున బుధస్థితి తప్ప కేంద్ర కోణములందుగాని, ఉపచయములందుగాని శుభులు నిలువలేదు. అష్టమాధిపతి వ్యయమందున్నాడు. లగ్నాధిపతియు కుజుడే యగుట గమనార్హము. ఈ కారణములవలన ఆయుర్యోగము బలముగాలేదు. అష్టమాధిపతిపై గురు చంద్రుల దృష్టి బుధుని ఉచ్చాంశ, అష్టమ శని, శుభగ్రహముల శుభక్షేత్ర, శుభనవాంశ స్థితి కొంత ఆయుర్దాయమును కలిగించుటచేత 50 సం॥ జీవించినాడు. గురు దశలో కుజాంతరములో మారకము.

. సంపూర్ణాయుర్యోగము

Ex. 5 : Date of birth . Death :

ర			గు
శ బు శు	రాశి		రా
చ కే			
ల కు			

చ			కు బు శ
ర కే	అంశ		ల
గు శు			రా

లగ్నాధిపతి లగ్నమును, అష్టమాధిపతి అష్టమమును చూచుట, దశమాధిపతి స్వనవాంశ బలము కలిగి యుండుట తృతీయాధిపతియు, ఆయుష్కారకుడునునగు ని మూల త్రికోణమున రెండు శుభగ్రహములతో కలిసి బింబార్గళము నొంది బలముగా నుండుట, గురువు లగ్నమును శనిని చూచుట అను హేతువులు ఆయుర్దాయమునకు మంచిబలము కలిగించుచున్నవి. సజీవుడు బుధదశ ప్రవేశింపగనే కేతు విదశయందుగాని, శుక్ర విదశయందుగాని మారకము జరుగును.

Ex. 6 : 80 సం॥లు జీవించినాడు

ల చం			
ర రా	రాశి		గు
బు శు			కే
కు		శ	

			శ
ల	అంశ		కే
శు రా			బు
కు	ర చ	గు	

అష్టమశని, లగ్న చంద్రులపై ఉచ్చగురు దృష్టి అష్టమాధిపతికి వర్గోత్తమాంశము' శుభగ్రహములకు పాపసంబంధము లేకుండుటయే గాక గురువు తక్కిన మూడు శుభగ్రహములను చూచుట కారకుని ఉచ్చత్వము, లగ్నదశమాధిపతి

ఉచ్ఛత్వము సంపూర్ణా యుర్యోగము కలిగించినది. చంద్ర లగ్నము, జన్మలగ్నము ఒకటియై తదధిపతియగు గురు దృష్టిని పొందుట ఆయువునకు అధికమైన బలము కలిగినది.

అందువలననే 80 సం॥లు జీవించినాడు.

ఉపపద ద్వితీయమున ఉచ్ఛగ్రహ ముండుటచేత సప్తమమునకు తదధిపతికి కారకునికి పాపార్గళము పట్టుటచేత ద్వికళత్ర యోగము కలిగినది.

Ex. 7 : 72 సం॥లు జీనించినాడు

	కు	కే	
లర చశు	రాశి		
	రా	గు	శ

అష్టను శని గురుల, లగ్న చంద్రులను చూచుట దశమాధిపతి స్వక్షేత్రము నందుండి స్వస్థానమగు దశమమును చూచుట అనునవి పూర్ణాయుర్యోగమునకు హేతువులు.

Ex. 8 : Date of birth 19—8—1899 సజీవుడు

		ల	కే
	రాశి		బు శు
చం			ర
రా	శ	గు	కు

గురు, బుధ, చంద్ర, శుక్రులు పాపులతో చేరకుండుట గ్రహమాలికా యోగము, చంద్రలగ్నాత్ కేంద్రములందు శేక్కిన శుభ గ్రహములు నిల్చుట ఆయుస్థానముపై గురుని ఆచ్ఛాదన, ఆయుర్దాయము కలిగించినవి. అయితే గురువు నకు బుధ శుక్రులకు కలిగిన పాపార్గళము, జీవితములోని కష్టములను సూచించును. అంధత్వము కొద్ది వయస్సు నందే ఏర్పడినది.

వివాహ ప్రకరణము

1. కుజ దోషము

లగ్న ద్వితీయ చతుర్థ సప్తమ అష్టమ వ్యయములలో కుజుడెచ్చట నున్నను స్త్రీ పురుష జాతకములకు ఉభయులకును కుజదోషమే యగును. అయితే ఆ భావములను కుజునికి స్ఫుటముచేసి ఏ భావమున నున్నది తెలిసికొనవలెను. రాశి చక్రమున పైన చెప్పిన భావములందున్నట్లు కనపడినను స్ఫుటము చేసనచో కుజుడు ఆ భావములకు వెనుకముందు కావచ్చును మరియు సంధిగతుడు కావచ్చును. అందువలన కుజ దోషము చెప్పరాదు. కుజుడు జన్మ లగ్నము నుండియేగాక చంద్ర లగ్నము నుండియు శుక్ర లగ్నము నుండియు పై విధముగా నుండిన కుజ దోషమే. శుక్రుడు బలముగా నున్నపుడు కుజదోషము తగ్గును. ఇది పురుష జాతకముసంగతి. స్త్రీ జాతకములో కుజుడు శుక్రుని కంటె కొంచెము బలవంతుడుగా నున్నను దోషము స్వల్పమే. అయితే ఎక్కువ బలవంతుడుగా నుండరాదు. అట్లుండిన చిన్నతనము నందే కామోద్రేకమును గలిగించును.

కటక సింహలగ్న జాతకులకు కుజ దోషము లేదని చెప్పుదురు, గాని ఆ లగ్నములకు గూడ కుజదోషము గలదు కుజుని బలా బలములను బట్టి నిర్ణయింప వలెను.

2. అపవాదములు

1. మిధున కన్యాలగ్న జాతకులకు ద్వితీయ కుజ దోషము లేదు
2. వృషభతులా జాతకులకు వ్యయ కుజ దోషము లేదు
3. మేషవృశ్చిక జాతకులకు చతుర్థ కుజ దోషము లేదు
4. కటక మకరలగ్న జాతకులకు సప్తమ కుజ దోషము లేదు

5. ధనుర్మీనములకు అష్టమ కుజ దోషము లేదు

6. సింహ కుంభ లగ్న జాతకులకు అసలు కుజ దోషమే లేదు.

7. కుజ చంద్రులు కలిసి యున్నపుడును } ఈ కుజ దోషము
8. కుజ గురువులు కలిసి యున్నపుడును } లెక్కించవదగినది కాదు.

9. కుజునిపై శనిప్రభావము అధికముగా ఉన్నప్పుడు గూడ దోషము స్వల్పము

10. కుజ చంద్రులు, కుజ గురువులు, కుజ శనులు కలిసి యున్నపుడే గాక సమసప్తకములో ఉన్నప్పుడు గూడ ఈ దోషము అత్యల్పమగును

ముఖ్యముగా పురుషులకు 2, 7 స్థానములును, స్త్రీలకు 4, 12 స్థానములును, అష్టమ స్థానము ఉభయులకును దోషముగా పరిగణింపవలెను.

కుజుడు 2, 4, 7, 8, 12 స్థానములందుండి గురునితో కలిసి గాని గురు దృష్టిని పొందిగాని ఉన్నచో ఆ కుజ దోషము పోవునని కొందరి మతము. అయితే గురువు బలవంతుడుగా నుండవలెను.

పైన తెలిపిన అపవాదములకు కారణములేమై యుండునో తెలిసికొందము

1. మిధున కన్యలు బుధ క్షేత్రములు. కుజ బుధులు సహజ శత్రువులు ఆ లగ్న జాతకులకు బుధుడు బలవంతుడుగా ఉన్నపుడు కుజుడు ఎక్కువ అపకారము చేయలేడు గనుక అట్లు చెప్పిరి. కాని బుధుడు బలహీనుడై కుజుడు బలవంతుడై యున్నప్పుడు దోషము తప్పదు.

ఉదా : మిధున లగ్నమునకు కుజుడు ద్వితీయమున నీచుడు. చతుర్థమున శత్రుక్షేత్ర గతుడు. సప్తమమున గురుక్షేత్ర గతుడు వ్యయమున సమక్షేత్ర గతుడు నగుటచేత బుధుడు బలవంతుడుగా నున్నపుడు కుజుడు అపకారము చేయ లేడు కాని అష్టమమున ఉన్నపుడు ఉచ్ఛుడై బలవంతుడై యుండును గనుక దోషయుక్తుడగును ఉచ్ఛ కుజుడు అపకారము చేయడని కొందరి మతము. కాని ఈ లగ్నమునకు కుజుడు షష్ఠ లాభాధిపతి యగుట చేత పాపత్వమునకే బలము గల్గుచున్నది.

2. వృషభతులా లగ్నములు, శుక్రక్షేత్రములు, కుజశుక్రులు సములు. శుక్రుడు పురుషులకు కళత్ర కారకుడు, కుజుడు స్త్రీలకు భర్తృకారకుడు. అందుచేత

శుక్రుడు బలవంతుడై యున్నవాడును, అస్తంగతుడును, అన్యగ్రహ సహితుడును మిధున రాశి గతుడైనను కాక శుభస్థానాధిపతియై శుభస్థానము లందున్నపుడు కుజుడు అపకారము చేయలేడు. అందువలన కుజ దోషము లేదని చెప్పబడినది.

వృషభ లగ్నమునకు, సప్తమ వ్యయస్థానములు కుజునికి స్వక్షేత్రములు గనుకను, తులాలగ్నమునకు ద్వితీయ సప్తమములు స్వక్షేత్రములు గనుకను కుజుడు బలము గలిగియుండుట చేత దోషము లేదని అపకారము చేయలేడని కొందరి మతము. వ్యయస్థానము శత్రు క్షేత్రముగనుక బలహీనుడై అపకారము చేయలేడు.

3. మేషవృశ్చికములు, కుజక్షేత్రములు, మేష చతుర్థము కుజునికి నీచ. వృశ్చిక చతుర్థము కుంభము. అది శనికి బలమైన స్థానము. అందువలన శని బలము వలన కుజుడు అపకారము చేయలేడు,

4. కర్కాటక లగ్నమునకు సప్తమ స్థానము మకరము. అది కుజునికి ఉచ్చ. అదియునుంగాక ఆ లగ్నమునకు కేంద్రకోణాధి పత్యములు పట్టిన కుజుడు పూర్ణయోగకారకుడగుట చేత అపకారము చేయడని తలచి సప్తమ కుజ దోషము ఆ లగ్నమునకు లేదని చెప్పిరి. అసలు కర్కాటక లగ్నమునకు కుజ దోషము లేదని చెప్పుటకుగూడ నిదియే కారణము. కాని ఇది కుజ దోషమేనని అనేక జాతకములు పరిశీలించిన మీదట స్పష్టపడుచున్నది. సీతాదేవి అగ్నిప్రవేశము చేయుటకు శ్రీరాముని జాతకము కర్కాటకమై మకరమున ఉచ్చ కుజుడుండుటయే కారణము. లగ్నమున ఉచ్చగురువు ఉండుట చేతను ఆమె లక్ష్మీదేవి అవతారమగుట చేతను స్మృతి చెందలేదు. కాని ఆ దోషము వలననే ఎడబాటును, శ్రీరాముని కంటె ముందుగా దేహము చాలించుటయు జరిగినది. లగ్నమునకు ఎంత శుభత్వము కలిగినను కుజదోషము వలన శ్రీరామచంద్రునకు చివరకు నిర్ధారత్వము తప్పలేదు.

చంద్ర కుజులు కలిసిన చంద్ర మంగళ యోగము గలుగును. ఇది శుభము, దోషహరము. ఆ కారణమువలన గూడ చంద్రక్షేత్రమైన కర్కాటక లగ్నమునకు సప్తమ కుజదోషము లేదని భావించియుందురు.

మకర లగ్నమునకు సప్తమస్థానము కుజునికి నీచ. కనుక బలహీనుడగును. అందుచేత అపకారము చేయుటకు శక్తిలేని వాడగును. అందువలన మకర లగ్నమునకు సప్తమ కుజ దోషము లేదని చెప్పిరి.

5. ధనుర్మీనములకు గురువు అధిపతి, గురువు శుభగ్రహమై కుజ దోషమును హరించుటకు సమర్థుడు. ధనువునకు అష్టమము కర్కాటకము. అది

కుజునకు నీచ. మీనమునకు అష్టమము తుల. ఇది శుక్రక్షేత్రము. శుక్రుడు వివాహ కారకుడు. ఈ కారణముల చేత ఈ రాసుల వారికి అష్టమ కుజ దోషము లేదనిచెప్పిరి. కాని అష్టమ కుజ దోషము ముఖ్యముగా స్త్రీ జాతకములో నిర్లక్ష్యము చేయగూడదు. అది సౌభాగ్య స్థానమగుటయే అందులకు తగిన హేతువు.

6. సింహలగ్నమునకు, కుంభలగ్నమునకు కుజ దోషము లేదని చెప్ప బడినది. సింహలగ్నమునకు కుజుడు కేంద్ర కోణాధిపతియై యోగకారకుడగుట చేత అట్లు చెప్పబడియుండును. కాని కుజుడు బలహీనుడుగా నున్నపుడు లేక పోవచ్చును. నీచ కుజుడు, నీచాంశకుజుడు దోషులుగానే కనపడుచున్నారు. కుంభ లగ్నమునకు కుజుడు దశమాధిపతి యగుటచే యోగదాయకుడని తలచి దోషము లేదని చెప్పియున్నారు. కాని కోణాధి పత్యము లేదు గనుక పూర్తియోగకారకుడు కాదు. ఆ కారణమున ఈ రాశికి కుజ దోషము లేదని చెప్పరాదు.

7. కుజ చంద్రులు కలిసి యున్నపుడు చంద్ర మంగళ యోగము కలుగు చున్నది. ఇది శుభము గనుక కుజ దోషము లేదని చెప్పిరి. కాని ఆ కుజ చంద్రులలో చంద్రుడు బలవంతుడుగా నున్నపుడే దోషము లేదని తెలిసికొనవలెను.

8. గురు కుజులు కలిసి యున్నపుడు గురువుయొక్క శుభత్వము చేత కుజ దోషము లేకుండ పోవచ్చును. కాని కర్కాటక లగ్నమునకు మకరమందు గురు కుజులు కలిసియున్నచో పురుషునకు ద్వికళత్రమును స్త్రీ వియోగమును తప్పక పోవచ్చును. పురుషునకు సజీవ ద్వికళత్ర యోగమును స్త్రీకి భర్తతో ఎడబాటును కలుగవచ్చును.

ఇట్లు ఈ కుజ దోషమును చంద్ర లగ్నము నుండియు, శుక్రస్థానము నుండియు చూడవలసి యుండుటచేత ప్రపంచములో నూటికి 90 జాతకములందు ఏదోయొక విధమైన కుజ దోషము ఉండక తప్పదు. వారి జాతకములు మనకు తెలిసినను, తెలియక పోయినను ఆయాగ్రహములు వాని బలాబలమును బట్టి ఫలితము నిచ్చుచునే యుండును. భార్యాభర్త లిరువురకు కుజ దోషము ఉన్నపుడు వారి కుటుంబ జీవితము సుఖముగానే జరుగును. కొంత కాలము గడచిన పిదప నైనను స్త్రీకి భర్తృ వియోగమును పురుషునకు నిర్దారత్వమును కలుగుటకు ఒక దానిలో కంటె వేరొకదానిలో ఈ కుజ దోషము అధికముగా నుండుటయే కారణము. ఈ కుజ దోషము ఒక్కదాని వలననే గాక ఇతర దోషముల వలన గూడ ద్వికళత్ర వియోగాది యోగములు సంభవించును, కనుక అన్నివిషయములను పూర్తిగా తెలిసికొనకుండ ఏ నిర్ణయము చేయరాదు. మరియు స్ఫుటములు చేసి కుజుని స్థానము నిర్ణయింపవలెను. కేవలము రాశి చక్రమును బట్టి చెప్పరాదు.

స్ఫుటమువలన కుజుని స్థానము మారినప్పుడు దోషము సుగుణముగాను, సుగుణము దోషముగాను మారును. చెప్పిన ఫలితము సరిగా నుండదు.

Ex. 1 : Male : Date of birth 29—8—1926

Death 20—8—1952

వా ఆదా

భా

	ల కు	చ	రా
	రా		బు శు
గు	రాశి	మం	ర
కే		శ	

బు	ల రా		శ
	అంశ		ర
శు చ			
		కే	కు గు

ఉ కో

Female : Date of birth 2—5—1934

ఆ వా దా ఉ

కో

మం

శు	ర బు కు		
శ	రాశి		కే
ల రా		రా	
చ			గు

	ల చ	బు	
	అంశ		గు రా శు
కే			కు
	శ		ర

భా

జన్మలగ్నము నందును, చంద్రునకు వ్యయమందును ఉండుటచేత పురుష జాతకము నందును, జన్మలగ్నమునకు చతుర్థము నందును శుక్రునకు ద్వితీయము నందును ఉండుటచేత స్త్రీ జాతకము నందును కుజ దోషము కలదు. రెండిటి యందును కుజునిపై శని దృష్టి గలదు. రెండిటి యందును కుజుడు మేషమందే

యున్నాడు. రెండిటి యందును గురు శుక్రులకు సప్తమ ప్రకస్థితి గలదు. రెండిటి యందును ఉపపద ద్వితీయమున పాపగ్రహస్థితి. అయితే రెండిటి యందలి ఉప పదములకు షష్ఠాష్టకము ఆరూఢములకు, దారా రూఢములకు ద్విర్ద్వాదశత్వము స్త్రీ జాతకములోని అష్టమ స్థానమునకు శని దృష్టి పురుష జాతకములోని అష్టమ స్థానమునకు పాపార్గళము మరియు స్త్రీ జాతకములో లగ్నాధిపతి సప్తమాధిపతి కంటె బలముగా నుండగా పురుషజాతకములో లగ్నాధిపతికంటె సప్తమ భావమును, సప్తమాధిపతియు బలముగా నుండుట అను హేతువులచేత వారి సంసార జీవితము కొలది కాలము మాత్రమే సాగినది. స్త్రీ జన్మ లగ్నాధిపతియే పురుష జాతకములో సప్తమమున ఉచ్ఛయందు బలముగా నుండుట గమనార్హము. పురుష జాతకములో రాశి యందును, అంశయందును గురువు చంద్రుని చూచుటచేత సంతానప్రాప్తి మరియు శీఘ్ర సంతాన ప్రాప్తి కనబడుచున్నది. అందువలన సంతానము కలిగిన వెంటనే పురుషునకు మారకము, స్త్రీకి వైధవ్యము ప్రాప్తించినది. ఉపపదము నకు వ్యయము దారారూఢమైనపుడు స్త్రీ జాతకములో భర్తయు పురుష జాతకములో భార్యయు ముందుగా గతించుట సంభవము.

3. వివాహమునకు ముందు స్త్రీ పురుష జాతకముల పరిశీలించు విధము

1. రెండు జాతకములందును కుజ దోషము సమముగా ఉన్నది లేనిది చూడవలెను.

2. పురుష జాతకమున సప్తమ కుజునకు స్త్రీ జాతకమున అష్టమ కుజునికి బల మెక్కువయని గ్రహింపవలెను.

కుజుడు సహజ పాపుడగుటచేత తానునిల్చిన భావమునకు చెఱుపు చేయును. శుక్రుడు కుజునికంటె (పు. జా. లో) బలవంతుడుగా ఉన్నప్పుడును, శుక్రసప్తమాధి పతులకు (గురువుగాక) కేంద్ర కోణములందు కలయిక ఉన్నపుడును, శనిసంబంధము కుజునికి కలిగినపుడును, గురువు కుజునికి పైచేయిగా ఉన్నపుడును కుజుని బలము తగ్గును.

సప్తమ స్థాన, సప్తమాధిపతులకు శుభ సంబంధము ఉన్నచో (గురు సంబంధము) పురుషునకు ద్వికళత్ర యోగము తప్పదు. షష్ఠాధిపతి సప్తమ మందున్నను ద్వికళత్రమే. ఆరూఢ లగ్నమును దాని సప్తమమును. కారక లగ్నమును, తత్సప్తమమును, దారా రూఢమునుగూడ రెండు జాతకములందు సరి పోల్చి చూడవలెను.

3. రెండిటి యందును, జన్మలగ్నములకు జన్మరాసులకు, తృతీయై కాదశములు, చతుర్థ దశమములు, పంచమ నవమములు పట్టవలెను. ద్విర్ద్వా దశములు పట్టినపుడు పురుషరాశికి స్త్రీ రాశి ద్వితీయమై యుండవలెను. స్త్రీ రాశి మేసి రాశి సింహరాశి యైనపుడు స్త్రీ రాశికి రెండవది పురుషరాశి కావచ్చును. అప్పుడు దోషము లేదు.

4. పు. జా. లోని చంద్రుడున్న రాశికిని స్త్రీ జాతకమున రవియున్న రాశికిని పై విధమైన సంబంధమే ఉండవలెను. అది వారి దాంపత్యమును తెలియజేయును.

5, అదే విధముగా పురుష జాతకములోని శుక్రునకును, స్త్రీ జాతకములోని కుజునకును గల సంబంధము పరిశీలింపవలెను, ఇది వారి అన్యోన్యతను తెలుపును.

6. స్త్రీ జాతకములో లగ్న సప్తమములందున్న గ్రహములు అన్నిగాని, వానిలో కొన్నిగాని పు. జా. లో సప్తమ లగ్న భావములందుండుట గూడ గమనింప వలెను.

7. రెండిటి యందును పుత్ర స్థాన, పుత్ర కారక, పంచ మాధిపతుల బలా బలములను, వీనిని ఆ రూఢ లగ్నము నుండియు చూచి నిర్ణయింపవలెను. గురు లగ్నాత్ పంచమమును గూడ పరిశీలింపవలెను.

8. స్త్రీ జాతకములోని సౌభాగ్య స్థానమును, పు. జా. లోని అష్టమ భావమును పరిశీలింపవలెను.

9. స్త్రీ జాతకములోని యోగములు పురుష జాతకముపై ప్రభావము చూప వలసి యున్నపుడు (స్త్రీ స్వతంత్ర జీవనము లేనిదైనపుడు) ఆయా కాలములకు వచ్చిన వారిరువురి దశాంతర్దశలను గూడ సరి పోల్చి చూడవలెను.

10. పురుష జాతకము నందుగాని, స్త్రీ జాతకము నందుగాని శుక్రుడు సహజ పాపులతో గూడి యుండక పోవుట మంచిది. శుక్రుడు దుస్థానములందున్నను ఆధిపత్య పాపత్వముగల సహజ శుభులతో గూడినను మారకముగాని, దీర్ఘ వ్యాధికి గురి యగుటగాని సంభవించునేగాని Character దోషము ఉండదు.

ఈ విషయములో స్త్రీ జాతకము నందలి చతుర్థ భావమును బాగుగా పరిశీలింప వలెను.

అచ్చట సహజ పాపులుగాని, గురువుగాని ఉండుట మంచిది. శుక్ర, బుధ చంద్రులు నిలుచుట మంచిది కాదు. ఆ స్థానమును చూచుచున్న గ్రహములను

ఆ స్థానాధిపతికి కలిగిన శుభ పాప గ్రహ సంబంధమును. అతడు నిల్చియున్న స్థానమును గూడ పరిశీలింపవలెను. ఆ భావము గ్రహసహితముగ యుండుట మంచిది.

11. పురుష జాతకమున శుక్రుడు మిధునమందున్న యెడల అది కేంద్రము గాని, కోణముగాని కాకపోయినచో ద్వికళత్ర యోగమునకు బలము కలుగును.

12. పురుష జాతకమున శుక్రుడు ఒంటరిగానైనను, మరియొక గ్రహముతో గూడియైనను బాధ స్థానమందుండుట ద్వికళత్ర యోగమునకు బలము.

13. కుజదోషాది అవయోగములు ఎక్కువగా నుండి గురువు బలహీనుడై కుటుంబ సప్తమ పంచమ స్థానాధిపతులతో సంబంధములేని వాడై ఉన్న యెడల కళత్ర వియోగము కలుగదు. అసలా నిర్దారత్వము కలుగును.

14. రెండు జాతకములందును కుజదోషాదులు. పరిహారములును సమానముగా ఉండి యున్నను, వారి ఉపపద దారా రూఢములకు కలిగిన సంబంధమును బట్టి వారి మారకములోని వెనుక ముందులు తెలిసికొనవచ్చును.

15. స్త్రీ పురుష జాతకములలో దేనియందైనను సప్తమాధిపతి కుటుంబ మందుగాని, వ్యయమందుగాని ఉన్నచో వివాహము ఆలస్యముగా నగును. ఈ పరిస్థితిని ఆరూఢము నుండియు, కారకాంశ రాశి నుండియు, ఉపపదము నుండియు పరిశీలింపవలెను అన్ని పరిస్థితుల యందును ఇట్లే ఉన్నయెడల అసలు వివాహ యోగమే ఉండదు.

16. ఏ జాతి వారికైనను గ్రహ మైత్రి చాలముఖ్యము. రెండిటి యందును చంద్ర లగ్నాధిపతులుగాని. తదంశ రాశ్యధి పతులుగాని మిత్రులై యుండవలెను, రెండిటి యందును చంద్రుడున్న రాశ్యధిపతిగాని, అంశరాశ్యధిపతిగాని ఒకడే యగుట చాల మంచిది.

17. చంద్రలగ్న జన్మలగ్నములందు ఏది బలముగా నుండునో అచటినుండి సప్తమాధి పతులు నిల్చియున్న అంశరాశ్యధి పతులు మిత్రులగుట చాల ముఖ్యము.

18. ఉభయ జాతకములలో ఆరూఢ లగ్నములు కారకాంశ రాసులు ఉపపదములు అంశ లగ్నములు ఒకటి యగుటగాని. సమసప్తక స్థితి నొందుగగాని చాల ముఖ్యము. ఇది వారికి గలుగు అతి సన్నిహితత్వమును తెలుపును.

19. సప్తమాధిపతి 5, 8, 12 స్థానములందుండుటగాని వారితో చేరుటగాని వారితో పరివర్తనము చెందుటగాని Late Marriage కి. సంసార సుఖలోపమునకు

కారణము. ఏ జాతకమునకైన లగ్న, సప్తమ, అష్టమ. ఉపపద, ఉపపద ద్వితీయ స్థానములందు పాప గ్రహ స్థితి సంసార సుఖ లోపమును సూచించును.

20. ఉభయ జన్మ రాసులకు అధిపతి ఒక్కడే అయినపుడు ఏ పొంతనములు చూడ నవసరము లేదు. ఒక్క కుజ దోషము చూచుకొనిన చాలును.

21. రెండు జాతకములందును చంద్రుడు బలవంతుడుగా నుండుట మంచిది. పు. జా. లో కుజునికంటె శుక్రుడును, స్త్రీ. జా. లో శుక్రుని కంటె కుజుడును బలవంతులుగా నుండవలెను.

22. Late Marriage అయినపుడు కుజ దోషము పట్టించుకొనరాదు. ఆ కుజ దోషము కేవలము Late Marriage తో పరిహృత మగుచున్నది. పు. జా. లో శుక్రుడు కళత్ర కారకుడు. స్త్రీ జాతకములో కుజుడు భర్తృ కారకుడు.

23. ఒక్క కుజుని బట్టియే గాక సప్తమ స్థానము; ఉపపద ద్వితీయము, దారా రూఢము, కారకాంశ రాశికి, ఆరూఢమునకు సప్తమ స్థానము అనువాని బలమును శుభత్వమును బట్టియు పిమ్మట ఆ స్థానములకు ఆరూఢాధిపతికిగల సంబంధమును బట్టియు దోష నిర్ణయము చేయవలెను.

4. వధువును ఎన్నుకొనుటలో గమనించవలసిన మరికొన్ని ముఖ్య విషయములు.

1. విష కన్యగా ఉండుట గమనింపవలెను.

2. సౌభాగ్య యోగము బలముగా ఉండవలెను.

3. వైధవ్యము గలిగించు యోగములకు బలము తక్కువగా ఉండవలెను.

4. సంతాన విషయము, ప్రసవ విషయమును గూడ పరిశీలింపవలెను.

విషకన్య

కుజ శని వారములందును, కృత్తిక, ఆశ్లేష, శతభిషములందును ద్వితీయా సప్తమీ ద్వాదశ తిధుల యందును పుట్టిన కన్యయు, లగ్నమున క్రూర గ్రహములు శుభ గ్రహములు షష్ఠమునను ఉండగా పుట్టిన కన్యయు. లగ్నమున శని పంచమమున రవి దశమమున కుజుడు ఉండగా పుట్టినదియు విషకన్య యగును.

మూలా నక్షత్రమున నాల్గవ పాదమున పుట్టిన స్త్రీ మామను చంపును ఆశ్లేష మొదటి పాదములందు పుట్టిన కన్య అత్తను చంపును, జ్యేష్ట 4వ పాదమున, కలిగిన స్త్రీ బావను హరించును. విశాఖ 2వ పాదమున పుట్టినది మరదిని చంపును. తక్కిన పాదములందు పుట్టిన శుభప్రద మగును.

ఈ దోషములు పురుష జాతకమునందు గూడ ఉండును. కాని ఉపనయన సంస్కారము జరిగిన పిదప ఆ దోషము నివృత్తియగును. పైన చెప్పిన బంధువులు లేనపుడు దోషము లేదు.

లగ్న చంద్రులకు శుభత్వము కలిగినప్పుడును, సప్తమాధిపతి (పాపుడైనను, శుభుడైనను) సప్తమ భావమందున్నప్పుడును ఈ దోషము పరిహృత మగును,

విషకన్య శోకయుక్తురాలును, సంతాన నష్టము గలదియు, వస్త్రాభరణ హీనయు, భర్తృ సుఖము లేనిదియు జీవితములో అధిక భాగము కష్టములు పొందునదియు నగును. ఆమె భర్త కుత్సితుడును, కోపిష్ఠియు, వ్యసన పరుడును, ధన హీనుడును అగును.

4. సౌభాగ్య యోగములు

1. సప్తమాధిపతిలగ్నాధిపతితో కలసి లగ్న సప్తమము లందెచట నున్నను సౌభాగ్యయోగము.

2. శుభక్షేత్రములందు శుభ స్థానములందు ఉన్న లగ్న సప్తమాధిపతులు గురు చంద్రులచే చూడబడిన సౌభాగ్య యోగము.

3. లగ్నాధిపతి లగ్న మందుండగా సప్తమాధిపతి ఉచ్ఛయందున్న సౌభాగ్య యోగము. ఆ ఉచ్ఛ స్థానము 6, 12 కాగూడదు.

4. లగ్నాధిపతి ఉచ్ఛయందుండగా సప్తమాధిపతి సప్తమమును చూచు చుండగా శుభులు కేంద్రమందున్న సౌభాగ్య యోగము.

5. సహజ పాపులు నవమ రాజ్యాధిపత్యము లేనివారు లగ్నమున నిలువ రాదు. ఆ భావాధిపత్యములు కలిగిన పాపులు లగ్న మందున్న దోషము లేకపోగా శుభము కలుగును.

కటక సింహ లగ్నములకు లగ్న కుజుడును, వృశ్చిక లగ్నమునకు లగ్న రవియును, వృషభ లగ్నమునకు లగ్న శనియును దోషులు గారు. లగ్నము,

చంద్రుడు సమరాసులను సమరాశ్యంశలను పొందుట శుభ గ్రహములు శుభక్షేత్రము లందును శుభ స్థానములందును నిల్చుట స్త్రీ జాతకములో చాల మంచిది. అట్టి యువతి అభిమానవతి, వంశ ప్రతిష్ఠలు నిలుపునది, మర్యాద కలది, సంసార సుఖము అనుభవించునది. గౌరవ ప్రతిష్ఠల నార్జించునది యగును.

5. సాహచర్య యోగములు

1. సప్తమాధిపతి షష్ఠములో నుండినను, షష్ఠ సప్తమాధిపతులు వ్యయ మందున్నను, ఒకే నక్షత్రమున, ఒకే నవాంశమున ఉన్నచో సాహచర్యయోగము.

2. సప్తమాధిపతి చంద్రుడై అంత్య నవాంశమున నిలిచి షష్ఠాధిపతిచే చూడ బడినచో సాహచర్య యోగము.

సప్తమాధిపతి 1, 4, 7, 10 స్థానములలో నుండి షష్ఠాధిపతితో గూడి వ్యయాధిపతిచే చూడబడుచుండిన సాహచర్య యోగము.

4. ఆరూఢ దారా స్థానము ఒకటియైనను, సమసప్తకము నొందినను సాహ చర్య యోగమే. ఇట్టి యోగములుగల కన్య పతివ్రతయు. గౌరవ ప్రతిష్ఠలు గలదియునగును.

6. వైధవ్య యోగములు

1. సప్తమాధిపతి అష్టమాధిపతితో చేరి అష్టమమందుండి పాప దృష్టి నొందినచో వైధవ్య యోగము.

2. సప్తమ మందు రాహువుండి సప్తమాధిపతి రవితో కలిసి అష్టమాధిపతిచే చూడబడినచో వైధవ్య యోగము.

3. సప్తమాధిపతి శనితో చేరి కుజునిచే చూడబడుచుండగా ఎనిమిదింట చంద్ర రాహువులున్న వైధవ్య యోగము,

4. రాహువు శన్యంగారకులతో గూడి 7గాని, 8ట గాని ఉండిన బాల్య ముననే వైధవ్యము ప్రాప్తించును,

5. అష్టమ వ్యయ స్థానములు కుజ క్షేత్రములగు చుండగా అచట రవి రాహువులు కలిసియున్న వైధవ్యము ప్రాప్తించును.

6. సప్తమ స్థానము కర్కాటకమై అచట రవి కుజులు కలసియున్నచో వైధవ్యము గల్గును.

7. సప్తమాధిపతి అష్టమ మందును, అష్టమాధిపతి సప్తమ మందును ఉండి పాపగ్రహ దృష్టి పొందినచో బాల్యముననే వైధవ్య ప్రాప్తి.

8. సప్తమాధిపతి షష్ఠమందుగాని, వ్యయమందుగాని అష్టమాధిపతితో చేరి యుండిన వైధవ్య యోగము.

9. అష్టమమున శుక్రుడుగాని గురుశుక్రులు కలిసిగాని ఉండినచో గర్భ స్రావము, సంతాననష్టము కలుగును. కుజుడుండిన జారత్వ దోషము. చంద్రుడున్న భర్తృ సుఖము లేనిది, శనియున్న రోగిష్టి భర్తగలది, రవియున్న దుఃఖభాగినియు, బుధుడున్న జారిణియు, రాహువున్న కుల ధర్మములు విడనాడునదియు నగును.

10. స్త్రీ జాతకములో 1, 2, 4, 7, 8, 12 స్థానములందు కురా, శరా, రరా, కుశ, రశ, రకు కలిసి యుండుట మంచిది కాదు. అందొకరికది స్వక్షేత్రమైనను, ఉచ్చయైనను, మిత్రక్షేత్రమైనను అయియుండి గురు దృష్టి పొందినచో దోషము తగ్గును.

11. రవి చంద్ర కుజ శుక్రులు బలహీనులును, పాపయుక్తులును అయిఉన్న జాతకము దోషయుక్తము. వారిపై బలమైన గురుదృష్టి యున్న ఆ దోషబలము చాల వరకు తగ్గును.

12. వ్యయభావమున శుక్రుడుండుట మంచిదికాదు. వానిపై గురుదృష్టి యున్న ఆ దోషము చాల వరకు నశించును.

13. ఉపపద వ్యయము దారారూఢమైనచో ఎప్పుడైనను భర్త భార్య కంటె ముందుగా మరణించును.

7. స్త్రీ జాతకములో Character

చతుర్థ వ్యయ భావములు కుజ శుక్రులు. ఈ విషయములో ప్రముఖ పాత్ర నిర్వహింతురు. చతుర్థ భావము భర్తృ సౌఖ్యమును వ్యయ భావము శయ్యా సౌఖ్యమును తెల్పును. శయ్యా సుఖమునుటలో స్వపర భేదము లేదు. కుజ శుక్రులు కాముకీ కాముకులు. అందుచేత ఇచ్చట గూడ స్వపర భేదములేదు.

అష్టమ స్థానము, వృశ్చికము, పతి కారక గ్రహము స్త్రీ జాతకములో కామ సంబంధము తెలుపును. స్త్రీ జాతకములో కుజుడు శుక్రుని కంటె కొంచెము బల వంతుడగా ఉండిన వారి సంసార జీవితము బాగుండును. ఆ కుజుడు మిగుల బల వంతుడైన చిన్నతనమందే కామాసక్తిని పెంపొందించును. ఏ జాతకములోనైనను కుజ శుక్రులపై గురు దృష్టి వారిని అదుపులో నుంచును.

బలహీనుడుగాగాని, పాపుడుగాగాని ఉన్న చంద్రుడు (స్త్రీ జాతకములో) ఇతరులకు సులభముగా లొంగిపోవుటను తెల్పును. రవి బలవంతుడుగానున్న వంశ ప్రతిష్ఠ కొఱకు ప్రాకులాడును. శుక్ర కుజు లెచ్చట కలిసియున్నను వారిని గురువు చూడక పోయినచో జారత్వ దోషము కల్గును. గురువు తప్ప ఏ గ్రహమైనను చతుర్థమున నున్న Character లోపము గల్గును. గురువు ఆగ్రహమును చూచిన దోషములేదు. అది పాప గ్రహమైన దోషము తక్కువ. అది ఆ గ్రహమునకు స్వక్షేత్రమైనను దోషము తగ్గును. అచటఎక్కువ గ్రహములున్న వానిగుణ శీలములను బట్టియు బలమును బట్టియు ఆలోచింపవలెను. ఇట్లే వ్యయ భావమును బట్టియు ఆలోచింపవలెను.

వృశ్చిక రాశిపైనను, అష్టమ భావముపైనను తదధిపతిపైనను గల గురు దృష్టి కామోద్రేకమును తగ్గించి సత్త్వవర్తనను కలిగించును.

స్త్రీ జాతకములో 2, 4, 7, 8, 12 భావములతో గాని తదధిపతులతోగాని షష్ఠాధిపతి సంబంధము కామాపేక్షను వృద్ధి చేయును.

స్త్రీ జాతకములో కుజుడు పూర్తిగా అస్తంగతుడైనచో కామకాంక్ష నశించును.

శుక్రుడు 2, 4, 5. 7, 12 భావములు తదధిపతులు పాప సంబంధము కలిగి యున్న ప్రేమ వివాహమునకు దారి తీయును. ఆ పాపత్వమునకు బలము అధికముగా నున్నచో ఆ Love, Marraige గా మారును,

శని శుక్రులకు సప్తమాధిపతితో కలయికగాని, సంబంధముగాని కలిగినచో తాను ప్రేమించిన వానిని Parents యిష్టము మీదనే వివాహమగుట తటస్థించును. శుక్ర సప్తమాధిపతులకు గాని, కుజ సప్తమాధిపతులకు గాని, రాహు కేతు సంబంధము జారత్వ దోషము కల్గించును. పు. జా. లో శుక్రుడు, స్త్రీ జాతకములో కుజుడు ఒకే రాశి యందుగాని ఒకే నవాంశ యందుగాని త్రింశాంశ యందుగాని ఉన్నచో వారిరువురికి ఒకరిపై నొకరికి ప్రేమానురాగములు ఎక్కువగా నుండును.

పు. జా. లోని శుక్రుడు స్త్రీ. జా. లోని కుజుడు శని సంబంధము కలిగి యున్నచో వారికి అన్యోన్యత బాగుండును. పు. జా. లో వ్యయ శుక్రుడు, స్త్రీ. జా. లో వ్యయ కుజుడు గురు సంబంధము లేకున్నచో వారికి ప్రేమ సంబంధము కలుగును.

లగ్నమును, చంద్రలగ్నమును శుక్రక్షేత్రములై శని నవాంశనుగాని, త్రింశాంశను గాని పొందినచో ఆ స్త్రీకి ద్వితీయ వివాహము జరుగును.

శుక్రక్షేత్రము లందొకటి లగ్నమై కుంభ నవాంశయైనచో జారత్వ దోషము కల్గును.

చంద్రుడు బలవంతుడుగా ఉన్నపుడు అతనికి సప్తమమున రవి యున్నచో ఎడబాటు కల్గును.

కుజ శుక్రులు ఒకరినవాంశ యందు మరియొకరు నిల్చుట జారత్వ దోషము. అట్లే ఇతరేతర త్రింశాంశల యందున్నను అదే ఫలితము కల్గును. అష్టమమున పాపగ్రహమును, ద్వితీయమున శుభగ్రహమును నిల్చిన భర్తకంటె ముందు మరణించును.

8. ప్రేమ వివాహములు

లగ్న ద్వితీయ సప్తమ స్థానములకుగల పాపగ్రహ సంబంధము ఆలస్యముగా జరుగు వివాహమునకు హేతువు. 2, 4, 5, 7, 12 భావములు తదధిపతులు పాప సంబంధము గలిగియున్న ప్రేమ పెండ్లి ఇది స్త్రీ పురుష జాతకములు రెండిటికిని వర్తించును. ఆ భావములు తదధి పతులు పూర్తిగా పాపసంబంధము గలిగియున్న ఆ ప్రేమ, పెండ్లిగా మారును.

సప్తమాధిపతికి శనిదృష్టి యున్నచో తెలిసియున్న పిల్లను లేదా పిల్లవానిని వివాహ మాడుదురు.

శని శుక్రులు సప్తమాధిపతితో కలిసియున్న తాను ప్రేమించిన పిల్లను లేదా పిల్ల వానిని తల్లిదండ్రుల యొక్క యిష్టము మీదనే వివాహ మాడును.

పు. జా. లో శుక్రుడు, స్త్రీ జా. లో కుజుడు ఒకే రాశియందుగాని, ఒకే నవాంశ యందుగాని ఉన్న వారిరువురికి ఒకరిపైనొకరికి ప్రేమాను రాగములు

అధికముగా నుండును. వారికి షష్ఠాష్టకము పట్టి యితర కారణము బలముగా లేనిచో వారికి ఎడబాటు గలుగును.

స్త్రీ జాతకములోని కుజునికి, పు. జా. లోని శని రాహువులకు గల సత్సంబంధము అన్యోన్య ప్రేమకు దోహదము చేయును.

పు. జా. లోని శుక్రుడు, స్త్రీ. జా. లోని కుజుడు శని సంబంధము కలిగి యున్నచో వారికి అన్యోన్యత గల్గును.

పు. జా. వ్యయ శుక్రుడు స్త్రీ. జా. లో వ్యయ కుజుడు గురు సంబంధము లేనిచో ప్రేమ కారకులగుదురు.

పంచమ భావమునకుగాని, పంచమాధిపతికి గాని వివాహ సంబంధము గలిగినచో బంధువులతో సంబంధము గలుగును.

ఒక ఉపాధ్యాయుడు తన దగ్గర చదువుకొన్న పిల్లను వివాహమాడుటకు యిదియే కారణము.

సప్తమ స్థానమునకు మూడవ యిల్లుగాని, శుక్రునికి మూడవ యిల్లుగాని మరదలు విషయమును తెలుపును. ఆ భావమునకుగాని తదధిపతికిగాని కళత్ర సంబంధము గలిగి ఆ జాతకునికి ద్వికళత్ర యోగమున్నపుడు, అతని భార్య చనిపోయినచో ఆమె చెల్లెలును వివాహ మాడును.

Ex. 1: Love Marriage Date of birth 21—9—1949

ఆ, భా, దా

రా		ల	
	రా రాశి		కు
			శ చ
గు		శు	ర బు కే

కో వా, ఉ మం

	బు		
ర రా శు	అంశ		
ల			కే
కు గు	చ	శ	

	రా	ల	
	భావ చక్రము		
గు			కు
		శు కే	శ చ ర బు

ఆత్మకారకుడు – గురువు
కారక రాశి – ధనుస్సు
ది 2-7-73 నుండి 14-3-76 వరకు
రాహు దశలో రాహ్వాంతరము

రాశి యందు కనపడు సప్తమ భావమునకుగల శుభార్గళము భావమున నిలువ లేదు. భావ చక్రమును బట్టి చెప్పబడు ఫలితములే సరియైనవి —

ద్వితీయ పంచమాధిపతియగు బుధుడు స్వక్షేత్ర గతుడైనను పాపయుతుడై నాడు. మరియు శత్రునవాంశను పొందియున్నాడు.

చతుర్థమున కుజుడు నిల్చియున్నాడు. ఈ కుజుడు నీచక్షేత్ర గతుడు. భావమున గురువు ద్వితీయమును చూడడు. చతుర్థాధిపతి వర్గోత్తమాంశను పొంది నను శత్రునవాంశయందే ఉన్నాడు.

సప్తమ భావమునకు కుజ శనులదృష్టి, ఆ భావాధిపతియు, ఉపపద ద్వితీయాధి పతియు, వ్యయాధిపతియునగు కుజుడు నీచక్షేత్ర గతుడు. వ్యయ భావమున రాహువు నిల్చియున్నాడు. అయితే ఆ భావమునకు గురు దృష్టి గలదు.

ఈ విధముగా 2, 4, 5, 7, 12 భావములకు, భావాధి పతులకు కలిగిన పాపత్వముచేత ఈ జాతకునికి ప్రేమ పెండ్లి అయినది. గురు సంబంధము వలన శాఖా భేదమైనను స్వకులమునకు చెందిన బాలికనే ప్రేమించుట, వివాహమగుట జరిగినది.

వ్యయభావ మందున్న రాహుదశరాగానే, రాహ్వాంతరమందే ఈ వివాహము జరుగుట గమనార్హము.

కుజుని కంటె శుక్రుడు (లగ్నాధిపతి, కళత్రకారకుడు) బలవంతుడుగా నుండుటచేతను, ఆ రూఢ దారారూఢము లొకటి యగుటచేతను తదధిపతి గురువు స్వక్షేత్రమున వర్గోత్తమాంశ బలము గలిగి యుండుట చేతను భార్యాభర్తలకు అన్యోన్యత బాగుగా ఉన్నది.

9. వర్ణాంతర వివాహములు

పైన చెప్పిన విధముగా 2, 4, 5, 7, 12 భావములకు తదధి పతులకు పాపత్వము పుట్టినపుడు ఏ గ్రహమునకు బలాధిక్యతగలదో ఆ గ్రహము యొక్క గుణశీలాదులను, కుల మతాదులను అనుసరించి ఆయా జాతులవారితో ప్రేమ కలాపములు కలుగును.

Ex. 1 : Date of birth 17—6—1942

భా రా
ఉ

	శు	శ బు	ర గు
కే	రాశి		కు చ
	ఆ		రా
			ల

ల	శ		
కే	అంశ		
			బు రా
గు	శు	ర చ	కు

		శ శు	రగు బు
కే	భావ చక్రము		కు చ
			రా
			ల

వా క్రో మం
దా

ఆత్మ కారకుడు – శుక్రుడు
కార రాశి – వృశ్చికము

ద్వితీయాధిపతికి శని సంబంధము. భావమునకు కుజదృష్టి భావమున శుక్రుడు ద్వితీయమును చూచుట లేదు.

చతుర్థమునకు గురు దృష్టి గలదు. తదధిపతియు నతడే. అయితే పూర్తి అసంగతత్వము, పైగా ఆ రవి నీచాంశగతుడు. పంచమ భావమునకు కుజదృష్టి, కుజుడు నీచక్షేత్ర గతుడు. శత్రు నవాంశను పొందినాడు. అధిపతి నీచాంశను పొందియున్నాడు.

నవమ భావమునకు ఏ గ్రహ దృష్టి లేదు. అధిపతి అసంగతుడు. వ్యయ భావమున రాహువు నిల్చియున్నాడు. అధిపతి నీచాంశను పొందియున్నాడు.

శుక్రుడు కుజ క్షేత్రమున కుజ నవాంశ యందున్నాడు.

మరియు ఈ జాతకములో నీచాంశను పొందిన రవి శనులకు అంశలో సమసప్తకము కలిగినది. ఇంకను కాలసర్ప యోగము గలిగినది.

ఇవి వివాహమును అలస్యము చేయుటకుగాని, కళత్ర సుఖము లేకుండ చేయుటకుగాని తటస్థింపచేయును. అందుచేత రిజిష్టరు పెళ్లి అయినది. రవి గురు సంబంధము చేత బ్రాహ్మణ జాతికి చెందిన బాలికను ప్రేమించి వివాహ మాడినాడు. ఆ రవిగురు సంబంధము చేతనే ఆ బాలిక చదువుకొనినది. సర్వీసులో ఉన్నదియున్నై యున్నది. ఆరూఢాధిపతి, దారారూఢాధిపతి కలిసి ఉపపద ద్వితీయమున నిల్చుట చేత ఈ జంటకు అన్యోన్యత ఉండును.

జననకాల కుజ దశాశేషము

	సం — నె — రో
	2 – 4 – 15
జననము.	1935 – 5 – 25
	1937 – 10 – 10
రాహుదశ	18 – 0 – 0
	1955 – 10 – 10
గురుదశ	16 – 0 – 0
	1971 – 10 – 10
శనిదశ	19 – 0 – 0
	1990 – 10 – 10
బుధదశ	17 – 0 – 0
	2007 – 10 – 10
కేతుదశ	7 – 0 – 0
	2014 – 10 – 10

శని మహాదశలో

అంతర్దశలు

	1971 – 10 – 10
శ×శ	3 – 0 – 3
	1974 – 10 – 13

	1974 – 10 – 13
శ×బు	2 – 8 – 9
	1977 – 6 – 22
శ×కే	1 – 1 – 9
	1978 – 1 – 1
శ×శు	3 – 2 – 0
	1981 – 10 – 1
శ×ర	11 – 12
	1982 – 9 – 13
శ×చ	1 – 7 – 0
	1984 – 4 – 13
శ×కు	1 – 1 – 9
	1985 – 5 – 22
శ×రా	2 – 10 – 6
	1988 – 3 – 28
శ×గు	2 – 6 – 12
	1990 – 10 – 10

ఈ జాతకచక్రముపై కనుపడు సుయోగములు.

1. వల్లకీ యోగము.
2. లగ్నాధిపతి మూలత్రికోణమున వర్గోత్తమాంశనొందుట.
3. గురువు, లగ్నమును. లగ్నాధిపతిని చంద్రుని చూచుట
4. అరూఢ ద్వితీయము ఉపపదమగును.
5. అరూఢ దారారూఢ భాగ్యారూఢములొకటి యగుట.
6. మూడు గ్రహములకు వర్గోత్తమాంశ గలుగుట.
7. 5 అరూఢ పదముల అధిపతులు ఒకచోట కలియును.
8. పేశి యోగము.
9. భాగ్య రాజ్యాధిపతులు ఒకరి నవాంశ యందొకరుండుట.
10. భాగ్యారూఢ రాజ్యా రూఢాధిపతులు కలిసి యుండుట.
11. ఉపపదము తప్ప తక్కిన పదములు గ్రహసహితములై యుండుట.
12. రాహు కేతువులు చరరాసులందు. 12-6. స్థానములందు వర్గోత్త మాంశ బలము గలిగి యుండుట.

GENERAL

పై యోగముల ప్రభావముచేత జాతకుడు ధనవంతుడును, అదృష్ట వంతుడును, ఆస్తిపరుడును, ఉదారబుద్ధి గలవాడును, బంధుప్రీతి గలవాడును, సంతానవంతుడును, స్వార్జిత ధనసంపాదన గలవాడును, వ్యాపారాభివృద్ధి గలవాడును, మంచి వాహన యోగము గలవాడును, విలాస జీవితము గడపువాడును, పదిమందిని పోషింపగలవాడును, పలుకుబడి గలవాడును, రాచకీయములలో ఆసక్తి గలవాడును, మంచి గుణములు గలవాడును, విదేశయాత్ర చేయగలవాడును కాగలడు. శని చంద్రులు లగ్నమందు కలిసియుండుట గొప్ప ధనయోగము.

పంచమమున బుధకేతువులు కలిసి యుండుటచేత సంతాన విషయములో కొంత దోషము కనపడుచున్నది.

శని బుధుల స్వక్షేత్రస్థితి పెద్ద వ్యాపారమునకు హేతువగును.

చతుర్థ పంచమాధిపతులకు యిక మంచి వాహన యోగమును భవన యోగమును, భూవసతిని, సుఖ యోగమును గలిగించును.

ప్రస్తుతము జరుగుచున్న శని మహాదశయు తరువాతవచ్చు బుధ మహా దశయు అద్భుతముగా యోగించును.

శుభంభవతు

విద్వాన్ అబ్బరాజు లక్ష్మీనరసింహారావు

అ ను బం ధ ము

ఏతద్గ్రంథ ముద్రణ ద్రవ్య దాతయగు

శ్రీ

గోగినేని గోవర్ధనరావుగారి జాతకము

Date of birth 25-5-1935 శనివారము

ధనిష్ఠ ౩వ పాదము జననము.

		ర	బు శు మాంది
ల శచ	రా శి		కే
రా			
		(గు)	కు

ర	శు	కు గు	ల
శ	అంశ		కే
రా			
		బు చ	

ఆత్మకారకుడు	గురువు
కారకాంశరాశి	వృషభము
కారకరాశి	తుల
పత్నీకారకుడు	చంద్రుడు
సంతాన కారకుడు	రాహువు

ఉ		కో	మం
ఆ దా ఖా	ఆరూఢ చక్రము		రా వా

	ర	బు శు మా	కే
ల శ	భావచక్రము		
చ			కు
రా		గు	

ఆ

బుధుడు – స్వక్షేత్రము
గురువు – వక్రి
శని మూలత్రికోణము స్వనవాంశము, వర్గోత్తమాంశము
రాహుకేతువులు – వర్గోత్తమాంశము

	II. 0–52	III. 4–28 ర 9–38	IV. 8–5 బు. 2–13 శు. 21–30 మం. 19–17
ల 27–16 XII. 0–52 చ. 2–2 శ. 15–26	గ్రహభావ స్థితిని తెలుపు చక్రము.		V. 4–28 కే. 1–29
XI. 4–28 రా. 1–29			VI. 0–52 VII. 27–16
X. 8–5	IX. 4–28	VIII. 0–52 గు. 23–30	కు. 14–20

శనికి 1, 11, 12 భావాధిపత్యములు

గురునకు 10, 5 భావాధిపత్యము

కుజునికి 2, 9 భావాధిపత్యములు

బుధునికి 4 వ భావాధిపత్యము

చంద్రునకు 5 వ భావాధిపత్యము

రవికి 6, 7 భావాధిపత్యములు గలిగినవి

133.54 C46
Acc No. 21435